


కా. నారాయణ్ సన్యాల్ (సి.సి.ఎం.)



కామ్రేడ్ దేవరాజ్ (సి.సి.ఎం.)



కామ్రేడ్ అజిత (ఎస్.జడ్.సి.ఎం.)

## నక్సల్బరీ వసంతమేఘం, సి.పి.ఐ. (మావోయిస్టు) పొలిట్‌బ్యూరో సభ్యుడు, కామ్రేడ్ నారాయణ సన్యాల్, కార్మికవర్గ ప్రియ పుత్రుడు, కేంద్రకమిటీ సభ్యుడు, ట్రైజంక్షన్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ దేవరాజ్, పీడిత ప్రజల ప్రియతమ నాయకురాలు, స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు కామ్రేడ్ అజితలకు విప్లవ జోహార్లు

ఏప్రిల్ 17, 2017న నక్సల్బరీ నేత, సి.పి.ఐ. (మావోయిస్టు) పొలిట్‌బ్యూరో సభ్యుడు, సీనియర్ నాయకుడు కామ్రేడ్ నారాయణ సన్యాల్ (78 సం॥లు) (ప్రసాద్, విజయ్ దా) అనారోగ్యంతో కోల్‌కత్తాలో అమరుడయ్యాడు.

చారిత్రాత్మకమైన నక్సల్బరీ ఉద్యమ నిర్మాతల్లో కా॥ నారాయణ సన్యాల్ ఒకరు. చారుమజుందార్ అమరత్వం తర్వాత బీహార్ కేంద్రంగా సి.పి.ఐ.(ఎం.ఎల్.) పార్టీ యూనిట్‌ను స్థాపించి విప్లవోద్యమాన్ని బలోపేతం చేశారు.

నిజమైన విప్లవకారులందరూ ఐక్యం కావాలనే లక్ష్యంతో 1998లో తమ పార్టీని (పీ.యూ.) సి.పి.ఐ.(ఎం.ఎల్.) పీపుల్స్‌వార్

(మిగతాది 4వ పేజీలో)

2016 నవంబర్ 24న భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్రకమిటీ సభ్యుడు, ట్రైజంక్షన్ ఎస్.జడ్.సి. కార్యదర్శి కామ్రేడ్ దేవరాజ్ (మంజు, రమేష్, యోగేశ్, ప్రసాద్), ట్రైజంక్షన్ ఎస్.జడ్.సి. సభ్యురాలు కా. అజిత (కావేరి)లు నీలంబూర్ అడవి ప్రాంతం (మలప్పురం జిల్లా, కేరళ రాష్ట్రం) లోని కరైకుళం గ్రామం వద్ద బూటకపు ఎన్‌కౌంటర్‌లో అమరులైనారు. అమరులకు కేంద్రకమిటీ వినమ్రంగా తలవంచి బిగిపిడికిళ్లెత్తి జోహార్లు చెబుతున్నది. అమరుల ఆశయ సాధనకు ప్రతిజ్ఞ చేస్తున్నది. అమరుల ఆశయ సాధనకు ప్రజాయుద్ధ మార్గాన దృఢ సంకల్పంతో ముందుకుసాగాలని యావత్తు పార్టీకి పిలుపునిస్తున్నది.

కేంద్రంలోని హిందూ ఫాసిస్టు మోడీ ప్రభుత్వం, కేరళలోని

(మిగతాది 2వ పేజీలో)


# ప్రజా విముక్తి



| | |
|---|---|
| మిషన్ కాకతీయ | ......5 |
| సింగరేణి సార్వత్రిక సమ్మె | .....7 |
| విద్యాప్రైవేటీకరణ | ......11 |
| నిరుద్యోగుల ర్యాలీపై దాడి | .....19 |
| ఓపెన్‌కాస్ట్‌లను వ్యతిరేకిద్దాం | ..21 |
| కాశ్మీర్‌పై హింసాకాండ | .......24 |
| దళితులపై హిందూత్వ దాడి | ..29 |
| విముక్తి నవల పరిచయం | ....35 |
| అమరవీరుల చరిత్రలు | ..37 |
| పోరాట వార్తలు | .....42 |
| పత్రికా ప్రకటనలు | .......44 |



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు), తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార పత్రిక

సంపుటి:1 సంచిక:4 జనవరి-జూన్, 2017

సోషల్ ఫాసిస్టు సి.పి.ఎం. పెన్నార్రై విజయన్ ప్రభుత్వం కుమ్మక్కై వందలాది పోలీసు–పారా మిలటరీ కమాండో బలగాలతో కరైకుళం గ్రామం వద్ద దాడి చేసి కామ్రేడ్స్ దేవరాజ్, అజితలను అరెస్టు చేసి క్రూరంగా చిత్రహింసలకు గురిచేసి హత్య చేశారు. ఈ క్రూరహత్యలను ఖండించాల్సిందిగానూ, వీటికి వ్యతిరేకంగా పోరాడాల్సిందిగానూ దేశ ప్రజలకు, ప్రజాస్వామికవాదులకు, దేశభక్తులకు, ప్రజలకు పిలుపునిస్తున్నాం. అమరులైన ఈ కామ్రేడ్స్ కుటుంబాలకు, బంధుమిత్రులకు, సహ కామ్రేడ్స్‌కు కేంద్రకమిటీ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది. వారి బాధలో పాలు పంచుకుంటున్నది.

మన ప్రియతమ కా. దేవరాజ్ (62) విప్లవ ప్రస్థానం ఇలా ప్రారంభమైంది. ఆయన పట్టణ పేద కుటుంబానికి చెందినవాడు. ఆయనకు భార్య, పిల్లలు, తమ్ముడు, చెల్లెండ్లు ఉన్నారు. ఆయన ఉన్నత చదువు చదివాడు. ఆయన విప్లవోద్యమంలో అడుగిడిన తర్వాత ఆయన ఇల్లు విప్లవానికి కేంద్రంగా మారింది. 1980లో సి.పి.ఐ.(ఎం.ఎల్.)(పి.డబ్ల్యు.) కార్యకలాపాలు ప్రారంభం కావడంతో కర్నాటకలో పార్టీ సెల్ నిర్మాణాలు ఏర్పడ్డాయి. ఆ సమయంలో కా. దేవరాజ్ ఎల్ అండ్ టి కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. కర్నాటక రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జ్ కా. చెరుకూరి రాజకుమార్ (ఆజాద్) నాయకత్వంలో కామ్రేడ్స్ దేవరాజ్, సాకేత్ రాజన్‌లతో పాటు మరికొందరు విప్లవోద్యమంలో పూర్తికాలం కార్యకర్తలుగా ఎదిగారు. కా. దేవరాజ్ 1980వ దశకంలో బెంగుళూరు, మైసూరు, కోలార్‌లలో జరిగిన పోరాటాలలో క్రియాశీలంగా పాల్గొన్నాడు. రాయచూర్, బీదర్, హైదరాబాద్, కర్నాటకలో రైతాంగ ఉద్యమానికి నాంది పలికాడు. 1985 నాటికే ఆంధ్రప్రదేశ్, బీహార్ మొదలైన ప్రాంతాల్లో జరిగే విప్లవ పోరాటాల గురించి విస్తృతంగా ప్రచారం జరిగి కా. దేవరాజ్ ఏ.ఐ.ఎల్.ఆర్.సి. లో కూడా చేరాడు.

1985లో పార్టీ కేంద్రకమిటీలోని విచ్ఛిన్నకర ముఠాకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి కర్నాటకలో కా. ఆజాద్ నాయకత్వాన కామ్రేడ్స్ దేవరాజ్, సాకేత్ రాజన్‌లతో కూడిన లీడింగ్ టీం కీలక పాత్ర నిర్వహించింది. కా. ఆజాద్ నాయకత్వంలో ఏర్పడిన రాష్ట్ర లీడింగ్ టీం సైద్ధాంతికంగా, రాజకీయంగా దృఢమైన ఐక్యత గల నాయకత్వ టీముగా కర్నాటకలో వివిధ రంగాల్లో ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయింది. కర్నాటకలో మరింతమంది పార్టీ కార్యకర్తలను అభివృద్ధి చేసుకొని 1987లో పార్టీ రాష్ట్ర ప్రథమ మహాసభను నిర్వహించారు. ఈ మహాసభలో కా. ఆజాద్ రాష్ట్ర పార్టీ కార్యదర్శిగానూ, కామ్రేడ్స్ దేవరాజ్, సాకేత్ రాజన్‌లతో పాటు ఐదుగురితో రాష్ట్రకమిటీ (ఎస్.సి.) ఎన్నుకోబడింది. ఈ మహాసభలోనే గ్రామీణ ప్రాంతంలో రైతాంగ ఉద్యమాన్ని నిర్మించాలనే నిర్ణయం తీసుకొని ఉత్తర కర్నాటక లోని రాయచూర్, బీదర్ (ఏ.పి.ని ఆనుకొని ఉన్న ప్రాంతం)ల మైదాన ప్రాంతానికి ఉద్యమాన్ని విస్తరించారు. ఈ గ్రామీణ ప్రాంత వుద్యమానికి కా. దేవరాజ్ నాయకత్వం వహించాడు.

అలాగే బెంగళూరు, చిత్రదుర్గ, శివమొగ్గ, మైసూర్, ధార్వాడ్, రాయచూర్, బీదర్ ప్రాంతాల్లోని విద్యార్థుల్లోకి విప్లవ రాజకీయాలను తీసుకెళ్లి ప్రగతిపర విద్యార్థి కేంద్ర అనే విద్యార్థి సంఘాన్ని నిర్మించి గైడ్ చేశాడు.

కర్నాటకలో జాతి సమస్య ముందుకు వచ్చినప్పుడు పార్టీ రాష్ట్రకమిటీ దాని ప్రాముఖ్యత గుర్తించి ఈ సమస్యపై ఉద్యమాన్ని నిర్మించడానికి కన్నడ విమోచన రంగ అనే సంస్థను నిర్మించింది.

1990లో కర్నాటక రాష్ట్ర పార్టీ 2వ మహాసభను నిర్వహించారు. అదే సమయంలో ఏ.పి., కర్నాటక, తమిళనాడు రాష్ట్ర కమిటీలు కేంద్ర ప్లీనం జరపడానికి నిర్ణయం తీసుకొని కేంద్ర ప్లీనం నిర్వహించాయి. తిరిగి 1991లో పార్టీలో 2వ సంక్షోభం వచ్చింది. మైనార్టీ గ్రూపు తప్పుడు ధోరణులను ఎండగడ్తూ కర్నాటక ఎస్.సి. డాక్యుమెంట్‌ని రూపొందించి అవకాశవాద ముఠాకు వ్యతిరేకంగా పోరాడాలని కేడర్‌కు పిలుపునిచ్చింది. విచ్ఛిన్నకర ముఠాను అర్థం చేసుకొని సైద్ధాంతికంగా పోరాడాలనేది వీరి లక్ష్యం.

1993లో కర్నాటక రాష్ట్ర ప్లీనం జరిగింది. అఖిల భారత పార్టీ మహాసభలో భాగంగా 1995లో కర్నాటక 3వ రాష్ట్ర మహాసభ జరిగింది. ఈ మహాసభలో కా. దేవరాజ్ కార్యదర్శిగా నూతన రాష్ట్రకమిటీ ఎన్నుకోబడింది. అలాగే 1995లో జరిగిన అఖిల భారత పార్టీ మహాసభలో కా. దేవరాజ్ ప్రత్యామ్నాయ కేంద్రకమిటీ సభ్యునిగా ఎన్నికయ్యాడు. 1997లో పూర్తికాలం కేంద్రకమిటీ సభ్యునిగానూ కోఆప్ట్ చేసుకోబడినాడు. బెంగుళూరులో 1999లో శత్రువు తనను చుట్టుముట్టినప్పుడు భయపడకుండా చాకచక్యంగా తప్పించుకోగలిగాడు.

2001లో సి.పి.ఐ.(ఎం.ఎల్.)[పీపుల్స్‌వార్] 9వ కాంగ్రెస్ జరిగి కా. దేవరాజ్ సి.సి.లోకి, అలాగే పశ్చిమ రీజినల్ బ్యూరో సభ్యునిగానూ ఎన్నికయ్యాడు. 2002 లోనే కర్నాటక పర్‌స్పెక్టివ్ ప్రాంత ఉద్యమాన్ని నీరుగార్చడానికి రాష్ట్రకమిటీలో ముందుకు వచ్చిన అవకాశవాద విచ్ఛిన్నకర ముఠా ప్రయత్నాలను కామ్రేడ్స్ దేవరాజ్, సాకేత్ రాజన్‌లు దృఢంగా అడ్డుకొన్నారు. 2003లో జరిగిన రాష్ట్ర ప్లీనంలో మల్నాడ్ పర్‌స్పెక్టివ్‌ని ఆమోదింపజేశారు. పార్టీ 9వ కాంగ్రెస్‌కు ముందే జరిగిన కర్నాటక రాష్ట్ర మహాసభ రూపొందించిన మల్నాడు పర్‌స్పెక్టివ్‌ని సి.సి. ఆమోదించింది. కర్నాటక రాష్ట్రకమిటీ కార్యదర్శి కామ్రేడ్స్ సాకేత్ రాజన్, దేవరాజ్‌లు కలిసి మల్నాడు ప్రాంత సామాజిక, ఆర్థిక పరిస్థితులను అధ్యయనం చేశారు. ఆ పర్‌స్పెక్టివ్ ప్రాంత ఉద్యమ అభివృద్ధిలో వీరిరువురు కీలకపాత్ర వహించారు. అక్కడ ఉద్యమం వేళ్లూనుకుంటున్న తరుణంలోనే 2005 ఫిబ్రవరిలో పోలీసులు కా. సాకేత్ రాజన్‌పై చేసిన దాడిని ఆయన వీరోచితంగా తిప్పికొడుతూ అమరుడైనారు.

కా. సాకేత్ రాజన్ అమరత్వం తర్వాత కర్నాటకలోని విచ్ఛిన్నకర అవకాశవాదులు సి.పి.ఐ.(మావోయిస్టు) ఏర్పాటును వ్యతిరేకిస్తూ 2005 నవంబర్‌లో రివిజనిస్టు పంథాను ముందుకు తెచ్చారు. ఈ

రివిజనిస్టు పంథాకు వ్యతిరేకంగా సి.సి., ఆర్.బి.ల గైడెన్స్‌లో కా. దేవరాజ్ పోరాటం కొనసాగించాడు. 2006లో జరిగిన పార్టీ రాష్ట్ర 5వ మహాసభలో మెజార్టీ కామ్రేడ్స్ పార్టీ పంథాను అంటిపెట్టుకొని ఉండి అవకాశవాద రివిజనిస్టు ముఠాను వ్యతిరేకించడంతో సంక్షోభం పరిష్కారమైంది. అవకాశవాద రివిజనిస్టు ముఠా పార్టీని విడిచి వెళ్లిపోయింది.

1985లో పార్టీలో తలెత్తిన సంక్షోభం వల్ల తమిళనాడు పార్టీలో సైద్ధాంతిక, రాజకీయ గందరగోళం నెలకొన్నది. ఇలాంటి పరిస్థితిలో నిజాయితీ గల నూతన కామ్రేడ్స్‌ని పునస్సంఘటితం చేసి నూతన రాష్ట్రకమిటీని ఏర్పరచి అక్కడ ఉద్యమ నిర్మాణానికి కా. దేవరాజ్ చేసిన కృషి చాలా ప్రాధాన్యత గలది, మరువలేనిది. కా. దేవరాజ్ తమిళనాడు పార్టీని గైడ్ చేసే బాధ్యతను కూడా తీసుకున్నారు. 2002లో తమిళనాడులో ఉద్యమాన్ని అభివృద్ధి చేయడానికై పర్‌స్పెక్టివ్ ప్రాంతాన్ని నిర్ధారించుకొని సాయుధ పోరాటాన్ని అభివృద్ధిపర్చడం కోసం మిలటరీ క్యాంపు నిర్వహిస్తున్న సమయంలో బహిర్గతమై శత్రువు దాడి చేయడంతో రాష్ట్ర కార్యదర్శితో పాటు చాలా మంది కామ్రేడ్స్ అరెస్టు అయినారు. దీనితో 2003 ప్రారంభంలో కా. దేవరాజ్ తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలు కూడా తీసుకోవాల్సి వచ్చింది. అదే సమయంలో కేరళలో జనశక్తి, ఇతర మితవాద పార్టీలను విడిచి బయటికి వచ్చిన నిజమైన విప్లవ శక్తులతో చర్చలు జరిపి పార్టీలో చేర్చుకున్నారు. దీనితో కేరళలో సరైన పంథాలో పార్టీ ఏర్పడింది. ఎస్.ఓ.సి.ని ఏర్పాటు చేసి అక్కడ కార్మికవర్గ ఉద్యమం బలపడేలా కా. దేవరాజ్ గైడ్ చేశాడు.

కా. దేవరాజ్ దక్షిణ భారతదేశం లోని అనేక భాషలు మాట్లాడగల సమర్థతలు పెంచుకున్నాడు. ఇంగ్లీషు, తమిళం, మలయాళం, కన్నడభాషలపై పట్టు సాధించారు. అవకాశవాదులకు వ్యతిరేకంగా పొలిమికల్ డాక్యుమెంట్లు రాయడం, పార్టీ కార్యకర్తలను సిద్ధాంతపరంగా, రాజకీయపరంగా ఎదిగించే కృషి చేయడం, సర్క్యులర్లు రాయడం, పార్టీ పత్రికలకు వ్యాసాలు రాయడం, బోధించడంలో నేర్పరిగా ఉండేవాడు. పార్టీలో రెక్టిఫికేషన్ నిర్వహించేందుకూ, నూతన నాయకత్వాన్ని అభివృద్ధి చేసేందుకూ నాయకత్వ తర్ఫీదు కార్యక్రమం (లీడర్‌షిప్ ట్రైనింగ్ ప్రోగ్రామ్–ఎల్.టి.పి.) నిర్వహించాడు.

2007లో తమిళనాడు స్టేట్‌కమిటీతో కలిసి మధురై, దిండిగల్ ప్రాంతాల పర్‌స్పెక్టివ్‌ను రూపొందించి దానిని అమలుపర్చేందుకు వెళ్లిన కొద్ది రోజుల్లోనే అక్కడి సాయుధ దళం అరెస్టు కావడం, రెండవ దళంపై కూడా పోలీసు దాడి జరిగి కమాండర్ అమరుడు కావడంతో తాత్కాలికంగా బలగాలను వెనక్కి తీసుకొని ఆ వ్యూహాత్మక పథకాన్ని విరమించుకోవాల్సి వచ్చింది.

ఆపరేషన్ గ్రీన్‌హంట్‌లో భాగంగా పశ్చిమ కనుమల్లో తీవ్రతరమైన శత్రు నిర్బంధం నడుమనే తగిన సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణపర సన్నాహాలు పూర్తి చేసుకొని కా. దేవరాజ్ నాయకత్వంలో కర్నాటక, కేరళ కామ్రేడ్స్ అనేక కష్టనష్టాలు భరిస్తూనే ట్రైజంక్షన్ ఉద్యమ నిర్మాణానికి పూనుకున్నారు. మల్నాడు నుండి బయలుదేరి శత్రుదాడుల నెదిరిస్తూనే నెలల తరబడి ప్రయాణించి ట్రైజంక్షన్ (మూడు రాష్ట్రాల బోర్డర్)కు చేరుకున్నాడు. కా. దేవరాజ్ అక్కడ ఎస్.జడ్.సి.ని ఏర్పాటు చేసి తాను స్వయంగా దాని కార్యదర్శి బాధ్యతలు చేపట్టాడు. ఆ ప్రాంత ప్రజల్లోకి వెళ్లి సర్వే (వర్గపరిశీలన) నిర్వహించి కా. దేవరాజ్ నాయకత్వంలో డాక్యుమెంట్ రూపొందించారు. తన నాయకత్వంలో ఎస్.జడ్.సి. ఆ ప్రాంతంలో సాయుధ గెరిల్లా దళాలను నిర్మించి దీర్ఘకాల సాయుధ పోరాట రాజకీయాలను ఆదివాసీ ప్రజల్లో బహుళ ప్రచారం చేసింది. పార్టీ నాయకత్వాన పి.ఎల్.జి.ఏ. రాజకీయ–సైనిక ప్రచార క్యాంపెయిన్‌ని విజయవంతం చేసింది. ప్రజావిముక్తి గెరిల్లా దళాలు మరింతగా ప్రజలతో సమైక్యమైనాయి. ఈ క్యాంపెయిన్‌లో భాగంగా కొన్ని బడాబూర్జువా, బహుళజాతి కంపెనీల ఆస్థులు ధ్వంసం గావించబడ్డాయి. ట్రైజంక్షన్‌లో ఉద్యమం రివిజనిజానికి వ్యతిరేకంగా ఎక్కుపెట్టబడడంతో అది కేరళ పాలక రివిజనిస్టులకు గొడ్డలి పెట్టుగా మారింది. ఈ క్యాంపెయిన్ అంతటిలోనూ కా. దేవరాజ్ క్రియాశీల భూమిక నిర్వహించాడు. కా. దేవరాజ్ నాయకత్వంలో ఆ ప్రాంత ప్రజల్లోకి వెళ్లి సామాజిక పరిశోధన (వర్గపరిశీలన) నిర్వహించి డాక్యుమెంట్ రూపొందించారు.

కా. దేవరాజ్ విప్లవ కమ్యూనిస్టు పార్టీలతో, ముఖ్యంగా నక్సల్‌బరీతో సి.సి. తరపున చర్చలు జరిపారు. పార్టీల రాష్ట్ర పత్రికలు, ప్రజాసంఘాల పత్రికలు నడిపారు. కేంద్రపత్రికలకు (వ్యాన్‌గార్డ్–పీపుల్స్‌మార్చ్) వ్యాసాలు రాశారు. ఎల్.టి.టి.ఇ. పోరాటం ఓటమి చెందడానికి కారణాలను విశ్లేషించి పీపుల్స్‌మార్చ్ పత్రికలో వ్యాసాలు రాశాడు. దేశంలో సాయుధ పోరాట నిర్వహణకై ఆయుధాలు, మందుగుండు, గ్రెనేడ్స్ తదితరాల వుత్పత్తిలోనూ, సరఫరాల్లోనూ కా. దేవరాజ్ ముఖ్యపాత్ర నిర్వహిస్తూ వచ్చాడు.

2009లో దేశ పాలకవర్గాలు మన పార్టీనీ, దేశవ్యాప్తంగా విప్లవోద్యమాన్ని తుడిచిపెట్టే లక్ష్యంతో గ్రీన్‌హంట్ ఆపరేషన్ పేరుతో పెద్ద దాడిని ప్రారంభించాయి. పశ్చిమ కనుమల ట్రైజంక్షన్‌లో విప్లవోద్యమ నూతన రంగాన్ని ప్రారంభించడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎల్.ఐ.సి. పాలసీలో భాగంగా కుట్ర పన్ని కా. దేవరాజ్‌ను, కా. అజితను పట్టుకొని, చిత్రహింసలకు గురిచేసి ఎదురుకాల్పుల పేరుతో హత్యచేశాయి.

కా. దేవరాజ్ గురించి మరో ముఖ్యమైన అంశం కా. వర్గీస్ వారసునిగా నిలవడం. 50 సంవత్సరాల క్రితం ప్రజల కోసం అమరుడైన వర్గీస్ ఆశయాలను కొనసాగించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆ మార్గంలోనే మన ప్రియతమ నాయకుడు కా. దేవరాజ్ నాయకత్వంలో సాయుధ గెరిల్లా దళాలు ప్రజల వద్దకు వెళ్లగానే వారు చురుకుగా ఉద్యమిస్తున్నారు. నేడు కా. దేవరాజ్, కా. అజితల అమరత్వాన్ని ఎత్తిపట్టి ప్రజలు ముందుకు నడుస్తున్నారు.

వారి ఆశయ సాధనకు దీక్ష బూనుతున్నారు.

కా. దేవరాజ్ అమరత్వం దేశంలోనూ, మరీముఖ్యంగా ట్రైజంక్షన్‌లో మన పార్టీకి పెద్ద నష్టం. భారత విప్లవం ఒక మంచి నాయకుణ్ని కోల్పోయింది. భావజాలపరంగా, సైద్ధాంతికంగా, రాజకీయంగా ఆయన పరిణతి చెందిన కామ్రేడ్. ఆయన చాలా అంతర్గత పోరాటాల్లో పాల్గొన్నారు, వాటిని నిర్వహించాడు. ఆ పోరాటాల్లో ఆయన రాటుదేలాడు. తక్కువ స్వీయాత్మక శక్తులు, తక్కువ వనరులే ఉన్నా గొప్ప ధైర్యంతో, దృఢమైన పట్టుదలతో పనిచేశాడు. ప్రతి ఒక్కరితో కలిసిమెలసి మెలిగేవాడు. పార్టీ కార్యకర్తలలో ప్రజాస్వామిక వాతావరణం పెంపొందించాడు. ప్రజల, విప్లవ కార్యకర్తల విశ్వాసం చూరగొన్నారు. వారి హృదయాల్లో ఎన్నటికీ నిలిచిపోయి ఉంటారు.

పార్టీ సంబంధాలు తెగినా, అక్కడ పార్టీ ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్నప్పటికీ మొక్కవోని విశ్వాసంతో ఆయన వ్యవహరించాడు. ఆయన నిస్వార్థ వ్యక్తి. కమిటీ నిర్ణయించినది ఏదైనా ఆయన తన కర్తవ్యంగా స్వీకరించాడు. భారత విప్లవంలో, ముఖ్యంగా పశ్చిమ కనుమలు, ఏ.పి., తెలంగాణా, దండకారణ్య ఉద్యమాల కామ్రేడ్స్ సదా ఆయన్ని జ్ఞాపకం పెట్టుకుంటారు. ఆయన అంకితభావం, కఠిన శ్రమ, త్యాగనిరతి పార్టీని తప్పక ముందుకు తీసుకెళ్లుతాయి. కా. దేవరాజ్ చెక్కుచెదరని దృఢదీక్ష ప్రస్తుతం జరిగిన భారీ నష్టాన్ని అధిగమించటానికి నిరంతరం కేడర్‌ని ఉత్తేజపరుస్తూనే ఉంటుంది.

ఆయన సాంస్కృతిక రంగంలో పనిచేస్తూ విప్లవ గీతాలు చాలా అనురక్తితో పాడేవాడు. ఆయన నిరంతరం కామ్రేడ్స్‌తో కలిసినప్పుడు వారి ఆరోగ్య, యోగక్షేమాలు తెలుసుకోవడంతో పాటు ప్రతి విషయంలో మంచి సలహాలు ఇచ్చేవాడు. మంచి కామ్రేడ్లీ వాతావరణాన్ని కలుగజేసేవాడు. గెరిల్లా జోన్లలో పర్యటిస్తున్నప్పుడు అక్కడి ఉద్యమంలోని మంచి అంశాలను ఎత్తిపట్టడంతో పాటు నెగెటివ్ అంశాలపై దృష్టి పెట్టి వాటిని సరిచేసేలా రాజకీయ – సైద్ధాంతిక గైడెన్స్ ఇచ్చేవాడు. తనకు తెలిసిన విషయాలు ఇతరులకు ఎంత స్పష్టంగా చెప్పేవారో భేషజం లేకుండా అదే తరహాలో ఇతరుల నుండి నేర్చుకునేవాడు. సాదా సీదా జీవనం, కార్మికవర్గ దృక్పథం ఆయనలో ఉట్టిపడేవి.

ఆయన ఆదర్శాలను ఎత్తిపట్టాల్సిందిగా పార్టీ శ్రేణులన్నింటికీ సి.సి. పిలుపునిస్తోంది. కా. దేవరాజ్ నిరంతరం ప్రదర్శించిన గొప్ప విప్లవ స్ఫూర్తినీ, పట్టుదలనూ, ధైర్యసాహసాలనూ, కఠిన పరిస్థితిలో నిర్భీతితో ఉండే ఆయన కమ్యూనిస్టు ఆదర్శాలను కొనసాగించాలనీ పార్టీ శ్రేణులన్నింటికీ కేంద్రకమిటీ పిలుపునిస్తోంది. ఆయన వేసిన విప్లవ మార్గంలో ప్రయాణిస్తూ నష్టాలను తొలగించుకునేలా ఏటికి ఎదురీదే ప్రయత్నం చేస్తూనే దూరదృష్టి కలిగిన కా. దేవరాజ్‌లా పార్టీ శ్రేణులన్నీ ఎదగాలని కేంద్రకమిటీ ఆశిస్తున్నది. కామ్రేడ్స్ అలా ఎదగడమే ఆయన స్మృతికి గొప్ప నివాళి. పార్టీ కేడర్లకు, అతని కుటుంబానికి సహవేదనను, సంతాపాన్ని తెలుపుతున్నాం.

కా. అజిత (కావేరి)(45) తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైలో పేద కుటుంబంలో జన్మించింది. ఆమె 1980ల చివరిలో విప్లవోద్యమంలోకి అడుగుపెట్టింది. విద్యార్థిగా ఉన్నప్పుడే కా. అజిత 'తమిళనాడు పెన్నూరిమై కజగం' అనే మహిళా సంఘంలో చేరి నాయకురాలిగా పనిచేసింది. మహిళలపై జరిగే హింసకు వ్యతిరేకంగా ఆమె ఎన్నో పోరాటాలకు నాయకత్వం వహించి వారిని విప్లవమార్గంలో నడిపించేందుకు కృషి చేసింది. తమిళనాడులో నిర్బంధం మొదలు కావడంతో 2002లో ఆమె రహస్య జీవితానికి వెళ్లి పట్టణ ప్రజాసంఘాలకు నేతృత్వం వహించింది. ఆమె ట్రేడ్‌యూనియన్ పోరాటాలను నడిపింది. తమిళనాడు పార్టీలో తలెత్తిన అవకాశవాద పంథాకి వ్యతిరేకంగా పోరాడుతూ మన పార్టీ యొక్క సరైన పంథా వైపు దృఢంగా నిలబడింది. తన జీవిత సహచరుడు అవకాశవాదపంథా చేపట్టినప్పటికీ ఆమె విప్లవ పంథా వైపే దృఢంగా నిలబడింది. పురుషాధిపత్యానికి వ్యతిరేకంగా పార్టీ లోపలా, బయటా దృఢంగా అలుపెరుగని పోరాటం చేసింది. 2012లో ఆమె ఎస్.జడ్.సి.లోకి ఎన్నికయ్యింది. కోయంబత్తూర్ అరెస్టుల తర్వాత కా. అజితను కూడా అరెస్టు చేసేందుకు పోలీసులు అనేకసార్లు ప్రయత్నించారు. ఎస్.జడ్.సి. నిర్ణయం మేరకు ప్రజల్ని ఆర్గనైజ్ చేసేందుకు ఆమె ట్రైజంక్షన్ గెరిల్లా దళాల్లో ఉండి పనిచేసింది. కా. అజిత కా. దేవరాజ్‌తో పాటు అమరురాలైంది.

కామ్రేడ్స్ దేవరాజ్, అజితలను మననుండి దూరం చేయడం ద్వారా దోపిడీ పాలకవర్గాలు విప్లవాన్ని ఆపగలం అని పగటి కలలు కంటున్నారు. ఈ కామ్రేడ్స్ అమరత్వం ప్రజా ఉద్యమాలకు, పార్టీకి తీరని నష్టమే అయినప్పటికీ వారు అజరామరంగా మనలో, ప్రజల్లో నిలిచే ఉంటారు. నిరంతరం వారి విప్లవ స్ఫూర్తిని మదిలో నింపుకొని పురోగమిద్దాం. అమరుల ఆశయ సాధనకై అంకిత భావంతో ఉద్యమిద్దాం. అమరుల ఆశయాలను పూరిద్దాం.

**కేంద్రకమిటీ,**

**సి.పి.ఐ. (మావోయిస్టు)**

**(మొదటి పేజీ తరువాయి)**

లో విలీనం చేశారు. అదే క్రమంలో పీపుల్స్‌వార్, ఎం.సి.సి.ల మధ్య ఐక్యతా కోసం కృషి చేసి సెప్టెంబర్21, 2004లో సి.పి.ఐ. (మావోయిస్టు)పార్టీ ఏర్పడడంలో ముఖ్య భూమిక పోషించాడు.

2005లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని రాయపూర్‌లో పోలీసులు అరెస్టు చేసి భద్రాచలంలో అరెస్టు చేసినట్లు చూపి వరంగల్ జైల్లో వేశారు. పదేళ్లకు పైగా జైలులో ఉన్న సమయంలో తీవ్ర అనారోగ్యానికి గురైనాడు. కామ్రేడ్ నారాయణ సన్యాల్ బెయిల్‌పై 2014లో జైలు నుండి విడుదలయ్యారు. అప్పటినుండి కోల్‌కత్తాలోనే ఉంటూ క్యాన్సర్ సమస్యతో బాధపడుతూ ఏప్రిల్ 17, 2017న అమరుడయ్యాడు. కామ్రేడ్ నారాయణ సన్యాల్ ఆదర్శాలను, అమరత్వాన్ని ఎత్తిపడుతూ 'ప్రజా విముక్తి' పత్రికా వినమ్రంగా జోహార్లు అర్పిస్తోంది.

## కాకతీయ మిషన్....పరేషాన్- కే.సీ.ఆర్....రాజరికపు పోకడలు

## అప్పుల ఊబిలో-తెలంగాణ రైతాంగం

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "మిషన్ కాకతీయ" పథకం నత్తనడక నడుస్తూ రాష్ట్రవ్యాప్తంగా చెరువుల పునరుద్ధరణ మందకోడిగా కొనసాగుతుంది. రెండేళ్ల కింద ప్రారంభించిన తొలి విడత పనుల్లోనే వెయ్యికి పైగా చెరువుల పనులు ఇంకా సాగుతుండగా, రెండో విడత చేపట్టిన వాటిల్లో కేవలం పదిశాతం చెరువులే పూర్తయ్యాయి. ఇక ఇప్పటికే ప్రారంభం కావల్సిన మూడో విడతకు అతీగతీ కనిపించడం లేదు. పనుల్లో తీవ్ర జాప్యానికి తోడు అధికారుల అక్రమాలతో "కాకతీయ మిషన్" ప్రభ మసక బారుతుంది.

**భారీ బిల్లులు పెండింగ్:** మిషన్ కాకతీయ తొలి విడతకు సంబంధించి రూ॥200 కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉండగా.... రెండో విడత కింద రూ॥2 వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. మూడు నెలలుగా బిల్లుల చెల్లింపు ప్రక్రియ నిలిచిపోవడం, క్యాలిటీ కంట్రోల్ సర్టిఫికెట్ల జారీలో జాప్యం, పీ.ఏ.వోల్లో వస్తున్న ఇబ్బందులతో కాంట్రాక్టర్ల పనులను మధ్యలో నిలిపివేసినట్లుగా నీటి పారుదల వర్గాల ద్వారా తెలుస్తుంది. మూడో విడత కింద ఇటీవలి వర్షాలకు దెబ్బతిన్న చెరువులు, వర్షాలు సరిగా కురువని మహబుబ్‌నగర్, నల్లగోండ, ఖమ్మం జిల్లాల్లోని చెరువులు కలిపి 3వేల చెరువులను పునరుద్దరించాలని లక్ష్యంగా నిర్ధారించుకున్న వాటి అతీగతీ లేదు. జనవరి నాటికే చెరువుల ప్రతిపాదనలు సీ.ఈ కార్యలయానికి చేరాల్సి ఉన్న ఆ ప్రక్రియే మొదలు కాలేదు.

**ఇంత మంద కోడిగానా...?** "మిషన్ కాకతీయ" పథకంలో రెండేళ్ల కింద తొలి విడతగా 9,586 చెరువుల పునరుద్ధరణ లక్ష్యంగా పెట్టుకోగా... అందులో 8,120 చెరువుల పనులను రూ॥ 2,596 కోట్లతో చేపట్టారు. ఇందులోను 8,043 చెరువు పనులనే ప్రారంభించగా... ఇప్పటి వరకు 6,939 చెరువులు మాత్రమే పూర్తయ్యాయి. మరో 1,104 చెరువుల పనులు ఇంకా కొనసాగుతున్నాయి. ఇక రెండో విడతలో 1,193 చెరువులను లక్ష్యంగా పెట్టుకోగా 9,030 చెరువులకు పరిపాలన అనుమతులు మంజూరు చేసి, రూ॥ 1,744 కోట్లతో 8,701 చెరువుల పనులను మొదలు పెట్టారు. వీటిలో ఇప్పటి వరకు రూ॥ 272 కోట్ల విలువైన 1,536 పనులు మాత్రమే పూర్తయ్యాయి. మిగత 7,165 చెరువుల పనులు సాగుతూనే ఉన్నాయి. వీటి పూర్తికి ఈ ఏడాది మార్చిని తుది గడవుగా విధించినప్పటికి పూర్తయ్యే అవకాశాలు కానరావడం లేదు.

**పదేళ్లయిన పూర్తి కాని రిజర్వాయర్...చేతులెత్తేసిన కాంట్రాక్టు సంస్థలు:** ఏళ్ళు వస్తున్నాయ్.... పోతున్నాయ్! ఒకటో కృష్ణుడు, రెండవ కృష్ణుడు,...మూడో కృష్ణుడు అన్నట్లు కాంట్రాక్టర్లు వస్తున్నారు! పోతున్నారు. కోట్లు ఖర్చయ్యాయి. నీళ్లు పోతున్నాయ్! మిడ్‌మానేర్ రిజర్వాయర్ నిర్మాణం మాత్రం మధ్యలోనే మిగిలిపోయింది. పదేళ్ళలో మట్టి పని దాదాపు 50శాతం స్పిలివే పనులు కేవలం 25శాతం మాత్రమే జరిగాయి. ఇప్పటి వరకు రూ॥255.58 కోట్లు ఖర్చయ్యాయి. కాంట్రాక్టులు తీసుకున్న సంస్థలు పనులు చేయలేదు. ఇపుడు కట్టలు తెగిపోయి... ఏకంగా 40 వేల ఎకరాలను సస్యశ్యామలం చేసే దాదాపు 4 టీ.ఎం.సి.ల నీరు వృధాగా గోదావరి నదిలో కలిసిపోయాయి.

**అధికారుల అక్రమాలతో:** ఇప్పటికే వేగం తగ్గిన పనులకు తోడు అధికారుల అక్రమాలు ''మిషన్ కాకతీయ'' ప్రతిష్టను మసకబారుస్తున్నాయ్. ఇప్పటికే కాంట్రాక్టర్ల నుంచి లంచాలు తీసుకుంటూ నలుగురు అధికారులు (ఏ.సి.బీ.)కి చిక్కగా... అంచనాల తయారీలో ఇష్టారాజ్యం, చేయని పనిని చేసినట్లుగా చూపడం, తక్కువ పనులను ఎక్కువ చేసి చూపడం వంటి కారణాలతో నలుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. మరో 12 మంది అధికారులపై క్రిమినల్ చర్యలకు సిఫార్సులు కూడా వచ్చాయి. నిర్మల్ జిల్లా, ఖానాపూర్ నియోజక వర్గంలో అవకతవకలపై విజిలెన్స్ విచారణ జరుపుతుండగా, ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి నియోజక వర్గ పరిధిలో టేకులపల్లి సర్కిల్‌లో జరిగిన అవకతవకలకు బాధ్యుడిని చేస్తూ ఒక ఇ.ఇ.ని అరెస్టు చేయడం శాఖలో చర్చనీయాంశంగా మారింది.

**అప్పుల కుప్ప... గ్రామీణ భారతం:** పట్టణ ప్రాంతాలతో పోలిస్తే-గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాల అప్పుల భారం ఎక్కువగా ఉంది. జాతీయ శాంపిల్ సర్వే (ఎన్.ఎస్.ఎస్.) సంస్థ ఒక సర్వే చేసి ఈ మేరకు ఒక నివేదిక రూపొందించింది. ఈ నివేదిక ప్రకారం గ్రామాల్లో నూటికి 31.4శాతం కుటుంబాలు ఏదో ఒక అవసరం కోసం అప్పులు తీసుకున్నాయి. పట్టణ ప్రాంతాల్లో ఇది 22.4శాతం మాత్రమే. అయితే గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంత కుటుంబాలపై అప్పుల భారం ఎక్కువగా ఉంది. అప్పులు చేసిన వారిలో పట్టణ ప్రాంతంలో ఒక్కో కుటుంబంపై సగటున రూ॥3.78లక్షల అప్పు ఉంటే, గ్రామీణ ప్రాంతంల్లో ఇది రూ॥1,03లక్షలు మాత్రమే. దేశవ్యాప్తంగా 4,529 గ్రామాలు, 3,507 పట్టణ ప్రాంతాల్లోని 1,10,800 కుంటుంబాలను సర్వే చేసి (ఎన్.ఎస్.ఎస్.) ఈ నివేదిక రూపొందించింది. అప్పులు చేసిన వారు చేయని వారి అస్తులను పరిగణనలోకి తీసుకుంటే 90శాతం ఆస్తులు భూములు, భవనాల రూపంలోనే ఉన్నాయని ఆ సర్వే పేర్కొంది. రాజ్యసభలో కేంద్ర వ్యవసాయ శాఖ సహాయమంత్రి అహ్లువాలియా ఇచ్చిన వివరాల ప్రకారం.. 10 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతులకు కూడా రుణ బాధలు తప్పడం లేదు. రాష్ట్రాల పరంగా చూస్తే రైతు కుటుంబాల అప్పులో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉండగా, తెలంగాణ రెండో స్థానంలో ఉంది. ఇక, ఈశాన్య రాష్ట్రాలైన మిజోరాం, మేఘాలయా, మణిపూర్‌లలో రైతుల పరిస్థితి అశాజనకంగా ఉండడం గమనార్హం.

**కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయ-మిడ్‌మానేర్**

తెలంగాణ బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు ఉద్దేశించిన కాళేశ్వరం ప్రాజెక్టుకు మిడ్‌మానేరు గుండెకాయ వంటిది. కరీంనగర్, వరంగల్, మెదక్, నిజామాబాద్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు నీటిని తరలించడానికి మధ్యమానేరు ప్రాజెక్టు జల కూడలిగా ఉంది. దాని పనులు పూర్తయితే తప్పా, ప్రభుత్వం తలపెట్టినట్లు 20

రిజర్వాయర్లకు 160 టి.ఎం.సి.ల. నీటి తరలింపు సాధ్యం కాదు. అందుకే, మధ్యమానేరు నిర్మాణం పూర్తి చేయడం ప్రథమ ప్రాధాన్యంగా మారింది. మిడ్‌మానేరు నుంచే మలక్‌పేట, అనంతగిరి, ఇమామ్‌బాద్, మల్లన్నసాగర్, కొండపోచయ్య సాగర్, బస్వాపూర్, గంధమల, కొండమ్మ చెరువు, మెతే, గుజ్జుర్, కటేవాడి, తడమడ్ల, తిమ్మక్కపల్లి, కచ్చాపూర్, ఇసాయిపేట, కేశవాపూర్ రిజర్వాయర్లతో పాటు కరీంనగర్ జిల్లాలోని గౌరవెల్లి, గండిపల్లి రిజర్వాయర్లకు 160 టి.ఎం.సి.ల నీరు తరలించాలని ప్రణాళిక రూపొందించారు. 2018 నాటికి కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మూడు బ్యారేజీలు, పంప్‌హౌస్‌లను పూర్తి చేస్తామంటున్న ప్రభుత్వం ముందుగా మధ్యమానేరు ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. 2006లో 339.39 కోట్ల రూ॥లు ఉన్న అంచనా వ్యయం 2010-11లో 454 కోట్లకు పెరిగింది. మళ్లీ కాంట్రాక్టు రద్దు చేసి ఇతరులకు అప్పగిస్తే ఈ వ్యయం మరో 100 కోట్లకు పెరిగే అవకాశం ఉంది.

**దళితుల భూమికి రక్షణ లేదా..?**

దాశరథి సోదరులను తెలంగాణ సమాజానికి అందించిన మహబూబాబాద్ జిల్లా చిన్న గూడురు గ్రామంలో ఊరుమ్మడి చెరువుకు చెందిన భూములు విషయంలో అధికారులు, అక్రమ పట్టాదారులు కలిసి చేసిన మాయ లబ్ధిదారుల పాలిట శాపంగా మారింది. ఈ ఊరుమ్మడి చెరువులో మాజీ పట్వారీలు రావుల రంగారెడ్డి 28 ఎకరాల 32 గుంటలను (సర్వే నెంబరు 153), రావుల రవీందర్ రెడ్డి 18 ఎకరాల 11 గుంటలు (స.నెం.152), కొక్కరేణి జోగారావు 41 ఎకరాల 3 గుంటలు (సర్వే నెం.157), పొన్నాల కిష్టయ్య 10 ఎకరాల 25 గుంటల (సర్వే నెం.151)ను కేవలం పలుకుబడే అర్హతగా స్వాధీనం చేసుకొని అక్రమంగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందారు. ఈ అక్రమాలకు మరింత మద్దతు కూడగట్టేందుకు వీలుగా కుమ్మరి, కమ్మరి కులాల వారికి కూడా స.నెం.154లో 18 ఎకరాల 26 గుంటలను పట్టా కాలమ్ చేర్చారు. చెరువుకు చెందిన భూమి అంతా ఒకే నెంబర్‌పై ఉంటుంది. కానీ, చెరువు మొత్తం విస్తీర్ణంలో ఈ విధంగా 117 ఎకరాల 17 గుంటలను కాజేసి దానిపై పలు నెంబర్లలను సృష్టించారు. ఈ కారణంగా చెరువు భూమి ప్రభుత్వ రికార్డుల్లో 30 గుంటలు మాత్రమే ఉంటే, నీటి పారుదల శాఖ రికార్డులో మాత్రం చెరువుకు చెందిన భూమి మొత్తం ప్రభుత్వం ఆధీనంలోనే ఉన్నట్టు చూపెడుతున్నాయి. నిజానికి అధికారులు ఈ దురాక్రమణపై విచారణ జరిపి, పట్టాపాసు పుస్తకాలను రద్దు చేసి చెరువు భూములను ఊరుమ్మడి అస్తిగా ప్రకటించవలసి ఉంది. కానీ, ప్రభుత్వం దళితుల కోసం ఏర్పాటు చేసిన భూ కొనుగోలు పథకానికి అధికారులు ఈ భూమినే కొనుగోలు చేసారు.

**కే.సీ.ఆర్ రాజరికం:**

తెలంగాణలో మళ్ళీ రాజరికపు పోకడలు స్పష్టంగా కనబడుతున్నాయి. అలనాటి రాజరికపు నకలు తెలంగాణ రాష్ట్రంలో నేడు పాదుకుంటున్నాయి. కుటుంబ పాలన కొనసాగుతున్నది. (తండ్రి, బిడ్డ, అల్లుడు, కొడుకు) చైతన్యానికి, పోరాటాలకు, త్యాగాలకు నెలవైన తెలంగాణ గడ్డపై నియంతృత్వ నిరంకుశ పాలన వేళ్లునుకుంటుంది. వందలాది అమర వీరులు ధారపోసిన నెత్తుటి చుక్కల సాక్షిగా ఉద్భవించిన తెలంగాణ రాష్ట్రం గారడి మాటలతో ప్రజలను బురిడీ కొట్టించిన టి.ఆర్.ఎస్. అధినేత కే. చంద్రశేఖర్‌రావు చేతికి చిక్కింది. రాజులు పిశాస పురుషులు. రాజ్యంలో ప్రజలు కరువు కాటకాలకు లోనైనా, దారిద్ర్యం తాండవించినా అవేమి పట్టకుండా పన్నులు రాబట్టుకొని ఆకాశాన్నంటే కోటలు (నివాసాలు) కట్టుకోని అందులో జల్సాలు చేసేవారు. ఇపుడు కే.సీ.ఆర్. చేస్తున్నది అదే. సంపన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసాడు. ప్రపంచబ్యాంకుకు తాకట్టు పెట్టాడు. రుణభారంతో రైతన్న అష్ట కష్టాలు పడుతూ వ్యవసాయరంగం కుదేలవుతుంటే, మరోక వైపు రైతులు ఆత్మహత్యలు చేసుకొని చనిపోతున్నారు. వీటన్నింటిని కే.సీ.ఆర్. పట్టించుకోకుండా-సమీక్షలతో కాలయాపన చేస్తున్నాడు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని నమ్మిన 'యువత'ను నట్టేట ముంచాడు. ఇటీవల "నిరుద్యోగ జే.ఎ.సి" ఆధ్వరంలో "చలో హైదరాబాద్" కార్యక్రమం తలపెడుతే వేలాది మందిని రాష్ట్రవ్యాప్తంగా అరెస్టులు చేసి సభకు పర్మిషన్ నిరాకరించాడు. కోదండరాం ఇంటి మీద దాడి చేసి-ఇంటి తలపులను పగులకొట్టి అర్ధరాత్రి అరెస్టు చేసారు. ఈ విధంగా కే.సీ.ఆర్ నియంత పోకడలను కొనసాగిస్తున్నాడు.

తెలంగాణ కోసం ప్రాణాలు ధారపోసిన కుటుంబాలను నిలువునా మోసం చేస్తున్నాడు. సకల జనుల సర్వేను గోదావరిలో కలిపాడు. డబుల్ బెడ్‌రూమ్ అంటూ జన సమ్మోహన హామితో ఓట్లు రాబట్టుకున్న కే.సీ.ఆర్ 3 సం॥రాలు అవుతున్నా 500 ఇండ్లు నిర్మించకుండా, 400 కోట్లకు పైగా విలువైన స్థలంలో 50 కోట్లకు పైగా జైపూర్ రాజుల కోటలను తలపించే ఇళ్లను మాత్రం నిర్మించుకున్నాడు. తన పాలనతో ప్రజలకు ప్రగతి ఫలాలు అందించలేని కే.సీ.ఆర్. కోట్ల రూపాయాలు వెచ్చించి నిర్మించుకున్న గృహానికి "ప్రగతిభవన్" అని పేరు పెట్టుకున్నాడు. క్యాంపు ఆఫీసులో జనాన్ని, ఆఖరికి ఎం.ఎల్.ఎ.లను, మంత్రులను కూడా కలవని కే.సీ.ఆర్. అందులో ఒక భవనానికి "జనహిత" అని పేరు నామకరణం చేసుకున్నాడు.

మరి కే.సీ.ఆర్ చేస్తున్నది ఏమిటి? 400 కోట్లకు విలువైన 10 ఎకరాల భూమిలో 50 కోట్లకు పైగా ప్రజాధనంతో ఇల్లు నిర్మించుకున్నాడు. ఈ కే.సీ.ఆర్. బంగారు తెలంగాణను నిర్మిస్తాడా? జ్యొతిష్యులు (చిన్న జియ్యర్ స్వామి) చెప్పారని ఒక సారి తెల్ల కాన్వాయ్, మరోక సారి నల్ల రంగు కాన్వాయ్ మరోసారి తెల్ల రంగు కాన్వాయ్ ఇదేనా బంగారు తెలంగాణకు ద్వారాలు? ఇపుడు ఉన్న ముఖ్యమంత్రి నివాసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి పనిచేసిన వారికి సరిపోయింది. కానీ 10 జిల్లాలు ఇపుడు 31 జిల్లాలు అయిందని కే.సీ.ఆర్ భారీ బహుళ అంతస్తుల నిర్మాణాలు చేసుకున్నాడు. వీటన్నింటిని రాజరికపు పోకడలు కాకపోతే ఏమంటాం?

తెలంగాణ ప్రజలు చైతన్యానికి, పోరాటాలకు, త్యాగాలకు గుర్తులు. పీడిత తాడిత ప్రజలు కే.సీ.ఆర్ పాలనకు వ్యతిరేకంగా పోరాడుతారు. మళ్ళి కే.సీ.ఆర్ దొరతనంపై తిరుగుబాటు చేసి విజయం సాధిస్తారు.

★

# సెప్టెంబర్ 2న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసిన సింగరేణి కార్మికులకు విప్లవ జేజేలు

సెప్టెంబర్ 2న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసి సింగరేణి కార్మికుల శక్తిని, ఐక్యతను చాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వణుకును పుట్టించారు. ఇదే పోరాట స్ఫూర్తితో వారసత్వ ఉద్యోగాల హక్కు కొరకు, డిపెండెంట్ ఉద్యోగాల కొరకు, ఎంప్లాయిమెంట్ పునరుద్దరణ కొరకు, డిస్‌మిస్డ్ కార్మికుల ఉద్యోగాలకై, 10వ వేజ్ బోర్డ్ కొరకు, పెన్షన్ పెంపుదల గ్రాట్యూటీపై సీలింగ్ ఎత్తివేత, మార్కెట్ ధరలకు అనుకూలంగా జీతల పెరుగుదల, ఇన్‌కంటాక్స్ రద్దు, బొగ్గు గనుల ప్రైవేటీకరణ, అవుట్ సోర్సింగ్‌ల రద్దు, కాంట్రాక్టు, ప్రైవేట్ నియమాకాలకు వ్యతిరేకంగా తదితర డిమాండ్ల సాధన కోసము సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి.



గోదావరిఖనిలో ప్రదర్శన నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులు

తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన సింగరేణి కార్మికులను ముఖ్యమంత్రి కే.సీ.ఆర్. మోసపూరితంగా వంచించుతున్నాడు. 50 భూ గర్భ గనులను తవ్వించి, లక్ష ఉద్యోగాలు ఇస్తానని వాగ్దనం చేసి, 19 గ్రామాలను స్మశాన వాటికగా మార్చే ఓపెన్‌కాస్ట్ గనులకు అనుమతులు మంజూరు చేసాడు. నిరుద్యోగ కార్మిక బిడ్డలు ఉద్యోగాల కొరకు తమ నిరసన గళాలను విప్పుతే టీ.బీ.జీ.కే.ఎస్. గూండాలతో నిరుద్యోగ యువకులపై నిసిగ్గుగా దాడులు చేపిస్తున్నాడు.

తెలంగాణలోని గోదావరి తీర ప్రాంతంలో బొగ్గు గనులు అపారంగా విస్తరించి ఉన్నాయి. వందేళ్లకు పైగా సరిపడా బొగ్గు నిక్షేపాలు ఉన్నాయి. 10,528 మిలియన్ టన్నుల బొగ్గు, నిల్వలుండగా సింగరేణి ఆధ్వర్యంలో 1,249 మిలియన్ టన్నుల బొగ్గును వెలికి తీసారు. సాంప్రదాయక బొగ్గు బావుల ద్వారా మరో 150 సంవత్సరాలకు పైగా బొగ్గు ఉత్పత్తిని కొనసాగించవచ్చు. సింగరేణి యాజమాన్యం, కార్పోరేట్ శక్తులు, పాలక వర్గాలు, కలిసి 20, 30 సంవత్సరాలలో ఓపెన్‌కాస్ట్‌ల ద్వారా బొగ్గు నిక్షేపాలను వెలికి తీసి లక్షల, కోట్ల రూపాయలను లాభాలుగా సంపాదించాలని దూరాశతో కుట్ర చేస్తున్నారు. ఈ కుట్రలను కార్మికవర్గం సంఘటిత శక్తి ద్వారా తిప్పి కొట్టాలి.

ఎన్నికలకు ముందు కే.సీ.ఆర్. ఓపెన్‌కాస్ట్‌లను అడ్డుకుంటాను, ఎన్నికల్లో గెలుస్తే ఓపెన్ కాస్టులను రద్దు చేస్తానని వాగ్దనం చేసిండు. ఇప్పుడెమో మొసలి కన్నీళ్లు కారుస్తూ, సమైక్య రాష్ట్రంలో సింగరేణి కాలరీస్‌ను ఆంధ్ర పాలకులు ధ్వంసం చేసారని కార్మికులంతా తెలంగాణ వారైతే అధికారులంతా ఆంధ్రకు చెందిన వారని, నాడు 1 లక్ష 20 వేల కార్మికులు ఉంటే 50 వేలకు తగ్గించినారని, వీటితో పాటు సర్‌సిల్క్, రామగుండం, ఎఫ్.సి.ఐ., ఆజాంజాహి, బోధన్ షుగర్, ఆల్విన్ వంటి ఎన్నో సంస్థలను మూసివేశారని తెలంగాణలో సింగరేణి, ఆర్.టీ.సీ., ఎలక్ట్రిసిటీ లాంటి పెద్ద కార్పోరేషన్‌లను ధ్వంసం చేసారని, ఇప్పుడు తెలంగాణ సాధించుకున్నం, కార్మికుల జీవితాలలో వెలుగులు నింపుతానని, సింగరేణి అద్భుత సంస్థ దీన్ని మరింత అభివృద్ధి చేస్తా, అందరు సహకరించాలి అంటూ మరో వైపు ఆస్ట్రేలియ, అమెరికా, దక్షణాఫ్రికా, చైనా, ఇండోనేషియా, జర్మనీ, ఫ్రాన్స్, ఇంగ్లండ్, కెనడాలలో బొగ్గు వ్యాపారానికి అధిక లాభాలు వస్తాయి. సింగరేణితో కలిసి పని చేయడానికి 13 బహుళ జాతి కంపెనీలు ముందుకు వస్తున్నాయి. వాటికి సింగరేణిని అప్పగించి బొగ్గు నిక్షేపాలను వెలికి తీసి సామ్రాజ్యవాదులకు అప్పగిద్దామని చెప్పకనే చెపుతుండు.

ఓపెన్‌కాస్ట్‌ల గనులతో ఆ ప్రాంతం బొందల గడ్డగా మారుతాదనేది వాస్తవమే అంటూ, ఓపెన్‌కాస్ట్‌లను ఒక భూతంగా చిత్రికరించారు. ఓపెన్‌కాస్ట్‌ల వల్లనే అధిక లాభాలు వస్తున్నాయి. ఈ విషయం కోల్ ఇండియా కూడ ధృవపరిచింది. భూ గర్భ గనులతో నష్టాలు (తక్కువ లాభాలు) వస్తున్నాయి. అభివృద్ధి జరగాలంటే భూ గర్భ గనులతో సమాంతరంగా ఓపెన్‌కాస్ట్ గనులు రావలిసి ఉంది. భూ గర్భ గనులతో వస్తున్న నష్టాన్ని ఓపెన్‌కాస్ట్ గనుల ద్వారా పూడుస్తూ సంస్థ ముందుకు పోతోంది. భూ గర్భ గనులను కొనసాగిస్తాం. సింగరేణిని విస్తృతం చేస్తాం. 5 ఏళ్లలో 20 ఓపెన్‌కాస్ట్ గనులు, 11 భూ గర్భ గనులు ప్రారంభిస్తాం. 11,621 కొత్త ఉద్యోగాలు ఇస్తామని గారడి మాటలతో సింగరేణి కార్మికులను, తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నాడు.

ఒక వైపు ఓపెన్‌కాస్ట్ గనుల ద్వారా నష్టం వాటిల్లుతుందని చెపుతూనే, మరోవైపు ఓపెన్ కాస్ట్‌ల ద్వారా లాభాలు వస్తాయని, అందుకు అందరు సహకరించాలని, లాభాల కొరకు నష్టాలను భరించాలి అంటుండు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తెస్తానన్న బంగారు తెలంగాణ ఇదే కాబోలు.

ఓపెన్‌కాస్ట్ గనులతో రైతాంగం భూములు కోల్పోయి నిర్వాసితులవుతారు. గ్రామాలకు గ్రామాలు కనుమరుగవుతాయి. పర్యావరణం దెబ్బతింటుంది. పశు పక్షాధులు మరణిస్తాయి. ఎటు చూసిన బొందల గడ్డలే దర్శనమిస్తాయి. నిరుద్యోగం పెరిగి పోతుంది. కార్మికులు వీధుల పాలవుతారు. దుమ్ము, దూళితో రోగాల బారినపడి జీవత్సవంలా బ్రతుకుతారు. ఇది జగమెరిగిన సత్యం. ఇంతటి జీవ విధ్వంసాన్ని కలిగిస్తున్న ఓపెన్‌కాస్ట్ గనుల రద్దుకై సాంప్రదాయక బొగ్గు

బావుల కొరకు కార్మికులంత సంఘటిత శక్తితో పోరాడాలి. ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు మొసలి కన్నీళ్లకు మోసపోయి, గారడి మాటలను నమ్మితే భావితరాలకు భవిష్యత్తు ఉండదు.

## గుడ్డు, రొట్టె, బెల్లం, నూనె, డస్ట్ ఫ్రూఫ్‌లు బందు చేసిన యాజమాన్యం:

గనుల్లో పనిచేసే కార్మికులకు ఆరోగ్యాలు పాడు కాకుండా వుండడానికి కార్మికులకు గుడ్డు, రొట్టె, బెల్లం, నూనె, డస్ట్ ఫ్రూఫ్‌లు గతం నుండి ఇచ్చే వాళ్లు. భూ గర్భంలో రక్తాన్ని సెమటగా మార్చి బొగ్గును ఉత్పత్తి చేసి అలసి పోయిన కార్మికులు గని లోపలి నుండి బయటకు వచ్చిన తర్వాత గుడ్డు, రొట్టె తినడంతో కొంత అలసట తీరేది. బొగ్గును తీయడానికి బ్లాస్టింగ్ ద్వారా కూల్చుతారు. బ్లాస్టింగ్ జరిగినపుడు విపరీతమైన దుమ్ము, దూళి పేరుకపోయి కార్మికుల శరీరాలకు అంటుకుంటుంది. శ్వాస పీల్చినపుడు కడుపులోకి పోతుంది. బెల్లం తినడంతో కడుపులో ఉన్న దుమ్మును క్లీన్ చేసి మల విసర్జన ద్వార బైటకు వెలుతుంది. శరీరానికి అంటిన దుమ్ము ఎంత కడిగిన పేలిపోతుంది. అందుకని నూనె శరీరానికి రాసుకోవడంతో కొంత ఉపశమనం కలుగుతుంది. డస్ట్ ఫ్రూఫ్‌లతో దుమ్ము కడుపులోకి పోకుండా ఉండెది. సింగరేణి యాజమాన్యం కార్మికుల ఆరోగ్యాలను పట్టించుకోకుండా కార్మికులకు ఇచ్చే గుడ్డు, రొట్టె, బెల్లం, నూనె, డస్ట్ ఫ్రూఫ్‌లు 2 దశాబ్దాలుగా బందు చేశారు. కార్మిక హక్కుల కొరకు పోరాడుతున్నామని ఫోజులు కొడుతున్న జాతీయ సంఘాల నాయకులు, టీ.బీ.జీ.కే.ఎస్. నాయకులు బొగ్గు బావుల్లో రక్షణ చర్యలు చేపట్టాలని, గనుల శాఖ నిబంధనలను అమలు పరచాలని, కార్మికులపై అధికారుల వేదింపులు మానుకోవాలని, కార్మికుల స్థితిగతులు మెరుగు పర్చాలని, కార్మికులకు ఆరోగ్య భద్రత కల్పించాలని యాజమాన్యాన్ని నిలదీయవల్సింది పోయి, యాజమాన్యంతో లాలూచి పడి కార్మికులకు ద్రోహం తల పెట్టారు.

కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు గనుల్లో, కార్ఖానాల్లో, ఫ్యాక్టరీల్లో, పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులు రక్తాన్ని సెమటగా మార్చి ఉత్పత్తులు సృష్టిస్తున్నారని, ఇది దేశానికి గర్వకారణమంటూ కార్మికుల కష్టాలను, కన్నీళ్లను కడతెరుస్తామని, కార్మికుల జీవితాలలో వెలుగులు నింపుతామని కల్లబొల్లి మాటలతో కపట ప్రేమను ఒలకబోస్తు కార్మికుల జీవితాలతో చేలగాటం ఆడుతుంద్రు. భారత పాలకవర్గాలు సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలకు లాభాలు చేకూర్చే విధంగా చట్టాలను మార్చటానికి కార్మిక చట్టాల సవరణ పేరుతో కార్మిక హక్కులను కాలరాచే నల్ల చట్టాలను తీసుక రావాడానికి కుట్ర చేస్తున్నాయి. భారత పాలకవర్గాల కుట్రలను ఎండగడుతూ, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా భారత కార్మికవర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి.

## లాభాల వేటలో కార్మికుల భద్రతలను విస్మరించిన సింగరేణి యాజమాన్యం-పాలక వర్గాలు.

సింగరేణి కార్మికులు నరక కూపం లాంటి చీకటి భూ గర్భంలోకి వెళ్లి తమ ప్రాణాలను పనంగా పెట్టి భూమి పొరలను తొలచి నల్ల బంగారాన్ని వెలికితీసి లోకానికి వెలుగులు పంచుతారు. కార్మికుల ఆరోగ్యాలకు భద్రత కల్పించాల్సిన యాజమాన్యం, పాలకవర్గాలు గనుల శాఖ నిబంధనలను తుంగలో తొక్కి కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.

బొగ్గు బావుల్లో రక్షణ చర్యలు నిరంతరం చేపట్టాలి. యాజమాన్యం రక్షణ చర్యలను విస్మరించడంతో కార్మికల మరణాలు, ప్రమాదాలు నిరంతరం కొనసాగుతున్నాయి. మైన్స్ రూల్ ప్రకారం స్వచ్ఛమైన గాలి, మంచి నీరు, శానిటేషన్ అమలు చేయాలి. యాజమాన్యం లాభాలే ధ్యేయంగా కార్మికుల రక్షణ చర్యలు పట్టించుకొక గనుల శాఖ నిబంధలను గాలికి వదిలేసింది. పాలకవర్గాలు నిమ్మకు నీరెత్తినట్టు చోద్యం చూస్తూ కూర్చున్నవి.

ప్రైవేటీకరణలో భాగంగా 1లక్ష 20వేల మంది వున్న కార్మికులను 56వేలకు కుదించి వేసినారు. నూతన రిక్రూట్‌ను రద్దు చేయడంతో 50యేళ్లకు పై బడిన వారు ఎక్కువ శాతం ఉన్నారు. చాలా మంది కార్మికులు భూ గర్భ గనుల్లో భరించలేని అత్యధిక వేడిని తట్టుకొని గాలి, దుమ్ము, దూళితో పోటి పడుతూ నల్ల బంగారాన్ని వెలికి తీస్తున్న కార్మికులకు గనుల్లో సరైన సదుపాయాలు లేకపోవడంతో రోగాల పాలవుతున్నారు. ఈ మధ్య కాలంలో 56వేల మంది కార్మికులకు ఆరోగ్య పరీక్షలు చేసి 46వేల మంది కార్మికులకు ఆందోళనకర జబ్బులున్నాయని వైద్య బృందాలు తేల్చి చెప్పారు.

సింగరేణి యాజమాన్యం కార్మికుల ఆరోగ్యాలను పట్టించుకోకుండా అధిక లాభాలే పరమావధిగా అధికారులు ఇష్టా రాజ్యంగా షిఫ్టులను మార్చి షిఫ్టు మధ్యలో మరో షిఫ్టు ఫ్రీ షిఫ్టు, మిడత షిఫ్టుల పేరుతో ప్రత్యేక షిఫ్టులను పెడుతూ కార్మికులను మానసికంగా హింసిస్తూ, మనోవేదనకు గురి చేస్తున్నారు.

ఈ అసాదారణ షిఫ్టులతో పౌష్టిక ఆహారం లేక, నిద్రలేమితో, శరీరానికి రెస్టు లేక, అలసి పోయి కార్మికులు శక్తి సామర్థ్యాలను కోల్పోతున్నారు. మరి కొందరు కార్మికులు గాలి లేక, ఊపిరి ఆడక, గుండె ఆగి మరణిస్తున్నారు. ఇటీవల ఆర్కే-5 గనిలో 54ఏళ్ల కార్మికుడు మరణించాడు. గత రెండేళ్లలో 12మందికి పైగా కార్మికులు విధి నిర్వహణలో మరణించారు. మంచిర్యాల, కుమురం భీం, పెద్దపల్లి, జయశంకర్, భద్రాద్రి, ఖమ్మం జిల్లాల్లో 11ఏరియాల్లో 28 భూ గర్భ గనుల్లో, 16ఓపెన్‌కాస్ట్ గనుల్లోని కార్మికులు దుర్భరమైన పరిస్థితులలో బొగ్గు ఉత్పత్తిని కొనసాగిస్తున్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో అధ్వానంగా మారిన ఆస్పత్రులు:

కార్మికులకు, కార్మిక కుటుంబాలకు, కార్మిక ప్రాంతంలో జీవిస్తున్న ప్రజలు అస్వస్థకు గురైనా, అనారోగ్యం పాలైనా, గనుల్లో ప్రమాదాలు జరిగినా వెంటనే వైద్య సదుపాయం అందించడానికి కార్మికుల పోరాటం

ఫలితంగా కాలరీస్ ప్రాంతంలో సింగరేణి హస్పిటల్స్ ఏర్పాటు చేసినారు. అవి పేరుకే హాస్పిటల్స్. వైద్య స్టాఫ్ ఉండదు. మందులు, సూదులు వుండవు. మందులు సూదులు వుంటే చెక్ చేయడానికి డాక్టర్, సూదిలేయడానికి నర్స్, గాయాలకు మందు రాసి, పట్టీలు కట్టడానికి వార్డ్ బాయ్‌లు, రక్తం, మూత్రం పరీక్షలు, స్టూల్ టెస్టులు చేయడానికి ఫార్మసిస్టులు ఉండరు. సీరియస్‌గా ఉన్న కార్మికున్ని అడ్మిట్ చేసుకోవడానికి పడక గది కూడ లేదు. సింగరేణి గనుల్లో నల్ల బంగారం కనక వర్షం కురిపిస్తుంటే కళ్లు మూసక పోయిన కంపనీ యాజమాన్యం కార్మికుల ఆరోగ్యాల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. యాజమాన్యం తొత్తులైన అధికార్లు ఇష్టారాజ్యంగా హాస్పిటల్స్‌ను అవినీతి నిలయాలుగా మార్చివేశారు. లంచాలకు రుచిమరిగిన డాక్టర్లు కార్మికుల ఆరోగ్యాలు బాగు కాకున్నా, ఫిట్ సర్టిఫికెట్ ఇచ్చి బలవంతంగా పనులకు పంపిస్తున్నారు. అధికార్లు, డాక్టర్లు మందుల కంపనీలతో ఒప్పందాలు చేసుకొని లేని మందులకు బిల్లులు చూపించి లక్షల రూపాయాల కుంభ కోణాలకు పాల్పడుతున్నారు. ఇదే అదునుగా గల్లికి ఒక ఆర్.ఎం.పి., పి.ఎం.పి.లు పుట్టుకొచ్చినారు. సింగరేణి హస్పిటల్స్ డాక్టర్ సరిగా చూడక, మందులు లేక కార్మికులు ప్రైవేట్ డాక్టర్ల (ఆర్.ఎం.పి., పి.ఎం.పి.) వద్దకు వెలితే కార్మికుల అనారోగ్యాలను సొమ్ము చేసుకొని అందినకాడికి దండుకుంటున్నారు.

సింగరేణి మెడికల్ కుంభకోణంలో 'సలీం మరణ వాంగ్మూలం' తొక్కిపెట్టి యాజమాన్యం, పాలకులు, పోలీసులు అసలు నేరస్తులను కాపాడుతున్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడ లేదు. సింగరేణి యాజమాన్యం హస్పిటల్స్‌ను బాగుచేసి, ఖాలీగా వున్న పోస్టులను భర్తీ చేసి మెరుగైన వైద్య సహాయం అందించి కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడల్సింది పోయి, సింగరేణి ఆసుపత్రుల్లో స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నిషియన్లు, వైద్యులు, సిబ్బంది నియామకాలను కాంట్రాక్టు పద్ధతిలో తీసుకోవాలని పథకాలు రూపొందిస్తున్నారు. మరో వైపు ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు 500 పడకల సామర్థ్యంతో సింగరేణికి వైద్య కళాశాలను కట్టిస్తా అని డాంబికాలు పలుకుతున్నాడు. ముఖ్యమంత్రి మాటలకు, యాజమాన్యం చేతలకు పొంతన లేదు. ఇద్దరు కలిసి కార్మికులను వంచించడానికి కుట్రలు చేస్తున్నారు. ప్రభుత్వ-యాజమాన్య కుట్రలను కార్మిక శక్తితో ఐక్యంగా ఎండగడుదాం.

## కోడ్ ఆఫ్ డిసిప్లేన్ (చీకటి చట్టం)

కార్మికుల స్వేచ్ఛను హరించే కోడ్ ఆఫ్ డిసిప్లేన్ (చీకటి చట్టం) కార్మిక సమస్యలపై మాట్లాడే హక్కును హరిస్తుంది. యాజమన్యంతో సమస్యలు చర్చించాలన్నా, ఒప్పందాలు జరగాలన్నా, గనులపై మీటింగులు, గేటు సమావేశాలు, సమ్మె నోటీసులు, ఇవ్వాలన్నా, గుర్తింపు సంఘానికే అవకాశం కల్పిస్తుంది. కార్మిక సభ్యత్వం సేకరించాలన్నా, చందాలు తీసుకోవాలన్నా గెలిచిన సంఘానికే అవకాశం వుంటుంది. ఓడిపోయిన సంఘానికి సభ్యత్వం, చందాలు సేకరించే అర్హత, సమావేశాలు, చర్చలు ఎలాంటి అవకాశాలు ఉండవు. ఆయా ఏరియాల్లో గెలిచిన సంఘాలకు ప్రాతినిధ్యం సంఘాలుగా గుర్తింపు ఉంటుంది. ఏరియా స్థాయిలో ప్రాతినిధ్య సంఘం సమస్యలపై యాజమాన్యంతో చర్చించవచ్చు.

గెలిచిన సంఘాలు యాజమాన్యంతో కుమ్మక్కైతే కార్మికుల పరిస్థితి అదోగతే. కార్మికుల హక్కుల కొరకు ప్రశ్నించే గొంతులను నొక్కివేయడమే చీకటి చట్టం యొక్క (కోడ్ ఆఫ్ డిసిప్లేన్) లక్ష్యం. గతంలో సింగరేణిలో కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు, హక్కుల కొరకు సమ్మెలు, ధర్నాలు, ఆందోళనలు జరిగేవి. వీటి ప్రభావం బొగ్గు ఉత్పత్తిపై ఉండేది. ప్రజల సమస్యలను పరిష్కరించలేక పాలకులు, ప్రభుత్వాలు ఫాసిజాన్ని ఆశ్రయించినట్టు, ప్రపంచబ్యాంక్ ఏజెంట్ చంద్రబాబు నాయుడు కార్మిక సమస్యలు పరిష్కరించలేక సిమ్లా ఒప్పందానికి తూట్లు పొడిచి 1998లో కోడ్ ఆఫ్ డిసిప్లేన్‌కు (చీకటి చట్టానికి) రూపకల్పన చేసిండు. ఈ చట్టం ప్రకారం సింగరేణిలోని 11 ఏరియాల్లో మొదటి స్థానంలో నిలిచిన సంఘాన్ని సింగరేణి గుర్తింపు సంఘంగా గుర్తిస్తారు. ఆయా ఏరియాల్లో గెలిచిన సంఘాలను ప్రాతినిధ్య సంఘాలుగా గుర్తిస్తారు. ఈ సంఘాలకు మాత్రమే కార్మిక సమస్యలపై చర్చించే హక్కు వుంటుంది.

ఓడిపోయిన సంఘాలకు కార్మిక సమస్యలపై మాట్లాడే హక్కును కోల్పోతారు. చీకటి చట్టంలోని మర్మం ఇదే. అధికారం కొరకు మామకే వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు నాయుడికి, దోపిడీ వర్గాల ప్రయోజనాల కొరకు కార్మిక హక్కులను కాలరాయడం ఓ లెక్కనా! 1968లో సిమ్లాలో జరిగిన జాతీయ కార్మిక సంఘాల సమావేశంలో 'కొడ్ ఆఫ్ డిసిప్లేన్' రూపొందించారు. దీని ప్రకారం ఏ ప్రభుత్వ రంగ సంస్థలోనైన రెండేళ్లకు ఒకసారి ఎన్నికలు నిర్వహించాలి. ఏ సంఘమైన గేట్ మీటింగ్‌లు పెట్టుకోవచ్చు. కార్మికుల నుండి సభ్యత్వం రుసుం సేకరించవచ్చు. కంపెనీల్లో జరిగే ఎన్నికల్లో 15 శాతం ఓట్లు సాధించిన కార్మిక సంఘం యాజమాన్యంతో కార్మిక సమస్యలను చర్చించవచ్చు. సిమ్లా ఒప్పందంలో జాతీయ కార్మిక సంఘాలు వీటిని రూపొందిచారు. చంద్రబాబు నాయుడు సిమ్లా ఒప్పందాన్ని తుంగలో తొక్కి చీకటి చట్టానికి రూపకల్పన చేసి 1998లో ప్రవేశపెట్టాడు. ప్రశ్నించే గొంతులను నొక్కివేసే చీకటి చట్టం రద్దుకై పోరాడుదాం.

## వారసత్వ ఉద్యోగాలకై ఉద్యమిద్దాం:

ప్రవేటీకరణలో భాగంగా 1991లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సింగరేణి యాజమాన్యం న్యూకోల్ పాలసీ ద్వారా సింగరేణిలో కొన్ని బొగ్గు బావులను ప్రైవేట్ పరం చేయాలని, ఓపెన్‌కాస్ట్ గనులను పెంచాలని, భూ గర్భ గనుల్లో తట్ట, చెమ్మాసులను రద్దు చేసి యంత్రాలతో ఉత్పత్తిని పెంచాలని, కొన్ని భూ గర్భ బొగ్గు గనులను ఓపెన్‌కాస్టులుగా మార్చాలని, ఓపెన్‌కాస్ట్‌ల్లో పనులు వర్క్‌షాప్, గ్యారేజ్, ట్రాన్స్‌పోర్ట్, పారిశుధ్య పనుల కొరకు ఔట్ సోర్సింగ్‌ల ద్వారా ప్రైవేటీకరించాలని, బొగ్గు గనులపై జరిగే అన్ని రకాల పనులను

కాంట్రాక్టర్లకు అప్పగించాలని, కార్మికులకు వున్న సౌకర్యాలను తగ్గించి పని బారం పెంచాలని, ప్రమాదాలలో చనిపోయినా, అంగవికలులైనా, అనారోగ్యంతో మెడికల్ అన్‌ఫిట్ అయినా, వారికి వారసత్వ ఉద్యోగాలు రద్దు చేయాలని, వారుసురాళ్లుగా మహిళలకు ఉద్యోగాలు ఇవ్వద్దని, ఉద్యోగంలో ఉన్న మహిళలను తొలిగించాలని, 2010 నాటికి కార్మికుల సంఖ్యను సగానికి సగం తగ్గించి కార్మికుల జీవితాలను ఛిద్రం చేయడానికి కుట్ర పూరితంగా సింగరేణిలో న్యూకోల్ పాలసీని అమలు పరచాలని తీవ్ర ప్రయత్నం చేశారు. ఈ పాలసీకి వ్యతిరేకంగా సింగరేణి కార్మికులు సి.కా.స నాయకత్వంలో సమరశీల పోరాటాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల, సింగరేణి యాజమాన్యం కుట్రలను తిప్పి కొట్టారు. 'న్యూకోల్ పాలసీ'ని అమలు పర్చాలంటే సింగరేణి ప్రాంతంలో విప్లవ సంస్థలు మనుగడలో ఉన్నంత కాలం సాధ్యం కాదని విప్లవ సంస్థలను, కార్మికోద్యమాన్ని దెబ్బ తీయడానికి సైనిక-అర్ధ సైనిక బలగాలను మోహరించి సి.కా.స. కార్యకర్తలను బూటకపు ఎన్‌కౌంటర్లో హత్యలు చేస్తూ సింగరేణి ప్రాంతాన్ని రక్తపుటేరుల్లో ముంచి కార్మికులను భయభ్రాంతులు చేసి రాజ్యహింసను పెంచడంతో పాటు సి.కా.స.పై నిషేధం విధించడంతో సి.కా.స. కార్యకలాపాలు తగ్గుముఖం పట్టాయి. ఇదే అదునుగా భావించి చంద్రబాబు నాయుడు సామ్రాజ్యవాదుల అండ దండలతో, కేంద్ర ప్రభుత్వ సలహాతో కార్మికుల వారసుల -వారసురాళ్ల బతుకులను నాశనం చేయాడానికి 1998లో వారసత్వ ఉద్యోగాలను రద్దు చేసిందు.

రెండు దశాబ్ధాల నుండి కార్మిక వారసులు-వారసురాళ్లు వారసత్వ ఉద్యోగాలకై అనేక రూపాలలో పోరాడుతున్నా, యాజమాన్యం స్పందించడం లేదు. ప్రభుత్వాలు పట్టించుకోలేదు. జాతీయ కార్మిక సంఘాలు కల్లబొల్లి మాటలతో కాలం గడుపుతున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కష్టాలు కడతేరుతాయని ఆశించి తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన సింగరేణి కార్మికులకు కన్నీళ్లే మిగిలాయి. ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన వాగ్ధానాలను తుంగలో తొక్కిన ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు 3 సం॥రాలు కావస్తున్నా, వారసత్వ ఉద్యోగాల గురించి ఊసెత్త లేదు. సింగరేణిలో ట్రేడ్ యూనియన్ ఎన్నికలకు రంగం సిద్ధం కాగానే ఆగమేఘాల మీద ముఖ్యమంత్రి సింగరేణి కార్మికులపై కపట ప్రేమను ఒలకబోస్తూ, ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తుందు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘాన్ని గెలిపించుకోవడం కోసం, సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న వారిని 6 నెలల్లో బర్తీ చేస్తామని, వారసత్వ ఉద్యోగాల కోసం కటాఫ్ డేట్‌పై న్యాయపరమైన సమస్యలు రాకుండా చేస్తామని, మెడికల్ ఫిట్‌నెస్ సాధించిన 900 మందికి మార్చి 3లోగా ఉద్యోగాలు ఇస్తామని, కోర్టు కేసు పరిష్కారమయ్యాక ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తి చేస్తామని, వీ.ఆర్.ఎస్.లో నష్టపరిహారం తీసుకోని 108మంది కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇస్తామని, వయసు పరిమితిని వన్ టైం సెటిల్‌మెంట్ కింద 40సం॥ పెంచుతామని రకరకాల వాగ్ధానాలను గుప్పిస్తుందు.

సంవత్సరం సర్వీసున్న కార్మికుని కుటుంబానికి వారసత్వ ఉద్యోగం దొరకదని, ఒకసారి దొరుకుతుందని మరోసారి 35 సం॥లకు పెంచుతామని అంటూ కార్మికులను గందరగోళంలో ముంచుతున్నారు. ఈ గందరగోళంలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చెందిన కొలగాని భీరయ్య 40సం॥ వారసత్వ ఉద్యోగిగా 1997లో ఏరియాలోని ఎంవీకే2 ఇంక్లైన్ గనిలో శిక్షణ పూర్తి చేసి 20యేళ్లుగా ఎదురుచూస్తూ ఉద్యోగం వస్తుందా...? రాదా...? అనే మనోవేదనకు గురై గుండె పోటుతో మరణించాడు. 2020 నాటికి 'న్యూ కోల్ పాలసీ' ప్రకారం సింగరేణిలో కార్మికులను 17000 కు దించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సింగరేణి యాజమాన్యం 'న్యూ కోల్ పాలసీ'ని అమలు పరిచారు. కే.సీ.ఆర్. చెప్పుతున్నట్టు ఇన్ని వేల ఉద్యోగాలు ఎలా వస్తాయి? ఎందుకు వాగ్ధానాలు చేస్తున్నాడు? ఎందుకంటే ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో టి.బి.జి.కే.ఎస్.ను గెలిపించుకొని మళ్లి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి అధికారంలో రావడానికి ముందస్తు పథకంలో భాగంగా ఆచరణకు సాధ్యం కాని వాగ్ధానాలను చేస్తున్నాడు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు మాటలన్ని నీటి మీది బుడగలే.

## సింగరేణి కార్మిక మహిళలు

సింగరేణి మొదలైనప్పటి నుండి పురుషులతో సమానంగా మహిళా కార్మికులు తమ నెత్తురు, చెమటను చిందించి బొగ్గు ఉత్పత్తిలో పాల్గొన్నరు. పురుషులతో సమానంగా పనులు చేస్తూ కార్మిక సమస్యల కొరకు జరిగిన పోరాటాలలో ముందు భాగాన నిలిచి విజయాలను సాధించినారు. ఆకాశంలో సగం-సమాజంలో సగ భాగమైన మహిళలను పురుషాధిక్య సమాజం మహిళలను రెండో శ్రేణి పౌరురాలుగా చేసి స్త్రీ జాతినే అవమానిస్తున్నది.

వ్యవసాయంలో, కంపెనీలలో, గనులలో, కార్ఖానాలలో, పరిశ్రమలలో వివిధ రంగాలలో పురుషులతో సమానంగా ఉత్పత్తిలో పాలుపంచుకుంటున్నారు. ఈ సమాజంలో స్త్రీల నెత్తురు, చమట అంటని ఉత్పత్తి లేదంటే అతిశయోక్తి కాదు. అలాంటి కార్మిక మహిళా శక్తిని కించపరుస్తూ సింగరేణిలో మహిళా కార్మికులను ఉద్యోగాల నుండి తొలిగించినారు. పురుషులతో సమానంగా మహిళలకు కూడ ఉద్యోగ అవకాశాలను కల్పించాలి. వారసత్వ ఉద్యోగాలు కొడుకులకే కాకుండా వారసురాళ్లుగా కూతుళ్లకు కూడా ఉద్యోగాలు ఇవ్వాలని ముక్త కంఠంతో నినదించాలి.

సింగరేణి యాజమాన్యం, దోపిడీ పాలకవర్గాల, బూర్జువా ట్రేడ్ యూనియన్ల దగుల్బాజి మాటలకు మోస పోకుండా కార్మిక శక్తితో పోరాడుతు కార్మిక హక్కులను సాధించుకోవాలి. గతంలో 8 మస్టర్ల కొత్త చట్టంకు వ్యతిరేకంగా, వేజ్ బోర్డ్‌ల కొరకు, అధికారుల వేధింపులకు వ్యతిరేకంగా, సి.ఐ.ఎస్.ఎఫ్. జవాన్ల అరాచకాలకు వ్యతిరేకంగా, ఇళ్ళ స్థలాల కొరకు క్వార్టర్ల నిర్మాణం కొరకు రకరకాల సమస్యలపై పోరాడి సమస్యలు పరిష్కరించుకొని హక్కులను సాధించుకున్న గొప్ప చరిత్ర

(మిగతాది 18వ పేజీలో)

# విద్యా ప్రైవేటీకరణకు, బ్రాహ్మణీకరణకు వ్యతిరేకంగా పోరాడండి
# శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడండి

ప్రపంచీకరణ విస్తరణకు నేపథ్యం 1980 నుండి మొదలైంది. ఇందిరాగాంధి ఐ.ఎం.ఎఫ్. నుండి అప్పు తీసుకొని షరతులను అంగీకరించినపుడే ఇందుకు బీజం పడింది. రాజీవ్‌గాంధీ ఈ క్రమాన్ని కొనసాగించాడు. 1986లో రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానంతో కార్పోరేట్ పెట్టుబడుల విద్యా విధానం మొదలైంది. నిర్ధిష్టంగా ప్రపంచీకరణ మన దేశలో 1991 నుండి వి.వి. నరసింహరావు ప్రధానమంత్రిగా, మన్మోహన్‌సింగ్ ఆర్థికమంత్రిగా ఉన్న కాలం నుండి అమలు కావడం మొదలైంది. ఆ తరువాత ఎన్.డి.ఎ. ప్రభుత్వంలో వాజ్‌పేయీ ఆ తర్వాత మన్మోహన్‌సింగ్, చిదంబరం మళ్లీ తిరిగి 2014 నుండి మోడీ, అరుణ్‌జైట్లీల నాయకత్వాన ఎన్.డి.ఎ. ప్రభుత్వం కొనసాగుతున్నది. ఏ ప్రభుత్వాలు వచ్చిన కార్పోరేట్ కంపెనీల విధానాలకు తలవంచి వాటిని అమలు చేస్తున్నాయి. ఈ పార్టీలన్నీ ప్రజలకు ప్రాతినిధ్యం వహించడం లేదు. కార్పోరేట్ పెట్టుబడులకు, కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తూ సేవలు చేస్తున్నాయి. ఉపరితలాంశంలో విద్యలో, హిందూత్వ భావజాలం ఉంది. హిందూత్వమంటే బ్రాహ్మణీయ భూస్వామ్య భావజాలం. ఇది ఫ్యూడలిజంలోంచి వచ్చింది. దాని పునాదిలోనే ఉంది. ఈస్టిండియా కంపెనీ రాకతో అది దళారీగా మారింది. బ్రాహ్మణీయ భూస్వామ్య భావజాలమే హిందూత్వ రూపంలో అన్ని రంగాల మీద, అన్ని వర్గాల ప్రజల మీద దాడి చేస్తున్నది.

కేంద్రంలో 2014లో బ్రాహ్మణీయ హిందూ మతోన్మాదులు (సంఘ్ పరివార్), (ఎన్.డి.ఎ. కూటమి) మోడీ నాయకత్వాన అధికారంలోకి వచ్చాక అది సామ్రాజ్యవాదులకు సేవలు చేస్తూ ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదానికి తొత్తుగా, వ్యవహరిస్తూ భారతదేశంలో హిందూ రాజ్య స్థాపన లక్ష్యంతో మత అసహనం, విభిన్న సంస్కృతులపై, ఆహారపు అలవాట్లపై అసహననం, విద్వేషం రెచ్చగొట్టబడుతున్నాయి. దళితులను, మత మైనార్టీలను, హేతువాదులను, ప్రజాస్వామిక వాదులను హత్యలు చేస్తున్నది. భగవద్గీతను పాఠ్యాంశాలల్లో ప్రవేశ పెట్టాలని మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది.

డబ్ల్యు.టి.ఓ.–జి.ఎ.టి.ఎస్.లో సామ్రాజ్యవాద కుట్రలు ఇమిడి ఉన్నాయి. విద్యను వ్యాపారంగా చేసి లాభాలు దండుకోవడం, శాస్త్రీయ ఆలోచనా స్రవంతులను దోపిడీకి వ్యతిరేకంగా గొంతులను లేకుండా చేయడం, చౌకగా నైపుణ్యాలున్న మనషులను తయారు చేసుకోవడం అనేది అంతర్లీనంగా విద్యా వ్యాపారీకరణలో ఉన్నాయి. ఇప్పటికే పేదలకు అంతంత మాత్రంగా అందే ఉన్నత విద్య భవిష్యత్‌లో ఇంకా అందని ద్రాక్షలా మారుతుంది. అంతరాల అసమానతలు పెరిగి పేద ప్రజలు మరింత దుర్భర పరిస్థితుల్లోకి నెట్టివేయబడతారు. విద్యా వ్యాపారం అంటే ఇక విద్య పేదవాళ్లకు అందక పోవడమేనని అర్థం. డబ్ల్యు.టి.ఓ.–జి.ఎ.టి.ఎస్.లో భాగమైన విద్య ప్రపంచ మార్కెట్, సామ్రాజ్యవాదుల అవసరాలు తీర్చేదిగా ఉంటుంది. మన దేశ అవసరాలు, మన ప్రజల సాంఘిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ అవగాహనలు, ఆలోచనల వైపుగా స్పందించే గుణం లోపిస్తాయి. డబ్ల్యు.టి.ఓ. ద్వారా విదేశీ విద్యా సంస్థల ద్వారా మెదళ్ళను వలసీకరణ చేస్తారు. విదేశాలు అంటే భ్రమలు కలిగేలా, ప్రైవేట్ అంటే భ్రమ చెందేలా ఏకంగా మెదళ్ళనే ప్రైవేటీకరణ చేస్తున్నారు. మనకు కావలసిన విద్యా విధానాన్ని అభివృద్ధి విధానాన్ని మనం స్వయంగా తయారు చేసుకోలేము. 1994 లోని జి.ఎ.టి.టి. కస్తా ఇప్పుడు జి.ఎ.టి.ఎస్. అయ్యింది. మెల్ల మెల్లగా విద్యా, వైద్యం, ఎలక్ట్రిసిటీ అన్ని కూడా ప్రైవేటీకరణ అయిపోతాయి. సామాజిక న్యాయం రద్దవుతుంది.

2005 లోనే మన ప్రభుత్వాలు డబ్ల్యు.టి.ఓ.తో జత కలిశాయి. డబ్ల్యు.టి.ఓ.–జి.ఎ.టి.ఎస్. స్కాలర్‌షిప్‌లను, హాస్టల్ వసతులను, రెమిడియల్ టీచింగ్‌ను, దళిత, మైనార్టీ, ఆదివాసి, పేద విద్యార్థులకు ఫీజుల మాఫీ విధానాలను వ్యతిరేకిస్తుంది. సామాజిక న్యాయాన్ని, సమాన అవకాశాలను అంగీకరించదు. విద్యార్థులందరు ప్రపంచ మార్కెట్‌లో భాగస్వాములు కావాలంటుంది. స్కాలర్‌షిప్‌ల స్థానంలో విద్యార్థులకు, రుణ మార్కెట్‌ను ప్రోత్సహిస్తుంది. నేడు అమెరికాలో విద్యార్థి లోకం విద్యా రుణాలు కట్టమని ప్రకటిస్తూ ఆందోళన చేస్తున్నారు. లాటెన్ అమెరికా దేశమైన చిలీలో విద్యా రుణాలను చెల్లించమని చెబుతూ రుణ పత్రాలను కాల్చివేశారు. సబ్సిడీలను రద్దు చేయమని చెబుతూ రుణ పత్రాలను కాల్చివేశారు. సబ్సిడీలను రద్దు చేయమని చెప్పే డబ్ల్యు.టి.ఓ. విదానాలు సరైనవి కావు. ప్రస్తుతం మనపై డబ్ల్యు.టి.ఓ.–జి.ఎ.టి.ఎస్. కత్తివేలాడుతున్నది. యూనివర్సిటీలను స్కిల్డ్ బిల్డింగ్ ప్రయోగశాలలుగా మార్చుతున్నారు. చదువువెందుకు ఉద్యోగం వస్తుందా..? స్కిల్స్ నేర్చుకోండి అంటూ తప్పుడు విధానాలను ముందుకు తెస్తున్నారు. ప్రభుత్వం వద్ద డబ్బులేదని ప్రజలను మోసం చేస్తూ, మరొక వైపు కార్పోరేట్ శక్తులు చెల్లించాల్సిన 54 లక్షల కోట్ల రూపాయాల పన్నులను రద్దు చేసింది.

భారత్‌లో ఉన్నత విద్యా మార్కెట్ చాలా పెద్దది. దీన్ని కొల్లగొట్టడం కోసం డబ్ల్యు.టి.ఓ.–జి.ఎ.టి.ఎస్. (గ్యాట్స్) దృష్టి పెట్టింది. ఒక సారి జి.ఎ.టి.ఎస్.లోకి చేరితే మళ్లీ బయటకు రాలేము. అయిదు దేశాల ప్రయోజనాల కొరకు గాట్స్ ఒప్పందం తెస్తున్నారు. 'ఉన్నత విద్యా రంగాన్ని పూర్తి స్థాయిలో ప్రైవేటీకరించి ప్రభుత్వం తన బాధ్యత నుండి వైదొలగాలని కుట్ర చేస్తున్నది. ప్రైవేట్ యూనివర్సిటీల స్థాపన కొరకు ఉన్నత విద్యను గాట్స్ పరిధిలోకి ప్రభుత్వం తెస్తున్నది. ఉస్మానియా, కాకతీయ, ఇతర విశ్వవిద్యాలయాలు స్వయం ప్రతిపత్తిని కోల్పోయే పరిస్థితి దాపురించింది. ఒక ప్రైవేట్ యూనివర్సిటీలో బహిరంగంగా, స్వేచ్ఛగా, మనకు అవసరమైన, నచ్చిన ఒక అంశం మీద కనీసం ఒక మీటింగ్ పెట్టుకోగలమా..? లేదా ఒక నిరసన తెలపగలమా..?

అంతే కాక ప్రైవేట్ విద్యా విదేశీ విద్యా మన హిందూ, ముస్లింల, సఖ్యత గురించి, జాతుల స్వయం ప్రతిపత్తి, స్వేచ్ఛల గురించి, ప్రజాస్వామ్య, సోషలిజం గురించి చెప్పకుండా, మనషులను యంత్రాలుగా తయారు చేస్తాయి.

మన దేశంలోనున్న ఐ.ఐ.టి. సి.సి.ఎం.బి మ్యాతమెటిక్స్ ఇన్స్టిట్యూట్ ఇన్ మద్రాస్ మొదలుగునవి అంతర్జాతీయంగా పేరు గావించినవి. వీటిలో చదివిన వారికి ప్రపంచ స్థాయి డిమాండ్ ఉన్నది. ఇప్పటికే ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా రంగానికి కోట్లాది రూపాయాలు ఖర్చుపెట్టినా సంపూర్ణ అక్షరాస్యతను సాధించలేక పోయాయి. ఎన్ని ప్రణాళికలు, ఎన్ని పాలసీలు ప్రవేశ పెట్టినా అందరికి విద్యా అందని పండయ్యింది. కారణం ఇది వర్గ దోపిడీ సమాజం.

### నైరోబి సమావేశాల–ఫలితాలు

**సేవలు మరియు విద్యారంగం:**

సేవలు వాణిజ్యంలో సాధారణ ఒప్పందం (గ్యాట్స్) ప్రపంచ వాణిజ్య సంస్థ ఆధ్వర్యంలోని బహుళ పక్ష వ్యాపార ఒప్పందం. సభ్య దేశాలన్ని ఈ ఒప్పందాన్ని అమలు చేయవలసి ఉంటుంది. అయితే ఆ ఒప్పందంలో కొంత వెసులు బాటు ఉంటుంది. సభ్య దేశాలు ఎంపిక చేయబడిన రంగాల్లో మార్కెట్ ప్రవేశానికి అంగీకారాన్ని తెలియజేయవచ్చును. లేదా ఏ దేశమైనా సరే విద్యా రంగంలో గాని మార్కెట్ రంగంలో గాని ప్రవేశానికి తన అంగీకారాన్ని తెలియజేయకుండా ఉండవచ్చును. యు.పి.ఎ.-1 ప్రభుత్వం 2005లోనే మన దేశ ఉన్నత విద్యా రంగాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థ వ్యాపార చర్చల్లో పెట్టింది. యు.పి.ఎ.-2 ప్రభుత్వం దాన్ని కొనసాగించింది. ఇప్పటి ఎన్.డి.ఎ. మోడీ ప్రభుత్వం దాన్ని కొనసాగిస్తున్నది. నైరోబి సమావేశాల్లో ఏ సేవా రంగం మీద కూడా ఏ నిర్ధిష్టమైన అంగీకారాన్ని తెలియ జయలేదు. అయితే భారత ప్రభుత్వం తన దేశ ఉన్నత విద్యా రంగాన్ని వ్యాపారం కొరకు ప్రపంచ వాణిజ్య సంస్థ చర్చల్లో భాగం చేయడం నైరోబి సమావేశాల తర్వాత కూడా కొనసాగిస్తునే ఉన్నది. కాబట్టి విద్యాభిమానులైన భారత ప్రజలు భారత ప్రభుత్వం 2005లో ఇచ్చిన హామీని వెంటనే ఉపసంహరించే వరకు పోరాటం కొనసాగించాలి. నైరోబి సమావేశాలకు సంబంధించి బహిర్గతం చేయబడిన డాక్యుమెంట్లలో సేవా రంగాలకు సంబంధించిన ఒప్పందం ఏదీ ముందుకు వెళ్ళినట్లు లేదు. అభివృద్ధి చెందిన దేశాలలో పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద దేశాలలో, ఇతర దేశాల్లో కళాశాలలను, విశ్వ విద్యాలయాలను స్థాపించే వెసులుబాటు గ్యాట్స్‌లో ఎక్కువగా వుండాలని కోరుకుంటున్నాయి. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు ఇతర దేశాలకు అధ్యాపకులను, ప్రొఫెసర్లను పంపించే వెసులుబాటు గ్యాట్స్‌లో ఎక్కువగా ఉండాలని కోరుకుంటున్నారు. వ్యవసాయ రంగ సమస్యలో ఇరుక్కుపోయిన నైరోబి సమావేశాలలో వీటిని పట్టించుకోలేదు. మరింత ప్రమాదకరమైన మరొక కారణం కూడా ఉంది. ప్రపంచ వాణిజ్య సంస్థ ఆధ్వర్యంలో సేవా రంగాలకు సంబంధించి వ్యాపార చర్చలను చేయడం పట్ల సామ్రాజ్యవాద దేశాలు ఆసక్తిని కోల్పోయాయి. సామ్రాజ్యవాద దేశాలు ఇపుడు 'ట్రాన్స్ పసిఫిక్ పార్ట్‌నర్ షిప్' (టి.పి.పి.సి.), ట్రాన్స్ అట్లాంటిక్ ఇన్‌వెస్టుమెంట్ అండ్ పార్ట్‌నర్ షిప్ (టి.టి.ఐ.పి.), ట్రేడ్ ఇన్ సర్వీసెస్ అగ్రిమెంట్ (టి.జె.ఎస్.ఎ.)లను ముందుకు తీసుకుపోతున్నాయి. ఈ సామ్రాజ్యవాద దేశాల్లో యూరోపియన్ యూనియన్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాలు తప్పనిసరిగా ఉంటాయి. ఈ సామ్రాజ్యవాద దేశాలు ఎంపిక చేయబడిన దేశాలతో ఒక బహుళ పక్ష ఒప్పందాన్ని చేసుకొని, అప్పుడిక గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆ ఒప్పందాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థ సభ్య దేశాల మీద బలవంతంగా రుద్దుతాయి. ట్రంపు అమెరికా అధ్యక్షుడుగా అధికారం చేపట్టిన తర్వాత ఆసియా దేశాలతో ఉండిన వ్యాపార ఒడంబడిక ట్రాన్స్ పసిఫిక్ పార్ట్‌నర్ షిప్‌ను ఉపసంహరించాడు.

కేంద్రంలో బాజపా ఎన్.డి.ఎ. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యారంగంలో సమూలమైన మార్పులు తెస్తానని ప్రకటించింది. అందుకు అనుగుణంగా నూతన విద్యా విధానాన్ని ప్రతిపాధించే దిశలో 26/1/2015న ఆన్‌లైన్ సంప్రదింపులు ప్రారంభించింది. 21-3-2015న పాఠశాల విద్యపై 13 అంశాలు (థీమ్స్) ఉన్నత విద్యపై 20 అంశాలు మొతం 33 అంశాలతో దేశవ్యాప్తంగా చర్చకు పెట్టింది. గుణాత్మక విద్య, నూతన ఆవిష్కరణలు, పరిశోధనలు ఇండియాను నాలెడ్జ్ సూపర్ పవర్‌గా చేయు లక్ష్యంతో విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలు జ్ఞానం అందించడం ద్వారా సైన్స్, టెక్నాలజీ, పరిశ్రమలు, అకడమిక్ రంగాలలో మానవ శ్రమ లోటును తగ్గించడానికి సంబంధించి మారుతున్న అవసరాలకు అనుగుణమైన నూతన విద్యా విధానమును రూపొందించడానికి సంప్రదింపుల ప్రక్రియను ప్రారంభించామని ఏప్రిల్ 2015న కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రి స్మృతీ ఇరానీ లోక్‌సభలో లిఖిత పూర్వక సమాధానాన్ని ఇచ్చింది. 2015 లోగా నూతన విద్యా విధానం రూపొందుతుందని కూడా తెలిపింది. అక్టోబర్ 31-2015న టి.ఎస్.ఆర్. సుబ్రమాణ్యన్ (ఐ.ఎ.ఎస్.) అధ్యక్షత ఒక కమిటీని నియమించింది. అందులో నలుగురు సభ్యులు జె.ఎస్.రాజ్‌పుట్, సేవారాయ్ శర్మ, శైలజా చంద్ర, సుధీర్‌మన్ ఖడ్ ఈ కమిటీ ఏప్రిల్ 30-2016న 230 పేజీల నిడివి గల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కానీ ప్రభుత్వం ఈ కమిటీ నివేదికను అధికారికంగా విడుదల చేయలేదు. కానీ ఆర్.ఎస్.ఎస్.కు చెందిన బ్రాహ్మణీయ హిందుత్వ ఎజెండాకు తగిన విధంగా విద్యా రంగాన్ని కార్పోరేటీకరించడం (వ్యాపారీకరించడం) కాషాయికరించడం అనే తన కుటిల పన్నాగాన్ని కొనసాగిస్తూ బి.జె.పి. నాయకత్వంలోని ఎన్.డి.ఎ. ప్రభుత్వం 16/8/2016 వరకు ప్రజల అభిప్రాయాలను కోరుతున్నట్లుగా తెలియజేస్తూ జాతీయ విద్యా విధానం 2016 మూసాయిదా కొరకు కొన్ని ప్రతిపాదనలు అనే డాక్యుమెంట్‌ను విడుదల చేసింది. ఈ డాక్యుమెంటును ఇంగ్లిష్‌లోనే విడుదల చేయడం, దేశంలోని ప్రజలు మాట్లాడే ఏ ఇతర భాషలోనూ విడుదల

చేయకపోవడం గమనిస్తే ప్రభుత్వం యొక్క అప్రజాస్వామిక వైఖరి అర్థమవుతుంది. ఒక వైపు కార్పోరేట్ పెట్టుబడి, మరోక వైపు ఆర్.ఎస్.ఎస్. నిర్ధేశిస్తున్న ఎజెండాను అమలు చేయబూనుకున్న ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యం ద్వారా విధాన రూపకల్పన అంటూ గొప్పగా చెప్పే మాటలు అంతా కేవలం నటన మాత్రమే అనే వాస్తవాన్ని కూడా ఇది బట్టబయలు చేస్తుంది.

ప్రభుత్వం విడుదల చేసిన డాక్యుమెంటే విద్యా విధానంగా మారితే మన విద్యా విధానంలోని సమానత్వం, సామాజిక, న్యాయం, శాస్త్రీయమైన ఆలోచన విధానం బహుళతత్వం సమాఖ్య తత్వాలకు చెందిన ప్రతి ఒక అంశాన్ని ఆ విద్యా విధానం దెబ్బతీస్తుంది. దేశంలోని ప్రజలు సంస్కరణోద్యమాల కాలం నుండి ఈ విద్యా విధానం కొరకు పోరాటం చేసారు. ఈ విద్యా విధానాన్ని నిర్మించారు. రక్షించారు. విలువల మీద ఆధారపడి ఒక దేశాన్ని నిర్మించాలని రాజ్యాంగ నిర్మాతలు కన్న కలలు వాస్తవ రూపాన్ని పొందే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కొత్తగా రూపొందించే విద్యా విధానం దెబ్బతీస్తుంది. ప్రభుత్వం విడుదల చేసిన డాక్యుమెంటును ఎండగట్టకపోతే, ప్రభుత్వం యొక్క పన్నాగాన్ని అడ్డుకోకపోతే, ఆ డాక్యుమెంట్ బరితెగించిన నిరంకుశత్వానికి సారవంతమైన భూమికగా మారుతుంది.

**అదుపులేని విద్యా వ్యాపారాన్ని ప్రోత్సహించడం:**

1. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య విధానం ద్వారా అదుపులేని ప్రైవేటీకరణకు, వ్యాపారీకరణకు సానుకూలంగా ఎన్.డి.ఎ.-1 ప్రభుత్వ కాలంలో విడుదల చేయబడిన అంబానీ, బిర్లా నివేదికలోని సాంకేతిక కార్పోరేట్ స్పూర్తిని ప్రభుత్వం ఇప్పుడు విడుదల చేసిన డాక్యుమెంటు పుణికి పుచ్చుకొన్నది.

2. ప్రభుత్వ రంగంలోనూ, ప్రైవేట్ రంగంలోనూ భౌతిక వసతులకు, ఉపాధ్యాయులకు సంబంధించి బహుళ ప్రమాణాలు గల విద్యా సంస్థలు కొనసాగుతున్నాయి.

3. ప్రభుత్వం విడుదల చేసిన డాక్యుమెంట్ విద్యా ప్రణాళికను కేంద్రీకృతం చేయబూనింది. మానవ వనరుల మంత్రిత్వ శాఖ అజమాయిషీ ఇండియన్ ఎడ్యుకేషన్ సర్వీసును ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ద్వారా విద్యా పరిపాలనను నిరంకుశ అధికారమయం చేయబూనింది. ప్రపంచ వాణిజ్య సంస్థ ఆధ్వర్యంలో గానీ, దాని బయట గాని విద్యకు సంబంధించి బహుళ పక్ష ఒప్పందాలను కుదుర్చుకోవడానికి వీలుకల్పించే విధంగా న్యాయాన్ని ట్రిబ్యునల్ పాలు చేయబూనింది. తర్వాత విద్యా రంగంలో నయా ఉదారవాద ప్రపంచీకరణను తీవ్రతరం చేయబూనింది.

4. ప్రైవేట్ విద్యా సంస్థలో చదువుకోవడానికి అయ్యే ఖర్చును భరించడానికి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల కొరకు 10 లక్షల ఉపకార వేతనాలను, ప్రతిభ మీద ఆధారపడి ఎంపిక చేయబడిన విద్యార్థుల కొరకు 10 లక్షల ఉపకార వేతనాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్య విద్యను ఇది ప్రోత్సహించబూనుకొన్నది.

5. స్థూల జాతీయోత్పత్తిలో 6.1 శాతం నిధులను విద్యారంగానికి కేటాయించే విషయాన్ని ఈ డాక్యుమెంట్ బలహీన స్వరంతో చెపుతున్నది. గతించిన అనేక దశాబ్దాలుగా విద్యారంగానికి తక్కువ నిధులను కేటాయించినందువలన పేరుకుపోయిన నిధుల కొరతను పూడ్చె విషయంలో ఈ డాక్యుమెంట్ నోరెత్తలేదు. స్థూల జాతీయోత్పత్తిలో విద్యారంగానికి కనీసం 15 శాతం నిధులను కేటాయించడం ద్వారా మాత్రమే పేరుకుపోయిన నిధుల కొరతను తీర్చడానికి వీలవుతుంది. విద్యారంగానికి నిధుల కేటాయింపును పెంచడానికి బదులుగా, వ్యాపారీకరణను ప్రోత్సహించడం ద్వారా విద్య మీద ప్రభుత్వ వ్యయాన్ని ఇంకా తగ్గించడానికి సంబంధించిన సూచనలే వెలువడుతున్నాయి.

6. ఉన్నత విద్యా సంస్థల్లోని విద్యార్థుల ప్రజాస్వామిక హక్కుల మీద దాడి ఈ డాక్యుమెంట్‌లో కనిపిస్తుంది. విశ్వ విద్యాలయాల ప్రాంగణాల్లో నిరసన స్వరమేదీ వినిపించకుండా అణచివేసే కార్పోరేట్ యాజమాన్య శైలిని ఈ డాక్యుమెంట్ ఆమోదిస్తున్నది. విద్యాలయాల్లో రాజకీయాలు పెచ్చుపెరిగి పోయాయని, వాటి మూలంగా విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని, వాతావరణం కలుషితం అవుతున్నదని అందుచేత విద్యాలయాల ఆవరణలలో రాజకీయాల చర్చ ఉండవద్దని ఈ కమిటీ చూసించింది. భారత రాజ్యాంగం 18 సం॥రాలు నిండిన ప్రతి పౌరునికి ఓటుహక్కును ఇచ్చింది. అంటే రాజకీయ ప్రక్రియలో భాగస్వామ్యం కలిగించింది. రాజకీయీకరణ అంటే సైద్ధాంతిక, భావజాల సంబంధమైన ఆలోచనలు కలిగివుండటం, వాటి వ్యక్తీకరణను కలిగివుండడం. ఈ అవకాశాన్ని విద్యాలయాలు ఎంత ఎక్కువ కల్పిస్తే అంత మంచిది. రాజకీయీకరణ అనేది తిట్టు కాదు అది ఎంత ఆరోగ్యకరంగా జరిగితే బయట రాజకీయ వాతావరణం కూడా అంత ఆరోగ్యకరంగా వుంటుంది.

కుల ఆధారిత విద్యార్థి సంఘాలను నిషేదించాలని ఈ కమిటీ సూచించింది. ప్రతిది కుల ఆధారంగానే నడుస్తూంటే, కుల ఆధారిత ఓట్ల బ్యాంకుల నుండే రాజకీయాలు నడుస్తూంటే, వాటిని పట్టించుకోకుండా విద్యాలయాల్లో కులం పేరిట వున్న సంఘాలను రద్దు చేయాలని సూచించటం హాస్యస్పదం. ఈ సూచనను అమలు పరిస్తే అంతిమంగా అగ్రకుల రాజకీయాలే విద్యా సంస్థల్లో చెల్లుబాటు అవుతాయి. విద్యారంగంలో తీవ్రమైన ప్రైవేటీకరణను, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను, ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫీజుల పెంపుదలను ఇది స్వాగతిస్తుంది.

**రాజ్యాంగంలోని సామాజిక న్యాయం అనే ఎజెండా మీద దాడి:**

1. ప్రభుత్వం విడుదల చేసిన డాక్యుమెంట్ సామాజిక న్యాయం గురించి చెప్పినప్పటికీ, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో రిజర్వేషన్ల అవసరాన్ని గురించి అది ఎక్కడా చెప్పలేదు.

2. పేదలు, సామాజికంగా అననుకూల పరిస్థితుల్లో ఉన్న వారు పాఠశాలలకు, కళాశాలలకు, విశ్వవిద్యాలయాలకు రావడం కొరకు వసతి గృహాలను ఏర్పాటు చేయడం గురించి, ఇతర సానుకూల చర్యల గురించి డాక్యుమెంట్‌లో ఏమి చెప్పలేదు.

3. పాఠశాల విద్యార్థులు పదవ తరగతిని పూర్తి చేసేలోపు పెద్ద సంఖ్య (అందరు విద్యార్థులు 47.4శాతం, ఎస్.సి.లు 50శాతం ఎస్.టి.లు. 62.4శాతం)లో బడి మానేయడం అనే సమస్యను డాక్యుమెంటు గుర్తించింది. కాని ఆ సమస్యకు పరిష్కారాన్ని చూపలేదు. ఉన్నత విద్యలో స్థూల నమోదు రేటు చాలా తక్కువగా, 2014-15లో 23.6 శాతం ఉంది. ఇది అందరికీ సంబంధించిన లెక్క; ఈ స్థూల నమోదు రేటు ఎస్.సి.ల విషయంలో 18.5శాతంగా, ఎస్.టి.ల విషయంలో 13.3 శాతంగా ఉంది. డాక్యుమెంటు దీన్ని కూడా గుర్తించింది. కాని ఈ సమస్యను పరిష్కారించడానికి ఎలాంటి చర్యలను సూచించలేదు.

ఎస్.సి. ఎస్.టి.లకు, అననుకూల పరిస్థితుల్లో ఉన్న ఇతరులకు మత పరంగానూ, భాష పరంగానూ మైనార్టీలైన వారికి విద్యను నిరాకరించడం ద్వారా మాత్రమే కాకుండా, కుల వ్యవస్థను పునరుత్పత్తి చేసే నైపుణ్య శిక్షణకు ఈ వర్గాలను పరిమితం చేయడం ద్వారా కూడా మను ధర్మాన్ని పునర్వ్యవస్థికరించాలనే తన ప్రణాళికతో ఈ ప్రభుత్వం ముందుకు పోతున్నది. బడి మానేసిన వారిని ఎక్కువగా అననుకూల వర్గాలకు చెందిన వారిని బ్రాహ్మణీయ పద్ధతుల ద్వారా పరిశీలించి, నైపుణ్య శిక్షణను పొందడానికి ప్రోత్సహించడం జరుగుతుంది.

5. ప్రాథమికోన్నత స్థాయి నుండి డిటెన్షన్ విధానాన్ని ప్రవేశ పెట్టడం ద్వారా విద్యార్థులను వృతి కోర్సుల వైపు, నైపుణ్య శిక్షణ వైపు మళ్ళించడానికి ప్రొఫెషనల్ కౌన్సిలర్లను నియమించడం ద్వారా అననుకూల పరిస్థితుల్లో ఉన్న విద్యార్థులు సెకండరీ స్థాయికి, ఉన్నత సెకండరీ స్థాయికి చేరుకోలేక పోవడమే జరుగుతుంది. అందువలన ఈ స్థాయిలో అందరికి విద్యా అంటే అందరు విద్యార్థులు పాఠశాలలో నమోదు కావడం అని మాత్రమే అర్థం.

**అత్యధిక ప్రజలకు విద్యా ద్వారాలను మూసివేయడం:**

1. ఒక వైపు సార్వత్రిక పాఠశాలలు, కళాశాలలు, విద్యా సౌకర్యాలు, మరొక వైపు నైపుణ్య శిక్షణలు ప్రభుత్వం రూపొందించే ప్రధాన గమ్యస్థానాలు. అననుకూల పరిస్థితుల్లో ఉన్న విద్యార్థులందరిని ఈ గమ్య స్థానాల వైపు నెట్టి వేస్తారు.

2. కుల, మత, ప్రాంత, లింగ, భాషా, సామాజిక పరంగా అననుకూల పరిస్థితుల్లో ఉన్న అత్యధిక సంఖ్యాకులకు నియత విద్యా, ఉదార విద్యా, ఉన్నత స్థాయి వృతి విద్యా నిరాకరించబడుతుంది. వారిని 5వ తరగతి నుండే నైపుణ్య విద్యా వైపు మళ్ళించడం జరుగుతుంది. అత్యధిక సంఖ్యాకులకు నియత విద్యా ద్వారాలను శాశ్వతంగా మూసివేయడం జరుగుతుంది. విద్యాహక్కు చట్టంలో ఉన్న నాన్‌డిటెన్షన్ విదానాన్ని 5వ తరగతి వరకే ఉంచాలని అనడం ద్వారా ఇది స్పష్టమయింది. 5వ తరగతి తరువాత లక్ష్యిత వర్గాలకు చెందిన విద్యార్థులను నైపుణ్యాభివృద్ధి వైపు మళ్ళించడం జరుగుతుంది.

3. చట్టాన్ని మార్చడం ద్వారా బాల కార్మికతను ప్రభుత్వం ఇప్పటికే చట్టబద్ధం చేసింది. సవరించబడిన ఈ చట్టం విద్యార్థులకు పదేళ్ల వయస్సు ఉన్నపుడే, కులపరమైన వృత్తుల్లోకి కుటుంబ పరమైన వృత్తుల్లోకి త్రోసివేస్తుది. వారిని కార్మిక బాల్యంలోకి ప్రత్యామ్నాయ పాఠశాలల్లోకి నెట్టివేస్తుంది.

4. నిజానికి నైపుణ్యమే విద్యా అని విద్య యొక్క అర్థాన్ని దారి మళ్ళించడానికి ఈ డాక్యుమెంటు ప్రయత్నిస్తున్నది. చౌకగా దొరికే నైపుణ్యంతో కూడిన శ్రమకు భారతదేశాన్ని ఒక కేంద్రంగా చేయడం (మేక్ ఇండియా) అనే లక్ష్యానికి ఇది అనుకూలమైనది మేక్ ఇండియా ప్రధాన మంత్రి మోడీకి నచ్చిన దృకృథం.

**ఆర్.ఎస్.ఎస్.కు చెందిన బ్రాహ్మణీయ హిందూత్వమనే ఎజెండాను నిర్దేశించడం:**

1. డాక్యుమెంట్ యొక్క ప్రవేశికయే దేశంలో బహుళతాత్విక సంప్రదాయాలను గుర్తించలేదు. దేశంలోని ప్రజల యొక్క సంపన్నమైన వైవిధ్యాన్ని, భాషల చరిత్రను ఉద్దేశపూర్వకంగా విస్మరించి, వంచనాపూర్వకమైన, సంస్కృతీకరింపబడిన బ్రాహ్మణీయ చరిత్రను చెప్పింది. బ్రాహ్మణేతర సంస్కృతులను, భాషలను, ప్రాంతాలను, జ్ఞాన వ్యవస్థలను మరింత పక్కకు త్రోసివేయడమే ప్రభుత్వ డాక్యుమెంట్ యొక్క ప్రవేశికంలో కనిపించే ప్రధాన విషయం.

2. ఈ డాక్యుమెంట్‌లో మధ్య యుగాలకు చెందిన భారత చరిత్రను (ఈ మధ్య యుగాలను ముస్లింల యుగంగా ఆర్.ఎస్.ఎస్. భావిస్తుంది.) కనీసం ప్రస్తావించలేదు. దేశ నాగరికత అభివృద్ధి చెందడంతో ఈ మధ్యయుగాలు చేసిన తోడ్పాటును తక్కువ చేసి చూపాలనే ప్రభుత్వ వైఖరిని ఈ డాక్యుమెంట్ స్పష్టంగా సూచిస్తుంది. ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ వైఖరి మత మైనార్టీల, గిరిజనుల, అణచివేయబడిన కులాల, కుదించివేయబడిన వర్గాల దోహదాన్ని నిర్లక్ష్యం చేయడమో, తక్కువ చేసి చూపడమో చేస్తున్నది.

3. అదే విధంగా భారత దేశం యొక్క స్వాతంత్ర్యానికి దారి తీసిన వైవిధ్య పూరిత జాతి విముక్తి పోరాటాల ప్రస్తావన కూడా ఈ డాక్యుమెంట్‌లో లేదు. గణతంత్ర పౌరసత్వం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామ్యవాదం, సామాజిక న్యాయం అనే భావనలను ఈ పోరాటాలే ప్రభావితం చేశాయి. కుల వ్యవస్థ రద్దు అనే భావనను ఎక్కడా వ్యక్తీకరించడం లేదు.

4. హేతుబద్ధమైన, శాస్త్రీయమైన, ప్రజాస్వామ్యమైన, లౌకిక ఆలోచనా విధానాన్ని విద్యార్థుల్లో పెంచి పోషించే విధంగా మన విద్యా వ్యవస్థలో ప్రాథమిక స్థాయి నుండి విశ్వవిద్యాలయాల స్థాయి వరకు పాఠశాలలో ఎక్కడా ఈ విలువలు కనబడవు. శాస్త్రీయ దృక్పథానికి

భిన్నమైన పాఠ్యాంశాలు కోకొల్లలు. జాతీయోద్యమంలో గాంధీ పాత్ర తప్పా, ఇతర స్రవంతుల ప్రస్తావన వుండదు. సాంఘీక సంస్కరణలు తీసుక వచ్చిన సంస్కర్తల జీవితాల గురించి, వాళ్ళ బోధనల గురించి వివరాలు వుండవు. ఇవన్ని పాఠ్యాంశాల్లో భాగంగా ఉండాలని, తద్వారానే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని ఈ డాక్యుమెంట్ ఎక్కడా పేర్కొనలేదు.

5. పట్టణాలల్లో కిక్కిరిచి వుండే అపార్ట్మెంట్‌లలో కాలేజీలు, యూనివర్సిటీలు నడుస్తున్నాయి. అందు మూలంగా విద్యార్థులకు శారీరక వ్యాయమం ఉండడం లేదని ఈ లోపాన్ని తొలిగించాలంటే చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని ఈ కమిటీ చూపించలేదు. పైగా దాన్ని అడ్డంపెట్టుకొని యోగాను విద్యా సంస్థల కార్యకలాపాల్లో అంతర్భాగం చేయాలని అది శారీరక ఆరోగ్యానికి ఉపయోగపడుతుందని కమిటీ పేర్కొన్నది. అంటే చట్టం అమలులోని వైఫల్యాలను పరిష్కరించటానికి బదులు బా.జ.పా. ప్రభుత్వపు హిందుత్వం ఎజెండాలో భాగమైన యోగను విద్యాలయాల్లో ప్రవేశపెట్టాలని ఈ కమిటీ సూచించటం అంటే అది మత సంస్కృతిని ప్రోత్సహించటమే. సామాజిక శాస్త్రాల అద్యయనం ప్రాధాన్యతను ఈ కమిటీ గుర్తించలేదు.

6. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ డాక్యుమెంటును తీవ్రంగా ఎండగట్టాలి. భారతదేశంలోని సామాజిక సాంస్కృతిక, మతపర, భాషపర బహుళత్వంతో వేళ్ళనుకొని వున్న ప్రజాస్వామ్య, లౌకిక, సామాజికార్థిక సమానత్వం, శాస్త్రీయ, జ్ఞానవంతమైన విద్యా వ్యవస్థ కొరకు బలమైన ఉద్యమం కొనసాగించాలి. శాస్త్రీయమైన ఆలోచన విధానాన్ని మానవీయతను, పరిశోధన స్ఫూర్తిని, సమాన ప్రమాణాలు గల సామాజికార్థిక సమానత్వ విద్యా వ్యవస్థ కొరకు పోరాడాలి. కులం, మతం, విశ్వాసం, భాష, సంస్కృతి, లింగం, తదితర ప్రతిపాదికల మీద వున్న అన్ని అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతూ నూతన ప్రజాస్వామిక సమాజాన్ని నిర్మించి సమానత్వ విద్యను సాధించుకుందాము.

**కార్పోరేట్ సంస్థల సంక్షోభాన్ని పూడ్చుకోవడానికే ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు:**

మానవుని మనుగడకు, సమాజాభివృద్ధికి, దేశ ప్రగతికి అవసరమైన విద్యా విధానం కావాలని విద్యావేత్తలు, ప్రగతిశీల మేధావులు, అభ్యుదయ వాదులు పలు అధ్యాపక, విధ్యార్థి సంఘాలు ఒక వైపు డిమాండ్ చేస్తూవుండగా దీనికి విరుద్ధంగా దేశ పాలకులు విద్యారంగాన్ని సామ్రాజ్యవాదుల, దళారీ పెట్టుబడి దార్ల దోపిడీ ప్రయోజనాల కోసం విశ్వ విద్యాలయాలను ప్రైవేట్ పరం చేస్తున్నారు. విద్యారంగం నుంచి ప్రభుత్వం క్రమంగా తప్పుకుంటూ డబ్బున్న వారికే విద్యను పరిమితం చేసే విధానాలను కొనసాగిస్తున్నారు. ప్రైవేటీకరణ దశను దాటిన విద్యారంగం కార్పోరేట్ కబంధహస్తాల్లో చిక్కుకు పోయింది. ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లును ఆమోదించడం ద్వారా వేల సం॥రాలుగా అణగదొక్కబడిన దళిత, ఆదివాసి, మైనార్టీ, ఇతర వెనుకబడిన వర్గాలను విద్యకు దూరం చేసి బలిపశువులను చేయటానికి ప్రభుత్వం సంకల్పించింది. ఇప్పటికే ప్రాథమిక విద్యను, ప్రైవేట్, కార్పోరేట్ సంస్థలకు తాకట్టుపెట్టిన పాలకులు నేడు ప్రైవేట్ విశ్వవిద్యాలయాల బిల్లును ప్రవేశపెట్టడం ద్వారా ఉన్నత విద్యారంగాన్ని సామ్రాజ్యవాద దళారీ పెట్టుబడిదార్ల కబంధహస్తాల్లో బందిస్తున్నది. విద్యా విధానాన్ని సంస్కరించే పేరిట గతంలో డా॥ రాధకృషన్ నాయకత్వాన యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కమిషన్ 1949 లోనూ, డా॥లక్ష్మణస్వామి దళియార్ నాయకత్వంలో విద్యాకమీషన్ 1953 లోనూ, కొఠారి కమీషన్ 1964 లోనూ, ఈశ్వరీబాయ్ పటేల్ కమిటీ, మాల్యం ఆధిశేషయ్య నాయకత్వంలో 1978లో, వృతి విద్యా కోర్సుల కమీషన్ రిపోర్టులను బుట్టదాకలు చేసిన ఈ పాలకులే కొఠారి కమీషన్ రిపోర్టును క్షణ్ణంగా పరిశీలిస్తామని తెలిపారు.

6-14 ఎళ్ల బాల బాలికలందరికి ఉచిత నిర్బంధ విద్యను అమలు చేస్తామని భారత ప్రభుత్వం విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తిస్తూ 2010లో విద్యాహక్కు చట్టాన్ని తీసుకొచ్చింది. కానీ విద్యా ప్రైవేటీకరణ ద్వారా చదువుకునే హక్కును కాలరాస్తున్నది.

ఉన్నత విద్యలో అత్యున్నతమైన అంతర్జాతీయ ప్రమాణాలు తీసుకు రావాలని, ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాలు ఇక్కడికి కూడా వస్తాయని ప్రభుత్వం చెప్పుకొస్తున్నది. 2000 సం॥రంలో వచ్చిన బిర్లా-అంబాని కమిటీ ప్రభుత్వం ఉన్నత విద్యను ప్రైవేట్‌పరం చేయాలని సూచిస్తూ, ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లు చేయాలని చెప్పింది. దీనితో కార్పోరేట్ సేవకులైన పాలకులు మెల్లమెల్లగా ఉన్నత విద్యను ప్రైవేటీకరిస్తూ వస్తున్నారు.

బిర్లా-అంబాని కమిటీ సిఫారసుల్లో సామాజిక శాస్త్రాలు కాలం చెల్లినవని, వాటిని యూనివర్సిటీల నుంచి తొలిగించి వాటి స్థానంలో బహుళజాతి సంస్థలకు ఉపయోగపడే ఇంజనీరింగ్ వంటి కోర్సుల పట్ల శ్రద్ధ పెట్టాలని చెప్పాయి. సామాజిక శాస్త్రాలు అభ్యసించే విద్యార్థులు సమాజంలో జరిగే అన్ని రకాల అసమానతలను, దోపిడీలను ప్రశ్నిస్తున్నారు. వాటిని ఆపాలంటే యూనివర్సిటీల నుంచి సామాజిక శాస్త్రాలను తొలిగించాలి. ఈ కుట్రలో భాగంగా కొన్ని యూనివర్సిటీలలో సామాజిక శాస్త్రాలను తొలిగించారు. చాలా చోట్ల విద్యార్థుల నుంచి, విద్యావేత్తల నుంచి నిరసనలు రావటంతో ఈ ప్రతిపాదనలను విరమించుకున్నారు.

విద్య అమ్మకపు సరుకుగా మారితే విద్య లక్ష్యాలు సామాజిక అవసరాలకు అనుగుణంగా ఉండవు. విద్యను కొనుక్కున్న వ్యక్తులు అమ్మకపు సరుకుగా మారి మరింత సంపాదించాలని కోరుకుంటారు. విద్యా అమ్మకపు సరుకుగా మారటం వల్ల మనషులు కూడా అమ్మకపు సరుకులుగా మారుతారు. సంపన్నులే విద్యను కొనుక్కోగలరు ఇది మానవ సమాజ సమిష్టి జీవనానికి విఘాతం కలిగించే పెట్టుబడి దారీ విధానపు దుష్పరిణామం.

విద్యా పాఠ్యాంశాలు వాస్తవానికి, సమాజానికి దూరమవుతాయి. పెట్టుబడి అవసరాలను తీర్చేవిగా ఉంటాయి. విద్యా విజ్ఞానాన్ని, వివేచనా శక్తిని పెంచే సాధనంగా కాకుండా కేవలం ఒక నైపుణ్యంగా, సమాచారంగా మారుతుంది. పెట్టుబడిదారునికి నిపుణులైన కార్మికులు, సమాచార జ్ఞానాన్ని కలిగిన ఉద్యోగులు ఎక్కువ సంఖ్యలో కావాలి. ఆలోచన శక్తి వివేచనా జ్ఞాన సముపార్జన కల్గిన మేధావులు తక్కువ సంఖ్యలో సరిపోతారు. అందువల్ల కేవలం నైపుణ్యాలు, సమాచారాన్ని అందించే సాధనంగా విద్యను పాలక వర్గాలు పరిగణిస్తాయి. ఆ మేరకు మాత్రమే విద్యా సంస్థలను అనుమతిస్తాయి.

పారిశ్రామిక వేత్తలు పరిశోధకుల చుట్టూ తిరగాలే గాని పరిశోధకులే పారిశ్రామిక వేత్తల చుట్టూ తిరిగే పరిస్థితులు ప్రైవేట్ యూనివర్సిటీల వల్ల దాపురిస్తుంది. ప్రైవేట్ యూనివర్సిటీలు వస్తే చదువు అంగట్లో సరుకుగా మారుతుంది. బహుళజాతి కంపెనీలకు అవసరమయ్యే చదువు మాత్రమే ఉత్పత్తి అవుతుంది. ప్రైవేట్ యూనివర్సిటీలు పెట్టుబడిదారుల ఆధీనంలో నడుస్తాయి. ప్రైవేట్ యూనివర్సిటీలకు విధానపరమైన అన్ని విషయాల్లో వాటికి పూర్తి హక్కులు వుంటాయి. మౌళిక రంగాల విభాగాల్లో పరిశోధనలను విస్మరిస్తారు. సామాజిక శాస్త్రాల మనుగడ కనుమరుగై సోషల్ ఇంజనీర్లు తయారు కారు. చివరకు మానవీయ విలువలులేని, ఆలోసించలేని రోబోలను ఈ యూనివర్సిటీలు తయారు చేస్తాయి.

అంతర్జాతీయ ప్రమాణాలను అందుకోవాలంటే కనీసం విద్యా బడ్జెట్‌ను స్థూల జాతీయోత్పత్తిలో 6శాతానికి పెంచాలనే డిమాండ్ అనేక దశాబ్ధాలుగా ఉన్నప్పటికీ ఆ కేటాయింపు 3 శాతానికి మించటం లేదు. అందువల్లనే ఉన్నత విద్యా విశాల ప్రజానీకానికి అందుబాటులో లేకుండా పోయింది. అంతిమంగా పేదలను ఉన్నత విద్యా వైపు రాకుండా చేసే విధానాల రూపకల్పన జరుగుతుంది. ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటుకు 2003లో యూ.జి.సి. నియమ నిబంధనలు రూపొందించగా ఇప్పటి వరకు దేశంలోని 22 రాష్ట్రాల్లో 254 ప్రైవేట్ యూనివర్సిటీలు ప్రారంభమైనాయి. అత్యధికంగా యూ.పి.లో 28 ఉన్నాయి. మరోవైపు దేశంలోని 47 సెంట్రల్ యూనివర్సిటీలు, 251 స్టేట్ యూనివర్సిటీలు, 129 డీమ్డ్ యూనివర్సిటీలు ఉండగా త్వరలో ప్రైవేట్ యూనివర్సిటీల సంఖ్య వాటిని మించబోతున్నది. తెలంగాణలో యూనివర్సిటీలను స్థాపించేందుకు ఇప్పటికే రిలయన్స్ లాంటి బడా సంస్థలు ముందుకొస్తున్నాయి.

నిజానికి ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటుకు సంబంధించిన మార్గం సుగమం అనేది గత రెండున్నర దశాబ్ధాల కాలంలో దేశవ్యాప్తంగా అమలవుతున్న పునాది రంగ సంస్కరణ నేపథ్యంలో నుంచి వచ్చిందే, బహుళజాతి, కార్పోరేట్ సంస్థల వస్తుత్పత్తుల, సేవల మార్కెట్ సంక్షోభంలోకి పడిపోయిన సందర్భంలో తక్కువ పెట్టుబడులు, తక్కువ రిస్క్‌తో లాభాలు గ్యారంటీగా కల్గిన విద్యారంగాన్ని ఎంచుకొన్నది. దాంట్లో భాగంగానే 2015 డిసెంబర్ 15 నుండి 18 వరకు నైరోబిలో జరిగిన గ్యాట్స్ చర్చలు విద్యను వ్యాపార వస్తువుగా పరిగణిస్తూ అన్ని దేశాల్లో కూడా విదేశీ విద్యా సంస్థలను, ప్రైవేట్ విశ్వ విద్యాలయాలు నెలకొల్పేలా రంగాన్ని సిద్ధం చేసే దిశలో జరిగినాయి.

వ్యాపార ప్రయోజనాల కోసమే ఈ ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు తప్పా, సమాజ విద్యా అవసరాలు, ప్రజా ప్రయోజనాలు ఏ మాత్రం దీనిలో ఇడిమిడిలేవన్నది సత్యం. అసలు మొత్తం ప్రైవేట్ విశ్వ విద్యాలయాల ద్వారా మాత్రమే అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు పెరుగుతాయని, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు పనికి రావని, అవి వర్తమాన అవసరాలకు సరిపడే మానవ వనరుల అభివృద్ధిని చేయలేవని, ప్రమాణాలు నెలకొల్పలేవని చెప్పడం వెనుక పెట్టుబడిదారుల ప్రయోజనాలను పరిరక్షించే తమ విధానాలకు ప్రజల్లో ఆమోదం పొందేలా చేసే విష ప్రచారమే తప్ప చారిత్రక వాస్తవం కాదు.

నేటికి భారతదేశ వ్యాప్తంగా అంతో-ఇంతో అంతర్జాతీయంగా పేరుగావించి, ఉపాధి, ఉద్యోగాలు సంపాదించి పెట్టే స్థితిలో ఉండి అధిక డిమాండ్ ఉన్న విద్యాలయాలన్ని కూడా కేవలం ప్రభుత్వ రంగంలో మాత్రమే ఉన్నాయన్న విషయాన్ని మరువరాదు. ఉన్న విశ్వవిద్యాలయాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసి, ఏళ్ల తరబడి వి.సి.లు, పాలక మండల్ల నియామకం జరపకుండా మౌలిక సదుపాయాలతో పరిపుష్టం చేయకుండానే ప్రభుత్వాలు ప్రైవేట్ పల్లవిని అందుకుంటున్నాయి.

గత కొన్ని దశాబ్ధాలుగా ప్రైవేట్ రంగంలో విద్య ఈ దేశంలో ఏ యే వర్గాలకు ఎంత ప్రయోజనకరంగా ఉన్నదో, మొత్తం సమాజ వికాసానికి ఏ మేరకు ఉపకరించిందో ప్రైవేటు జపం చేస్తున్న ప్రభుత్వాలే చెప్పాలి. ప్రైవేట్ విశ్వవిద్యాలయాల ప్రతిపాదన సింగపూర్ లాంటి నగరాల్లోనే బెడిసి కొట్టింది. ప్రచారార్భాటమే తప్ప ప్రమాణాలు పట్టని అనేక సంస్థలు, వ్యక్తులు ఆ దేశంలో విశ్వవిద్యాలయాలను నెలకొల్పి మొత్తం విద్యా వ్యవస్థనే భ్రష్టుపట్టించిన నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి 90 శాతానికి పైగా అటువంటి విశ్వవిద్యాలయాలను మూసేసింది.

మన దేశంలో కూడా అనేక రాష్ట్రాల్లో ప్రైవేట్ విశ్వ విద్యాలయాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి కనీస ప్రమాణాలు కూడా పాటించలేక మూతపడినాయి. 2002లోనే చత్తీస్‌గఢ్ లాంటి చిన్న రాష్ట్రంలోనే ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతినివ్వడం వల్ల 150కి పైగా యూనివర్సిటీలు జాతరలో దుకాణాల్లా వెలసినవి. కేవలం 3 సం॥రాల కాలంలోనే అవి పస లేనివని, పనికి మాలినవని ప్రొఫెసర్ యశ్‌పాల్ సుప్రీంకోర్టుకు వెళ్ళడంతో 112కి పైగా ప్రైవేటు యూనివర్సిటీలు మూసివేయాల్సి వచ్చింది.

ఒక వేల ప్రైవేటు యూనివర్సిటీలు వచ్చినా వాటిపైన ప్రభుత్వ

నియంత్రణ, అజమాయిషీ ఉండే అవకాశం అస్సలు ఉండదు. స్కూళ్ళ ఫీజులే నియంత్రించకపోతున్న ప్రభుత్వం స్వతంత్ర సంస్థలుగా ఉండే ప్రైవేటు విశ్వ విద్యాలయాలను ఏ విధంగానూ నియంత్రించలేదు. అవి అందించే కోర్సులు వివిధ వర్గాల ప్రజల అభిరుచులకనుగుణంగా ఉండేవి కాకుండా, మార్కెట్ ప్రయోజనాలకు అనుగుణంగా రూపొందించబడి మార్కెట్‌కు ఊడిగం చేసే మనషులను మాత్రమే వుత్పత్తి చేస్తాయి. సామాజిక శాస్త్రాలు, ప్రకృతి శాస్త్రాలు, తత్వశాస్త్రం, కళలు, సాహిత్యాలకు చోటు లేని ఏ విద్యా అయిన మనషుల్ని మర మనుషులుగా మాత్రమే మలుస్తుంది.

ఇవ్వాళ ప్రభుత్వాలకు కూడా సరిగ్గా ఇదే కావాలి. మనిషిని మనిషిగా నిలబెట్టగలిగే, ప్రశ్నించే తత్వాన్ని పెంచే విద్య కాకుండా అచేతనంగా మార్చి వేసి, ఆత్మగౌరవంలేని చైతన్య రహితంగా జీవించే ఒట్టి ఆర్థిక జీవులుగా మాత్రమే తయారు చేసే విద్య. అటువంటి యాజమాన్యం కావాలి. ప్రశ్నించే మనిషి ఉనికిలో ఉండకూడదు. వేలెత్తి చూపే సాహసం ఎవరూ చేయకూడదు. సామాజిక శాస్త్రాల అధ్యాయనం ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసి ప్రభుత్వాలను బోనులో నిలబెట్టే తరాన్ని అంతం చేయాలంటే అలాంటి చైతన్య వేదికలైన ప్రభుత్వ విశ్వ విద్యాలయాలను నిలబడకుండా నిర్వీర్య పర్చాలి. ప్రభుత్వాలు నేరుగా ఆ పని చేయలేవు. కాబట్టి ఈ ప్రైవేట్ మార్గాన్ని ఎంచుకున్నాయి.

తెలంగాణలోని విశ్వ విద్యాలయాలు విప్లవ కేంద్రాలు, కెరటాలు. అంతరాలు, అసమానతల మూలాల్లోకి వెళ్ళి చరిత్ర గుప్పిట దాగిన రహస్యాలను చేధించి వర్గ, కుల పునాదుల్ని పెకిలించే ఉద్యమ గళాలు. కళాలు, సాయుధులైన మట్టి మనుషులెందరో ఈ విశ్వ విద్యాలయాలలోనుంచి వచ్చిన వారే. గడీల ఆధిపత్యాన్ని ఎదిరించేలా గడ్డిపోచల్ని గడ్డపారలుగా మలిచిన మన కాలపు యుద్ధ వీరులు ఈ క్యాంపస్‌లలో ఉదయించిన కిరణాలే. పాలకులు ఉద్యమించే తరాన్ని కోరుకోరు. ఒదిగుండే తరాల్ని మాత్రమే తయారు చేయాలనుకుంటున్నారు. దానికి వేదికలుగా ఈ ప్రైవేట్ విశ్వ విద్యాలయాలు బాగా పనికి వస్తాయి. అక్కడ చరిత్రలుండవు, రాజకీయాలుండవు, తత్వశాస్త్రాలుండవు. టై, బెల్టుల తరం మాత్రమే తయారవుతుంది. అందుకే పాలకులకు ప్రైవేట్ విశ్వవిద్యాలయాలపై అంత తహతహ.

చదువును ఎంతకైనా అమ్ముకోవచ్చు. ఎంతైనా సోమ్ము చేసుకోవచ్చు. అయితే అక్కడ జీయర్ పాద పూజలు చేసే లోకం, యాగాల, పీఠాల బృందం భద్రంగా ఉంటుంది. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సనాతన ప్రవచనాలు, వేదాలు, ధర్మాలను వల్లించే శాస్త్రాలు చాలినంత ఉంటాయి. నరేంద్రుడి, చంద్రశేఖర్, చంద్రబాబుల ఏలుబడిలో జీయర్ పాదసేవకులైన పాలకులు మార్కెట్‌కు, మతానికి బందాన్ని మరింత బలోపేతం చేస్తారు.

గత మూడు సం॥రాలలో ఎన్ని విద్యా సంస్థల మీద, ప్రజాస్వామిక వేదికల మీద సంఘ్‌పరివార్ దాడులు జరిగాయో లెక్కలేదు. చెన్నై ఐ.ఐ.టి, పూణే ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, జాదవ్‌పూర్ యూనివర్సిటీ, జె.ఎన్.యు, బనారస్ హిందూ యూనివర్సిటీలలో దాడులు జరిగాయి. తాజాగా మహేంద్రగఢ్‌లోని హర్యానా సెంటర్ యూనివర్సిటీలో మహాశ్వేతాదేవి నాటకం ప్రదర్శించినందుకు విద్యార్థులను, అధ్యాపకులను వేధించారు. జోధ్‌పూర్ యూనివర్సిటీలో ఒక జాతీయ సదస్సులో పత్రం సమర్పించడానికి జె.ఎన్.యు. ప్రొఫెసర్ నివేదితా మీనన్‌ను ఆహ్వానించినందుకు డా॥ రాజశ్రీ రాణావత్‌ను ఉద్యోగం నుంచి తొలిగించారు. ఢిల్లీ యూనివర్సిటీ రాంజాస్ కాలేజ్‌లో 'కల్చర్స్ ఆఫ్ ప్రొటెస్ట్, (నిరసన సంస్కృతులు) అనే అంశం మీద ఫిబ్రవరి 21న ఇంగ్లిష్ శాఖ నిర్వహించిన సదస్సులో జె.ఎన్.యు. విద్యార్థి నాయకులు ఉమర్ ఖలీద్, షెహ్లా రషీద్ ఉపన్యాసకులుగా ఉండగా ఎ.బి.వి.పి గుండాలు ఆ సదస్సు మీద దాడి చేసి రాళ్లు విసిరి, సదస్సు హాల్ తలుపులు మూసి, తాళాలు వేసి హాజరైన విద్యార్థులను, అధ్యాపకులనూ నిర్బంధించారు. అక్కడ నిలబడిన పోలీసులు ఈ హింసకాండనంతా చోద్యం చూస్తూ ఉండి పోయారు గాని అడ్డుకోలేదు. ఈ దాడిని పోలీసుల నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ మరుసటి రోజు కాలేజీ దగ్గరి నుంచి మారిస్‌నగర్ పోలీసుస్టేషన్‌కు ఊరేగింపుగా వెళ్లడానికి విద్యార్థులు, అధ్యాపకులు పోగైనప్పుడు మళ్లీ ఒకసారి ఎ.బి.వి.పి గూండాలు వారి మీద దాడి చేసి గాయపరిచారు. ఈ దాడులను అన్ని సెక్షన్ల ప్రజలు వర్గ కసితో మిలిటెంట్ పోరాటాల ద్వారా ఎదుర్కొవాలి.

**ప్రైవేట్ విశ్వ విద్యాలయాలపై తెలంగాణ కే.సీ.ఆర్ ప్రభుత్వ విధానం:**

చేసిన వాగ్ధానాలు పక్కకు పెట్టి యాగాలు, పుష్కరాలు, చేస్తూ దేవాలయాల నిర్మాణలు కొనసాగిస్తూ చిన్న జీయర్ స్వామికి పాద పూజలు కొనసాగిస్తూ బ్రాహ్మణీయ హిందూ మతాన్ని బలోపేతం చేస్తూ నరేంద్రమోడీ భక్తునిగా హిందూ మతోన్మాదిగా సి.ఎం. కే.సీ.ఆర్. చరిత్రకెక్కాడు. కోట్లాది రూపాయాలు కార్పోరేట్ సంస్థల నుండి పొందుతూ జల్, జంగల్, జమీన్, ఖనిజాలను కార్పోరేట్ శక్తులకు తాకట్టు పెడుతూ, దోసిపెడుతూ మరో వైపు విద్యా కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కాషాయీకరణకు పూనుకున్నాడు. ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి నాయకత్వాన ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను తుంగలో తొక్కి గారడి వేషాలతో మోసకారి తనంతో తెలంగాణ ప్రజలను వంచిస్తున్నాడు. అణచివేస్తున్నాడు. కే.జీ టూ పీ.జీ. ఉచిత విద్య మాటేమోగానీ ఉన్నత విద్యకే ఎసరు పెడుతూ రేషనైలైజేషన్ పేరుతో వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తూ కొన్ని గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేస్తూ ఇదే కేజి టూ పీజీ ఉచిత విద్య అని ప్రచారం చేస్తున్నాడు.

మరో వైపు మోసకారి ముఖ్యమంత్రి కే.సీ.ఆర్. ఏడాది క్రితం ఒక బహిరంగ సభలో ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతి ఇస్తామని ప్రకటించాడు. మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించాడు. తెలంగాణలో

ప్రైవేట్ యూనివర్సిటీలు నెలకొల్పే బిల్లుకు మంత్రి మండలి డిసెంబర్10, 2016న ఆమోదం తెలిపింది. తోటి తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ఏకంగా ప్రైవేట్ విశ్వవిద్యాలయాల స్థాపనకు సంబంధించిన బిల్లును లోతైన చర్చ, విద్యావంతుల అభిప్రాయంతో సంబంధం లేకుండానే శాసనసభలో ఆమోదింపజేసుకున్నది. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు తాము ఏదైనా చేయగలమనే రీతిలో ధీమాతో నిర్ణయాలు తీసుకున్నాయి.

గత దశాబ్ద కాలంలో తెలంగాణలో వచ్చిన నూతన విశ్వ విద్యాలయాల్లో పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైంది. పాలమూరు యూనివర్సిటీలో శాశ్వత ప్రతిపాదికన నియమించబడిన బోధనా సిబ్బంది పట్టుమని పది మంది కూడా లేరు. మిగత విశ్వ విద్యాలయాల పరిస్థితి కూడా ఇంతకంటే భిన్నంగా ఏమిలేదు. ప్రభుత్వం తన ఆధీనంలో ఉన్న వాటిని అన్ని విధాల బలోపేతం చేయకుండా ప్రైవేట్‌ను బలోపేతం చేయడానికి ప్రజాతంత్ర విద్యను విచ్చిన్నం చేసే కుట్రలకు పాల్పడుతున్నది.

తెలంగాణ రాష్ట్రంలో తన వ్యాపారాలను విస్తృతం చేయాలని భావిస్తున్న రిలయెన్స్ సంస్థల అధిపతి అనిల్ అంబానీ విద్యారంగంలో కూడా తన పెట్టుబడులు పెట్టడానికి ఉవ్విళ్ళురుతూ కే.సీ.ఆర్.తో మంతనాలు జరపడంతో కే.సీ.ఆర్ ప్రభుత్వం ఆమోదం ప్రకటిస్తూ ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లును వేగవంతం చేసింది. బిల్లును ఆమోదించడంతో తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థులు, ప్రజా సంఘాలు నిరసనలకు దిగడంతో తాత్కాలికంగా వెనక్కి తీసుకున్నాడు.

ఇప్పటికే తెలంగాణలోకి కుప్పలు తెప్పలుగా వచ్చిన ప్రైవేట్ ఇంజనీరింగ్, ఎంసి.ఎ. మరియు ఎం.బి.ఎ. కళాశాలలు ప్రమాణాలు లేక మూతపడ్డాయి. తెలంగాణ ఉద్యమంలో ఇక్కడి యూనివర్సిటీలు నిర్వహించిన పాత్రను చరిత్ర ఎన్నటికి మరచిపోదు. విద్యార్థుల వుద్యమాలు, త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని తన ఎన్నికల మ్యానిపెస్టోలో ప్రకటించుకున్న కే.సీ.ఆర్ (టి.ఆర్.ఎస్.) ప్రభుత్వం ప్రజలు జిల్లాకో విశ్వ విద్యాలయం కావాలని, ఉన్నత విద్యను అన్ని వర్గాలకు మరింత చేరువ చేయాలని ఆకాంక్షిస్తుంటే సి.ఎం. కే.సీ.ఆర్. ప్రైవేట్‌కు బాటలు వేయడం తెలంగాణ రాష్ట్ర ఉద్యమ స్ఫూర్తికి విరుద్ధమైనది. ఉద్యమ కాలంలో ఉచితవిద్య నినాదాలిచ్చి ఇప్పుడేమో విద్యను మీరే కొనుక్కోండి అని నిస్సిగ్గుగా తెలంగాణ ప్రభుత్వం ప్రవర్తిస్తున్నది. ప్రైవేట్ సంస్థల కోసమే పని చేస్తున్నది. కొనుక్కోగల్గిన వారున్నప్పుడు ప్రైవేట్ విశ్వ విద్యాలయాలుంటే తప్పేంటని వాదిస్తున్నది. ఇది సామాజిక న్యాయ భావనకు గొడ్డలి పెట్టు. దీని వల్ల రిజర్వేషన్లు పూర్తిగా తొలిగించబడతాయి.

ప్రభుత్వాలు తలపెట్టే విద్య కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కాషాయికరణలకు వ్యతిరేకంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేధావులు, ప్రజలు బలమైన ఐక్య ఉద్యమాన్ని మిటిటెంట్‌గా కొనసాగించి ప్రజా సంక్షేమ విధ్యా విధానాన్ని కాపాడుకోవాలి. విద్యరంగం సమస్యలు సమాజ సంక్షోభంలో భాగంగానే ఉంటాయి. సామాజిక సమస్యలు పరిష్కరించబడినప్పుడే విద్యారంగ సమస్యలు పరిష్కరించబడతాయి. సమానత్వం, సామాజిక న్యాయం ప్రజాస్వామ్యం, లౌకికవాదం, హేతువాదం, సామాజిక, రాజకీయ సమానత్వం వర్గ పోరాటం ద్వారానే నూతన ప్రజాస్వామిక విప్లవాల ద్వారానే సాధించుకోగలం. కొనసాగుతున్న నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగస్వాములు కాండీ, మిలిటెంట్ పోరాటం ద్వారానే, సాయుధ పోరాటం ద్వారానే అంతిమ విజయం సాధించుకోగలం.

★

---

**(10వ పేజీ తరువాయి)**

ఉన్నది. అదే పోరాట స్ఫూర్తితో వారసత్వ ఉద్యోగాలను, వారసులకు, వారసురాళ్లకు వెంటనే ఇవ్వాలని, డిమాండ్‌లతో పోరాడాలి.

1. ఎంప్లాయ్‌మెంటును పునరుద్ధరించాలి.

2. ఓపెన్ కాస్ట్‌లను రద్దు చేసి భూ గర్భ గనులను తవ్వాలి.

3. డిస్‌మిస్డ్ కార్మికులను వెంటనే పనుల్లోకి తీసుకోవాలి.

4. మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.

5. కార్మికుల రక్షణ కొరకు గనుల శాఖ నిబంధనలను అమలు పరచాలి. 6. కార్మికులకు గుడ్డు, రొట్టె, బెల్లం, నూనె, డస్ట్ ప్రూఫ్‌లు వెంటనే పునరుద్ధరించాలి. 7. కాలరీస్ ఆసుపత్రులను ఆధునీకరించి ఖాళీగా ఉన్న వైద్య సిబ్బందిని వెంటనే భర్తి చేయాలి.

8. 10వ వేజ్ బోర్డ్‌ను వెంటనే అమలు చేయాలి.

9. పెరుగుతున్న ధరలకనుగుణంగా జీతాలను పెంచాలి. బొగ్గు గనులను ప్రైవేటీకరించడం రద్దు చేయాలి. కాంట్రాక్టు కార్మికులను క్రమబద్దీకరించాలి. కాంట్రాక్టు పద్ధతులను రద్దు చేయాలి.

10. కార్మిక హక్కులను కాలరాచే నల్ల చట్టాలను రద్దు చేయాలి.

11. పెన్షన్, గ్రాట్యూటీపై సీవింగ్ ఎత్తివేయాలి. ఇన్‌కం టాక్స్‌ను రద్దు చేయాలి. అవుట్ సోర్సింగ్‌లను రద్దు చేయాలి.

12. కార్మికులపై అధికారుల వేదింపులు మానుకోవాలి. తదితర డిమాండ్‌ల సాధన కొరకు కార్మిక సంఘటిత శక్తితో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి. సమ్మె సైరన్ మోగించాలి.

పోరాడితే పోయేది ఏమి లేదు–హక్కులను సాధించుకోవడం తప్ప

సింగరేణి కార్మిక సమాఖ్య, మావోయిస్టు పార్టీ అండగా ఉంటుంది. సమ్మె సైరన్లతో, సమరశీల పోరాటాలతో సింగరేణి యాజమాన్యం, దోపిడీ పాలక వర్గాల మెడలు వంచి హక్కులు సాధించుకుందాం!

★

## నిరుద్యోగుల ఆందోళనపై టి.ఆర్.ఎస్. ప్రభుత్వ దౌర్జన్యాలను, నిర్బంధకాండను ఖండించండి

## మిలిటెన్సీగా పోరాటాలు కొనసాగించండి.

తెలంగాణ ఉద్యమం ప్రధానంగా నీళ్ళు-నిధులు-నియామకాలు (ఉద్యోగాలు) కోసం కొనసాగింది. భౌగోళిక తెలంగాణతో పాటుగా ప్రజాస్వామిక తెలంగాణను సాధించుకోవడం ద్వారానే నీళ్ళు- నిధులు, ఉద్యోగాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతాయి.

నీళ్ళు- నిధులు- ఉద్యోగాలు ఇంకా అనేకం కల్పిస్తామని వాగ్దానం చేసి టి.ఆర్.ఎస్. (కే.సీ.ఆర్.) పార్టీ అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రి కే.సీ.ఆర్. అసెంబ్లీ సాక్షిగా తెలంగాణలో లక్ష పది వేల ఉద్యోగాలు భర్తీ చేస్తానని మాట్లాడాడు. అధికారంలోకి వచ్చి 3 సం॥రాలు గడుస్తున్నా కేవలం 4,295 ఉద్యోగాలనే ఇప్పటివరకు ప్రభుత్వం భర్తీ చేసింది. తెలంగాణలో దాదాపు 13 లక్షల మంది నిరుద్యోగులు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిల్లో నమోదు చేసుకున్నారు. నమోదు చేసుకోకుండా వున్న నిరుద్యోగులు, వ్యవసాయరంగంలోని మిగులు కార్మికులు, విద్యా అర్హతలతో సంబంధం లేకుండా ఎదో ఒక ఉపాధి ఉంటే చాలుననుకొని చాలీచాలని చిరుద్యోగాలు చేసుకునే వారు ఈ అన్ని రకాల నిరుద్యోగుల సంఖ్యలను కలిపితే తెలంగాణలో కనీసం 30-40 లక్షల మంది నిరుద్యోగులుంటారు. తెలంగాణ జనాభాలో ఉద్యోగం చేయగల వయసులో ఉన్నవారి సంఖ్య 2 కోట్ల 20 లక్షల మంది కాగా అందులో ఐదోవంతు నిరుద్యోగులున్నారు అంటే తెలంగాణ సమాజం ముందర నిరుద్యోగ సమస్య ఎంత తీవ్రమైన, భయానకరమైన స్థాయిలో ఉందో అర్థమవుతుంది.

అయితే స్వరాష్ట్రం వస్తే ఈ నిరుద్యోగ సమస్య తగ్గుతుందని తెలంగాణ సమాజం భావించింది. ఈ సమస్యను తీర్చాల్సిన పాలకులు అసలు తెలంగాణలో నిరుద్యోగమే లేదని ఇప్పటికే 40-50 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, ఇంత మందికి ఉద్యోగాలు కల్పించడానికి మా దగ్గర అల్లా ఉద్దీన్ దీపం ఏదైనా ఉందా అని మాట్లాడుతున్నారు. సమస్యలను ఎత్తిచూపిన వారిని కే.సీ.ఆర్ ప్రభుత్వం తెలంగాణ ద్రోహులుగా చిత్రీకరిస్తున్నారు.

బంగారు తెలంగాణను నిర్మిస్తున్నామని చెబుతున్న కే.సీ.ఆర్. ప్రభుత్వం పోలీసు వ్యవస్థను, మైనింగ్ మాఫియాను, కార్పొరేట్, కాషాయీ విద్యను, వైద్యాన్ని పటిష్టం చేసింది. ఆట- పాట- మాటను నియంత్రించింది. ప్రజలపై నియంత పాలనను కొనసాగిస్తున్నది. ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్న మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యాన్ని చేపట్టింది.

తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల్లో ప్రధానమైన నియామకాల (నిరుద్యోగ) సమస్యను పరిష్కరించడానికి తాను ఈ 3 సం॥రాల్లో ఏమి చేయలేదని కే.సీ.ఆర్. ప్రభుత్వానికి తెలుసు. అందువల్లనే ఈ సమస్య ప్రస్తావనకు రాగానే ఆగ్రహం, అసహనం కలుగుతున్నాయి. అందుకనే ఆందోళన వినబడకూడదని ఫిబ్రవరి 22న తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ నేతృత్వంలో తలపెట్టిన నిరుద్యోగ నిరసన ర్యాలీని దౌర్జన్యంగా అణచివేయ పూనుకున్నది. సామ-దాన భేద దండోపాయాలన్నీ ప్రయోగించింది. ఇప్పటికే లొంగదీసుకున్న ప్రచార సాధనాల ద్వారా, సామాజిక మాధ్యమాలలో ఆందోళన కారుల మీద పచ్చి అబద్దాలు, దుష్ప్రచారాలు ప్రారంభించింది. ఆందోళన కారులలో కొందరిని కొనడానికి ప్రయత్నించింది.

ప్రభుత్వ విధానాలపై నిరసన తెలిపే పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ ప్రభుత్వం ఆంక్షలు విధించింది. మనుషులు కనబడని చోట నగర చివర్లలో నిరసన ప్రదర్శనకు తరలివస్తున్న నిరుద్యోగులను వారి భవిష్యత్తు భగ్నమవుతుందని, కేసుల్లో ఇరుక్కుంటే ఉద్యోగాలు రావని పోలీసులు బెదిరించారు. అయినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది నిరుద్యోగులు, విద్యార్థులు కదులుతుండగా, జిల్లాలలో నిర్బంధాన్ని ప్రయోగించింది. హైద్రాబాద్ నగరాన్ని చక్రబంధం చేసి నగరంలో ప్రవేశిస్తున్న వాహనాలను తనిఖీ చేసి భయోత్పాతం సృష్టించారు. జె.ఎ.సి. అధ్యక్షుడు కోదండరాం ఇంటి మీద అర్ధ రాత్రి దాడి చేసి, తలుపులు పగులగొట్టి, అరెస్టు చేసింది. నగరంలో ఊరేగింపు జరపతలపెట్టిన సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఇందిరాపార్క్ వరకు అడుగడుగునా ఖాకీల మయం చేసి, 3 కిలోమీటర్ల పరిధిలో 15వేల మంది పోలీసులను దింపి వందలాది మంది ఆందోళనకారులను, ఏ సంబంధం లేని పాదాచారులను కూడా అరెస్టు చేసింది. ఇలా ఆందోళనను అడ్డుకోవడానికి సర్వశక్తులను ప్రయోగించినా ప్రభుత్వం దాని వందిమాగాదులు ఆందోళన విఫలమైందని ఇల్లెక్కి అరచి తన రంగును బహిర్గతం చేసుకున్నది. తెలంగాణలో నిరుద్యోగ సమస్య ఎంత భయంకరంగా ఉందో ప్రపంచానికి అర్థమయిపోయింది. ముఖ్యమంత్రి కే.సీ.ఆర్. ఎంత మోసగాడో అనేది తెల్సిపోయింది. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షకు మూలమైన నీళ్ళు- నిధులు, నియామకాలు అనే ఆకాంక్షలతో గద్దెనెక్కిన టి.ఆర్.ఎస్. ప్రభుత్వం ఆ అంశాలను మూడు రకాలుగా పక్కదారి పట్టించిందని ఈ నిరుద్యోగుల ఆందోళన బహిర్గతం చేసింది.

నీళ్ళ పేరు చెప్పి నీళ్ళ గురించి తెలంగాణ ప్రజల్లో, రైతాంగంలో ఉన్న భావోద్వేగాలను దుర్వినియోగం చేస్తూ రీడిజైన్ పేర్లతో ప్రాజెక్టుల వ్యయాన్ని రెండు మూడు రెట్లు పెంచి మరొక జల ధన యజ్ఞాన్ని తయారు చేస్తున్నది. భూములను బలవంతంగా ఆక్రమించుకొంటూ ప్రజలను నిర్వాసితులను చేస్తున్నారు. నిధుల విషయంలో పేరుకు లక్ష ఇరవై కోట్ల రూపాయల బడ్జెట్ అని గొప్పలు చెప్పుకున్నప్పటికీ నిధుల కేటాయింపులలో సగమో, పావో కూడా ఖర్చు పెట్టని స్థితి ఉంటున్నది. రాష్ట్రం ఏర్పడిన నాడు 60 వేల కోట్ల రూపాయలు ఉన్న రుణ భారం రెండున్నర సం॥రాల లోనే రెట్టింపు అయి 1లక్ష 20 వేల కోట్ల రూపాయలు దాటిపోయింది. మూడవ అంశం

నియామకాలు– ఉద్యోగ కల్పన నిరుద్యోగం అనే అంశాలే 1952 ముల్కి ఆందోళన నాటి నుంచి నేటి వరకు విద్యావంతులను, నిరుద్యోగులను వేదిస్తూ ఉద్యమాల వైపు తోస్తున్నవి. ఈ కారణం మీదనే 1969లో తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఆ తర్వాత రాష్ట్రపతి ఉత్తర్వులు, జై భారత్ రెడ్డి కమిటీ, 610 జివో, గిర్‌గ్లాని కమీషన్‌లు వచ్చాయి. మలి దశ తెలంగాణ ఉద్యమంలో 1996 నుంచి 2014 దాకా సాగిన ఉద్యమంలో నిరుద్యోగులు నిరుద్యోగ సమస్య స్వరాష్ట్రంలో పరిష్కారం అవుతుందనే ఆశతోనే పాల్గొన్నారు. కానీ నిరాశనే మిగులుతున్నది.

తెలంగాణలో నిరుద్యోగానికి, నియామకాలకు సంబంధించి మరొక అంశం ఉంది. గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు తెలంగాణలో మూసివేసిన, కారుచౌకగా దళారీ నిరంకుశ పెట్టుబడిదార్లకు, సామ్రాజ్యవాదులకు కట్టబెట్టిన ప్రభుత్వ రంగ సంస్థలను, పరిశ్రమలను పునరుద్ధరించి ఆ నిరుద్యోగులకు మళ్ళీ ఉద్యోగాలు కల్పించడం, కొత్త ఉద్యోగాలు కల్పించడం జరగాలని తెలంగాణ ఉద్యమం ఆశించింది. అపుడు ఆ ఉద్యమ నాయకులు ఆ వాగ్ధానాలు చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన కే.సీ.ఆర్. ప్రభుత్వం ఆ మూసి వేసిన పరిశ్రమల్లో ఒక్క దాన్నయినా తెరిపించడానికి ప్రయత్నించలేదు. కొత్తగా ఉద్యోగ కల్పన కోసం, రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం కోసం సొంత వనరులతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం కోసం కొత్తగా ప్రభుత్వ రంగ పరిశ్రమలను స్థాపించే ఆలోచనలు చేయలేదు. పైగా ఈ మూడు సం॥రాలుగా కనీసం 4 ప్రైవేట్, సంయుక్త రంగ పరిశ్రమలు మూతపడి, 10 వేల మంది ఉద్యోగులు వీధిలో పడ్డారు.

నూతన పారిశ్రామిక విధానం వలన కార్పొరేట్ సంస్థలు వందల, వేల కోట్ల రూపాయల పెట్టుబడితో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాం, ఎన్నో ఉద్యోగాలు వస్తాయని డప్పాలు కొడుతున్నారు కానీ ఇది నిజం కాదు. ఈ పేరుతో కార్పొరేట్ శక్తులకు ఉచితంగా భూములు, రాయితీలు, పన్నుల మినహాయింపులు పొందుతున్నారు. ప్రైవేట్ పెట్టుబడిదారులు తమ లాభాల కోసం పరిశ్రమలు స్థాపిస్తారు, వ్యాపారాలు చేస్తారు గానీ సామాజిక శ్రేయస్సు కోసం, ఉద్యోగ కల్పన కోసం కాదు.

ఈ నిరుద్యోగ సమస్యకు మూల కారణం ఈ దోపిడీ వ్యవస్థనే. సామ్రాజ్యవాదం, దళారీ నిరంకుశ, బడా బూర్జువా భూస్వామ్య విధానమే. సామ్రాజ్యవాదం తన సంక్షోభాన్ని పూడ్చుకోవడానికి నూతన ఆర్థిక విధానాలైన లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ కారణంగా పబ్లిక్ సెక్టారంతా ప్రవేట్ సెక్టారు కాబడుతున్నది. ఉద్యోగుల, కార్మికుల శ్రమను అధికంగా దోచుకోవడానికి ఉత్పత్తిలోకి అధునాతన టెక్నాలజీని, కొత్త యంత్రాలు, కంప్యూటర్లు, రోబోల ప్రక్రియ ద్వారా లక్షలాది మంది నిరుద్యోగులు కాబడుతున్నారు. పెట్టుబడిదారులు ఇలా టెక్నాలజీ ద్వారా నిరుద్యోగ భయం, అభద్రతా భావాన్ని పెంచి శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారు.

ఈ మధ్య వరల్డ్ ఎకనామిక్ ఫోరం వెల్లడించిన నివేదిక ప్రకారం ప్రపంచంలోని 50 శాతం సంపద కేవలం 8 మంది బిలీయనీర్ల చేతుల్లో కేంద్రీకృతమైంది. భారతదేశంలోని 70 శాతం సంపద 57 మంది బిలీయనీర్ల చేతిలో పోగుపడి ఉంది. పోగుపడిన సంపదతో పెట్టుబడిదార్లు కొత్త టెక్నాలజీని ఉపయోగించడంతో ఉద్యోగుల అవసరం తగ్గిపోతున్నది. ప్రైవేటైజేషన్ కారణంగా ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పించుకొంటుంది. నిరుద్యోగులను పట్టించుకోవడంలేదు. ఈ విధంగా పెట్టుబడిదారులు నిరుద్యోగ రిజర్వు సైన్యాన్ని తయారు చేస్తున్నారు. అంటే సామ్రాజ్యవాదులు, దళారీ నిరంకుశ బూర్జువాలు, భూస్వాములు తమ గోరిని కట్టే సైన్యాన్ని తయారు చేసుకుంటున్నారు. తప్పకుండ ఈ రిజర్వు సైన్యం వీళ్ళ గోరి కడుతుంది.

మొత్తంగా ఈ నిరుద్యోగ సమస్యకు కారణం ఈ వ్యవస్థనే. టీ.ఆర్.ఎస్. ప్రభుత్వం గాని, కేంద్రంలో మోడీ ప్రభుత్వం గానీ ఈ వ్యవస్థలో భాగమే. ప్రపంచీకరణకు వ్యతిరేకంగా పోరాడుతూ ప్రభుత్వ సెక్టార్‌లోనే పరిశ్రమలు స్థాపించాలని మిలిటెంట్‌గా పోరాటాలు కొనసాగించాలి. పరిశ్రమలు, టెక్నాలజీ ప్రజల ఆస్తిగా ఉండాలి. సమిష్టి ఆస్తులుగా మారాలి. వ్యక్తి ఆస్తి ధ్వంసం కావాలి. అప్పుడు మాత్రమే నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.

ప్రియమైన నిరుద్యోగ యువతీ, యువకులారా, ప్రజలారా, విద్యావంతులారా మీరందరు తెలంగాణలో ప్రజాస్వామిక తెలంగాణ కోసం పోరాడుతూ కొనసాగుతున్న నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగస్వాములై మిలిటెన్సీ పోరాటాలు కొసాగించండి. నిరుద్యోగ సైనికులుగా ప్రజా సైన్యంలో చేరండి. ఈ నిరుద్యోగానికి కారకులైన దోపిడీ పాలకులను వాళ్ళ రాజ్యాన్ని కూల్చండి.

★

**(43వ పేజీ తరువాయి)**

14న మధుకర్‌ను హత్య చేసి గ్రామ శివారులో శవాన్ని వేసినారు. అతని మృతదేహం పక్కనే క్రిమి సంహారక మందు డబ్బా పెట్టి ఆత్మహత్యగా చిత్రీకరించారు.

మధుకర్ మృతిపై మంథనిలో వివిధ దళిత సంఘాలు, ఆందోళనకు దిగాయి. అంబేద్కర్ చౌక్‌లో రాస్తారోకో, ధర్నాలు, మానవహారం నిర్వహించారు. మృతదేహానికి రీపోస్ట్‌మార్టమ్ నిర్వహించాలని, ఎమ్.ఎల్.ఏ. పుట్ట మధుకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి ప్లెక్సీలను, తోరణాలను తగులబెట్టారు. దీనితో పెద్దపల్లి ఏ.సీ.పీ. సింధూశర్మ వచ్చి రీ పోస్ట్‌మార్టమ్ నిర్వహిస్తామని హామీ ఇవ్వడంతో, మధుకర్ మృతిపై దర్యాప్తునకు ఆదేశించామని మంత్రి ఈటల రాజేందర్ తెలుపడంతో ప్రజలు ఆందోళనను విరమించారు.

★

# ఓపెన్‌కాస్ట్‌లను వ్యతిరేకిద్దాం - తెలంగాణను కాపాడుకుందాం

గత 65 సం॥లలో ఉత్తర తెలంగాణ (ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం) సింగరేణి కోల్‌బెల్ట్ బొగ్గు దోపిడీకి కేంద్రంగా మారిపోయి వందలాది గ్రామాలు, వేలాది కార్మికులు, లక్షలాది సామాన్య ప్రజల జీవితాలను కాలరాయడమే కాకుండా 1990 దశకంలో ఓపెన్‌కాస్ట్ విధానం ప్రారంభం నాటి నుండి ఉత్తర తెలంగాణను బొందలగడ్డగా మారుస్తూ ప్రజల జీవితాలను చిందరవందరం చేస్తూ పర్యావరణం దెబ్బతిని మెజార్టీ ప్రజలు జబ్బున బారినపడి, గ్రామాలకు గ్రామాలు స్మశానాలవుతూ ఓపెన్‌కాస్ట్ కింద నిర్వాసితులవుతున్న ఆదివాసీ, దళిత, బడుగు, బలహీన వర్గాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ జీవితాలు బాగుపడుతాయి, ఓపెన్‌కాస్ట్‌లు రద్దు అవుతాయి, వుత్తర తెలంగాణ అంతా కళకళలాడుతుంది. తమ భూములు, వనరులు, అటవీ సంపద తమకు దక్కుతాయని స్వపరిపాలన, స్వయం నిర్ణయాధికారం ద్వారా మాత్రమే మేలు జరుగుతుందని భావించి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కుల, మత, వర్గ, చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రజలంతా క్రియాశీలంగా పాల్గొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారు. రాష్ట్రం ఏర్పడ్డ తరువాత కూడా ప్రజలను నిర్వాసితులను చేస్తున్న ఈ ఓపెన్‌కాస్ట్‌లను రద్దు చేయకుండా ప్రభుత్వం తన పని తాను చేసుకుపోతుంది. పార్టీలు ఏవైనా, ప్రభుత్వాలు మారినా, ముఖ్యమంత్రులు మారినా ఓపెన్‌కాస్ట్ విధానంలో మార్పు రాకుండా రోజు రోజుకు ఓపెన్‌కాస్ట్ పనులు వేగవంతమవుతున్నాయి. దీనితో ఓపెన్‌కాస్ట్ నిర్వాసిత గ్రామాల ప్రజలందరు 'ఈ ఓపెన్‌కాస్ట్‌లు మాకొద్దు' అని ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నప్పటికీ ప్రభుత్వం కయ్యానికి సై అంటూ ప్రజలపైకి కాలు దువ్వుతూ ముందుకొస్తుంది.

తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి రాకముందు తన యొక్క మేనిఫెస్టోలో 22వ పేజీలో ఓపెన్‌కాస్ట్‌ల గనుల విషయంలో తగిన నియంత్రణ అమలు చేస్తుంది. అడవుల నరికివేతను అరికట్టి గ్రౌండ్ మైనింగ్ ద్వారా తీస్తుందని పొందుపరిచారు. ఇక నాటి టి.ఆర్.ఎస్. అధ్యక్షుడు నేటి ముఖ్యమంత్రి కె.సి.ఆర్. ఏప్రిల్ 20, ఆదివారం 2014లో బెల్లంపల్లి (తిలక్ మైదానం)లో ప్రచార సభలో పాల్గొని నేను బతికి వుండగా ఓపెన్‌కాస్ట్‌లు కానివ్వను. కుర్చీ వేసుకొని కాపాడే బాధ్యత నాదే అన్నారు. సమైక్య రాష్ట్రంలో పాలకుల ఆలోచన వల్ల ఓపెన్‌కాస్ట్ తీశారు. ఇప్పుడు వాళ్ళ పప్పులు ఉడకవని, అవసరమైతే ఇక్కడే గుడిసె వేసుకుని ఉండి ఓపెన్‌కాస్ట్‌లను అడ్డుకుంటాను. ఇదే విషయాన్ని కరపత్రాలు తీసి ఇంటింటికి పంపిణీ చేయాలని చెప్పడంతో ప్రజలంతా కూడా టి.ఆర్.ఎస్. అధికారంలోకి వస్తే తమ బతుకులు బాగుపడతాయని నమ్మి కె.సి.ఆర్.కు పట్టం కట్టారు. వాటిని విస్మరించి సామ్రాజ్యవాద ప్రయోజనాలను నెరవేర్చే ఓపెన్‌కాస్ట్‌లతో ముందుకు వస్తుంటే ఆయా ప్రాంత ప్రజలు మాత్రం తమ జీవితాల్లో మట్టి కొడుతున్న ఓపెన్‌కాస్ట్‌లకు వ్యతిరేకంగా జీవన్మరణ పోరాటం కొనసాగిస్తున్నారు.

టి.ఆర్.ఎస్. అధికారంలోకి వచ్చిన తరువాత తాను చెప్పినట్లు ఓపెన్‌కాస్ట్‌లను రద్దు చేయకుండా గొర్రెలు తినేవాడు పోయి, బర్రెలు తినేవాడు వచ్చినట్లు దక్షిణ తెలంగాణను మందుల కంపెనీలకు ఉత్తర తెలంగాణను ఓపెన్‌కాస్ట్‌ల పేరిట బహుళజాతి సంస్థలకు, బడా సామ్రాజ్యవాదులకు ఇక్కడి సంపదను దోచిపెట్టడం కోసం ఇప్పటికే 16 ఓపెన్‌కాస్ట్‌లు ఉన్నా సరిపోవని నూతనంగా 14 ఓపెన్‌కాస్ట్‌లు తెచ్చింది. ఈ 14 ఓపెన్‌కాస్ట్‌ల మూలంగా దాదాపు 50 గ్రామాలు విధ్వంసానికి గురి కానున్నాయి. దాన్ని లెక్కచేయకుండా ఈ ప్రభుత్వం 1.వెంకటాపూర్ 2. పెద్దాపూర్ 3. సెక్టార్-2 4. కాకతీయ ఖని 5. తాడిచర్ల బ్లాక్-1 6. తాడిచెర్ల బ్లాక్-2 7. బ్లాక్ బి.డి.కి (బెలంపల్లి) 8. మణుగూరు 9. కళ్యాణ ఖని 10. శ్రావణపల్లి 11. కిష్టారం (కొత్తగూడెం) 12. రామకృష్ణాపూర్ ఓపెన్‌కాస్ట్ ఫేస్-2 13. జె.వి.ఆర్. (కొత్తగూడెం) 14. ఇందారం లలో ఓపెన్‌కాస్ట్‌లను ప్రవేశపెడుతుంది.

ఈ ఓపెన్‌కాస్ట్‌లతో వందలాది పల్లెలు మట్టి దిబ్బలుగా తయారై ఎన్నో చారిత్రాత్మకమైన కట్టడాలు, వేలాది మంది ప్రజలు, పేద రైతులు, రైతు కూలీలు రోడ్లమీద పడనున్నారు. పల్లె వాతావరణం, అటవీ ప్రాంతమంతా స్మశానంగా మారనుంది. ఈ ఓపెన్‌కాస్ట్‌లు ఎక్కువ శాతం ఆదివాసీ ప్రాంతాలే కాబట్టి ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలు కనుమరుగు కానున్నాయి. ఇంత విధ్వంసం జరుగుతున్నా ఓపెన్‌కాస్ట్‌లు తమకు అక్కరలేదని అక్కడి ప్రజలు వ్యతిరేకిస్తున్నా అభివృద్ధిపేర ఆదివాసిలను నిర్మూలించి వాళ్ళ శవాలమీద అభివృద్ధి నిర్మిస్తూ నేటి పాలక వర్గం స్థానిక సంపద స్థానికులకు చెందకుండా జాతీయ అంతర్జాతీయ దోపిడీదారుల లాభాలకు కొమ్ముకాస్తున్నది. టి.ఆర్.ఎస్. పార్టీకి అనుబంధంగా ఉన్న సంఘాలు, నాయకులు సింగరేణి గూటిలో పక్షుల్లాగా మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే విధ్వంసాన్ని అనుమతించాలని కొత్త సూత్రాలను వల్లిస్తూ ఓపెన్‌కాస్ట్‌లను వ్యతిరేకిస్తూ ప్రజల పక్షాన నిలబడ్డవారిని అభివృద్ధి నిరోధకులు అని ప్రచారం చేస్తున్నారు. పల్లెలన్నీ వల్లకాడులవుతుంటే పాలకవర్గం బంగారు తెలంగాణ అంటూ భజనలు చేస్తూ ప్రజలను ఇంకా నాశనం చేసే పనిలో పడ్డారు. ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన ఎంపీలు, ఎమ్మెల్యేలు అధికారంలో ఉన్నవారు ఏ ఒక్కరూ వారిని పట్టించుకోకుండా వారిపై నిర్బంధాన్ని, అణచివేతను ప్రయోగిస్తూ భూములను గుంజుకునే ప్రయత్నంలో నిమగ్నులయినారు. ఈ ఓపెన్‌కాస్ట్ నాలుగు జిల్లాల్లో ఉన్న 5 ఎంపీ స్థానాలు, 10 అసెంబ్లీ స్థానాలు, జిల్లాకో మంత్రి ఉన్నాడు. వీరిలో మెజారిటీ దళిత గిరిజనులే. అయినప్పటికీ వీరంతా అధికారంలోకి రాకముందు ఓపెన్‌కాస్ట్‌లను వ్యతిరేకిస్తూ ధర్నాలు, ర్యాలీలు చేసి అరెస్టు అయినవారే. కానీ అధికారంలోకి రాగానే ఓ.సి.లను వ్యతిరేకించే వారిని అరెస్టులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ ఒక్కరూ నోరు మెదపకుండా ప్రజలకు మాయమాటలు

చెప్పే పనిలో పడ్డారు. దక్షిణ భారతదేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి సంస్థ సింగరేణి. ఇది ఇప్పటికే 31 భూగర్భ గనులు, 17 ఉపరితల గనుల ద్వారా 2014-15 నాటికి 52,54 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిపి 2015-16 సం॥నికి 60,03 మిలియన్ టన్నుల బొగ్గు వెలికితీయుట లక్ష్యంగా పెట్టుకున్న సింగరేణి అత్యధిక ప్రజల జీవితాలను సర్వనాశనం చేస్తూ సంపదను సామ్రాజ్యవాదులకు కట్టబెట్టడం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి అనే మాటను అంటకట్టి ప్రచారం చేస్తుంది. ఇప్పటికే ఉన్న ఈ 17 ఓపెన్‌కాస్ట్‌ల ద్వారా ప్రజల జీవితాలు ఛిద్రమవుతుంటే దాన్ని నిలిపివేయకుండా ఈ ప్రభుత్వం మరో 14 ఓ.సి.లను తీసుకురావడం మూలంగా నాలుగు జిల్లాల ప్రజలు తీవ్రమైన ఆందోళనలో పడ్డారు. ఈ ఓ.సి.ల మూలంగా తమ యొక్క పంట భూములు, అటవీ భూమి, ప్రశ్నార్థకం అవుతుంది. అయినా కేంద్ర రాష్ట్రాలు ఏ మాత్రం పట్టించుకోకుండా పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతున్నారు. ఒక ఓ.సి. వెయ్యి ఆటంబాంబులకు సమానమని, భూగర్భంలో నీటి నిలువ శాతం తగ్గిపోతుంది, భూకంపాలు రావచ్చు, ప్రజలు అనేక రకాల వ్యాధుల బారిన పడతారని పర్యావరణవేత్తలు అండర్‌గ్రౌండ్ మైనింగ్ తీయాలని చెబుతున్నప్పటికీ వారి మాటలను తుంగలో తొక్కి సామ్రాజ్యవాదుల లాభాల కోసం తాపత్రయం పడుతున్నారు. అంతే కాకుండా ప్రపంచ ఆరోగ్య సంస్థ 2002 ప్రకారం మైనింగ్ వల్ల ఆ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో ఏకాగ్రత లోపించడం, బుద్ధిమాంద్యం, శ్వాసకోశ, చర్మవ్యాధులు, మహిళలు అయితే గర్భిణీలు సహజ ప్రసవానికి నోచుకోకపోవడం, క్షయ, ఉబ్బసం ఓ.సి.లు త్రవ్వడం వల్ల భూమిలో నిక్షిప్తమై ఉన్న సల్ఫర్ వాయువులు వాతావరణంలో కలిసిపోయి దాన్ని పీల్చడం మూలంగా క్యాన్సర్ వస్తుంది. అదే విధంగా కాల్చిన బొగ్గు, పొగ గాలిలో కలిసి దాదాపు వెయ్యి కిలోమీటర్ల వరకు వ్యాపించడం, దాన్ని పీల్చిన ప్రజలకు అనేక వ్యాధులు వస్తాయని అధ్యయన నివేదికలు ప్రభుత్వానికి ఇచ్చినప్పుడు దీనికి విరుగుడుగా భారతబొగ్గు మంత్రిత్వ శాఖ '2007లో న్యూ ఢిల్లీ డిక్లరేషన్' పేరిట సూచనలు చేసింది. అయినా ఈ పాలక వర్గాలు ప్రజల అభిప్రాయాలకు, ప్రభుత్వ సంస్థ నివేదికలకు విలువ ఇవ్వకుండా ప్రజలను తరిమికొట్టి స్థానిక సంపదను దోచి సామ్రాజ్యవాదులకు కట్టబెట్టడంలో ముందంజలో ఉన్నారు.

దండకారణ్యాన్ని పోలినట్టి దట్టమైన అడవులు వున్నా, ఉత్తర తెలంగాణలో అడవులు సర్వనాశనమై అనేక వృక్ష, జీవ, జంతు జాలాలు అంతరించి పోతున్నాయి. ఆరడుగుల వ్యాసం గల కాండంతో 80 అడుగుల ఎత్తు పెరిగే వృక్షాలు సైతం ఈనాడు కనుమరుగయ్యాయి. కేవలం గడ్డి పొదలు, ఎలుగుబంటి, అడవిపందులు వంటివి తప్ప ఎలాంటి జంతువులు లేకుండా పోయాయి. ఈ ఓపెన్‌కాస్ట్‌ల వల్ల ఇంత విధ్వంసం జరుగుతుంటే ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని జీవనం గడుపుతుంటే ఒక పక్క అభివృద్ధి పేరిట, ఓ.సి.లను తెస్తూ పర్యావరణాన్ని దెబ్బతీస్తూ, మరొక పక్క ఇదే ప్రభుత్వం పర్యావరణం దెబ్బతినకుండా హరితహారం పేరిట మొక్కలు నాటే కార్యక్రమాన్ని తీసుకుంటున్నది. హరితహారం పేర ప్రజల భూములను గుంజుకొని నిర్వాసితులను చేసి ఈ టి.ఆర్.ఎస్. ప్రభుత్వం తన యొక్క నిజ స్వరూపాన్ని బయటపెట్టుకుంది. నేటి ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలకు విలువలు లేకుండా చేస్తూ, రాజ్యాంగం ప్రకారం కూడా అమలు జరపకుండా ప్రజా వ్యతిరేక చర్యలు చేపడుతుంది. మట్టిని పోయడానికి మరో 2 వేల ఎకరాల భూమి అవసరమవుతుంది. మరియు చుట్టుపక్కల సుమారు 20 మి. మీ పరిధిలో భూగర్భ జలాలు అడుగంటిపోతాయి. ఉదా ఒక టన్ను బొగ్గును వెలికితీయడానికి సగటున 8 నుండి 10 క్యూబిక్ మీటర్లు తొలగించవలసి వస్తుంది. ఒక క్యూబిక్ మీటర్ మట్టి బరువు టన్నున్నర కిలోలుగా చెబుతారు. ఒక టన్ను బొగ్గు తీయడానికి 15 టన్నుల మట్టిని తీయాల్సి వుంటుంది. దీన్ని బట్టి బయట ఎంత స్థలం ఆక్రమించుకుంటుందో అర్థం చేసుకోవచ్చు. నేటి తెలంగాణ రాష్ట్రంలో టి.ఆర్.ఎస్. ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత ఖమ్మం జిల్లాలో 3 ఓ.సి.లు, కరీంనగర్ జిల్లా తాడిచర్ల మండలంలో తాడిచర్ల బ్లాక్-1,బ్లాక్-2 తీయడం మూలంగా తాడిచెర్ల మండలం లేకుండా పోతుంది. భూపాలపల్లి మండలంలో 4, ఆదిలాబాద్ తూర్పు జిల్లాలో 5 ఓ.సి.లు తీయడానికి పూనుకోవడంతో ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ వారిపై అణచివేత, అక్రమ అరెస్టులు, నిర్బంధ ప్రయోగం చేయడం నష్ట పరిహారం పేరిట ప్రజలను మభ్యపెట్టడం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తూ, తమ పార్టీలోని కొందరు దళారీలుగా వ్యవహరిస్తూ ప్రజల భూములను గుంజుకుంటున్నారు.

నవంబర్ 25వ తేదీన సెక్టార్-2 ఓ.సి. ప్రజా అభిప్రాయ సేకరణకు విలువ లేకుండా తూతూ మంత్రంగా మార్చి పారా మిలటరీ నీడలో రెండు రోజుల ముందు నుండే ఓ.సి.ని వ్యతిరేకించకుండా ప్రతీ ఇంటింటికీ తిరిగి పోలీసులు బెదిరించడం, ప్రజల గొంతును నొక్కుతూ మెజార్టీ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా అణచివేత చర్యలు చేపట్టింది. వాస్తవానికి ప్రజాభిప్రాయ సేకరణ జరపాలంటే నెలరోజుల ముందే "పర్యావరణ ప్రభావ అంచనా నివేదిక" ప్రతీ ఇంటికి ఇవ్వాలి. ఆ ప్రాజెక్టు ద్వారా జరిగే నష్టాలు, లాభాలు దాంట్లో పొందుపరచాలి. కానీ అలాంటిది ఏమీ జరుగకుండా తమకు అనుకూలంగా ఉన్న కార్యకర్తలను సేకరించుకొని అభిప్రాయాలు తీసుకోవడం ఓ.సి.ని వ్యతిరేకిస్తున్న ప్రజలను పోలీసులు అక్రమంగా అరెస్టులు చేయడం, ఆందోళనలను అణచివేయడం జరుగుతుంది. ఈ 14 ఓ.సి.లను ఎక్కడి ప్రజలు అక్కడ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నా దాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం వాటిని తవ్వడం కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తుంది. ఇప్పటికే తవ్వుతున్న ఓ.సి.లకు ప్రకటించిన ప్రకారం ఒక్కొక్క ఓ.సి.కి ప్రజలకు కొంతవరకు నష్టపరిహారం ఇచ్చి వారి యొక్క పనులు ప్రారంభించిన మూలంగా మిగతా నష్టపరిహారం ఇవ్వకున్నా దానివల్ల వచ్చే దుమ్ము, ధూళి, కాలుష్యం, బాంబుల శబ్దాలతో ఇండ్లు బీటలు వారడం మూలంగా అనివార్యంగా పొట్టచేతపట్టుకొని దిక్కుతోచని స్థితిలో ఇండ్లను, గ్రామాలను వదిలి చెట్టుకొకరు, పుట్టకొకరు వలస వెళ్ళి దిక్కులేని

చావు చస్తున్నారు. ఈ ఓ.సి. నిర్వాసిత ప్రజలు, ఓపెన్‌కాస్ట్‌లను వ్యతిరేకిస్తున్న ప్రజలు, మేధావులు, కార్మికులు పోరాటంలో భాగస్వాములవుతూ మరొక పోరాటానికి సన్నద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ ఓ.సి.లకు వ్యతిరేకంగా పోరాడకుంటే సింగరేణి ప్రకటించిన ప్రకారం ఇంకాకూడా కొన్ని ఓ.సి.లను భవిష్యత్తులో తీసే ప్రమాదం ఉంది. ప్రపంచ దేశాల్లో కూడా అత్యధికంగా బొగ్గుతో పారిశ్రామిక అవసరాలు ఉన్నప్పటికీ అక్కడి ప్రజలు ఓ.సి.లను వ్యతిరేకించడంతో ఆయా దేశాలలో ఓపెన్‌కాస్ట్ మైనింగ్ క్రమంగా తగ్గిస్తున్నారు.

అగ్రదేశాలలో ఒకటైన అమెరికా గతంలో 60 శాతం ఉత్పత్తి ఉన్నటువంటిది. ఇప్పుడు 40 శాతానికి పడిపోయింది. ఇక యు.కె.లో అయితే 2023 నాటికి బొగ్గుతో విద్యుత్ కర్మాగారం ఎప్పుడు పనిచేయవద్దని నిర్ణయం తీసుకున్నారు. ఆస్ట్రేలియా బొగ్గును ఎగుమతి చేసే దేశాలలో మొదటిది. అక్కడ బొగ్గును అధిక ఉత్పత్తి చేస్తారు. అయినా ప్రజలకు ఏమాత్రం భంగం కలుగకుండా ప్రజలు ఉండని ఎడారి ప్రాంతంగా ఉన్నవైపు బొగ్గును త్రవ్వి ఎగుమతి చేస్తారు. తద్వారా ప్రజలకు, పర్యావరణానికి ఆటంకం కలుగకుండా ఉంటుంది. బొగ్గు త్రవ్వకాల వల్ల వెయ్యి సంవత్సరాలలో లేని క్షామం కాలిఫోర్నియాలో వచ్చింది. ఈ ఓ.సి.ల వల్ల పెద్ద పెద్ద నదులు ఎండిపోతున్నాయి. అమెరికాలో కొలరాడో అనే నది పూర్తిగా ఎండిపోయింది. ప్రపంచంలో వివిధ దేశాలు కూడా ఈ ఓ.సి.లను వ్యతిరేకిస్తూ క్రమంగా త్రవ్వకాలు నిలుపుతున్నప్పటికీ మన తెలంగాణలో మాత్రం పాలకులు మారిన కొద్దీ ఓ.సి.లు పెరుగుతున్నాయి. వీటి ద్వారా భూగర్భజలాలు అడుగంటడమే కాకుండా గలగలా పారే కృష్ణానది ఇప్పుడు నీరులేక ఎండిపోయింది. సింగరేణి 120 సం॥ల చరిత్ర ఉన్నప్పటికీ ఈ 120 సం॥ల్లో జరగని విధ్వంసం రానున్న 5 సం॥ల్లో జరుగుతుందని పర్యావరణవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ఇప్పటికే సింగరేణి దాదాపు 4 జిల్లాల్లో 17 ఓ.సి.లను నిర్వహించడమే కాకుండా మళ్ళీ నూతనంగా 14 ఓ.సి.లు టి.ఆర్.ఎస్ సహకారంతో నిర్వహించడానికి సన్నద్ధం అవుతుంది. ప్రజలందరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ వారిపై అణచివేత చర్యలు చేపట్టి ఓ.సి.లు ప్రారంభించేందుకు కృషి చేస్తుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ ప్రాజెక్టుల పేర రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారు. దేశంలో లక్షలాది ఎకరాల భూములను, ప్రజలను వారి వారి ప్రాంతాల నుండి తరిమికొడుతుండగా, సింగూరు, నందిగ్రామ్, కళింగనగర్ కోస్టల్ కారిడార్ తదితర ప్రాంతాలలో ప్రజలందరి సమిష్టి భాగస్వామ్యంతో వీరోచిత పోరాటాలు చేసి విజయం సాధించారు. తెలంగాణ ప్రజలు కూడా ఐక్యత సాధించి తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ఏ విధంగా సాధించుకున్నామో, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఈ నూతన 14 ఓ.సి.లను నిలపాలంటే రాష్ట్రం ఏర్పడకముందు వ్యతిరేకించిన వారు రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత పాలకవర్గంతో భాగస్వాములు అయి ఈ రోజు దాని గురించి ఏమి మాట్లాడకుండా మౌనం వహిస్తున్న నాయకులు తమయొక్క మౌనం విడనాడి ఓ.సి. వ్యతిరేక ప్రజలు చేస్తున్న పోరాటానికి మద్ధతు నివ్వాలి. అలాగే నేటి పౌర సమాజం, విద్యార్థులు, మహిళలు, ఉపాధ్యాయులు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, కార్మిక కర్షక లోకమంతా ప్రజల వీరోచిత పోరాటాల స్ఫూర్తిని తీసుకొని ఐక్యత సాధించి ప్రజలు చేస్తున్న పోరాటంలో భాగస్వాములు అవుతూ ఈ టి.ఆర్.ఎస్. ప్రభుత్వం చేపట్టే ఈ 14 ఓపెన్‌కాస్ట్‌లు రద్దు అయ్యేవరకు పోరాడి ఉత్తర తెలంగాణను కాపాడుకుందాం.

రాజ్యాంగం ప్రకారం ఒక ప్రాంతంలో లభ్యమయ్యే వనరులు, ఆ ప్రాంత ప్రజలకు, ఆ ప్రాంత ప్రజల సంక్షేమానికి, ఆ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలి. వనరుల వినియోగంలో వస్తున్న లాభాలు నిర్వాసితుల సంక్షేమానికి ఉపయోగపడాలి. కానీ సింగరేణి ఇందులో ఏ ఒక్క అంశం కూడా పాటించకుండా ఇంకా ప్రజలను నిర్వాసితులను చేయడం కోసం నడుం కట్టుకుంది. అదే విధంగా రాజ్యాంగం కల్పించబడిన మరో హక్కు అంతర్జాతీయ కార్మిక సంస్థ జెనీవాలో జరిపిన సదస్సులో పేర్కొన్న ప్రకారం ప్రజలకు వారి ప్రాంతంలో నివసించే హక్కును, వారి భూములను, సంస్కృతి సాంప్రదాయాలకు భంగం కల్పించని విధంగా మైనింగ్ కార్యకలాపాలు ఉండాలని పేర్కొంది.

5వ షెడ్యూల్‌లో గిరిజన హక్కుల రక్షణ కోసం కొన్ని చట్టాలను రూపొందించి ఆదివాసీల భూములను ఎవరూ అమ్మడం కానీ, కొనటం కానీ చేయరాదని 1/70 చట్టం చెబుతుంది. అయినప్పటికీ దీన్నంతటినీ కాగితాలకే పరిమితం చేసి ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారు. దీన్ని వ్యతిరేకిస్తే అసాంఘిక శక్తులు, చట్ట వ్యతిరేకులు అంటారు. పాలకులు మాత్రం రాజ్యాంగంలో పొందుపరిచినవి అమలు చేయకుండా వారి ఇష్టం వచ్చిన విధంగా అమలు చేస్తున్నారంటే వారికి ఎలాంటి శిక్షలు వేయాలో ప్రజలే నిర్ణయించాలి. ప్రజలను నిరాశ్రయులను చేసే ఈ ఓ.సి.ల కంటే అండర్ గ్రౌండ్ మైనింగ్ ద్వారానే సింగరేణికి ఎక్కువ లాభాలు వస్తాయి. కానీ దానికి భిన్నంగా మనుషులతో ప్రమేయం లేని యంత్రాలను విదేశాల నుండి దిగుమతి చేసుకొని బొగ్గుతీసే పద్ధతులను అమలుపరచడం కోసం అండర్‌గ్రౌండ్ మైనింగ్ ద్వారా సంస్థకు నష్టాలు వస్తున్నాయనే కుంటిసాకుతో తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుంది. నిజానికి అండర్‌గ్రౌండ్ మైనింగ్ ద్వారానే ఎక్కువ లాభాలు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఒక ఓ.సి. ఖర్చు 250 కోట్లు. అందులో కేవలం 250 మంది కార్మికులకు మాత్రమే ఉపాది దొరుకుతుంది. అదే ఒక అండర్ గ్రాండ్ మైనింగ్ అయ్యే ఖర్చు 20 నుండి 25 కోట్లు కాగా, అందులో 1500 నుండి 3000 మంది కార్మికులకు ఉపాధి కల్పించవచ్చు. ప్రజల ఉపాధి కల్పనను గమనించకుండా విదేశీ యంత్రాలను దిగుమతి చేసుకొని ఓ.సి.లకు శ్రీకారం చుట్టింది. ఒకనాడు 1,16,918 మంది కార్మికులున్న సింగరేణి 31.10.2009 నాటికి 69,631కి తగ్గిపోయి 31.03.2015 నాటికి 58,837 మంది కార్మికులతో నడుస్తుంది. ఒక్క 6 సం॥లకే 10 వేల

**(మిగతాది 28వ పేజీలో)**

## విడిపోయే హక్కు సహా కశ్మీరీ ప్రజల స్వయం నిర్ణయాధికారం వర్ధిల్లాలి

## కశ్మీర్‌పై భారత విస్తరణవాదులు పాల్పడుతున్న క్రూర హింసాకాండ నశించాలి

కశ్మీరీ ఆజాదీ ఆకాంక్ష మరోసారి ఉవ్వెత్తున ఎగిసింది. ఆ ఆకాంక్షను కాలరాచే భారత విస్తరణవాద నిరంకుశ వైఖరి కశ్మీర్‌ను మళ్లీ మళ్లీ రక్తసిక్తం చేస్తున్నది.

దక్షిణ కశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో జూలై 8న, 21 ఏళ్ల నవ యువ పోరాటకారుడు బురహన్ ముజఫర్ వానినీ, మరో ఇద్దరు అతని సహచరులను భారత సాయుధ బలగాలు ఎన్‌కౌంటర్ పేరుతో హత్య చేశాయి. ఈ హత్యకు ప్రతిగా ఎగిసిన ఆందోళన మరోసారి కశ్మీరీ ప్రజల స్వయం నిర్ణయాధికార పోరాటాన్ని బలంగా ముందుకు తెచ్చింది. కర్ఫ్యూలను, నిషేధాజ్ఞలను ధిక్కరించి పదుల వేల మంది అమరుడు బురహాన్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ప్రజా ఆందోళనను అణచివెయ్యడానికి పోలీసు,



అర్ధ సైనిక, సైనిక బలగాలు పెద్ద ఎత్తున హింసను ప్రయోగిస్తున్నాయి. ఆందోళనాకారుల ప్రదర్శనలపై ప్రభుత్వ సాయుధ బలగాలు కాల్పులు జరిపిన ఘటనలు 120కి మించాయి. ఈ విచక్షణారహిత కాల్పుల్లో సెప్టెంబర్ నాటికి దాదాపు 80 మంది పోరాటకారులు, ప్రజలు మృతి చెందారు. 12 వేల మందికి పైగా గాయపడ్డారు. పెల్లెట్ తుపాకుల కాల్పుల్లో దాదాపు 600 మంది గాయపడ్డారు. 250 మంది చూపు కోల్పోయారు. పెల్లెట్ తుపాకులు ప్రాణాంతకం కావని ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. చనిపోయిన, గాయపడిన వారిలో ఎక్కువగా యువకులూ, పిల్లలూ వున్నారు. హురియత్ కాన్ఫరెన్స్ సహా అనేక మంది పోరాట సంస్థల నాయకులను గృహ నిర్బంధంలో వుంచారు. దాదాపు ఆరు వేల మంది పోరాటకారులను అరెస్టు చేశారు. గాయపడిన వారిని ఆసుపత్రులకు తీసుకెళ్తున్న అంబులెన్స్‌ల మీదా, ఆసుపత్రుల మీదా ప్రభుత్వ సాయుధ బలగాలు దాడులు చేస్తున్నాయి. ఆసుపత్రుల్లో భాష్పవాయు గోళాలు విసురుతున్నారు. గాయపడి చికిత్స పొందుతున్న వారిని సైతం అరెస్టు చేస్తున్నారు. నిరంతరాయంగా వారాల తరబడి కర్ఫ్యూలు నిషేధాజ్ఞలతో జన జీవనం తీవ్రంగా ప్రభావితం అవుతున్నది. నిత్యావసరాలు తీర్చుకోవడానికి ప్రజలు చెప్పనలవి కాని ఇక్కట్లు పడుతున్నారు. విద్యార్థుల చదువులు తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి. ఇక్కడ కొనసాగుతున్న తీవ్ర హింస బయటి సమాజం దృష్టికి రాకుండా వుండడం కోసం ప్రభుత్వం మీడియాను తొక్కి పడుతున్నది. పత్రికా కార్యాలయాల మీద దాడి చేసి అచ్చయిన పత్రికలను కూడా స్వాధీనం చేసుకున్నది. టెలిఫోన్, మొబైల్, ఇంటర్నెట్ సర్వీసులను నిలిపివేసింది. ఇటువంటి పరిస్థితిలో మరణించిన వారి, గాయపడిన వారి వాస్తవ సంఖ్య తెలియడం కూడా కష్టం. అదనపు బలగాలను మోహరించింది. 2004లో అక్కడి నుండి ఎత్తివేసిన బీఎస్ఎఫ్ బలగాలను మళ్లీ మోహరించింది. కశ్మీర్ లోయను పూర్తిగా సేనకు అప్పగించారు. ఈద్ పండుగ రోజు నిర్బంధ చర్యలు మరింత పెరిగాయి. ప్రజల ప్రతి కదలికలపై నిఘాను పెంచడంలో భాగంగా విస్తృతంగా వీడియో కెమెరాలు బిగించారు. కశ్మీరీ చరిత్రలో మొదటిసారి నిఘా కోసం యూఏవీలను ఉపయోగించారు. ఏరియల్ ప్యాట్రోలింగ్స్ చేశారు. ఈ తీవ్ర నిర్బంధం మూలంగా ఈద్ పండుగ రోజున అనేక మసీదుల ద్వారాలు తెరుచుకొనేలేదు. కశ్మీర్ పరిస్థితిని సమీక్షించడానికి సెప్టెంబర్ 11న ఢిల్లీలో రాజ్‌నాథ్ సింగ్ ఒక ఉన్నతస్థాయి సమావేశం జరిపాడు. ఈ సమావేశంలో వారం రోజుల్లోగా అక్కడి పరిస్థితిని చక్కబరచాలని, స్కూళ్లు, వ్యాపార సంస్థలు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రదర్శనలు బంద్ కావాలని ఆల్టిమేటం ఇచ్చాడు. దానర్థం నిర్బంధాన్ని మరింతగా పెంచమనే.

ఇంత హింసను ఎదుర్కొంటూ కూడా ఆందోళన అప్రతిహతంగా కొనసాగుతున్నది. తమపై ప్రయోగిస్తున్న హింసను ఉద్యమకారులు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు. ప్రభుత్వ సాయుధ బలగాల మీదికి రాళ్లు విసురుతున్నారు. పోలీసు స్టేషన్లను ఘెరావ్ చేస్తున్నారు. పోలీసుల వాహనాలను దగ్ధం చేస్తున్నారు. కొన్ని చోట్ల పోలీసుల ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకుంటున్నారు. ఈద్ రోజున సైతం కర్ఫ్యూ, ఏరియల్ ప్యాట్రోలింగ్స్‌ను ధిక్కరించి అనేక ప్రదర్శనలు జరిగాయి. ప్రజా ప్రతిఘటనలో దాదాపు నాలుగు వేల మంది సాయుధ బలగాలు గాయపడ్డట్టు వార్తలు వస్తున్నాయి. కశ్మీర్ ప్రజానీకంలో కొనసాగుతున్న బలమైన ఆజాదీ ఆకాంక్ష వాళ్లను ఈ విధంగా ప్రతిఘటింపజేస్తున్నది.

కశ్మీరీయుల ఆజాదీ ఆకాంక్ష ఈనాటిది కాదు. 1586లో అక్బర్ కశ్మీర్‌ను ఆక్రమించుకోవడంతో మొదలైంది కశ్మీరీయుల విదేశీ వ్యతిరేక పోరాటం. 166 సంవత్సరాల మొఘలుల పాలన తర్వాత కశ్మీర్ ఆఫ్ఘాన్‌ల పాలనలోకి వెళ్లింది. 1814లో కశ్మీర్‌లో రాజా రంజిత్ సింగ్ పాలన మొదలైంది. 1846లో కశ్మీర్ డోగ్రా వంశస్తుడు గులాబ్‌సింగ్ చేతిలోకి పోయింది. నిజానికి గులాబ్‌సింగ్ రంజిత్‌సింగ్ సైన్యంలో ఒక అధికారిగా వుండేవాడు. రంజిత్‌సింగ్ గులాబ్ సింగ్‌కు కశ్మీర్‌ను జాగీర్‌గా ఇచ్చాడు. రంజిత్‌సింగ్‌పై ఇంగ్లిష్ వాళ్లు దాడి చేసినపుడు గులాబ్‌సింగ్ ఇంగ్లిష్ వాళ్లకు సహాయం చేశాడు. విజయం సాధించిన

తర్వాత ఇంగ్లిష్ వాళ్లు తమకు చేసిన సహాయానికి బదులుగా జమ్మూ-కశ్మీర్‌ను గులాబ్‌సింగ్‌కు అగ్గువకు అమ్మేశారు. అప్పటి నుండి డోగ్రా రాజులకు వ్యతిరేకంగా కశ్మీరీయుల పోరాటం మొదలైంది. అట్లా మొఘలుల కాలం నుండీ కశ్మీరీయులు నిరంకుశ పాలనలోనే నలిగిపోతున్నారు.

జమ్మూ కశ్మీర్‌లో ముస్లింల జనాభా ప్రధానం. 1947 నాటికి జమ్మూ-కశ్మీర్‌లో ముస్లింలు 77 శాతం వుంటే, కశ్మీర్‌లోయలో 93 శాతం వున్నారు. కానీ డోగ్రా రాజులు హిందువులు. కనుక ముఖ్యమైన పదవులూ, అధికారాలన్నీ డోగ్రా వంశస్తులే చేజిక్కించుకున్నారు. మిగిలిన కొన్నింటిని కశ్మీరీ పండిట్లు పొందారు. మెజారిటీ వర్గమైన ముస్లింలు మాత్రం దారుణమైన వివక్షను ఎదుర్కొన్నారు. అయితే ఈ వివక్షను ముస్లింలు ఎంతోకాలం భరించలేక పోయారు. షేక్ మహమ్మద్ అబ్దుల్లా నేతృత్వంలో ముస్లింల అసంతృప్తి క్రమంగా సంఘటితమై జమ్మూ కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ ఆవిర్భావానికి దారితీసింది. దాని నేతృత్వంలో డోగ్రాలకు వ్యతిరేకంగా కశ్మీరీ జాతీయ పోరాటం ముందుకొచ్చింది. అబ్దుల్లా సెక్యులర్ భావాలు కలిగినవాడు. అందుకే తమ పోరాటం మత పరమైనది కాదని అతను పదే పదే ప్రకటించాడు.

ఇంతలో 1947 వచ్చింది. బ్రిటిష్ వాళ్ల ప్రత్యక్ష పాలన అంతరించి ఇండియా, పాకిస్తాన్‌లు ఆవిర్భవించాయి. అప్పటికి ఉప ఖండంలో వున్న దాదాపు అయిదు వందల స్వతంత్ర సంస్థానాలతో పాటు కశ్మీర్ కూడా ఇండియాలో చేరడమా? పాకిస్తాన్‌లో చేరడమా? స్వతంత్రంగా వుండడమా అనేది నిర్ణయించుకోవాల్సి వచ్చింది. కానీ ఆ నిర్ణయాధికారం ప్రజలకు లేదు. ఏ రాజుకు వ్యతిరేకంగా కశ్మీర్ ప్రజలు పోరాడుతున్నారో ఆ రాజు హరిసింగ్ కశ్మీర్ భవితవ్యాన్ని నిర్ణయించేవాడయ్యాడు. కశ్మీర్‌ను తమలో కలుపుకోవడం కోసం ఇండియా, పాకిస్తాన్‌లు రెండూ హరిసింగ్‌పై ఒత్తిడి పెట్టాయి. అయితే హరిసింగ్ స్వతంత్రంగా వుండడం వైపే మొగ్గుచూపాడు. హిందువు అయినప్పటికీ అతను ఇండియాలో చేరడానికి విముఖత చూపాడు. అందుకు కారణాలు: ఇండియాలో చేరితే రాచరికం అంతరిస్తుంది. కాంగ్రెస్ పార్టీకీ అబ్దుల్లాకు వున్న సన్నిహిత సంబంధాలు. ఆనాడు జమ్మూ ప్రాంతంలో వున్న హిందూ మతవాదులకు కూడా కశ్మీర్ ఇండియాలో చేరడం ఇష్టం లేదు. ఎందుకంటే ఇండియా లౌకికతను అవలంభిస్తానని ప్రకటించుకుంది. కశ్మీర్ హిందూ రాజ్యంగానే వుండాలని వాళ్లు కోరుకున్నారు. అందుకే స్వతంత్రంగా వుండాలని రాజుకు వాళ్లు సలహా ఇచ్చారు. పాకిస్తాన్ ప్రధాని మహమ్మద్ అలీ జిన్నా కశ్మీర్ సర్వసత్తాక అధికారాలను గౌరవిస్తానని హామీ ఇవ్వడంతో హరిసింగ్ ఒక దశలో పాకిస్తాన్‌లో కలవడానికి కూడా మొగ్గుచూపాడు.

షేక్ అబ్దుల్లా మాత్రం మొదట స్వేచ్ఛ, తర్వాతే విలీనం అని ప్రకటించాడు. డోగ్రాల పాలన నుండి విముక్తి అయిన తర్వాతే ప్రజలు తాము ఏ దేశంలో విలీనం కావాలో, విడిగా వుండాలో స్వేచ్ఛగా నిర్ణయించుకోగలుగుతారని అతను భావించాడు. సెక్యులర్ భావాలను కల్గి వున్న అబ్దుల్లా మహమ్మద్ అలీ జిన్నాను వ్యతిరేకించేవాడు. అందుకని ముస్లిం అయినప్పటికీ పాకిస్తాన్ వైపు మొగ్గుచూపలేదతను.

ఈలోగా పూంఛ్ ప్రాంతంలో హరిసింగ్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు వచ్చింది. ఆ తిరుగుబాటుదారులకు పాకిస్తాన్ ప్రభుత్వం మద్దతు ఇచ్చిందా లేదా అన్నది వివాదాస్పద విషయం. కానీ పాకిస్తానీయులు కొంతమంది ఆ తిరుగుబాటులో భాగం పంచుకున్నారు. ఆ తిరుగుబాటును అణచడంలో విఫలమైన హరిసింగ్ ఇండియా సహాయాన్ని కోరాడు. ప్రతిఫలంగా కశ్మీర్‌ను ఇండియాలో విలీనం చేయడానికి ఒప్పుకున్నాడు. అట్లా 1947 అక్టోబర్ 26న కశ్మీర్ ఇండియాలో విలీనమైపోయింది.

ఆ తర్వాత తిరుగుబాటును అణచివేసే క్రమంలో తిరుగుబాటుదారులను పాకిస్తాన్ సరిహద్దు దాకా భారత సాయుధ బలగాలు తరిమికొట్టినపుడు పాకిస్తాన్ సైన్యం రంగంలోకి దిగింది. కొత్తగా ఆవిర్భవించిన ఇండియా, పాకిస్తాన్‌ల నడుమ మొదటిసారి యుద్ధం జరిగింది. 1947 డిసెంబర్ 31న కాల్పుల విరమణ జరిగింది. అప్పటికి పాకిస్తాన్ అధీనంలోకి వచ్చిన కశ్మీర్ పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌గా, మిగతా ప్రాంతం ఇండియా ఆక్రమిత కశ్మీర్‌గా మారిపోయాయి. అంటే కశ్మీర్ రెండుగా విభజించబడింది. ప్రస్తుతం 63 శాతం భారత్ ఆక్రమణలో వుండగా, 37 శాతం పాకిస్తాన్ ఆక్రమణలో వుంది.

విలీన ఒప్పందం ప్రకారం రక్షణ, విదేశీ వ్యవహారాలు, ప్రసార సాధనాలు మాత్రమే కేంద్ర ప్రభుత్వ అధీనంలో వుంటాయి. విలీన నిర్ణయాన్ని ప్రకటిస్తూ నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, జమ్మూ కశ్మీర్‌లో శాంతి భద్రతలు నెలకొన్న తర్వాత, విలీనానికి ప్రజల సమ్మతిని కోరుతానని, అప్పుడే విలీనం పూర్తయినట్టుగా భావిస్తానని ప్రకటించాడు. అంతేకాదు ఐక్యరాజ్యసమితికి కూడా ప్లెబిసైట్ (ప్రజాభిప్రాయం) నిర్వహిస్తామని హామీ ఇచ్చింది. కానీ భారత్ ఆ మాటను నిలబెట్టుకోలేదు. ప్లెబిసైట్ నిర్వహించాలని ఐక్య రాజ్య సమితి పలు సార్లు తీర్మానాలు చేసింది. దాన్ని కూడా భారత్ చెవిన పెట్టలేదు. 1964లో ఎట్టి పరిస్థితిలోనూ ప్లెబిసైట్ నిర్వహించేది లేదని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్ తెగేసి చెప్పింది.

భారత్‌లో విలీనం కావడమా? పాకిస్తాన్‌లో విలీనం కావడమా? అనే రెండు అంశాల్లో ఏదో ఒక దానిని ఎంచుకునే అవకాశం మాత్రమే ప్లెబిసైట్‌లో వుంది. న్యాయంగానైతే స్వతంత్రంగా వుండొచ్చనే మూడో అవకాశం కూడా వుండి ఉండాలి. అయినప్పటికీ ఈ రెండు అంశాలపైన ప్లెబిసైట్ జరపాలని ప్రజలు బలంగా కోరుకుంటే దానిని సమర్థించాల్సి వుంటుంది.

అంతేకాదు విలీనం సందర్భంలో హామీ ఇచ్చిన ప్రత్యేక ప్రతిపత్తి అధికారాలను కూడా భారత్ క్రమంగా నీరుగార్చింది. భారత రాజ్యాంగం రచించినపుడు కశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని ఉద్దేశించి రాజ్యాంగంలో 370 అధికరణాన్ని పొందుపరచడం జరిగింది. ఈ అధికరణం చాలా లోపభూయిష్టమైనది. కశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని నీరు గార్చే అంశాలు అందులోనే వున్నాయి. 1956 నవంబర్ 17న

అమలులోకి వచ్చిన జమ్మూ కశ్మీర్ రాజ్యాంగం కూడా జమ్మూ కశ్మీర్ రాష్ట్రం భారత దేశంలో అంతర్భాగం అనీ, అంతర్భాగంగానే వుంటుందని ప్రకటించింది.

ఆ తర్వాత కూడా ఆ రాజ్యాంగంలో అనేక సవరణలు చేసి జమ్మూ కశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తి సారాన్నే దెబ్బతీశారు. విలీనం తర్వాత జమ్మూ కశ్మీర్‌కు ప్రధాన మంత్రి, రాష్ట్రపతి వుండేవారు. ఆ తర్వాత ప్రధాన మంత్రిని ముఖ్యమంత్రి అనాలనీ, రాష్ట్రపతిని గవర్నర్ అనాలనే నిర్ణయం జరిగిపోయింది. రాష్ట్రపతి పాలన విధించడానికి ఉద్దేశించిన భారత రాజ్యాంగంలోని 356 అధికరణం జమ్మూ కశ్మీర్‌కు కూడా వర్తింపచేశారు. ఇప్పటికీ పేరుకు జమ్మూ కశ్మీర్‌కు విడి రాజ్యాంగం వున్నప్పటికీ భారత దేశంలోని ఇతర రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వానికి వుండే అన్ని అధికారాలనూ జమ్మూ కశ్మీర్‌పై కూడా అమలుచేయగలదు.

మెజారిటీ మతస్తులైన ముస్లింల పైన డోగ్రా రాజుల పాలనలో కొనసాగిన వివక్ష భారత్‌లో జమ్మూ కశ్మీర్ విలీనం అయిన తర్వాత కూడా అంతే తీవ్రంగా కొనసాగింది. చదువులూ, ఉద్యోగాల్లో వాళ్లకు తగిన ప్రాతినిధ్యం లేకుండా పోయింది.

అయితే కశ్మీరీలు ఈ అన్యాయాన్ని మౌనంగా భరిస్తూ వుండలేకపోయారు. తమ భవిష్యత్‌ను తాము నిర్మించుకునే స్వాతంత్ర్యాన్ని బలంగా కోరుకున్నారు. అందుకోసం దాదాపు 40 సంవత్సరాల పాటు శాంతియుతంగా పోరాడుతూనే వచ్చారు. అయినప్పటికీ విస్తరణవాద భారత దేశం ఆ పోరాటాలు చేస్తున్న డిమాండ్లను పట్టించుకోకపోగా, శాంతియుత ప్రదర్శనలపై హింసను ప్రయోగించింది.

దానితో అనివార్యంగా నాలుగు దశాబ్దాల శాంతియుత పోరాటం సాయుధ పోరాట రూపం తీసుకుంది. కశ్మీరీ ప్రజల ఆజాదీ ఆకాంక్షకు ప్రతీక అయిన మక్బూల్ భట్‌ను 1984లో ఉరితీసిన భారత పాలకులు కశ్మీరీయుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారు. 1987కు పూర్వమే కొన్ని సాయుధ చర్యలు జరిగినప్పటికీ జేకేఎల్ఎఫ్ నాయకుడు అమానుల్లాఖాన్, 1988 జూలై 31న కశ్మీరీల పోరాటం సాయుధ పోరాట రూపం తీసుకుంది అని ప్రకటించడంతో సాయుధ పోరాటం ఒక పంథాగానే ముందుకు వచ్చింది.

ఆజాదీ అనే ఒక న్యాయమైన రాజకీయ ఆకాంక్షతో జరుగుతున్న పోరాటాన్ని భారత పాలక వర్గాలు మొదటి నుండీ శాంతి భద్రతల సమస్యగా పరిగణిస్తూ, దాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తూ వస్తున్నాయి. ఈ అణచివేత కోసం ఇప్పటికి దాదాపు ఏడు లక్షల పోలీసు, అర్ధసైనిక, సైనిక బలగాలు మోహరించబడ్డాయి. ప్రపంచంలోనే అత్యంత సైనికీకరణ చెందిన ప్రాంతంగా కశ్మీర్ మారింది. ఈ సాయుధ బలగాలకు విచ్చలవిడి అధికారాలు కట్టబెట్టే సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని భారత ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. అణచివేత కోసం ప్రభుత్వ సాయుధ బలగాలే కాకుండా మరెన్నో ప్రైవేటు కిరాయి సాయుధ బలగాలను కూడా ప్రభుత్వాలు పెంచి పోషిస్తున్నాయి. హిట్లర్ పాలనను తలపించేలా కాన్సంట్రేషన్ క్యాంపులను నెలకొల్పారు. సామూహిక హత్యలు, హత్యలు, అరెస్టులు, చిత్రహింసలు, మిస్సింగులు, మహిళలపై దారుణ అత్యాచారాలు, ప్రజలను రక్షణ కవచాలుగా మార్చుకోవడం సర్వసాధారణమైంది. ప్రజల హక్కులు ఘోరంగా హరించబడుతున్నాయి.

1990లో భారత సైన్యం, సీఆర్‌పీఎఫ్ కలిసి గాకాదల్ ప్రజలపై కాల్పులు జరిపి 50 మందిని పొట్టనపెట్టుకొన్నారు. ఇది గాకాదల్ మారణకాండగా కశ్మీర్ ప్రజల విముక్తి పోరాట చరిత్రలో పేరుపొందింది. దీని తర్వాత పోరాటం మరింత ఉధృతమైంది. తర్వాత కాలంలో హందవాడ, కుప్వారా, ఆలంగీర్‌బజార్, ఝూకురి, ఖందమార్, సోపోర్, బిజ్‌బెహరా, వామ్‌దామా, ఛత్తిసింఘ్‌పుర్, నదీమార్గ్, కుల్గాంద్ సహా మరెన్నో మారణకాండలకు పాల్పడ్డారు. ఈ మారణకాండలకు ప్రతిస్పందనగా పెద్ద ఎత్తున ప్రజాందోళనలు చోటుచేసుకున్నాయి. మొత్తంగా ఈ అణచివేతలో భాగంగా 1989 నుండి నేటి వరకూ 80 వేలకు పైగా ప్రజలూ, పోరాటకారులూ మృతి చెందారు. లక్షల సంఖ్యలో గాయపడ్డారు. దాదాపు ఎనిమిది వేల మందిని మాయం చేశారు. ఏడు వేల మందికి పైగా గుర్తుతెలియని కశ్మీరీయులను సామూహిక సమాధుల్లో పూడ్చిపెట్టారు. ఎనిమిది వేల మందికి పైగా అక్రమంగా కస్టడీలోకి తీసుకొని హత్య చేశారు. ఏడు వేల మంది మహిళలపై అత్యాచారాలకు పాల్పడ్డారు. రెండు లక్షల మందికి పైగా చిత్రహింసలకు గురయ్యారు. వీళ్లలోని అత్యధికులు శాశ్వతంగా వికలాంగులయ్యారు. వేలాది మందిపై అక్రమ కేసులు బనాయించి జైళ్లల్లో తోశారు. ఎటువంటి సాక్ష్యాలు లేకుండా గానీ, దొంగ సాక్ష్యాలతో గానీ సుదీర్ఘ కఠిన కారాగార శిక్షలు వేశారు. అఫ్జల్‌గురును అన్యాయంగా ఉరితీశారు. కశ్మీరీ పోరాటానికి మద్దతునిచ్చే వాళ్ల, రాజకీయ కార్యకర్తల ఇండ్లనూ, ఆస్తులనూ ధ్వంసం చేశారు. వందలాది మసీదులను కూలగొట్టారు. నిజానికి ఈ లెక్కలన్నీ రికార్డులకు అందినవే. మీడియాను తొక్కిపడుతున్న పరిస్థితుల్లో వాస్తవ సంఖ్య వెలికిరావడం కష్టమే.

తీవ్రమైన అణచివేత కారణంగా సాయుధ పోరాటం, ప్రజా ఆందోళనలు తాత్కాలికంగా స్తబ్దతకు లోనవుతున్నప్పటికీ నివురుగప్పిన నిప్పులా మళ్లీ మళ్లీ అవి రాజుకుంటూనే వున్నాయి. కశ్మీరీ గడ్డపై మళ్లీ మళ్లీ బురహన్‌వానీ, ఖాలీద్ ముజఫర్, సుహైల్ అహ్మద్‌సోఫీలు పుడుతూనే వున్నారు. 2008లో, 2009లో, 2010లో పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగాయి. పోరాటాలు స్తబ్దంగా వున్న కాలంలో కూడా రాజ్యహింస తీవ్రత తగ్గడం లేదు. ఆ హింసకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగుతున్నాయి. 2010 జూన్ 11న ఒక ప్రదర్శన మీద జరిపిన కాల్పుల్లో 17 ఏళ్ల తుఫాయిల్ అహ్మద్ మట్టూ అనే బాలుడు చనిపోయిన తర్వాత ఆందోళనలు తీవ్రరూపం దాల్చాయి. స్త్రీలూ, పురుషులూ, వృద్ధులూ, పిల్లలూ అనే తేడా లేకుండా అన్ని సెక్షన్ల ప్రజలూ ఆ ఆందోళనల్లో భాగం పంచుకున్నారు. రాళ్లతో సాయుధ బలగాల మీద దాడులు చేశారు. పోలీసు స్టేషన్లనూ,

సీఆర్‌పీఎఫ్ క్యాంపులనూ దగ్ధం చేశారు. స్పెషల్ ఆపరేషన్స్ శిబిరాన్ని కూడా దగ్ధం చేశారు. బంకర్లను ధ్వంసం చేశారు. సీఆర్‌పీఎఫ్ వాళ్ళు ప్రయాణిస్తున్న బస్సులను అటకాయించి వాటిపై రాళ్ల వర్షం కురిపించారు. అనేక చోట్ల తుపాకులు గుంజుకోవడానికి ప్రయత్నించారు. కొన్ని చోట్ల గుంజుకున్నారు కూడా. ఆ ఆందోళనలను అణచే క్రమంలో ప్రభుత్వ సాయుధ బలగాలు దాదాపు 120 ప్రాణాలను బలిగొన్నాయి. నేటి వలెనే ఆనాడు కూడా ప్రాణాలు కోల్పోయిన వారిలో యువత, పిల్లలే అధికం.

ప్రస్తుతం దేశంలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు శక్తులు అధికారంలో వున్నారు. కశ్మీర్‌లో భాజపా, పీడీపీల కూటమి అధికారంలో వుంది. పీడీపీ పూర్తిగా భాజపాకు లొంగిపోయింది. కశ్మీరీ ప్రజల ఆకాంక్షలకు ద్రోహం చేస్తున్నది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రభుత్వం కశ్మీరీ లోయలో హిందువులను సెటిల్ చేయడం కోసం కాలనీలను నిర్మించడం మొదలుపెట్టింది. వీటి కోసం ఇప్పటి వరకూ 9,01,775 ఎకరాల భూమిని గుర్తించింది. ఈ కాలనీల పట్ల కశ్మీరీ ప్రజల్లో వ్యతిరేకత, అసంతృప్తి, ఆక్రోషం వ్యక్తమవుతున్నది. అది సహజమూ, న్యాయమూ కూడా. హిందువుల కోసం విడి కాలనీలు ఏర్పాటు చేయడం వలన మత, సామాజిక విభజనకు మరింత ఊతం లభిస్తుంది. దూరం పెరుగుతుంది. ముస్లింలలో అభద్రతా భావం, అవిశ్వాసం, పరాయీకరణ భావం పెరుగుతాయి. హిందూ-ముస్లింల సహజీవనాన్ని ఇది దెబ్బతీస్తుంది.

మరోవైపు కేంద్ర ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానం ప్రకారం ఆర్టికల్-370ని రద్దు చేయడానికి ప్రయత్నిస్తున్నది. దేశవ్యాప్తంగా గొడ్డు మాంసంపై నిషేధం పెడుతున్నారు. వీటన్నింటి పట్ల కశ్మీరీ ప్రజల్లో ఆక్రోశం పెరుగుతున్నది. బురహన్‌వానీ హత్య అగ్నికి ఆజ్యం పోసింది.

ఇప్పుడు బురహన్ హత్యకు వ్యతిరేకంగా ఉద్యమం అపూర్వ స్థాయిలో జరుగుతున్నది. మొట్ట మొదటి నుండీ కశ్మీరీ ఆందోళన చేస్తున్న డిమాండ్లనూ, వేస్తున్న ప్రశ్నలనూ విస్తరణవాద భారత పాలక వర్గాలు ప్రధానంగా అణచివేత ద్వారానే ఎదుర్కొంటున్నారు. కశ్మీర్ ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తుంటే, ప్రాణ త్యాగాలు చేస్తుంటే నరేంద్ర మోదీ 32 రోజుల తర్వాత గానీ మౌనం వీడలేదు. మౌనం వీడిన తర్వాతనైనా ఆయన చేసింది శుష్క శాంతి ప్రవచనాలే. మరో సందర్భంలో ఆయన కశ్మీరీ ప్రజల హృదయాలను గెలుచుకోవాలని అన్నాడు. కానీ ఆ గెలుచుకునే ప్రయత్నం మాత్రం తుపాకులూ, తూటాలతోనే జరుగుతున్నది. ఇక రాజ్‌నాథ్ సింగ్ విడిగానూ, అఖిల పక్షంతో కల్సీ కశ్మీర్ పర్యటనలు చేశాడు. పలువురితో చర్చలు జరిపారు. పార్లమెంటులో చర్చలు జరిగాయి. అఖిల పక్ష సమావేశాలు జరిగాయి. ఎన్ని సమావేశాలు జరిపినా, ఎన్ని పర్యటనలు చేసినా, ఎన్ని ప్రకటనలు చేసినా పాలకులు ప్రకటిస్తున్న వైఖరి మాత్రం – దేశ అఖండత, సార్వభౌమత్వాలతో రాజీపడేది లేదు, భారత రాజ్యాంగానికి లోబడే సమస్యకు పరిష్కారం వుంటుంది, హింసను వదిలి చర్చలకు రావాలి అనేదే. హిందూ మతోన్మాదులూ, కుహనా జాతీయవాదులూ, కుహనా దేశభక్తులు పదే పదే వల్లించే అఖండ భారతంలో కశ్మీర్ ఎన్నడూ భాగంగా లేదనే వాస్తవాన్ని స్వీకరించడానికే సిద్ధంగా లేని వాళ్లు, కావాలని మరుగుపరుస్తున్న వాళ్లు కశ్మీర్ సమస్యను పరిష్కరించడం ఎన్నటికీ అసాధ్యం. ఇక చర్చలకు సంబంధించి వస్తే 2010లో హురియత్ కాన్ఫరెన్స్ నేత సయ్యద్ అలీ గిలానీ 'మేం 1952 నుండి ఇప్పటికి 130 సార్లు చర్చల్లో పాల్గొన్నాం. కానీ ఏ ప్రగతి లేదని' అన్నాడు. అందుకే ఈసారి అఖిల పక్ష బృందంతో చర్చలకు హురియత్ కాన్ఫరెన్స్ విముఖత చూపింది. మాటవరసకు చర్చలు అని భారత పాలక వర్గాలు అంటున్నాయి కానీ దానికి ఆ చిత్తశుద్ధి లేదు. హురియత్ కాన్ఫరెన్స్ నేత మీర్వాయిజ్ ఉమర్ ఫారూక్ చేసిన త్రైపాక్షిక – కశ్మీర్-ఇండియా-పాకిస్తాన్‌ల నడుమ- చర్చల ప్రస్తావన పట్ల భారత్ ఏమీ స్పందించలేదు. నిజానికి చర్చలంటూ జరిగితే ఈ మూడు పక్షాల మధ్యనే జరగాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ రెండు పక్షాల మధ్య జరిగినా ప్రయోజనం లేదు.

ఈ పర్యటనలూ అఖిల పక్ష సమావేశాలు అన్నీ కేవలం ప్రదర్శనకే. ఇవేవీ కూడా కశ్మీర్ సమస్యను ఎంత మాత్రమూ పరిష్కరించలేవు. మరీ పాత చరిత్రలోకి వెళ్లక్కర్లేదు. 2010 ఉద్యమ కాలంలో ఇటువంటి అఖిల పక్ష బృందాల పర్యటనలూ, సమావేశాలు ఎన్నో జరిగాయి. ఆనాడు అఖిల పక్ష బృందం ఎనిమిది అంశాలతో కూడిన కశ్మీర్ ఫార్ములా అంటూ తయారు చేసింది. ఈ ఫార్ములా వాస్తవ సమస్యను ఏ మాత్రం తాకక పోయినప్పటికీ అది ప్రస్తావించిన ఇతర విషయాల అమలుకైనా అతీ గతీ లేదు. అదే సందర్భంలో హోం శాఖ ఒక టీంను కశ్మీర్ పంపింది. ఆ టీం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఒక రిపోర్ట్‌ను హోం శాఖకు పంపింది. ఆ రిపోర్ట్‌ను పట్టించుకున్న పాపాన ఎవరూ పోలేదు.

అఖండ భారత్ అవగాహన, కశ్మీర్ భారత్‌లో అంతర్భాగం అనే అవగాహన భారత దేశంలోని వామ పక్షాలతో పాటు దాదాపు అన్ని ప్రధాన పార్లమెంటరీ పార్టీలకూ వుంది. ఆర్ఎస్ఎస్ మాత్రం నామ మాత్రపు ప్రత్యేక ప్రతిపత్తిని కూడా భరించలేకపోతున్నది. అందుకే రాజ్యాంగంలోని 370 అధికరణాన్ని రద్దు చేయడం అనేది మొదటి నుండీ దాని ఎజెండాలో వున్నది.

జమ్మూ కశ్మీర్‌లోని ప్రధాన పార్లమెంటరీ పార్టీలైన నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీల వైఖరి కూడా కశ్మీరీ ఆజాదీ కాంక్షకు విరుద్ధమైనదే. కాకపోతే ఇవి ప్రత్యేక ప్రతిపత్తిని కోరుకుంటున్నాయి. ప్రతిపక్షంలో వున్నప్పుడు కశ్మీర్‌లో జరుగుతున్న మానవ హక్కుల హననానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టిన మహబూబా ముఫ్తీ నేడు బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టుల అండతో ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చొని సాయుధ బలగాల క్రూర అణచివేత చర్యలను సమర్థిస్తున్నది. మెజారిటీ ప్రజల ఆకాంక్షలతో, అసంఖ్యాక త్యాగాలతో ముడిపడి వున్న ఉద్యమాన్ని అయిదు శాతం ప్రజలు సృష్టిస్తున్న శాంతి భద్రతల సమస్యగా చూస్తున్నదామె.

కశ్మీరీయుల ఆజాదీ ఆకాంక్షను అణచివేయడం కోసం భారత పాలక వర్గాలు మొదటి నుండీ దానికి మతం రంగును పులుముతున్నాయి. పాకిస్తాన్ బూచిని వాడుకుంటున్నాయి. నిజానికి కశ్మీరీయుల పోరాటం ఎన్నడూ మత పర పోరాటంగా లేదు. అక్కడి ముస్లిం మతం సూఫీ సాంప్రదాయాన్ని వంటబట్టించుకున్న కారణంగా కశ్మీర్‌లో లౌకిక వాతావరణం పరిఢవిల్లిందని చెప్పుకోవచ్చు. కశ్మీర్ ప్రజలు తమను హిందువులుగానో, ముస్లింలుగానో కాకుండా కశ్మీరీయులుగానే చెప్పుకుంటారు. అందుకే కశ్మీర్ చరిత్రలో మత ఘర్షణలకు తావు లేదు. 1947 ఆర్ఎస్ఎస్ మూలాలు కలిగిన జమ్మూ ప్రజా పరిషత్ ఏర్పడిన తర్వాతే హిందూ మతోన్మాదం ముందుకు వచ్చింది. ఫలితంగా కొన్ని మత ఘర్షణలు చోటుచేసుకున్నాయి.

ఇస్లాం మత ప్రాపంచిక దృక్పథం కలిగిన జమాతే ఇస్లాం వంటి సంస్థలు మొదటి నుండీ వున్నప్పటికీ లౌకికతను ఎత్తిపట్టిన షేక్ అబ్దుల్లా నేతృత్వంలోని నాటి నేషనల్ కాన్ఫరెన్స్ వంటి సంస్థలే పోరాటంలో ప్రధాన పాత్ర వహించాయి. సాయుధ పోరాటం ప్రారంభం అయిన తర్వాత కూడా ప్రధాన సాయుధ పోరాట సంస్థ అయిన జేకేఎల్ఎఫ్ ఇస్లాంను కాకుండా కశ్మీరియత్‌నే ఎత్తిపట్టింది. ఈనాడు హిజ్‌బుల్ ముజాహిదీన్‌ను భారత్ బూచిగా చూపిస్తున్నది కానీ జేకేఎల్ఎఫ్‌ను దెబ్బతీయడానికి హిజ్‌బుల్ ముజాహిదీన్‌ను, అటు పాకిస్తాన్, ఇటు ఇండియా వాడుకున్నాయని ప్రతీతి.

కశ్మీరీ స్వాతంత్ర్య పోరాటాన్ని పాకిస్తాన్ ప్రేరేపిత పోరాటంగానో, ముస్లిం మతోన్మాద పోరాటంగానో చూపించడంలో ఇండియాకు బలమైన ప్రయోజనాలు వున్నాయి. 1947 నుండి భారత పాలక వర్గాలు అత్యంత కుట్రపూరితంగా పాకిస్తాన్ పట్ల, ముస్లింల పట్ల దేశ ప్రజల్లో ద్వేష భావాన్ని పెంచిపోషించాయి. అట్లా ద్వేషించడమే దేశ భక్తి అనే స్థాయికి తీసుకెళ్లాయి. ఈ నేపథ్యంలో కశ్మీర్ పోరాటం వెనుక పాకిస్తాన్ వుందనే ముద్ర వేస్తే ఇక కశ్మీర్‌పై ఎంత హింసను ప్రయోగించినా భారత ప్రజల మద్దతు తమకు వుంటుందన్నది పాలకుల నమ్మకం. కశ్మీరీయుల పక్షం ఎవరు గొంతెత్తినా వాళ్లు శత్రు దేశమైన పాకిస్తాన్ పక్షం వహించిన వాళ్లవుతారు. దేశద్రోహులవుతారు.

కశ్మీర్ పోరాటం ఎంత మాత్రమూ పాకిస్తాన్ ప్రేరేపితం కాదు. కశ్మీర్ పట్ల ఇండియాకున్నట్టుగానే పాకిస్తాన్‌కూ స్వార్థ ప్రయోజనాలున్నాయి. కశ్మీర్‌ను విలీనం చేసుకోవాలని ఇండియా ఎంతగా పాకులాడిందో పాకిస్తానూ అంతే పాకులాడింది. ఇప్పటికీ పాకులాడుతున్నది. కశ్మీరీ మిలిటెంట్లకు శిక్షణ కూడా ఇస్తున్నది కావొచ్చు. కానీ ఆ శిక్షణను ఇచ్చేది కశ్మీరీయుల పట్ల ప్రేమతో కాదు, కశ్మీర్ మీద 'ప్రేమ'తోనే. కశ్మీరీ ఆజాదీ ఆకాంక్ష పట్ల దానికి ఏ మాత్రం గౌరవం లేకపోవచ్చు. అయినప్పటికీ ప్లెబిసైట్ జరపాలనే కశ్మీరీ ప్రజల డిమాండ్‌కు అది మద్దతునిస్తున్నది. ప్లెబిసైట్ జరిపితే పాకిస్తాన్‌కే అనుకూలంగానే నిర్ణయం వస్తుందనే ధీమాతోనే అది మద్దతునిస్తుండవచ్చు. అయినప్పటికీ ఒక ప్రజాస్వామిక, అంతర్జాతీయ ఒప్పందం నుండి ఇండియా వెనక్కిపోతే పాకిస్తాన్ కట్టుబడే వుందన్నది గమనార్హం. జమాతే ఇస్లామి వంటి కొన్ని పార్టీలు, హిజ్‌బుల్ ముజాహిదీన్ వంటి సాయుధ సంస్థలు పాకిస్తాన్‌కు అనుకూలంగా వుండవచ్చు. కానీ కశ్మీరీ చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిశీలిస్తే మెజారిటీ ప్రజలు లౌకిక పాలననే కోరుకునే అవకాశం వుంది. కనుక స్వతంత్ర కశ్మీర్ వైపు మొగ్గుచూపే అవకాశమే వుంది. జేకేఎల్ఎఫ్ కశ్మీర్‌పై భారత్‌కు గానీ, పాకిస్తాన్‌కు గానీ హక్కు లేదని రెండు దేశాల నుండి కశ్మీర్ స్వాతంత్ర్యం పొందాలనే వైఖరిని కలిగి వున్నది. జేకేఎల్ఎఫ్ సాయుధ పోరాటాన్ని నొక్కిచెబుతున్నది. హురియత్ కాన్ఫరెన్స్ ప్లెబిసైట్‌ను డిమాండ్ చేస్తున్నది.

అయితే ఇన్నాళ్ల హిందుత్వ భారత విస్తరణవాదం నుండి చేదు అనుభవాలను పొందిన కశ్మీర్ ప్రజానీకం ఒకవేళ పాకిస్తాన్ వైపు మొగ్గుచూపితే – అది భారత్ చేసిన నేర ఫలితమని అనుకోవాలి.

ఆజాదీ ఆకాంక్షను సాధించుకోవడానికి కశ్మీరీ ప్రజలు చేస్తున్న త్యాగ భరిత, వీరోచిత పోరాటానికి సమస్త భారత ప్రజానీకం మద్దతు తెలపాలి. దక్షిణాసియా మాత్రమే కాదు, యావత్ ప్రపంచ పీడిత ప్రజలూ, మావోయిస్టు పార్టీలూ–సంఘాలూ, కార్మిక సంఘాలూ, మానవ హక్కుల సంఘాలు బలంగా కశ్మీరీ ప్రజల స్వతంత్ర పోరాటానికి మద్దతునివ్వాలి. కశ్మీర్ ప్రజలు ఒంటరిగా లేరనే భరోసానివ్వాలి. భారత విస్తరణవాదుల ద్వారా కశ్మీరీ ప్రజలపై కొనసాగుతున్న దారుణ నిర్బంధాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలి. కశ్మీర్ పాకిస్తాన్‌దీ కాదు, ఇండియాదీ కాదు కశ్మీర్ కశ్మీరీయులదే అని ఎలుగెత్తి చాటాలి. కశ్మీరీ ప్రజల విడిపోయే హక్కు సహా స్వయం నిర్ణయాధికారాన్ని గుర్తించాలని ప్రపంచ వ్యాప్తంగా పోరాట ప్రజలు, సంస్థలు భారత పాలకవర్గాలపై ఒత్తిడి తేవాలి. కశ్మీర్ ఇండియాలో చేరుతుందా? పాకిస్తాన్‌లో చేరుతుందా? స్వతంత్రంగానే వుంటుందా? – ఈ నిర్ణయాధికారం ఇండియాకూ లేదు, పాకిస్తాన్‌కూ లేదు. ఈ దేశాలను నడిపించే అమెరికా తదితర సామ్రాజ్యవాద దేశాలకూ లేదు. కశ్మీరీయులకు మాత్రమే వుంది. స్వతంత్ర ప్రియులైన కశ్మీరీ ప్రజలు తమ వీరోచిత పోరాటం ద్వారా తప్పక స్వాతంత్ర్యాన్ని సాధించుకుంటారు.

★

**(23వ పేజీ తరువాయి)**


మంది కార్మికులను వివిధ రూపాల్లో వుద్యోగాల నుండి తొలిగించారు. ఈ లెక్క స్వయాన సింగరేణి సంస్థ చెప్పినటువంటిది. దీన్ని గమనించిన టి.ఆర్.ఎస్. పార్టీ కానీ, దాని అనుబంధ కార్మిక సంస్థ కానీ కార్మికుల గురించి ఏ ఒక్కరోజు మాట్లాడకుండా ఓ.సి.లను వ్యతిరేకించే ప్రజలను ఒప్పించే పనిలో పడ్డారంటే ఆశ్చర్యం లేదు. ఓ.సి.లను వ్యతిరేకించే ప్రజలకు వారికి జరిగే నష్టాలను ఏమాత్రం పట్టించుకోకుండా బొగ్గు అవసరాలను పెద్దఎత్తున చూపెడుతూ లక్షల ఎకరాల సహజసిద్ధమైన అడవులను, నదీపరీవాహక ప్రాంతాలను, పొలాలను ధ్వంసం చేస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత 14 ఓపెన్‌కాస్ట్‌ల శ్రీకారం చుట్టి ఒక్కొక్క ఓ.సి. దాదాపు 12 వందల ఎకరాల విస్తీర్ణంలో 400 మీటర్ల లోతు తవ్వుతున్నారు. ★

# బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు ఎజెండాలో భాగంగా

# దళితులపై పెరుగుతున్న దాడులు

ఉనాలో దళితుల మీద జరిగిన దాడి మన దేశంలోని కుల వ్యవస్థ వికృత రూపాన్ని మరోసారి నగ్నంగా బహిర్గతం చేసింది. అయితే ఈ దాడికి ప్రతిక్రియగా ఎగిసిన దళిత ఉద్యమం ప్రగతిశీల, విప్లవ శక్తుల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తూ, చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకొంది.

దళితుల పట్ల హింస, అణచివేత, అవమానాలు చరిత్ర పొడుగూతా జరుగుతూనే వస్తున్నాయి. దోపిడీ వర్గాల చేతిలో కులం అనేది ఒక అణచివేత సాధనంగా వున్న చోట పీడిత కులాలపై ఇవన్నీ కొనసాగడం సహజమే. దోపిడీ వర్గాలూ, కులాలు తమ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, కుల ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడం కోసం పీడిత కులాలపై తీవ్రమైన అణచివేతను ప్రయోగిస్తాయి. ఈ అణచివేత దళితులపై మరింత దారుణంగా వుంది. దుర్మార్గమైన, హేయమైన చాతుర్వర్ణ వ్యవస్థలో బ్రహ్మ పాదాల నుండి పుట్టారని చెప్పే శూద్రుల స్థానం కూడా దళితులకు కల్పించబడలేదు. పంచములంటూ, అంటరానివారంటూ వెలివాడలకే వాళ్లను పరిమితం చేశారు. శ్రమ విభజనలో భాగంగా మలినమైన పనులను వాళ్లకు కేటాయించారు. మనుషుల శవాలను పూడ్చడం, కాల్చడం, చచ్చిన జంతువుల కళేబరాలను పూడ్చడం, మురికి కాలువలను శుభ్రం చేయడం, ఆఖరుకు మనుషుల మలాన్ని ఎత్తడం లాంటి హేయమైన పనులను వర్ణవ్యవస్థ దళితులకు కేటాయించింది. మనుస్మృతి భూమి మీద, ఇతర ఉత్పత్తి సాధనాల మీద దళితులకు హక్కు లేకుండా చేసి, ఇతర కులాలకు సేవ చేస్తూ, అణిగిమణిగి పడివుండమని శాసించింది.



గో రక్షణ పేరుతో దళితుల చర్మం వలుస్తున్న హిందూ మతోన్మాదులు

### ఆత్మగౌరవం ప్రదర్శించుకోవడమే నేరం!

ఇప్పటికి దళితుల మీద అగ్ర వర్ణాల, అగ్ర వర్గాల నాయకత్వంలో ఎన్నో హత్యాకాండలు జరిగాయి. ఈ దాడుల వెనుక కారణాలు పలు విధాలుగా కనబడవచ్చు. దళితులు తమ శ్రమకు తగిన ఫలితాన్ని అడగడం కావొచ్చు. చాతుర్వర్ణ వ్యవస్థ తమకు కేటాయించిన హేయమైన పనులు చేయడానికి నిరాకరించడం కావొచ్చు. భూపోరాటాల్లో కదలడం కావొచ్చు. దళిత మహిళలపై జరుగుతున్న లైంగిక అత్యాచారాలను ప్రశ్నించడం కావొచ్చు. గొంతు తడుపుకోవడానికి ఊరుమ్మడి బావి నీళ్లలోనో, చెరువు నీళ్లలోనో తమ వాటా హక్కును డిమాండ్ చేయడం కావొచ్చు. తాము తాగే చెరువు నీళ్లలో పశువుల్ని కడగొద్దని అగ్రకులం వాళ్లకు చెప్పడం కావొచ్చు. తమ ఇష్టానుసారం ఓటు వేయడం కావచ్చు. వేయకపోవడం కావొచ్చు. దళిత యువకుడు అగ్రకులం అమ్మాయిని ప్రేమించడం కావొచ్చు. దళిత యువత ఉన్నత చదువుల్లో ప్రవేశించడం కావొచ్చు... ఇలా కారణాలు పలు విధాలుగా కనపడినా సారాంశం ఒక్కటే దళితులు ఆత్మగౌరవాన్ని ప్రదర్శించడం. అట్లా ఆత్మ గౌరవాన్ని ప్రదర్శించిన దళితులపై అనేక విధాలుగా దాడులు జరిగాయి. ఈ దాడులు వెంటాడి వేటాడి ఊచకోత రూపంలోనూ, వేట కొడవళ్లతో నరకడం రూపంలోనూ, సజీవంగానే తగలబెట్టడం రూపంలోనూ, చిత్రహింసలు పెట్టడం రూపంలోనూ, అవమానించడం రూపంలోనూ, మహిళలపై లైంగిక అత్యాచారాల రూపంలోనూ, నగ్నంగా వాళ్లను ఊరేగించడం రూపంలోనూ, వాళ్ల ఆస్తులను గుంజుకోవడం రూపంలోనూ, వాళ్లను పుట్టిపెరిగిన చోటి నుండి తరిమికొట్టడం రూపంలోనూ లేదా రోహిత్ విషయంలో జరిగినట్టుగా ఆత్మహత్యల రూపంలోనూ ఈ దాడులు జరుగుతున్నాయి. ఇట్లా దళితులపై దాడి భౌతిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక రూపంలో వుంటుంది. ఉత్తర ప్రదేశ్, హర్యానా, పంజాబు, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో దళితులపై దాడులు తీవ్రస్థాయిలో జరుగుతున్నాయి.

### గో రాజకీయాల్లో భాగంగా దళితులపై దాడులు

మోదీ అధికారంలోకి వచ్చాక దళితులపై దాడుల తీవ్రత మరింతగా పెరిగింది. ఇప్పుడీ దాడులు సంఘ్ పరివారపు బ్రాహ్మణీయ హిందుత్వ ఎజెండాలో భాగంగా జరుగుతున్నాయి. ఈ ఎజెండాలో భాగంగా దూకుడుగా ముందుకు తీసుకొస్తున్న 'గోమాత' రాజకీయాలలో భాగంగా జరుగుతున్నాయి. ఆవును కేంద్రంగా చేసుకుని జరుగుతున్న ఈ దాడులు ప్రధానంగా దళితులూ, ముస్లింలపై ఎక్కుపెట్టబడుతున్నాయి.

జూలై 11న గుజరాత్‌లోని గిరిసోమనాథ్ జిల్లా, ఉనా తాలూకాలో బేడియా గ్రామంలోని ఒక ఇంట్లో ఆవు చనిపోయింది. ఆ ఇంటి వాళ్లు సమఢియాలా గ్రామ దళిత వాడకు వచ్చి ఈ విషయం తెలియజేసి ఆవు కళేబరాన్ని తీసుకెళ్లమని కోరారు. నలుగురు దళిత యువకులు కళేబరాన్ని దాని చర్మాన్ని ఒలుస్తుండగా శివసేన సంబంధిత గోరక్ష సమితికి చెందిన దాదాపు 35 మంది రెండు వాహనాల్లో వచ్చి ఆవును చంపారని ఆరోపిస్తూ తమ వెంట తెచ్చిన ఇనుప రాడ్‌లతో వాళ్లను కొట్టడం మొదలుపెట్టారు. నలుగురు దళితుల్ని అర్ధనగ్నంగా మార్చి జీవుకు కట్టేసి ఈడ్చుకుంటూ ఉనా పట్టణానికి తీసుకువెళ్లారు. అక్కడ పోలీసు స్టేషన్ ఎదురుగానే అందరూ చూస్తుండగానే వాళ్లను కొట్టారు. బాధితుల్లో 17 ఏళ్ల మైనర్ బాలుడు కూడా వున్నాడు. ఈ దారుణాన్ని పోలీసులు చూస్తూ వుండడమే కాదు, నవ్వుతూ బాధితులను గేలి చేస్తూ వుండిపోయారు. ఈ దాడికి పాల్పడినవారు ఎంతకు

తెగించారంటే తాము పాల్పడిన దురాగతాన్ని వీడియో తీసి ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేశారు.

ఉనా దాడికి ముందూ, తర్వాతా కూడా ఆవు కేంద్రంగా పలు దాడులు జరిగాయి. బీఫ్ తిన్నారనో, ఆవులను చంపడానికి తరలిస్తున్నారనో, ఆవులను చంపారనే నెపంతోనో దళితులూ, ముస్లింలపై దాడులు జరుగుతున్నాయి.

### 'గో రక్షణ' కోసం దాడులా? దాడుల కోసం 'గోరక్షణా'?

సాటి మనిషి ప్రాణాలు పోతున్నా పట్టించుకోని అమానవీయత నెలకొన్న రోజుల్లో ఆవుల ప్రాణాల పట్ల ఎందుకింత ప్రేమ పెరుగుతున్నది? ఎందుకు వాటి సంరక్షులుగా అనేక మంది ముందుకు వస్తున్నారు? మనుషులను చంపిన వాళ్ల పట్ల కూడా పుట్టని ద్వేషం ఆవును చంపిన వాళ్ల పట్ల ఎందుకు పుడుతున్నది? నిజానికి చాలా చోట్ల ఆవును చంపనే లేదు. చంపారనే వదంతుతోనే ఉన్మత్తులై పోతున్నారు. ఇంకా సరిగ్గా చెప్పాలంటే చంపారనే వదంతును సృష్టించి, ఉన్మాదాన్ని కూడా సృష్టిస్తున్నారు. వ్యవసాయంలో పశువులకు వుండే ప్రాధాన్యతను ఎవరూ కాదనలేని విషయం. కానీ ఆ ప్రాధాన్యతకు ఈ సోకాల్డ్ గోరక్షణకు ఎటువంటి సంబంధం లేదు. వ్యవసాయం కునారిల్లిపోతున్నా, రైతుల ప్రాణాలు మట్టిలో కలిసిపోతున్నా పట్టించుకోని వాళ్లకి వ్యవసాయంలో పశువుల పాత్ర రీత్యా ఆవుల మీద ప్రేమ పుట్టిందనుకోవడం నమ్మశక్యం కాని విషయం. పశువుల ప్రాధాన్యతను మొదట హిందూ మతం గుర్తించనే లేదనీ, యజ్ఞ యాగాదుల పేరుతో విచక్షణారహిత పశు బలికి అది పాల్పడిందనే చరిత్ర మనకు తెలియంది కాదు. నేడు ఆవును తల్లి అంటున్నవాళ్లు ఒకప్పుడు ఆవు మాంసాన్ని ఇష్టంగా తిన్నవాళ్లే. బౌద్ధమతం ప్రభావంతోనే పశువుల బలి ఆగిందనే చరిత్ర మనకు తెలియనిది కాదు. క్రమంగా గోవులకు దైవత్వం ఆపాదించబడింది. ఈ దైవత్వం హిందూ మతానికే పరిమితమైన విశ్వాసం. ఒక అశాస్త్రీయ విశ్వాసానికి అందరూ కట్టుబడి వుండాలని శాసించడం నిరంకుశత్వం. భారత దేశం వైవిధ్య పూరిత సాంస్కృతిక మూలాలను కలిగివున్నది. ఫలితంగా విభిన్న ఆహారపు అలవాట్లు వున్నాయిక్కడ. అందులో భాగంగా గొడ్డు మాంసం తినే అలవాటు ప్రపంచంలోని అనేక చోట్ల వున్నట్టుగా భారతదేశంలోనూ వుంది. ఆదివాసులు, దళితులు, ముస్లింలకు ప్రధాన మాంసాహారంగా వుండింది. మొదట ఈ సెక్షన్లకే పరిమితం అయినప్పటికీ క్రమంగా ఇతర కులాల్లో, వర్గాల్లో కూడా గొడ్డు మాంసం తినడం వ్యాపించింది. చౌకగా దొరికే బలవర్ధక మాంసాహారం కావడంతో పాటు బ్రాహ్మణీయ హిందూ సంస్కృతిపై ఒక ధిక్కార సూచికగా కూడా గొడ్డు మాంసం తినడం పెరుగుతున్నది. గోవుపై ఆపాదించబడిన దైవత్వాన్ని ముస్లింలను శత్రువులుగా భావించే, దళితులు తమకు అణిగిమణిగి వుండాలని భావించే బ్రాహ్మణీయ హిందూ మతోన్మాదులు ఉపయోగించుకుంటున్నారు. వాళ్ల మీద సమాజంలో వ్యతిరేకతనూ, ద్వేషాన్నీ, ఏహ్య భావాన్ని పెంచడానికి ప్రయత్నిస్తున్నారు. నిజానికి హిందువులు దైవంగా భావించే పామును ఎంతో మంది చంపుతున్నారు. కొంత మంది తింటారు కూడా. కానీ అది వివాదం కావడం లేదు. కారణం అది ముస్లింలకు ఆహారం కాదు.

ఒకవైపు ప్రజాస్వామ్యం, లౌకికతల గురించి ప్రవచిస్తూ మరోవైపు ఒక మత భావనపై ఆధారపడి కొన్ని రాష్ట్రాల్లో గోమాంస నిషేధ చట్టాలు చేయడం నిరంకుశం. వ్యవసాయ సంక్షోభం, కరువు, పశు గ్రాసం తగ్గిపోవడం వంటి పరిస్థితులలో చిన్న, సన్నకారు రైతులకు పశువులు భారమయ్యాయి. ఇటువంటి పరిస్థితుల్లో పశువులను అమ్ముకుంటే రైతులకు కొంత భారం తగ్గుతుంది. కొంత ఆదాయమూ వస్తుంది. నిజానికి సంతల్లో అమ్ముడుపోయే పశువులన్నీ కబేళాలకే తరలిపోవు. ఆరోగ్యంగా వున్న పశువులను వ్యవసాయం కోసం ఇతర రైతులు కొనుక్కుంటారు. శక్తి ఉడిగిపోయిన పశువులనే సాధారణంగా కబేళాలకు తరలిస్తారు. కానీ ప్రస్తుతం ఈ ఉన్మాద పూరిత ఉద్యమం వల్ల మాంసం కోసమే కాక, ఇతరేతర పశువుల అమ్మకాలూ, కొనుగోళ్లపై అప్రకటిత నిషేధం విధించబడింది. పోషించే శక్తి లేక, అమ్ముకునే అవకాశం లేక రైతులు తమ పశువులను వదిలేస్తున్నారు. దానివల్ల ఆదాయాన్ని కోల్పోతున్నారు. తాము పెంచి పోషించుకున్న పశువులను అమ్ముకునే హక్కే కాదు, కోసుకొని తినే హక్కూ వాటి యజమానులకు వుండాలి. గోరక్షణ ఉద్యమం ఆ హక్కును కాలరాస్తున్నది. పశుగణన లెక్కల ప్రకారం ప్రస్తుతం దేశంలో 53 లక్షల అనుత్పాదక, ఆవారా పశువులు వున్నాయి. వీటి పోషణకు ఏటా దాదాపు 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది. పశువులను చంపారనే దానితో ముస్లింల, దళితుల మీద ఉన్మాద దాడులు చేస్తున్న గో రక్షకులు ఆవారాగా తిరుగుతూ తిండి లేక రోడ్డు మీద కాగితాలు, ప్లాస్టిక్ సంచులు, విషపూరిత వ్యర్థాలు తింటూ నిత్యం ఎన్నో పశువులు చచ్చిపోతున్నా పట్టించుకోకపోవడాన్ని మనం ఎట్లా అర్థం చేసుకోవాలి? దీన్ని బట్టి పశువుల మీద ప్రేమతో దాడులు చేస్తున్నారా, దళితులపై, ముస్లింలపై దాడులు చేయడానికి పశువులను వాడుకుంటున్నారా అనేది స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు.

మాంసం కోసం పశువులను చంపడం వల్ల పశు జనాభా తగ్గకపోగా వాటి పునరుత్పత్తికి ఆలంబన అవుతుందని పశు వైద్యులు, జంతు శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు. అంటే వుడిగిపోయిన పశువులను అమ్మడం ద్వారా వచ్చే ఆదాయం ఇతర పశువుల పోషణకు వుపయోగపడుతుంది. పశు వధపై నిషేధాలు నిజానికి పశువుల పెంపకంపై ప్రతికూల ప్రభావం చూపుతుండడం ఒక వాస్తవం.

### ఆహారపు అలవాట్లపై ఆంక్షలు-సాంస్కృతిక దాడి

ఒక అంచనా ప్రకారం మన దేశంలో అయిదు కోట్లకు పైగా ప్రజలు గొడ్డు మాంసం తింటారు. ఒక సెక్షన్ ప్రజల ఆహారంపై ఆంక్షలు విధించడం ప్రాథమిక హక్కుల ఉల్లంఘనే అవుతుంది. చట్టం ప్రకారం ఆవును చంపడం నేరమయితే దానికి శిక్ష ఏంటి? శిక్షించాల్సిన ప్రక్రియ ఏంటి? శిక్షించాల్సిందెవరు? ఆవును చంపిన వాళ్లను ఆటవికంగా కొట్టి చంపే అధికారం ఈ మూకలకు ఎవరిచ్చారు?

ఆవును అడ్డం పెట్టుకొని ఏం చేసినా రాజ్యం దన్నుంటుందనే భరోసాతో ఈ మూకలు తాము చేసిన ఘోర కృత్యాలను వీడియోలు తీసి మరీ సోషల్ మీడియాలో ప్రదర్శిస్తున్నారు. ఉనా దాడి తర్వాత గుజరాత్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి జిఆర్ గోరియా 'గుజరాత్‌లో గో సంరక్షకులుగా ప్రకటించుకున్న 200 గ్రూపులు పనిచేస్తున్నాయి. వీటిలో గూండాలు, రౌడీలే ప్రధానంగా వుంటారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని ఇష్టానుసారం ప్రవర్తిస్తారు. వీళ్లకు పోలీసు అధికారులు సహకరిస్తార'ని ప్రకటించాడు. దీనిని బట్టి హైందవీకరణలో భాగంగా దేశాన్ని ఎంతగా నేరపూరితం చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

ఇట్లా దళితులపై, ముస్లింలపై దాడులు చేస్తూ, ప్రాణాలు తీస్తూ గూండాలూ, రౌడీలు చేస్తున్న 'గో రక్షణ' ఒక ఎత్తు కాగా, ప్రభుత్వ, పోలీసు అధికారులు చేస్తున్న 'గోరక్షణ' మరో ఎత్తు.

2016లో కనీసం 84 మందిని గోవుకు సంబంధించిన కేసుల్లో పోలీసులు అరెస్టులు చేశారు. ఆవులను తరలిస్తున్నారు అనే పేరుతో ఎన్నో వాహనాలను జప్తు చేసుకున్నారు. పశువులను జప్తు చేసుకున్నారు. మధ్య ప్రదేశ్‌లో ఆవు సంబంధిత ఆరోపణల్లో నేషనల్ సెక్యూరిటీ ఆక్ట్ ప్రకారం రెండు కేసులు నమోదయ్యాయి. ఉత్తర ప్రదేశ్‌లో కూడా ఈ ఆక్ట్ ప్రకారం కేసులు నమోదయ్యాయి. హర్యానాలో పోలీసులు గోరక్షణ కోసమంటూ 24 గంటల హెల్ప్ లైన్ ఏర్పాటు చేశారు.

గో రక్షణ పేరుతో ఇన్ని చర్యలు తీసుకుంటున్న, ఇన్ని కేసులు నమోదు చేస్తున్న పోలీసులు గోసంరక్షకుల చేతిలో దాడులకు గురైన వాళ్లు పెడుతున్న కేసులు మాత్రం నమోదు చేయడం లేదు. అంటే ఇక్కడ నేరస్తులు దేశభక్తులవుతున్నారు. 'భారతీయ సంస్కృతి' పరిరక్షకులు అవుతున్నారు. గొడ్డు మాంసం తినే తరతరాల తమ సంస్కృతిని కాపాడుకుంటున్న ప్రజలు, తమ జీవనోపాధిలో భాగంగా వాటి చర్మం ఒలుస్తున్న వాళ్లు, పశువుల వ్యాపారం చేస్తున్నవాళ్లు, తరలిస్తున్న వాళ్లు చట్టం ప్రకారం నేరస్తులవుతున్నారు.

దుర్భర పరిస్థితులపై 'ఉనా' తిరుగుబాటు

అయితే ఉనా దాడి నేపథ్యంలో ఒక పెద్ద ఉద్యమం ముందుకు వచ్చింది. ఫలితంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని కూడా మార్చవల్సి వచ్చింది. ఉనా దాడికి తక్షణ ప్రతి క్రియగా ఈ ఉద్యమం కనిపించినప్పటికీ గుజరాత్‌లో దళితుల స్థితిగతులే ఈ ఉద్యమాన్ని అనివార్యం చేసినయి. ఉనా దాడి తర్వాత నెలకు గానీ మోదీ నోరు విప్పలేదు. ఆ తర్వాత మాత్రం మొసలి కన్నీళ్లు కార్చాడు. కానీ గుజరాత్‌లో ఆయన ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కూడా దళితులపై దాడులు జరిగాయి. ముగ్గురు దళిత యువకులను పోలీసులు కాల్చివేసినప్పటికీ ఆనాడు మోదీ నుండి కంటితుడుపు స్పందన కూడా కానరాలేదు. దళితుల మీద అత్యధిక దాడులు జరిగే మొదటి అయిదు రాష్ట్రాల్లో ఒకటిగా గుజరాత్ నిరంతరాయంగా కొనసాగుతూ వస్తున్నది. అమానవీయమైన అంటరానితనం అక్కడ నేటికీ అమల్లో వుంది. రికార్డులకు అందిన మేరకు - గుజరాత్‌లో సగటున ప్రతి సంవత్సరం 20 మంది దళితులు హత్య చేయబడుతున్నారు. 45 మంది దళిత స్త్రీలు లైంగిక అత్యాచారానికి గురవుతున్నారు. 2010-15 కాలంలో 130 మంది దళితులు హత్యకు గురయ్యారు. 336 మంది దళిత మహిళలు అత్యాచారానికి గురయ్యారు. నేషనల్ క్రైం బ్యూరో ప్రకారం 2013లో దళితులపై జరిగిన హింస, దాడులు, అత్యాచారాలకు సంబంధించి గుజరాత్‌లో 1130 కేసులు నమోదయ్యాయి. అంటే సగటున రోజుకు 3 కేసులు రికార్డు అయ్యాయి. దళితుల మీద దాడులు జరిగిన సందర్భాల్లో పోలీసులు కేసులు సరిగా నమోదు చేయడం లేదు. ఎస్సీఎస్టీ అత్యాచారాల చట్టాన్ని సరిగా ఉపయోగించడం లేదు. దేశంలోనే దళితులపై జరిగిన నేరాలలో శిక్షలు పడుతున్నది చాలా తక్కువగా వుండగా గుజరాత్‌లో మరీ తక్కువ. తాజా గణాంకాల ప్రకారం 2014లో గుజరాత్‌లో దళితుల మీద జరిగిన నేరాల్లో 3.4 శాతంలో అపరాధం రుజువయింది. కాగా జాతీయ స్థాయిలో ఇది 28.8 శాతంగా వుంది. ఇప్పటికీ గుజరాత్‌లో 55,000 మంది దళితులు మలాన్ని ఎత్తే పనిలో వున్నారు. ఈ రాష్ట్రంలోని లక్ష మందికి పైగా సఫాయి కర్మచారులకు కనీస వేతనం కూడా లభించడం లేదు.

ఒకవైపు దేశం అభివృద్ధి పథంలో శరవేగంతో ముందుకు పోతున్నదని గొప్పలు చెప్పుకుంటున్నారు. డిజిటల్ ఇండియా అంటూ ఊదరగొడుతున్నారు. కానీ ఇప్పటికీ ఒక మనిషి మలాన్ని మరో మనిషి చేతులతో ఎత్తివేసే హేయాతి హేయమైన విధానం కొనసాగడం మానవత్వం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయం. 'మానవ మలాన్ని చేత్తో ఇక ఎంత మాత్రమూ నేను ఎత్తలేను. పని పూర్తయ్యాక, ఇంటికొచ్చాక, స్నానం చేశాక కూడా నా నాసికా రంధ్రాల్లోంచి మలం దుర్గంధం వస్తూనే వుంటుంది. నా బట్టల పైన గోళ్లలో ఆఖరుకు నా ముందు తినే అన్నం కంచంలో కూడా మలం కనిపిస్తూనే వుంటుంది. ఆ తిండి ఇక నేనెలా తినగలను?' అని సఫాయి కార్మికురాలు పంచుకున్న ఆవేదన వాళ్ల జీవితాల్లోని దుర్భరత్వాన్ని తెలియజేస్తుంది. 1993లో ఎంప్లాయిమెంట్ ఆఫ్ మేన్యువల్ స్కావెంజర్స్ అండ్ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ డ్రైలెట్రిన్స్ (ప్రొహిబిషన్) యాక్ట్ వచ్చింది. కానీ సఫాయి కర్మచారుల జాతీయ కమిషన్ సర్వే ప్రకారం ఇప్పటికీ దేశంలో 96 లక్షల డ్రైలెట్రిన్స్ (ఎత్తుడు దొడ్లు) ఉన్నాయి. వీటిలోంచి మలాన్ని చేతులతో ఎత్తిపోయాల్సి వుంటుంది. 2013లో సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం చేతులతో మల మూత్రాలను ఎత్తివేసే నిషేధిత చట్టం వచ్చింది. అయినా ఈ అమానవీయత కొనసాగుతూనే వుంది.

మ్యాన్‌హోల్స్, సెప్టిక్ ట్యాంకుల్లో దిగి మురుగునూ, మలాన్ని బకెట్లతో ఎత్తిపోచే పనులు, రైల్వే ట్రాక్‌ల మీద మలాన్ని తొలగించే పనులు మనుషులతోనే ఎందుకు చేయిస్తున్నారు? యంత్రాలను ఎందుకు ఉపయోగించడం లేదు? అభివృద్ధి పేరుతో యాంత్రీకరణ, కంప్యూటరీకరణను పెంచుతూ దేశంలోని లక్షల మంది శ్రామికుల జీవనోపాధిని దెబ్బతీస్తున్న, కోట్ల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత నుండి తప్పుకుంటున్న ప్రభుత్వాలు, మలినాన్ని ఎత్తే అమానవీయ ఆచారం నుండి సఫాయి కార్మికులను విముక్తి చేసేందుకు

యాంత్రీకరణను ఉపయోగించుకొనే ప్రయత్నం ఎందుకు చేయడం లేదు? అభివృద్ధి కొలమానాల్లో ఇవి ఎందుకు భాగం కావడం లేదు? ఇది బ్రాహ్మణీయ హిందుత్వ, భూస్వామ్య కుల వ్యవస్థ నెలకొల్పిన నికృష్ట ఆచారాన్ని పదిలంగా నిలిపివుంచే ప్రయత్నం కాదా?

ఇటువంటి పనులు మనుషులతో చేయించడమే కాదు మ్యాన్‌హోల్స్‌లోకి, సెప్టిక్ ట్యాంకుల్లో దిగే వాళ్లకు ఇవ్వాల్సిన ఆక్సిజన్ సిలిండర్స్, గ్యాస్ మాస్కులు వంటి రక్షణ పరికరాలు కూడా ఇవ్వడం లేదు. దీని మూలంగా వీటిలో ఊపిరాడక, విషవాయువుల ప్రభావానికి లోనై దేశవ్యాప్తంగా వేల మరణాలు నమోదవుతున్నాయి. ఇటువంటి హేయమైన, ప్రమాదకరమైన పనులు చేసే వాళ్లకు శ్రమకు తగిన వేతనం చెల్లించడం లేదు. చాలా మందిని కాంట్రాక్ట్ బేసిస్ మీదనే వాడుకుంటున్నారు. చనిపోయినప్పటికీ సరైన నష్టపరిహారం చెల్లించడంలేదు. 'తల్లి బిడ్డకు సపర్య చేసినట్టుగా పాకీవారు సమాజాన్ని శుభ్రపరుస్తున్నారు. అందుకు పాకీవారు గర్వపడాల'ని అన్న గాంధీ అమానవీయతను ఎంతగా సమర్థించినట్టు? పాకీ పనులతో పాటు చచ్చిన జంతువులను తొలగించే, పూడ్చిపెట్టే, వాటి తోలును వలిచే పనులను చేస్తూ వచ్చిన దళితులకు నేడు ఆ పనులే ప్రాణాంతకంగా మారినయి.

'ఆవు తోక మీరే వుంచుకోండి. మా భూమిని మాకివ్వండి'

పై పరిస్థితుల నేపథ్యం నుండే ఉనా దాడికి బలమైన ప్రతిస్పందన వచ్చింది. ఈ దాడి జరిగిన తర్వాత దళిత్ అత్యాచార్ లడాయి సమితి అనే రాజకీయేతర సామాజిక ఉద్యమ సంస్థ పుట్టుకొచ్చింది. జూలై 21న రాష్ట్ర బంద్ జరిగింది. పలు ప్రాంతాల్లో బస్సులు తగలబడ్డాయి. జూలై 31న గుజరాత్ రాష్ట్రానికి చెందిన దాదాపు 30 దళిత, ప్రజా సంఘాలు అహ్మదాబాద్‌లో 20వేల మందితో భారీ ప్రదర్శన జరిపారు. అగ్ర కులాల దుర్మార్గపు దాడులను ఎదుర్కోవడానికి తమకు ఆయుధాలు ఇవ్వాలని కూడా డిమాండ్ చేసారు. 'దళిత అస్మిత యాత్ర' పేరుతో అహ్మద్‌బాద్ నుండి అగస్టు 4న ప్రారంభమైన యాత్ర 400 కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఉనా పట్టణానికి అగస్టు 14న చేరుకుంది. అగస్టు 15న ఆజాద్ కూచ్' (స్వాతంత్ర్య యాత్ర) పేరుతో ఒక పెద్ద ప్రదర్శన, సభ జరిగాయి. ఈ యాత్ర సాగిన మార్గంలో వున్న ప్రతి గ్రామం నుండి దళితులూ, ముస్లింలూ ఇందులో భాగమయ్యారు. వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలూ, దళిత పాంథర్ కార్యకర్తలూ, గాంధీవాదులూ, ప్రగతిశీల శక్తులూ, కబీర్ కళా మంచ్ కళాకారులూ, అంబేద్కర్‌వాదులూ పాల్గొన్నారు. ఈ ఆందోళన ద్వారా దళిత్ అత్యాచార్ లడత్ సమితి మౌలిక సమస్యలను లేవనెత్తడానికి ప్రయత్నించింది. ఈ సందర్భంగా ఇక నుండీ మనుషుల మలాన్ని చేతులతో ఎత్తిపోయడం, మురికి కాలువలు శుభ్రం చేయడం, మృత కళేబరాలను తొలగించడం, వాటి తోలు ఒలవడం, శుభ్రం చేయడం వంటి పనులు చేయమని దళితులు ప్రతిజ్ఞ చేశారు. కరడుగట్టిన హిందూ భావజాలపు మనుస్మృతిపైనా, కుల-వర్ణ వ్యవస్థ పైనా ఉనా దళిత ఆత్మగౌరవ యాత్ర ఒక గొప్ప ధిక్కార సూచిక అయింది. బహిరంగ సభలో ప్రతి దళిత కుటుంబానికి అయిదు ఎకరాల భూమి ఇవ్వాలనీ, ఇందులో వాల్మీకులకు ప్రాధాన్యత ఇవ్వాలనీ, మహిళల పేరుతో భూమి, సఫాయి కార్మికుల ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలనీ, ఏడవ వేతన కమీషన్ సిఫార్సు ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండు చేశారు. 'గోమాత తోక మీరే వుంచుకోండి. మా భూమి మాకివ్వండి' అనే డిమాండ్ మారుమోగింది. 'ప్రపంచ దళితుల్లారా ఏకం కండి', 'ప్రపంచ కార్మికుల్లారా ఏకంకండి', 'లాల్‌సలాం', 'జై సావిత్రీబాయి' వంటి విభిన్నమైన నినాదాలు కూడా ఈ సందర్భంగా మారుమోగాయి.

ఐఏఎస్ శిక్షణ పొందుతున్న అధికారులను ఉద్దేశిస్తూ నరేంద్ర మోదీ చేసిన ఒక ప్రసంగంలో మలాన్ని ఎత్తే పని వాల్మీకులకు ఆధ్యాత్మిక అనుభవాన్ని ఇస్తుందని అన్నాడు. మోదీ ప్రసంగాల సంకలనం కర్మయోగ్‌లో కూడా ఈ ప్రసంగం చోటుచేసుకుంది. దీనికి ప్రతిస్పందనగా ఉనా దళిత్ అత్యాచార్ లడత్ సమితి కన్వీనర్, న్యాయవాది జిగ్నేష్ మేవానీ 'మేం ఇప్పుడు ఇతరుల మురికిని శుభ్రం చేయం, మోదీజీ మలాన్ని ఎత్తడంలో ఆధ్యాత్మిక అనుభూతిని ఇప్పుడు మీరు పొందవచ్చు' అన్నాడు. గోవుల కళేబరాలను జిల్లా ప్రభుత్వ కార్యాలయాల దగ్గర, నాలుగు రోడ్ల కూడళ్లలోనూ పడేశారు. "ఆవు మీ తల్లి అంటున్నారు కదా దాన్ని అంతిమ సంస్కారం మీరెందుకు చేయరు 'అపవిత్ర' దళితులతో ఎందుకు చేయిస్తున్నార"ని ప్రశ్నించారు.

ఏ నష్ట పరిహారం కోసమో కాదు ఉనా దళిత పోరాటం కేవలం దళితులకు సామాజిక న్యాయం కోసం మాత్రమే ముందుకొచ్చింది. గుజరాత్ గడ్డపై ఎగిసిన ఈ పోరాటం ఒకవైపు తరతరాలుగా దళితులపై కొనసాగుతున్న దోపిడీ, పీడన, పేదరికం, కుల వివక్ష నుండి పుట్టిన భరింపరాని వేదనకు వ్యతిరేకంగా ఎగిసిన దళిత ప్రజల ఆక్రోశాన్ని పట్టిచూపింది. మరోవైపు విస్తృత ప్రాచుర్యం పొందిన మోదీ గుజరాత్ నమూనా అసలు రంగును బట్టబయలు చేసింది.

ఎగిసిన సంఘీభావం - దళిత, మైనారిటీల ఐక్యత

గుజరాత్ దళితులకు దేశవ్యాప్తంగా దళిత, ప్రగతిశీల-ప్రజాస్వామిక, వామపక్ష, విప్లవ పార్టీల, సంఘాల, వ్యక్తుల, ప్రతిపక్ష పార్టీల మద్దతు లభించింది. ఉనా ఘటనకు నిరసనగా గుజరాతీ దళిత కథా రచయిత అమృత్‌లాల్ మక్వానా తనకు గతంలో లభించిన ఉత్తమ రచయిత అవార్డును తిప్పికొట్టారు.

జమాయిత్-ఎ-హింద్ లాంటి ముస్లిం సంస్థలు ఈ ఉద్యమానికి మద్దతిచ్చాయి. ఎంతో మంది ముస్లింలు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. తమ వీధుల గుండా సాగుతున్న ప్రదర్శనకు అనేక మంది ముస్లింలు స్వాగతం పలికారు. ఈ ఉద్యమానికి ముస్లింలు మద్దతు ఇవ్వడం చాలా ప్రాధాన్యత కల్గిన, స్వాగతించవల్సిన విషయం. ఎందుకంటే ఓట్ల రాజకీయాల్లో భాగంగా హిందూ మతోన్మాదులు గుజరాత్‌లో దళితులను కొంత కాలం మభ్యపెట్టగలిగారు. 1986లో జగన్నాథ్ రథ యాత్రలో దళితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 2002లో గోద్రా ఘటన తర్వాత ముస్లింలపై సాగించిన ఊచకోతలో సంఘ్ ముఠా దళితులను కూడా పావులుగా వాడుకుంది. దళితుల్లోని ఒక

సెక్షన్ ఈ మారణకాండలో చురుగ్గా పాల్గొంది. నేడు దళిత ఉద్యమంలో ముస్లింలు పాలుపంచుకోవడం చూస్తే, హిందూ మతోన్మాదులు దళితుల్లో పాదుగొల్పిన ముస్లిం వ్యతిరేకత తుడిచిపెట్టుకుపోయిందనే విషయం అర్థమవుతుంది. బ్రాహ్మణీయ హిందూ మతోన్మాదానికి వ్యతిరేకంగా ముందుకొచ్చిన దళిత, మైనారిటీల ఐక్యత భవిష్యత్ పట్ల గొప్ప ఆశలను కలిగిస్తుంది.

అంబేద్కర్ భావాలకు విరుద్ధంగా ఒకవైపు దళితులపై వర్ణాశ్రమ కాలం నాటి అణచివేతను, భౌతిక దాడులను కొనసాగిస్తూనే మరోవైపు మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్‌ను ఎత్తిపట్టడం ప్రారంభమైంది. లండన్‌లో అంబేద్కర్ వున్న ఇంటిని కొని మ్యూజియంగా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ వున్న భవనాన్ని కూల్చివేసింది. అంతేకాదు అంబేద్కర్ భావాలను అణచివేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. చెన్నై ఐఐటీలో అంబేద్కర్, పెరియార్ స్టడీ సర్కిల్‌ను నిషేధించారు. అంబేద్కరిస్టులపై దాడులు చేస్తున్నారు. వేధింపులకు గురిచేస్తున్నారు. దేశద్రోహ ముద్ర వేస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన రోహిత్ వంటి ప్రతిభావంతమైన విద్యార్థిని చంపేశారు. అంబేద్కర్ పూనిక మూలంగా రాజ్యాంగంలో పొందుపరచబడిన రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్రలకు పాల్పడుతున్నారు.

అయితే చెన్నై ఐఐటీలో అంబేద్కర్, పెరియార్ స్టడీ సర్కిల్‌పై నిషేధం, రోహిత్ వేముల 'సంస్థాగత హత్య', మహారాష్ట్రలో అంబేద్కర్ భవన్ కూల్చివేత సందర్భంలో ముందుకు వచ్చిన ఉద్యమాలు దళిత పోరాటాల ఉధృతిని చాటిచెప్పాయి. ఉనా దాడి నేపథ్యంలో వచ్చిన వుద్యమం దళితుల విముక్తికి ప్రథమ షరతుగా వుండే మౌలిక డిమాండ్‌ను పట్టుకుంది. దీనికి ముందు పంజాబులో దళితులు చేసిన భూపోరాటం కూడా ప్రాధాన్యతతో కూడినది. ఇవన్నీ ఒక ఆశావహ పరిస్థితికి సూచికలు.

దళిత సమస్య – భూ సమస్య, రాజ్యాధికార సమస్య

దళిత సమస్య మౌలికంగా బ్రాహ్మణీయ హిందుత్వ భూస్వామ్య, కుల అణచివేత, భూమి, రాజ్యాధికారంతో ముడిపడి వుంది. విప్లవోద్యమం మొదటి నుండీ దళిత సమస్యను పునాది సమస్యగా పరిగణిస్తూ, వర్గ పోరాటంలో భాగంగానే అది పరిష్కారం అవుతుందనే అవగాహనతో దళితులను, పీడితులను విప్లవోద్యమంలో భాగం చేస్తున్నది. 1947లో అధికార మార్పిడి తర్వాత ప్రభుత్వాలు ఆడిన భూ సంస్కరణల నాటకంలో దళితులకు భూమి దక్కలేదు. దళితులకు పేదలకు భూవసతి కల్పించడానికి నిరాకరిస్తున్న ప్రభుత్వాలు బడా పెట్టుబడిదారులకూ, కార్పొరేట్ వర్గాలకూ వేలాది ఎకరాల భూములను కట్టబెడుతున్నది. అట్లా కట్టబెట్టడం కోసం రైతుల పంట పొలాలను గుంజుకుంటున్నది. ప్రజా రాజ్యాధికారం మాత్రమే దళితులు సహా సమస్త పీడితులకు భూమి తదితర ఉత్పత్తి సాధనాలపై హక్కును కల్పిస్తుంది. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, బీహార్ తదితర పలు రాష్ట్రాల్లో విప్లవోద్యమ నాయకత్వంలో వేలాది దళితులు భూపోరాటాల్లో చురుగ్గా కదిలి, భూమిపై తమ హక్కును సాధించుకున్నారు. పునాది రంగంలోనే కాదు ఉపరితలంలోనూ అనేక పోరాటాలు చేశారు. 'నీ బాంచెన్ దొరా' అంటూ అణిగిమణిగి బతికేది లేదని తెగేసి చెప్పారు. ఆత్మగౌరవాన్ని ప్రదర్శించుకుంటూ అనేక గ్రామాల నుండి అంటరానితనాన్ని పారదోలారు. దళితులపై దాడులకు, అత్యాచారాలకు, దళిత మహిళలపై లైంగిక అత్యాచారాలకు పాల్పడిన భూస్వాములనూ, అగ్రకుల పెత్తందార్లను ప్రజా కోర్టుల్లో శిక్షించారు.

బ్రాహ్మణీయ హిందూ ఫాసిజం దళిత, మైనారిటీ, ఆదివాసీ, మహిళలు, ప్రజాస్వామ్య ప్రగతిశీల శక్తుల మీద దాడిని తీవ్రతరం చేస్తున్న నేటి సామాజిక నేపథ్యంలో పై శక్తులన్నీ కలిసికట్టుగా తమ పోరాటాన్ని తీవ్రతరం చేయాల్సిన అవసరం వుంది. వర్గపోరాటమే కుల, మత అణిచివేత సహా సకల దోపిడీ పీడనలను నిర్మూలించే పరిష్కార మార్గం అనే అవగాహనతోనే ఈ పోరాటాలు సాగవల్సి వుంది.

గోరక్ష – ఆర్థిక వ్యవస్థపై వ్యతిరేక ప్రభావం

గోసంరక్షక ఉద్యమం ఆర్థిక వ్యవస్థను కూడా చాలా ప్రభావితం చేస్తున్నది. ఒక అంచనా ప్రకారం ప్రపంచంలోని పశు సంపద (ఎద్దులు/బర్రెలు)లో 21 శాతం భారత దేశంలో వున్నాయి. కనుక 1100 కోట్ల డాలర్ల టర్నోవర్‌తో తోళ్ల పరిశ్రమ నడుస్తున్నది. తోళ్ల పరిశ్రమ దాదాపు 25 లక్షల మందికి జీవనోపాధి కల్పిస్తున్నది. ఇందులో 45 శాతం మంది దళితులు, కాగా 55 శాతం మంది ముస్లింలు. దాదాపు 8 లక్షల మంది దళితులు మృత పశువుల చర్మాన్ని ఒలచడం ద్వారానే తమ కుటుంబాలను పోషిస్తున్నారు. ఈ దాడుల సందర్భంగా వాహనాలు, పశువులు జప్తుకు గురై ఎందరో జీవనోపాధి కోల్పోతున్నారు. ఇక్కడ జీవనోపాధి గురించి చర్చించుకుంటున్నామంటే దళితులు, ముస్లింలు ఇవే పనుల్లో కొనసాగాలనే అర్థం కాదు. కానీ వీళ్లకు ప్రత్యామ్నాయ జీవనోపాధి అవకాశాలు కల్పించకుండా ఉన్న జీవనోపాధిని దెబ్బతీయడం వాళ్ల బతుకులను మరింత దుర్భరం చేయడమే.

తోలుతో తయారుచేసిన పాదరక్షలు, బ్యాగులు, బెల్టులు వగైరా యూరప్‌కు ఎగుమతి అవుతాయి. గోరక్ష ఉన్మత్తత మూలంగా ఇప్పటికే పది శాతం ఎగుమతులు తగ్గిపోయాయి. ఇవి మరింతగా క్షీణించ బోతున్నాయి. తోలు పరిశ్రమ నుండి వేల సంఖ్యలో కార్మికులు తొలగించబడ్డారు. రైతులు, పశువుల వ్యాపారులు నష్టపోతున్నారు. తోళ్లవ్యాపారం, సబ్బుల పరిశ్రమ, మందుల పరిశ్రమలు, మాంసం ఎగుమతులు ప్రభావితం అవుతున్నాయి. తోళ్లు ఒలుస్తున్నారనో, పశువులను కోతకు తరలిస్తున్నారనో దళితులూ, ముస్లింలు ప్రాణాంతక దాడులకు గురవుతుంటే చర్మోత్పత్తుల ద్వారా, మాంసం ఎగుమతుల ద్వారా కోట్లు సంపాదించుకుంటున్నది మాత్రం అగ్ర కులస్తులే.

బీహార్‌లోని జహనాబాద్ జిల్లా, శంకర్ బిగాహ్‌లో 1999 జనవరి 25న భూస్వాముల ప్రైవేటు సేన – రణవీర్ సేన 18 మందిని క్రూరంగా హత్య చేసింది. మృతుల్లో 10 నెలల పసికందు సహా

ఏడుగురు పిల్లలు, ఐదుగురు మహిళలూ, ఆరుగురు పురుషులు వున్నారు. 1996లో బతానీటోలాలో 20 మంది దళితులను, 1997లో లక్ష్మణ్‌పూర్‌బాతేలో 58 మందిని, 1998లో నగారీ బజార్‌లో 10 మంది దళితులను, 2000లో మియాన్‌పూర్‌లో 32 దళితులను దారుణంగా చంపారు. మృతులంతా భూమి లేని, వ్యవసాయ కూలీ కుటుంబాలకు చెందినవారు. దళిత, వెనుక బడిన కులాలైన పాశ్వాన్, చమార్, దుషాద్, రాజ్‌వర్ కులాలకు చెందిన వాళ్లు. భూమి కోసమో, న్యాయమైన కూలీ కోసమో పోరాడినందుకే వీళ్లందరినీ చంపారు. ఈ కేసులన్నింటిలోనూ దోషులను భేషరతుగా వదిలేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని కారంచేడు, చుండూరు, వేంపెంటల్లోనూ ఇటువంటి మారణకాండలు జరిగాయి. బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టుల పాలనలో దళితులపై దాడులు పెరుగుతున్నాయి. 2014లో దేశవ్యాప్తంగా దళితులపై జరిగిన దాడుల విషయంలో నమోదైన కేసులు 47,044 వుండగా, 2015లో 54,355కి పెరిగాయి. దళిత మహిళలపై 2009లో 1,346 అత్యాచారాలు జరుగుతే, 2014లో 2,237 జరిగాయి. అలాగే 2009లో 624 మంది దళితులు హత్యకు గురయితే 2014లో ఈ సంఖ్య 744కి పెరిగింది. దళితుల్లో అక్షరాస్యత 2001లో 34.76 శాతం వుంటే, 2011 నాటికి 66.10 శాతంకి పెరిగింది. అగ్ర కులస్తులు దీన్ని భరించలేకపోతున్నారు. ఇది కూడా దాడులు పెరగడానికి ఒక కారణంగా వుంది.

గోరక్షకుల నర భక్షణ

2014 ఆగస్టు నెలలో ఢిల్లీలోని నజఫ్‌గఢ్ ప్రాంతంలో ఒక ట్రక్ డ్రైవర్‌ను కొట్టి చంపారు. సెప్టెంబర్ 29 దాద్రీలో అఖ్లాక్‌ను కొట్టి చంపిన ఉదంతం పెద్ద ఎత్తున చర్చనీయాంశం అయింది. 2015 అక్టోబర్ 16న హిమాచల్‌ప్రదేశ్‌లో ఆవులను దొంగిలించి తీసుకెళు_న్నాడని ఆరోపిస్తూ పోలీసుల ముందే నోమన్ అనే ట్రక్ డ్రయివర్‌ను కొట్టి చంపారు. 2015 డిసెంబర్ 11న గోరక్ష టీం హర్యానాలో కర్‌నాల్‌లో 25 ఏళ్ల యువకుడిని హత్య చేశారు. 2016 మార్చి 18న ఝార్ఖండ్ జిల్లాలోని లాతేహార్ సమీపంలో 25 ఏళ్ల యువకుడినీ 12 ఏళ్ల బాలుడినీ చెట్లకు వేళ్లాడదీసి చంపేశారు. వీళ్లిద్దరూ వాళ్ల బర్రెలను సమీపంలో పశు మేళాకు తరలిస్తుండగా మధ్యలో అడ్డుకున్న మూక ఈ ఘాతుకానికి పాల్పడింది. 2016 మేలో అమేరి జిల్లా, రాజులా గ్రామంలో ఆవును చంపారని గోసంరక్షక దళం దళితులపై దాడి చేసి వారి కాళ్లూ చేతులు విరిచేశారు. 2016 మే 22న గుజరాత్‌లోని రాజకుల ప్రాంతంలో ఆవును చంపారనే ఆరోపణతో 7 మంది చర్మకారులపై గోసంరక్షకులు దాడి చేశారు. 2016 జూలై 10న కర్ణాటక రాష్ట్రంలోని చిక్‌మగులూర్ జిల్లా శాంతాపురం గ్రామంలో చనిపోయిన ఎద్దు చర్మాన్ని వలుస్తున్న ఐదుగురు దళితులపై ఆవును చంపారని ఆరోపిస్తూ దాడి చేశారు. కాళ్లూ, చేతులు విరిగేలా తీవ్రంగా కొట్టారు. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా జానకీపేట గ్రామంలో 2016 ఆగస్టు 8న కరెంటు షాక్‌కు గురై చనిపోయిన ఆవు చర్మాన్ని మాదిగ కులస్థుడైన ఎలీషా అతని తమ్ముళ్లూ ఒలుస్తుండగా కొంతమంది వాళ్లపై దాడి చేశారు. ఆవును వాళ్లే చంపారని ఆరోపిస్తూ చెట్లకు కట్టివేసి వాళ్లను తీవ్రంగా కొట్టారు.

కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపి గ్రామస్తుడు ప్రవీణ్ పూజారి పశువుల రవాణా పని చేస్తాడు. తాను కేవలం ఆవులను రవాణా మాత్రమే చేస్తున్నానని, చంపడానికి తీసుకెళ్లడం లేదని ఎంత చెప్పినా వినిపించుకోకుండా హిందూ జన జాగృతి సంస్థకు చెందిన 30 మంది గూండాలు దాడి చేసి తాడుతో కట్టి ఇనుప రాడ్లతో కొట్టి చంపారు. గో సంరక్షక మూకలు ఉధంపూర్‌లో ఒక యువకుడిని పెట్రోల్ బాంబు వేసి చంపారు. హర్యానాలో మాంసం తీసుకెళ్తున్న ట్రక్‌పై దాడి చేశారు. గుడ్‌గాం సమీపంలో ఆవులను తరలిస్తున్న ఇద్దరు ట్రాన్స్‌పోర్టర్స్‌కు గో మూత్రం, పేడ కలిపి తినిపించారు.

★

---

**సాంస్కృతిక విప్లవం 50వ వార్షికోత్సవాలను గొప్ప విప్లవోత్సాహంతో జరుపుకుందాం.**

**కార్మికవర్గ పార్టీ తనలోని దాగిన బూర్జువా భావజాలాన్ని, ఏజెంట్లను బహిరంగంగానూ, సమగ్రంగానూ, కింది నుండి ఎండగట్టే విధంగా విశాల ప్రజాబాహుళ్యాన్ని జాగృతం చేయటం కోసం ఒక రూపాన్ని, పద్ధతిని కనుగొన్నది. అదే మహత్తర కార్మికవర్గ సాంస్కృతిక విప్లవం. వందల, లక్షల ప్రజాబాహుళ్యం తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెలిబుచ్చేట్లుగా, పెద్ద పెద్ద పోస్టర్లను రాసేట్టుగా, గొప్ప చర్చలు నిర్వహించేట్టుగా వారిని జాగృతులను చేయాలి. అలా చేయటం ద్వారా మాత్రమే పార్టీలోకి చొరబడిన ప్రతీఘాతుకులను, శత్రు ఏజెంట్లను, అధికారంలోని పెట్టుబడిదారీ మార్గీయులను బట్టబయలు చేయగలుగుతాం. పెట్టుబడిదారీ విధానం పునరుద్ధరించాలని ప్రయత్నించే వారి కుట్రల్ని ధ్వంసం చేయగలుగుతాం.**

**సాంస్కృతిక విప్లవం పెట్టుబడిదారీ పునరుద్ధరణకి వ్యతిరేకంగా జరిగిన పోరాటం నుండి అభివృద్ధి చెందిన సైద్ధాంతిక ఆయుధం.**

**గొప్ప శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవం 16మే, 1966లో ప్రారంభమయ్యింది**

# అందరికీ సమానంగా భూమి

ఈ నవల చదువుతున్నప్పుడు ఒక డాక్యుమెంటరీ చిత్రం చూస్తున్న భావం కలుగుతుంది. ఇది ఇంగ్లీష్‌లో ఫాన్‌షెన్ పేరుతో అమెరికన్ రచయిత విలియం హింటన్ రాశారు. సహవాసి తెలుగులో అనువదించారు. 1975లో జనతా ప్రచురణలుగా వచ్చింది. దానినే 1990లో సృజన ప్రచురణగా రెండవసారి ముద్రించారు.

రచయిత విలియం హింటన్ యు.ఎన్.ఓ. తరపున సహాయ కార్యక్రమాల కోసం వెళ్ళి 1947-53ల మధ్య చైనాలో వున్నారు. 1948లో 6 నెలలు ప్రజల మధ్య జీవితాన్ని దగ్గరగా చూసిన విషయాలకు అక్షర రూపం ఈ నవల. ఇది వాస్తవిక నవల.

గ్రామీణ చైనా అంతటా పరస్పరం సంఘర్షించిన సామాజిక శక్తులు, మౌలిక సమస్యలు, లక్ష్యాలు, అంతిమ ఫలితం ఒక్కటే. జాతీయ స్థాయిలోని వైరుధ్యాల పరిష్కారం దిశగా సాగిన ఉద్యమాన్ని 'చాంగ్ చుంగ్' అనే గ్రామ సూక్ష్మదర్శినిలో చూపగలగడంలో రచయిత విజయం సాధించాడు. వాస్తవిక దృష్టితో ప్రతి కుటుంబం వర్గీకరించబడింది. యావత్తు చైనా ప్రజానీకం ఐచ్ఛికంగా, చైతన్యవంతంగా, క్రియాశీలంగా పునర్నిర్మాణ కృషిలో పాల్గొని ఇతర దేశాల ప్రజలకు విలువైన పాఠాలు అందించారు. ఉద్యమంలో తప్పులు కూడా జరిగాయి. అక్కడ కమ్యూనిస్టు పార్టీ క్షాళనోద్యమాన్ని చిత్తశుద్ధితో నడిపి ఆ పొరపాట్లను చెరిపివేసింది. పాక్షిక జ్ఞానం నుండి సమిష్టి జ్ఞానానికి, ప్రాప్తకాలిక కార్యాచరణ నుండి దీర్ఘకాలిక కార్యాచరణకు, పరిమిత విజయం నుండి పరిపూర్ణ విజయానికి బాటలు వేసిన ఉజ్వల చైనా ఉద్యమ చరిత్రకు సమగ్రమైన చిత్రణ ఇందులో ఉంది.

నేడు ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో భూసమస్య ప్రధాన సమస్య. ఇక్కడ వ్యవసాయిక విప్లవం పరిమాణంలో, గుణంలో తీసుకునే మార్పులు చైనా అనుభవం నుండి అర్థం చేసుకొనేందుకు చాలా కష్టనష్టాల నుండి, ముఖ్యంగా పొరపాట్ల నుండి బయట పడేందుకు ఇది బాగా సహకరిస్తుంది. చైనాలో రెండువేల సంవత్సరాల సుదీర్ఘ చరిత్రగల భూస్వామ్య వ్యవస్థ కూకటి వేళ్ళతో పెకిలించబడింది. చైనా చక్రవర్తుల కాలంనాటి భూవ్యవస్థ తుత్తునియలై పోవటమే కాకుండా కొత్త పునాదుల మీద రాజకీయ, సాంస్కృతిక ఉపరితల పునర్నిర్మాణమైంది. ప్రజల చైతన్యం సమూలంగా తీర్చిదిద్దబడింది. నవచైనా నిర్మాణానికి పునాదిలో జరిగిన విస్తృత ప్రయత్నానికి ఇది ఒక చారిత్రక పత్రంగా నిలుస్తుంది.

ఇందులో 55 అధ్యాయాలు, 7 భాగాలుగా రాసిన పెద్ద విషయాన్ని సూక్ష్మంగా చూపిన అనుభూతి కలుగక మానదు. రచయిత, అనువాదకుల సృజనశీలత శైలి, శిల్పాలలో ప్రతిచోట విస్మయపరుస్తుంది. పాఠకుల్ని అత్యుత్సాహంతో చదివిస్తుంది. "లోకంలో కాకులన్నీ నలుపే" అని ఒక చోట, "అన్ని కుండలూ నలుపే" అని మరోచోట, "బీదవాళ్ళకు అప్పులు పుట్టుకతోనే మొదలవుతాయి", "మునిగిపోయే వాళ్ళు తెగించి తెగబడతారు" అని చెప్పడం, అలాగే మావో చెప్పిన విషయాలు సందర్భానుసారంగా వినియోగించడం, ఒక తప్పు దిద్దాలంటే హద్దులు మీరక తప్పదు, హద్దులు మీరందే తప్పులు దిద్దలేం" లాంటివి కనబడతాయి.

చైనా గత చరిత్రను రెండవ ప్రపంచ యుద్ధంలో 1945 ఆగస్టు 10న జపాన్ లొంగుబాటు వరకు చెప్పడం, గ్రామీణ భూస్వామ్యానికి వేల సంవత్సరాల చరిత్రను చెప్పడంలో హృదయాన్ని పిండివేసి అనేక సన్నివేశాలను రైతాంగం నోటి నుండి చెప్పడం, ఎనిమిదవ మార్గసైన్యం చాంగ్-కై-షేక్ సైన్యాలను గ్రామాల నుండి తరిమికొట్టడం వరకు మొదటి భాగంలో చెప్పి, చారిత్రక దృష్టిని ప్రస్తుతం అక్కడ వస్తుగత పరిస్థితిని అర్థం చేయించడం వుంది.

రెండవ భాగంలో చాంగ్-కై-షేక్ మరోసారి అంతర్యుద్ధాన్ని ప్రజలపై రుద్దడం, గ్రామీణ ప్రాంతాల్లో భూస్వామ్య వ్యతిరేక పోరాటం కొనసాగడం, ప్రజల మధ్య వర్గ వైరుధ్యాలను పరిష్కరించే క్రమంలో వాటి లోతును, విస్తృతిని ఆయా పాత్రల చిత్రణ ద్వారా మన ముందుంచడంతో పాటు అక్కడ ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ శాఖ, వర్గ పోరాటాల నుండి ఎలా ఎదిగిందో తెలియజేస్తుంది. ఇంకా ప్రజల స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలు ఏక ప్రవాహంగా భూమి సమస్య కేంద్రంగా ఎలా సమ్మిళితమయ్యాయో తెలుపుతుంది.

కా.మావో చెప్పిన వర్గ విశ్లేషణ పద్ధతి ద్వారా ప్రతి గ్రామాన్ని, పట్టణాల్ని సమగ్రంగా సమీక్షించడం అత్యంత ఆవశ్యకం అనే విషయాల్ని ఎలా ఆచరణ సాధ్యం చేశారో మూడవ భాగంలో వివరంగగా వుంది. వర్గాలు ఎలా నిర్ణయించబడతాయో శ్రమ ప్రాతిపదిక ఎంత సమంజసమైనదో నిరూపితమైనట్లు అక్కడ స్పష్టమవుతుంది. 15శాతం కన్నా తక్కువ శ్రమ దోపిడీ వుంటే మధ్య తరగతి, 50 శాతం కన్నా తక్కువగా ఉంటే ధనికరైతు అనే విశ్లేషణ ఆ వర్గాలతో విప్లవోద్యమంలో భూసామ్య వర్గానికి వ్యతిరేకంగా కలుపుకుంటూనే ఎలా ఐక్యతా, పోరాటం నిర్మించిందో నాల్గవ భాగంలో దిద్దుబాటు ఉద్యమం ఒక బహిరంగ పోరాటంగా ఎలా జరిగింది, ప్రజల్ని ఎంతగా ఐక్యం చేసిందీ చెపుతుంది. ఉత్తుత్తి ఆత్మ విమర్శతో ఎవరి కడుపు నిండుతుంది. తప్పులు ఒప్పుకొని నిజం చెప్పాలి. కాజేసింది తిరిగి ఇవ్వాలి. ఇది ప్రజల మాట. అక్కడ అమలు చేసిన విధానం.

విశ్వాసం కలిగితేనే ఆమోదించడం, గేటు దాటించడం వుంటుంది. ప్రజలు, పార్టీ సభ్యులు, నాయకులు కూడా ఒక క్రమ పరిణామంలోనే తమ తప్పులను, వాటి తోతుపాతుల్ని గ్రహించారు. ఒంటెత్తుపోకడను విమర్శించారు. మహిళల చొరవ పెరిగి సమాన భాగస్వామ్యం వహించారు. క్షాళన కమ్యూనిస్టు పార్టీలో ఒక విప్లవం అని అర్థం అవుతుంది. "నీ మనుగడే నీ ఆలోచనను నిర్ణయిస్తుంది" అని

కుండబద్దలు కొట్టి చెప్పినట్లు అక్కడ వ్యక్తమయింది.

ఐదవ భాగంలో అన్ని రకాల భయాల నుండి బయటపడిన ప్రజలు వర్గపోరాటంలో రాటుదేలడంతో నూతన వర్గీకరణకు సిద్ధపడటంలో వారి చైతన్యంలో కలిగిన మార్పు స్పష్టమవుతుంది. విద్యార్థులు, మేధావులు, గ్రామీణ పేద రైతాంగం ఆలోచన, చైతన్యాలను ఆకళింపు చేసుకునే క్రమంలో తమలోని పెటీ బూర్జువా లక్షణాలను వదిలించుకోవడం కనబడుతుంది. కార్మికవర్గ తత్వం ప్రజలతో నిజమైన, స్వచ్ఛమైన ఐక్యత సాధించడం జరిగింది. వాళ్ళు సంస్కరించబడి పరిణతి చెందిన క్రమమే వారిని రెండవసారి గేటు దాటించిందంటాడు రచయిత.

ఆరవ భాగంలో అతివాద పెడధోరణి నుండి బయటపడి ఐక్యత సాధించడం ద్వారా శత్రువును ఒంటరి చేయడం అనే విజయాన్ని నమోదు చేయడం చెప్పారు. అలాగే వ్యవసాయోత్పత్తి, అభివృద్ధి, భూసంస్కరణోద్యమం రక్షణ లక్ష్యంగా స్వీకరించడం వలన కలిగిన ప్రయోజనాన్ని ప్రజల జీవితాల్లో తెచ్చిన మార్పులు చూపించడం ద్వారా చక్కగా వివరించారు. పాలసీ కేంద్ర బిందువుగా పార్టీ కార్యాచరణ, తప్పులు జరిగినప్పుడు ఉన్నత స్థాయి బాధ్యత వహించడం, సరియైనది గుర్తించడంలో ఔన్నత్యాన్ని, వాస్తవికతను పార్టీ శ్రేణుల మనోభావాల మధ్య జరిగిన సంఘర్షణల నుండి వివరించడం క్యాడర్ ఎడ్యుకేషన్‌కు ఎంతో తోడ్పడుతుంది.

చివరి 7వ భాగంలో ప్రకృతి విపత్తుల నుండి బయటపడడానికి వ్యక్తిగత బాధ్యతతో కూడిన సమిష్టి సహకారాన్ని పెంపొందించిన విధానాన్ని బాగా చెప్పారు. నైతిక దృష్టి దెబ్బతిన్నప్పుడు ఈ రకమైన బాధ్యత, సహకారం వ్యక్తమయ్యాయి. విజయాలు సాధించి పెట్టాయి. వర్గపొందికకు అనుగుణంగా గ్రామ ప్రతినిధి సభకు మహిళలు అన్ని వయసుల వారు ఎన్నిక కావడం వుంది. అవసరాలు గుర్తించి పంపిణీ చేసే పరిణతి వారిలో రావడంతో పాటు, భూమి శిస్తును వారే నిర్ణయించుకోవడం కనబడుతుంది.

ఈ పుస్తకం చివర రచయిత ఈ మాటలంటాడు. 1945 నుండి 48 వరకు భూసంస్కరణల కాలంలో జరిగిన ఘటనల పరిణామాల తాలూకు సారంశమిది. 1945లో జపాన్ సైన్యాలు లొంగిపోయిన వెంటనే “అందరికీ సమానంగా భూమి” కోసం లేచిన ప్రజా వెల్లువ భూస్వాములకు వ్యతిరేకంగా గట్లు తెంచుకొని పొంగింది.

ఆ ప్రజా వాంఛితం అధ్యయనం చేయబడింది. సూత్రీకరించబడింది. ఆచరణలో అన్వయించబడింది. సవరించబడింది. మార్పులు, చేర్పులతో పునఃసూత్రీకరించబడింది. తిరిగి ఆచరణలో పెట్టబడింది. అది స్పష్టంగా, అత్యాధునాతనంగా, విశుద్ధంగా, శక్తివంతంగా అవతరించేందుకు ఇన్ని పరిణామలకు లోను కావలసి వచ్చింది. ఇంతగా కాచి వడపోయాల్సి వచ్చింది. వీటన్నింటి ద్వారా ప్రజలు ఏది ప్రజాతంత్రమో, ఏది ప్రగతిశీలమో, ఏది భూస్వామికమో, అభివృద్ధి నిరోధకమో విస్పష్టంగా గ్రహించగలిగారు.

భూమి సమస్య భుక్తికి సంబంధించినదే కాదు. విముక్తికి సంబంధించినది కూడా. భారతదేశంలో భూమి సమస్య చైనాలో ఎంతటి స్థాయి సమస్యనో ఇక్కడ కూడా అంతే స్థాయిగల సమస్య. అక్కడ విప్లవ మార్గం, విప్లవ క్రమంలో అనుసరించిన విధానాలు ఇక్కడ కొద్ది మార్పులతో స్థలకాల పరిణామాల వెలుగులో స్వీకరించవలసి ఉంటుంది.

ఇప్పుడు ఇక్కడ జనతన సర్కార్లు ఉత్పత్తిని పెంచడానికి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాయి. అందులో భాగంగా విప్లవ భూసంస్కరణలు అమలు చేస్తున్నాయి. ఇదంతా వర్గ పోరాటంలో భాగంగానే జరుగుతుంది. ప్రజల్ని చైతన్యపరుస్తూ, ఐక్యపరుస్తూనే జరుగుతుంది. వర్గ విశ్లేషణ, దిద్దుబాటు, ఎడ్యుకేషన్ అన్నీ ఇప్పటి అంతర్యుద్ధ దశలో వర్గ పోరాట క్రమంలో కొనసాగుతున్నాయి. క్షేత్రస్థాయిలో చైనా దేశ అనుభవాన్ని మదింపు చేసి నమూనాగా మన ముందుకు తెచ్చిన ఈ ‘విముక్తి’ నవల మనకు అనేక విధాల సహకారిగా ఉంటుంది. ★

**(45వ పేజీ తరువాయి)**

కమిటీ ఫిబ్రవరి 27,-2017న భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయవలసిందిగా ప్రజలకు పిలుపునిస్తున్నాం.

**డిమాండ్స్**

1. ఆపరేషన్ గ్రీన్‌హంట్ పేరుతో ప్రజలపై కొనసాగిస్తున్న అన్యాయపూరితమైన యుద్ధాన్ని నిలిపివేయాలి.
2. ఎన్‌కౌంటర్ల పేరుతో విప్లవ కార్యకర్తల, సాధారణ ప్రజల హత్యలకు బాధ్యులైన పోలీసు అధికారులను, జవాన్లను శిక్షించాలి.
3. జాయింట్ ఆపరేషన్స్‌ను నిలిపివేయాలి. గ్రేహౌండ్స్ బలగాలను రద్దు చేయాలి. పోలీసు శాఖలో కొత్తగా భర్తీలు నిలిపివేయాలి.
4. పౌరహక్కుల, ప్రజాస్వామిక సంస్థలపై అప్రకటిత నిషేధాన్ని తొలిగించాలి.
5. ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర రాష్ట్రాల్లోకి వెళ్ళి గ్రేహౌండ్స్ బలగాలు చేసే గస్తి, గాలింపు చర్యలను వెంటనే నిలిపివేయాలి.
6. పెద్ద నోట్ల రద్దును ఎత్తివేయాలి, ప్రజల కష్టార్జిత సొమ్మును పాలకులు దోచుకునే కుట్రలను నిలిపివేయాలి.
7. తెలంగాణ డెమోక్రటిక్ ఫ్రంట్ నాయకులను బేషరతుగా విడుదల చేయాలి.

**విప్లవాభివందనాలతో**

**జగన్**

# బస్తర్, తెలంగాణ ప్రజల ప్రియతమ నేత, కురుసం రాంమూర్తి (జగత్)కు విప్లవ జోహార్లు



14.11.2016న ఉదయం ఏడు గంటలకు బీజాపూర్ జిల్లా, పర్సాగఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండం-చిన్నకాకేర్ గ్రామాల మధ్య దట్టమైన అడవిలో శత్రు బలగాలు చేసిన దాడిలో పశ్చిమ బస్తర్ డివిజనల్ కమిటీ సభ్యుడు కా.కురుసం రామ్మూర్తి (జగత్)తో పాటు జన మిలీషియా కమాండర్ కా. భద్రులు వీరోచితంగా పోరాడుతూ అమరులైనారు.

కా. కురుసం రామ్మూర్తి (జగత్, జగదీష్) 56 సం॥రాల క్రితం అప్పటి ఖమ్మం జిల్లా ప్రస్తుతం జయశంకర్ జిల్లా, వాజేడు మండలం కొంగాల గ్రామంలో పేద ఆదివాసీ కుటుంబంలో జన్మించాడు. చిన్నప్పటి నుండి సున్నితమైన హృదయం కలిగిన రాంమూర్తిని గ్రామంలో ప్రజలు ప్రేమగా సాయన్న అని పిలిచేవారు. ఆదివాసీ సాంప్రదాయాలతో తన మేనత్త కూతురు కా. రాజక్కతో చిన్నతనంలోనే తల్లిదండ్రులు పెళ్లి చేశారు. చిన్న తనం నుండే రాంమూర్తి తమ తల్లిదండ్రులతో పాటు పోడు వ్యవసాయం చేస్తూ కుటుంబానికి సహాయపడేవాడు.

మైదాన ప్రాంతాల నుండి ముఖ్యంగా కోస్తాంధ్ర ప్రాంతం నుండి ఖమ్మం జిల్లాకు వలస వచ్చిన అగ్రకుల కమ్మ, రెడ్డి, రాజుల, భూస్వాములు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని వందల ఎకరాల సారవంతమైన గోదావరి డెల్టా భూములను కాజేసి, వారి భూముల్లోనే వారిని కూలీలుగా, పాలేర్లుగా మార్చుకున్నారు. ఆదివాసుల భూములను ఆక్రమించిన తీరును, అటవీ ఉత్పత్తులైన ఇప్పపూలు, మొర్రిపండ్లు, తేనే లాంటి సరుకులను అమ్ముకొని జీవనం సాగించే ఆదివాసులను మోసం చేస్తున్న దళారీ షావుకార్ల దోపిడీని రాంమూర్తి చూసి చలించేవాడు.

ఏరియాలో వున్న సి.పి.ఐ., సి.పి.ఎం. పార్టీల వర్గ సంకర రాజకీయాలు, రైతు కూలీ సంఘం నామ మాత్రపు కూలీ పోరాటాలను, వారి మోసకారి తనాన్ని చూసి అసహ్యించుకున్నాడు. ఇదే సమయంలో అప్పటి సి.పి.ఐ.(ఎం.ఎల్.) పీపుల్స్‌వార్ పార్టీ దండకారణ్యంలోకి విస్తరించే క్రమంలో వెంకటాపురం, వాజేడు మండలాలలోనికి సాయుధ ధళాలు ప్రవేశించాయి.

అప్పటివరకు ఆదివాసులకు, పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయం, దోపిడీ గురించి ఆలోచిస్తున్న రాంమూర్తి రాడికల్స్ పేరున్న పీపుల్స్‌వార్ గెరిల్లా దళాలు చెబుతున్న రాజకీయాలకు, పాడుతున్న పాటలకు ఆకర్షించబడి పార్టీని అక్కున చేర్చుకున్నాడు.

గత మధ్యప్రదేశ్ ప్రభుత్వం 1984-85లో బస్తర్‌లో పీపుల్స్‌వార్ పార్టీ విస్తరించకుండా నివారించడానికి అనేక పోలీసు క్యాంపులు ఏర్పాటు చేసింది. అప్పటి ఎన్.టి.ఆర్. ప్రభుత్వం 'ఆపరేషన్ గోదావరి' పేరుతో విప్లవోద్యమంపై తీవ్రమైన నిర్బంధాన్ని కొనసాగించింది. ఈ రెండు రాష్ట్రాల నిర్బంధం మధ్యనే కా. రాంమూర్తి 1981లో గ్రామ రైతుకూలీ సంఘంలో సభ్యునిగా చేరి, అటు తరువాత గ్రామ సంఘానికి నాయకుడుగా ఎదిగాడు. తన స్వగ్రామమైన కొంగాలలో, చుట్టు పక్కల గ్రామాలలో ఆదివాసీ ప్రజలను రైతుకూలీ సంఘంలో సంఘటితం చేసి కూలీరేట్ల పోరాటాలను నిర్వహించాడు. రెడ్డి, కమ్మ, రాజులైన అగ్రకుల భూస్వాములకు వ్యతిరేకంగా భూస్వాధీన పోరాటాలు చేపట్టాడు. వందలాది ఎకరాల్లో ఎర్ర జెండాలు ఎగరేసి భూ ఆక్రమణ పోరాటాల్లో ప్రజలకు నాయకత్వం వహించాడు.

ఈ గ్రామ పోరాట ప్రభావంతో వెంకటాపురం, వాజేడు, చర్ల మండలాల ప్రజలు కూడా కూలీరేట్ల కోసం, కోల్పోయిన భూముల కోసం పార్టీ నాయకత్వంలో పోరాటాలకు ముందుకొచ్చారు. ఈ ప్రాంతంలో క్రమంగా పార్టీ బలపడడం చూసిన భూస్వాములు పోలీసుల అండతో గూండాలను వెంటేసుకుని రామ్మూర్తిని, సంఘ నాయకులను నిర్మూలించడం కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రజా పోరాటాలను అణచడానికి భూస్వాములు, పెత్తందార్లు ప్రభుత్వంతో చేతులు కలిపి, పోలీసులను రంగంలోకి దింపారు. ప్రజలను అరెస్టు చేసి వారాల తరబడి పోలీసు స్టేషన్లలో ఉంచడం, తప్పుడు కేసులు పెట్టి జైలులో నిర్బంధించడం ప్రారంభమయ్యాయి. రామ్మూర్తి ఈ నిర్బంధాన్ని విప్లవ చైతన్యంతో ఎదుర్కొంటూ, సంఘాన్ని బలోపేతం చేయడంతో ప్రజలు భూస్వాముల భూములను స్వాధీనం చేసుకుని పంచుకున్నారు.

కొంగాల గ్రామంలో తన పొలం వద్ద కాపలా పడుకున్న సంఘ నాయకుడు తాటి నర్సయ్యను ఈ భూస్వాముల గూండాలు దాడి చేసి చంపారు. రాంమూర్తిని కూడా హత్య చేయడానికి డాక్టర్ వేశంలో వచ్చిన ఎస్.ఐ.బి. అధికారిని ప్రజలు పట్టుకుని మట్టుబెట్టారు. పోలీసులు గ్రామాలపై పడి విచక్షణారహితంగా కొట్టడం, అరెస్టులు చేయడం, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం లాంటి వేదింపులు పెరిగాయి. ఆ సమయంలో కురుసం రామ్మూర్తి అప్పటికే పెళ్ళి అయ్యి భార్యాపిల్లలతో ఉంటూ సంఘ నాయకునిగా ఎదిగిన వాడు. నిర్బంధం పెరగడం, మరో వైపు భూస్వాముల దాడులు పెరగడంతో రాంమూర్తి గ్రామంలో బహిరంగంగా ఉండలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిస్థితిలో పార్టీ పూర్తికాలం కార్యకర్తగా రావాలనే ప్రతిపాదన తన ముందుంచడంతో ఎలాంటి శషభిషలు లేకుండా 1984 నవంబర్‌లో భార్యా, పిల్లలను వదిలి పార్టీలోకి వచ్చాడు. ఇక అప్పటి నుండి తను అమరుడయ్యేవరకు మడమ తిప్పని విప్లవకారుడు, ప్రజల ప్రియతమ నాయకుడు రామ్మూర్తి.

దళ సభ్యునిగా 1985-86 రెండు సంవత్సరాలు భద్రాచలం, వెంకటాపురం ఆర్గనైజర్లతో ఉంటూ ఆదివాసీ రైతాంగాన్ని ఆర్గనైజ్ చేయడంలో రాంమూర్తి ముఖ్య పాత్ర పోషించాడు. ఆ తరువాత 1985 ప్రారంభంలో వెంకటాపురం గెరిల్లా దళంను బస్తర్‌లోని మద్దేడ్,

బోపాల్‌పట్నం, ఆవపల్లి వైపు విస్తరించాలనే నిర్ణయం జరిగింది. ఆ ప్రాంత ప్రజలతో విస్తృతంగా సంబంధాలు, బంధుత్వాలు ఉండడంతో రాంమూర్తిని మద్దేడ్ ఏరియాకు బదిలీ చేశారు. 1988 వరకు పార్టీ సభ్యుడుగా, దళం డిప్యూటీ కమాండర్‌గా ఈ ప్రాంతంలో పని చేశాడు. ఈ కాలంలో ఫారెస్టు అధికారులు, పట్వారి, గిర్దావర్, లాంటి రెవెన్యూ అధికారుల దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజల్ని సమీకరించి పోరాటాలు నిర్వహించడంలో చురుగ్గా పాల్గొన్నాడు. వ్యవసాయ కూలీరేట్ల పెంపుదల కోసం మద్దేడ్ చుట్టుపక్కల ఆదివాసీ, ఆదివాసేతర పేద ప్రజలను సమీకరించి కూలీ పోరాటాలు నడిపాడు. పార్టీ బలపడకుండా సంకన్‌పల్లి దబ్బా కన్నయ్య అనే ఊసూర్ బ్లాక్ జనపద్ అధ్యక్షుడు కత్తిగట్టి నిల్చాడు. పోలీసు క్యాంపు ఏర్పాటు చేసుకుని చుట్టుపక్కల గ్రామాల ప్రజలను అరెస్టు చేయించడం, వేదింపులకు గురిచేయడం, ఇన్‌ఫార్మర్లుగా మార్చుకోవడం లాంటి ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న క్రమంలో ప్రజలలో కన్నయ్యను బహిర్గత పరచడంలో ముందున్నాడు. అతడి ఆగడాలను ప్రజలు భరించలేని స్థితిలో 1988లో పార్టీ అతడిని ఖతం చేయడంలో రాంమూర్తి ముఖ్య భూమిక పోషించాడు. ఆవపల్లి, మద్దేడ్, బోపాల్‌పట్నం ప్రాంతాల్లో పార్టీని, ప్రజా ఉద్యమాన్ని, ప్రజా సంఘాలను బలోపేతం చేయడంలో రాంమూర్తి పాత్ర ఉంది. రాంమూర్తికి ఈ ప్రాంతంలో గల విస్తృతమైన బంధుత్వాలు ప్రజలు పార్టీకి దగ్గర కావడానికి ఎంతో ఉపయోగపడినాయి.

తన జీవిత సహచరిని మధ్య-మధ్యలో కలుస్తూ విప్లవ రాజకీయాలను బోధిస్తూండడంతో క్రమంగా రాజక్క తమ ఇద్దరు పిల్లలను వదిలి 1986 నాటికి విప్లవోద్యమంలోకి రావడంలో రాంమూర్తి కృషి గొప్పది.

1988 మార్చిలో జరిగిన బస్తర్ డివిజన్ డీఏకేఎమ్ఎస్ డివిజన్ ప్రథమ మహాసభలో కా. రాంమూర్తి అధ్యక్షునిగా ఎన్నుకోబడినాడు. ఈ బాధ్యతల్లో మూడు సంవత్సరాలు పని చేశాడు. సంఘాన్ని డివిజన్‌లో బలోపేతం చేయడంలో క్రియాశీల పాత్ర నిర్వహించాడు. పార్టీ అవసరాల రీత్యా 1989 ప్రారంభంలో తనను డివిజనల్ కమిటీ నేషనల్ పార్కు దళంకు డిప్యూటీ కమాండర్‌గా బదిలీ చేసింది. బదిలీపై వెళ్ళిన ఒకటి-రెండు నెలల్లోనే మూకవెల్లి గ్రామంలో శతృవుతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కా. రాజక్క అమరురాలయ్యింది. బస్తర్ ఉద్యమంలో మొదటి మహిళా అమరురాలు కామ్రేడ్ రాజక్క. కురుసం రాజక్క నేషనల్‌పార్క్, మద్దేడ్ గెరిల్లా దళాలతో ఉంటూ క్రియాశీలంగా పనిచేసింది. 1989 మార్చి 11న ( ఇప్పుడు కా. జగత్ అమరత్వం చెందిన గ్రామానికి గంట దూరంలో గల) మూకవెల్లి గ్రామ అడవిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో అమరురాలయ్యింది. వారి వైవాహిక జీవితం అన్యోన్యంగా ఉండేది. వీరి ఇద్దరి సహచర్యం ఎన్నో జంటలకు ఆదర్శం.

తన దు:ఖాన్ని విప్లవ చైతన్యంతో అధిగమిస్తూ, చాలా ధైర్యంగా ఉద్యమంలో నిలబడి, తన బాధ్యతలను మరింత చొరవగా నిర్వహించాడు. నేషనల్ పార్క్‌లోని సండ్ర ప్రాంతంలో ప్రజా సంఘాలను బలోపేతం చేయడంలో ముఖ్య భూమిక పోషించాడు. నేషనల్ పార్క్ ప్రాంతంలో 57 గ్రామాలను ఖాళీ చేయించే ప్రభుత్వ దుర్నీతిని ఎండగడుతూ, ప్రజల్ని చైతన్యవంతం చేస్తూ, సమీకరించి బీజాపూర్, బోపాల్‌పట్నంలో ర్యాలీలు, ధర్నాలు నిర్వహించడంలో పాల్గొన్నాడు. అటవీ విభాగంకు చెందిన బిల్డింగ్స్‌ను ధ్వంసం చేసి వారిని ఆ ప్రాంతం నుండి తరిమివేయడం జరిగింది.

1989లో ఫారెస్టు కమిటీ కార్యదర్శి, రక్షణ కోసం ఏర్పర్చిన ప్రొటెక్షన్ దళంలో సభ్యుడిగా ఉంటూ నాయకత్వం రక్షణ చూసాడు. మాడ్ కొండల నుండి తూర్పు కనుమల వరకు ఉద్యమ సమన్వయం కోసం సహకరించాడు. పార్టీ క్రమశిక్షణ, పట్టుదలను చూసి రాంమూర్తిని ఏ.సి.ఎం.గా ప్రమోట్ చేశారు. ఉద్యమ అవసరం రీత్యా 1991 జూన్‌లో మాడ్ ప్రాంతానికి బదిలీ చేస్తే అప్పుడు కూడా పార్టీ అవసరాలను గుర్తించి వెంటనే వెళ్ళి మాడ్ దళంలో డిప్యూటీగా బాధ్యతలు స్వీకరించాడు. 1991 నుండి రెండు సంవత్సరాలు ప్రభాత్ ప్రెస్ యూనిట్‌కు వెళ్ళి బాధ్యతలు నిర్వహించాడు. ప్రభాత్ పత్రికను దండకారణ్యం అంతటికీ పంపిణీ చేయడంలో ఎంతో బాధ్యతాయుతంగా పనులు నిర్వహించాడు.

1998 చివరలో మాడ్ డివిజన్‌లో కోహకమెట్ట కమాండర్‌గా, ఏసీఎస్‌గా రెండు సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించాడు. అనేక ఆర్థిక పోరాటాలకు నాయకత్వం వహించాడు. ప్రజా సంఘాల నిర్మాణాలల్లో ప్రజలను భాగస్వామ్యం చేసి, నడిపించడంలో క్రియాశీలంగా ముందున్నాడు. గ్రామ స్థాయి నుండి రేంజి స్థాయి ప్రజా సంఘాలను నిర్మించడంలో, వాటిని నడిపించడంలో అనుభవం సంపాదించాడు. గ్రామ స్థాయిలో పార్టీ ప్రాథమిక నిర్మాణాలను అంటే పార్టీ సెల్స్‌ను నిర్మించడంలో రాంమూర్తి పాత్ర ఉంది. 1999వ సం॥రం ప్రారంభంలో పార్టీ అవసరాల రీత్యా మద్దేడ్ ప్రాంతానికి బదిలీ అయ్యి, మూడు సంవత్సరాలు ఆ ఏరియా ఉద్యమంలో మళ్ళీ భాగమయ్యాడు. 2000 సం॥లో రాంమూర్తి కామ్రేడ్ స్వర్ణను పార్టీ పద్ధతిలో పెళ్లి చేసుకున్నాడు.

2001 చివరలో ఉత్తర తెలంగాణా పార్టీ వెంకటాపురం, వాజేడు, చర్ల ప్రాంతానికి విస్తరించగా తెలంగాణ గెరిల్లా దళాలకు మద్దతుగా ఆ ప్రాంత, టెర్రయిన్, ప్రజలు పరిచయం ఉన్న రాంమూర్తిని పార్టీ మద్దేడ్ నుండి తెలంగాణకు బదిలీ చేసింది. 2003లో ఉత్తర తెలంగాణ ఉద్యమం సెట్‌బ్యాక్ అయ్యి రిట్రీట్ ఎత్తుగడలు తీసుకున్న సమయంలో తాను ఆ ప్రాంతంలో టెర్రయిన్ కష్టతరంగా ఉన్నా, బలగాలతో ఉంటూ వారికి పరిచయాలు ఇవ్వడంలో, అక్కడి ఉద్యమం బలపడడానికి ఎంతో తోడ్పడ్డాడు. వెంకటాపురంతో పాటు ఎన్‌టీఎఫ్ (నార్త్ తెలంగాణ ఫారెస్టు) డివిజన్ అటవీ ప్రాంతమంతా తిరిగి అక్కడి పరిస్థితులను ఆకలింపు చేసుకున్నాడు. 2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చలు జరిగిన కాలంలో గోదావరి ప్రాంతంలో జరిగిన ప్రజా పోరాటాలలో చురుగ్గా పాల్గొన్నాడు. 2004 నుండి 2005 వరకు అమరుడు కామ్రేడ్ సోమన్న (ఎన్‌టీఎస్‌జెడ్‌సీఎమ్) ప్రొటక్షన్ దళానికి కమాండర్‌గా బాధ్యతలు నిర్వహించాడు. ఈ సమయంలోనే వరంగల్ జిల్లా కర్నగండి,

క(రెగుట్టలలోని జల్లి వద్ద జరిగిన పోలీసు కాల్పులలో వీరోచితంగా పోరాడి నాయకత్వ కామ్రేడ్స్‌ను రక్షించాడు. 2005 చివరి నుండి 2007 చివరివరకు ఎస్‌టీఎస్‌జెడ్‌సీ-15వ ప్లాటూన్‌లో ప్రొటక్షన్ బాధ్యతలు నిర్వహించాడు. "ఆటు" కాలంలో రాంమూర్తి ఎంతో ఓపికతో తన కృషిని కొనసాగించాడు. తన రాజకీయ అవగాహనను పెంచుకుంటూ, బాధ్యతాయుతంగా పనులు నిర్వహించాడు. తన రాజకీయ చైతన్యాన్ని గుర్తించి పార్టీ 2007లో డీవీసీఎమ్‌గా ప్రమోట్ చేసింది.

2008 నుండి 2015 వరకు ఆయన సీఆర్‌సీ సప్లయి దళం కమాండర్‌గా ఆ దళ కర్తవ్యాలన్నింటినీ శ్రద్ధగా, బాధ్యతాయుతంగా నిర్వహించాడు. అందులో భాగంగా సీఆర్‌సీ కీలక డంపులను బాధ్యతాయుతంగా నిర్వహించాడు. సీఆర్‌సీ అప్పగించిన పనులు శ్రద్ధగా నిర్వహించాడు. సీఆర్‌సీ బలగాల వెంట సెంట్రల్ రీజియన్ వ్యాప్తంగా సప్లయి పనులు చేస్తూనే అనేక టి.సి.ఓ.సి.లలో పాల్గొన్నాడు.

చారిత్రాత్మకమైన నయాగఢ్ రెయిడ్‌లో రాంమూర్తి పాల్గొన్నాడు. నయాగఢ్ ఆయుధాలు, తూటాలు, డంపుల నిర్వహణలో ముఖ్య భూమిక పోషించాడు. మిలీషియా సభ్యులను దక్షిణ్ బస్తర్ నుండి నయాగఢ్ వరకు ఎన్నో ఎన్‌కౌంటర్లు, ఇబ్బందుల మధ్యనే మొక్కవోని ధైర్యంతో తీసుకెళ్ళి ఆయుధాలు, తూటాలు తెచ్చి పి.ఎల్.జి.ఎ. యోధులకు అందించాడు. శత్రువు దాడిని తిప్పికొట్టడం కోసం పి.ఎల్.జి.ఏ. నిర్వహించిన 2010 ముకరం ఆంబుష్‌లో పాల్గొన్నాడు.

ఆయన వయస్సు, అనారోగ్యాలను దృష్టిలో పెట్టుకుని 2015లో సీఆర్‌బీ ఆయనను డీకేలోని పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీలోకి బదిలీ చేసింది. అప్పటి నుండి రాంమూర్తి నేషనల్ పార్కు ప్రాంతంలో డీవీసీఎమ్‌గా, ప్రజా సంఘాలను, జనతన సర్కార్‌లను చూసే బాధ్యతలను చూసాడు. 2016 నవంబరు 14న శతృవు జరిపిన దాడిలో జన మిలీషియా కమాండర్ భద్రుతో పాటు అమరుడయ్యాడు. వీరి అమరత్వం తెలంగాణ, దండకారణ్య ఉద్యమాలకు ముఖ్యంగా పశ్చిమ బస్తర్ డివిజన్ ఉద్యమానికి తీవ్రనష్టం వాటిల్లింది.

రాంమూర్తి 32 సంవత్సరాలుగా దండకారణ్యంతోపాటు సెంట్రల్ రీజియన్ వ్యాప్తంగా ఉద్యమ అవసరాల రీత్యా ఎక్కడికి పంపినా, ఏ పని ఇచ్చినా బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ కేడర్ల, నాయకత్వం విశ్వాసం పొందిన కామ్రేడ్. అన్ని స్థాయిల కేడర్లకు, ప్రజలకు మంచి స్నేహశీలి. పుట్టి పెరిగింది ఖమ్మం జిల్లా ఆదివాసీ దొర్ల తెగలో. అతని మాతృభాష కాలక్రమంలో తెలుగు భాషే అయింది. ఉద్యమ అవసరాల కోసం కోయా, హిందీ భాషలను చదవడం, మాట్లాడడం ఎంతో పట్టుదలగా నేర్చుకున్నాడు. ఆయా భాషలలో వెలువడే సాహిత్యం, అధ్యయనం చేస్తూ తనతోటి దళ సభ్యులకు రాజకీయాలు చెప్పేవాడు. తను ఇంటివద్దనే మూడవ తరగతి వరకు చదువుకున్నాడు. పార్టీలో దాన్ని మరింతగా మెరుగుపర్చుకుంటూ పార్టీ డాక్యుమెంట్లను అధ్యయనం చేసేవాడు. పార్టీలో అన్యవర్గ ధోరణులకు వ్యతిరేకంగా పోరాడటంలో దృఢంగా నిలబడ్డాడు. ఉద్యమం కఠిన పరిస్థితిలో ఉ ఒడడం చూసి, కొందరు నాయకులు, క్యాడర్లు రాజకీయంగా, నైతికంగా పతనమై లొంగిపోవడాన్ని, ద్రోహాన్ని ఎండగట్టేవాడు. కమ్యూనిస్టు నైతిక విలువలను, ఆదర్శాలను ఎత్తిపట్టాడు.

బస్తర్‌లో మొదటి జన జాగరణ్ అభియాన్‌ను, సల్వాజుడుంను ఎదుర్కొంటూ ఉద్యమాన్ని నిలబెట్టడంలో తనవంతు పాత్రను చురుకుగా నిర్వహించాడు. శతృవు మనపై జరిపిన దాడులలో, మనం శతృవుపై చేసిన దాడులలో నిబ్బరంగా, ధైర్యంగా ఉండేవాడు. దండకారణ్యంలో మొదటితరంలో భర్తీ అయ్యి నిలబడిన అతను డీఏకేఎమ్‌ఎస్ డివిజన్ అధ్యక్షునిగా, డీఏకేఎమ్‌ఎస్ బలపడడానికి కృషి సల్పిన నాయకుడు. ఆడంబరాలు లేని, దుబారాలేని సాదాసీదా జీవనశైలి, గడ్డుకాలాల్లో, దృఢంగా, సాహసంగా నిలిచే పోరాట శైలి, పార్టీలో చివరి వరకు విశ్వసనీయుడుగా నిలబడడం, శతృవుకు వెన్నుచూపని ధీరోదాత్తత ఆయన ఆదర్శాలు. ఇవి నేటితరపు విప్లవకారులకు నిరంతరం ప్రేరణగా నిలుస్తాయి. ఇలాంటి ఆదర్శాలు ఉన్న రాంమూర్తిని కోల్పోవడం తీవ్రమైన నష్టం. అమరునికి వినమ్రంగా జోహార్లు చెబుదాం. అమరుని ఆశయాలను కొనసాగిద్దాం.

**ప్రజల ప్రియతమ పుత్రుడు మడకం భద్రుకు విప్లవ జోహార్లు!**

పశ్చిమ బస్తర్ డివిజన్ నేషనల్‌పార్కు ఏరియాలో గుండం దగ్గరి అడవులో పార్టీ సభ్యులకు క్లాసులు జరుగుతున్న శిబిరంపై-పోలీసు మూకలు చేసిన దాడిని తిప్పికొడుతూ కా॥ మడ్కం భద్రు తన నులివెచ్చని ప్రాణాన్ని ప్రజల కోసం అర్పించాడు. భద్రుతో పాటు డి.వి.సి.ఎం. కా॥ జగతన్న కూడా అమరులైనారు.

కామ్రేడ్ భద్రు పశ్చిమ బస్తర్ డివిజన్ పర్మిగఢ్ ఏరియాలోని అంబేలి గ్రామంలో 25 సం॥రాల క్రితం మడ్కం దుల్లో, మడ్కం సోమిడి దంపతులకు జన్మించాడు. అంబేలి గ్రామంలో భూమి దొరకని కారణంగా తమ తల్లి దండ్రులు ఊరేనార్ గ్రామంలో స్థిరపడ్డారు. తన తల్లి సోమడి చిన్నప్పుడే అనారోగ్యంతో మరణించింది. తన కుటుంబంతో పాటు చిన్నతనం నుండే ఇంటి వద్ద పొలం పనులు చేసేవాడు. మేకలను, గొర్లను మేపేవాడు. చిన్నప్పటి నుండి బాలల సంఘంలో పని చేస్తూ విప్లవ పాటలు పాడేవాడు. తనకు చిన్న వయస్సులోనే తల్లి దండ్రులు పెళ్లి చేశారు. ఒక కొడుకు జన్మించాడు. కూతురు పుట్టి చనిపోయింది. కుట్రు ప్రాంతంలో 2005లో సల్వాజుడుం గూండాల అరాచకాలను, సాధారణ ప్రజలపై సాగించే అత్యాచారాలను కళ్ళార చూశాడు. తన లేత మనస్సులో దోపిడీ ప్రభుత్వ వర్గ స్వభావాన్ని అర్థం చేసుకున్నాడు. గ్రామంలో ప్రజా వ్యతిరేక గ్రామ పటేల్, సల్వాజుడుం నేత గన్నుపటేల్ అత్యాచారాలను వ్యతిరేకిస్తూ పోరాటంలో పాల్గొన్నాడు. మిలీషియాలో చేరి విప్లవ రాజకీయాలు చెప్పేవాడు. కార్పోరేట్ సెక్యూరిటీ దాడుల మధ్య రహస్యంగా ప్రజలను కలుస్తుండేవాడు. దళంకు సహాయం చేసేవాడు.

ఫాసిస్టు బి.జె.పి. ప్రభుత్వం తన గురించి ఇంటిపై దాడి చేసి కుటుంబంపై దాడి చేసి, లూటీ చేస్తే, అరెస్టు చేసి జైళ్ళో వేసి

హింసించినా లొంగిపోకుండా పోరాట మార్గాన్నే ఎంచుకున్నాడు. జల్– జంగల్– జమీన్‌పై అధికారం కోసం మావోయిస్టు ప్రజాయుద్ధ పంథే సరియైనదని ఆలోసించి విప్లవోద్యమంలో పాల్గొన్నాడు. గ్రామంలో మిలీషియాలో పనిచేస్తూ కర్కేలి సంతలో 2011న వాహనంపై వెళు తున్న సి.ఆర్.పి.ఎఫ్. జవాన్లను నిర్మూలించిన సంఘటనకు నాయకత్వం వహించాడు. జుడుం నాయకులు బోధ పటేల్, తొయనార్ గ్రామానికి చెందిన ఓ ఎస్.పి.ఓ.ను నిర్మూలించడంలో భద్రు ముఖ్య భూమికను పోషించాడు.

తనపై, తన కుటుంబంపై అనేక సార్లు పోలీసులు దాడి చేసి లొంగిపోవాలని ఒత్తిడి చేసినా లొంగిపోకుండా, 2013 ఫిబ్రవరిలో పూర్తి కాలం విప్లవకారునిగా పి.ఎల్.జి.ఎ.లో భర్తీ అయ్యాడు. కొన్ని రోజులు సంద్ర ఎల్.ఓ.ఎస్.లో సభ్యుడుగా వుంటూ ప్రజలను సంఘటితం చేయడంలో భాగస్వామి అయ్యాడు. 2014లో కుట్రు జన మిలీషియా దళం సభ్యుడుగా బదిలి చేయబడ్డాడు. 2015 జూన్‌లో బస్‌లో వెళ్తున్న క్రూరులైన నల్గురు ఎస్.పి.ఓ.లను నిర్మూలిండంలో ముఖ్య పాత్ర వహించాడు. శత్రువు సప్లైలపై దాడి చేసి జప్తు చేసుకున్న ఘటనలో పాల్గొన్నాడు. కుట్రు, కర్కేల, ఫర్సేగఢ్ పోలీసుల నిత్యం గస్తీ, నిఘాల నడుమ ప్రజలను కలుస్తూ విప్లవ రాజకీయాలు సరళంగా బోధించేవాడు. బూబీటాప్స్ అమర్చి ప్రజల నెత్తురు మరిగిన పోలీసులను నిర్మూలించడానికి తీవ్రంగా ప్రయత్నించేవాడు.

డిసెంబర్ 14–2016 ఉదయం గుండం అడవి ప్రాంతంలో పోలీసులతో జరిగిన హెూర–హెూరి కాల్పుల్లో అమరత్వం చెందగా జిల్లా ముఖ్య పట్టణం బీజాపూర్‌కు తీసుకేల్లిన భద్రు శవాన్ని ప్రజలు (250 మంది) తీసుకొచ్చి గ్రామంలో విప్లవ సంప్రదాయాలతో దహన సంస్కారాలు చేశారు. కా॥ మడ్కం భద్రు అమరహై, భద్రు ఆశయాలను నేరవేరుస్తామని శపథం చేసారు. బి.జె.పి. ప్రభుత్వం ఫాసిస్టు దాడులను ఓడిద్దాం! ప్రజాయుద్ధాన్ని తీవ్రం చేద్దామని నినాదాలు చేశారు.

భద్రు, మృధు భాషి. ప్రజలతో, తోటి కామ్రేడ్స్‌తో కలిసి పోయేవాడు. నిరంతరం కొత్త– కొత్త విషయాలు నేర్చుకునేవాడు. ఏరియా బాధ్యులు, కొందరు నిర్బంధానికి భయపడి, అన్యవర్గ ధోరణులకు గురై, రాజకీయంగా, నైతికంగా పతనమై శత్రువు ముందు లొంగిపోయి ద్రోహులుగా మారినవారిని వ్యతిరేకించేవాడు. ప్రజల కోసం అంతిమ శ్వాస వరకు పోరాడేవారే నిజమైన విప్లవకారులని ప్రజలకు బోధించినాడు.

యుక్త వయస్సులో పీడిత ప్రజల రాజ్యాధికారం కోసం భద్రు తన భార్యను, కుమారున్ని విడిచి ప్రజల కోసం ప్రాణాలు అర్పించాడు. ప్రాణాలర్పించిన అమరుడు కా॥ భద్రు ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలుస్తాడు. పోరాటానికి ప్రేరణనిస్తాడు. భద్రు క్రమశిక్షణను, పట్టుదలను, ఆదర్శాలను ఎత్తిపడుదాం.

**కామ్రేడ్ సోడి అందా (కోటేష్):**



కామ్రేడ్ కోటేష్ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కుంట ఏరియా బెజ్జి గ్రామంలో ఒక పేద ఆదివాసీ కుటుంబంలో పుట్టాడు. కోటికి అమ్మ నాన్నలు పెట్టిన పేరు సోడి అందా. ఇతనికి ఒక అక్క ఒక చెల్లి ఒక అన్న మూగ్గురు తమ్ముల్లు ఉన్నారు. సల్వాజుడుం దాడులు ఎన్ని జరిగినా వీరి కుటుంబం శిభిరంలోకి పోకుండా తెలంగాణకు వలస వచ్చి చింతూరు మండలం, లంకపల్లి గ్రామంలో స్థిరనివాసం ఏర్పరుచుకున్నారు. భూమి లేకపోవడంతో కుటుంబమంతా కూలీ పనులు చేసుకొంటూ బ్రతుకుతున్నారు. కోటి ఆటో డ్రైవింగ్ నేర్చుకొని ఫైనాన్స్‌లో పాత ఆటో తీసుకొని నడుపుతుండేవాడు. తాను సంపాధించిన డబ్బులు, కుటుంబం తెచ్చిన కూలీ డబ్బులతో కుటుంబాన్ని పోషించుకొనే వారు. కుటుంబమంతా ఇతని పైనే ఎక్కువగా ఆధారపడేవాళ్ళు. తెలంగాణలో కూడా శత్రువు దాడులు, అరెస్టులు రెగ్యులర్‌గా కొనసాగుతుండేవి. ఈ క్రమంలో ప్రజలకు అధికారం రాకుండా మన బాధలు పోవని గ్రామ సంఘంలో చేరి పని చేస్తూ జన మిలీషియాలో చురుకైన కార్యకర్తగా ఎదిగాడు. ప్రజా ద్రోహులను, ఇన్‌ఫార్మర్లను శిక్షించడంలో, సాబోటేజి చర్యలు చేపట్టడంలో ముందు వరుసలో వుండి ప్రతిఘటన చర్యలు విజయవతం చేశాడు. బ్యానర్స్, పోస్టర్స్ కరపత్రాలు వేస్తూ పార్టీ రాజకీయాలను ప్రచారం చేయడంలో ప్రధాన పాత్ర పోషించాడు. పీడిత ప్రజల విముక్తి కోసం పూర్తికాలం కార్యకర్తగా పనిచేయాలనే ఉత్సాహంతో 2009లో కా॥ కోటి శబరి దళంలో సభ్యునిగా రిక్రూట్ అయ్యాడు. ఆదివాసీలైన కొండరెడ్లను ఆర్గనైజ్ చేయడంలో ముఖ్య పాత్ర వహించాడు. పార్టీ నిర్ణయం ప్రకారం కుక్కునూర్ ఏరియాకు బదిలీ అయ్యాడు. దళం కొత్త ఏరియాకు రాకుండా చేయడానికి శత్రువు ఇన్‌ఫార్మర్ల ద్వారా దళం కదిలికలు తెలుసుకొని మద్దుల మడుగు, గుమ్మల మడుగు గ్రామాల దగ్గర వరసగా పైరింగ్స్ కావడం, ప్రతి గ్రామంలో, నీటి తావులలో పోలీసు బ్యాచీలు వుండడంతో రెండు రోజులు అన్నం లేకుండా వుంటూ విడిపోయిన ఒక బ్యాచీకి తానే రూటర్‌గా ఉంటూ క్షేమంగా ఆ టీము కామ్రేడ్స్‌ను ఆర్.వి. స్థలానికి తీసుకు వచ్చాడు. ఖమ్మం–డి.కే. బార్డర్‌లో జరిగిన 4 ఫైరింగ్‌లలో తాను నాయకత్వానికి రక్షణగా ఉన్నాడు. తాను క్రమశిక్షణగా వుంటూ తనకు అప్పగించిన ప్రతి పనిని ఎంత కష్టమైన చేసేవాడు. దీన్ని దృష్టిలో పెట్టుకొని పార్టీ ఎస్.జెడ్.సి.ఎం. కామ్రేడ్‌కు గార్డుగా నియమించింది. ఈ బాధ్యతలలో 5 సం॥రాలు క్రమశిక్షణగా ఉన్నాడు. గార్డ్ పనులను చేస్తూనే, ఎస్.జెడ్.సి. కోరియర్‌గా చాలా ముఖ్యమైన పనులను నిర్వహించాడు. తన క్రమశిక్షణను, పట్టుదలను చూసి 2013లో ఎ.సి.ఎం.గా ప్రమోట్ చేయడం జరిగింది. ఖమ్మం డివిజన్‌లో జరిగిన ప్రజా పోరాటాలైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకంగా, ప్రత్యేక తెలంగాణ వుద్యమంలో, హరితహారం, ఓ.సి.లకు వ్యతిరేకంగా ఇంకా తదితర

పోరాటాలలో పాల్గొన్నాడు. మినుప, నిమ్మలగూడెం, పేగ ఆంబుష్‌లలో పాల్గొన్నాడు. ఎస్.జెడ్.సి. స్టాఫ్ దళానికి కమాండర్‌గా ఉన్నాడు. తనకు మిలిటరీ దళంలో ఉండాలనే ఆసక్తి కనబరచడంతో ఎస్.జెడ్.సి. స్టాఫ్ నుండి రిలీవ్ చేసి యాక్షన్ టీమ్ లోకి 2016 జూలైలో బదిలీ చేయడం జరిగింది. యాక్షన్ దళంలో చురుకుగా ఉంటూ ఇన్‌ఫార్మర్లను శిక్షించాడు. ముఖ్యమైన ఇన్‌పార్మర్లను ఖతం చేశారు. 2017లో జనవరి చివరిలో ఏడుగు రాళ్ళపల్లి వద్ద పోలీసుల.....ఆంబుష్ చేశారు. 2017లో ఫిబ్రవరి 19వ తేదీన పేగలో ఒక ఆంబుష్ చేయగా ముగ్గురు పోలీసులు చచ్చారు. 2017 ఫిబ్రవరి 27న రాజ్యహింసకు వ్యతిరేకంగా సి.సి. తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయడానికి బొడ్డుగూడెం సమీపంలో రోడ్డుపై రిమోర్ట్‌తో మైన్స్ పెడుతుండగా ప్రమాదవశాత్తు మైన్ పేలడంతో కా॥ కోటితో పాటు సురేష్ అమరులైనారు.

కా॥ కోటి ప్రజలతో, దళంలోని అందరి కామ్రేడ్స్‌తో కల్పుగోలుగా ఉండేవాడు. రాత్రైనా, పగలైనా, ఎండా, వానలను లెక్క చేయకుండా ఎన్ని కష్టాలనైనా అధిగమిస్తూ పనులను నిర్వహించేవాడు. అలాంటి కామ్రేడ్ ప్రమాదశావత్తు అమరుడు కావడం ఖమ్మం డివిజన్ ఉద్యమానకి తీవ్ర నష్టం. తాను అమరుడవుతూ మరోసారి రిమోర్ట్‌తో, బూబీట్రాప్స్‌తో మైన్స్ పెట్టేటప్పుడు అప్రమత్తంగా వుండాలని, నా లాగా అజాగ్రత్తగా ఉండరాదని హెచ్చరిక చేస్తూ తన అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేశాడు. కా॥ కోటి అమరత్వాన్ని ఎత్తిపడుదాం. కోటి ఆశయాలను కొనసాగిద్దాం.

**కామ్రేడ్ సోడి ఐతాల్ (సురేష్):**

కా॥ సురేష్ చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దర్భా డివిజన్, చాందమెట్ట గ్రామంలో నిరుపేద ఆదివాసీ కుటుంబంలో పుట్టి పెరిగాడు. సురేష్ కుటుంబంలో పెద్ద కొడుకు. తల్లితండ్రి పెట్టిన పేరు సోడి అయితాల్. తమ కుటుంబం బ్రతుకుదెరువు కోసం పొట్టచేత పట్టుకొని ఆంధ్రప్రదేశ్‌లోని చింతూరు మండలం గొల్లగుప్ప గ్రామానికి వలస వచ్చి వ్యవసాయం చేస్తూ స్థిరపడ్డారు. సురేష్ కుటుంబానికి సహాయం చేస్తూనే ఆటో డ్రైవర్‌గా కొద్ది కాలం పాటు జీవనం సాగించాడు.

కా॥ సురేష్ గొల్లగుప్ప గ్రామానికి వచ్చిన కొద్ది నెలలకే మిలీషియా సభ్యుడిగా ఉంటూ చురుకైన పాత్ర వహించాడు. ఏరియా ప్రజలకు అండగా వుంటూ విప్లవోద్యమాన్ని అభివృద్ధి చేయాలనే వర్గకసితో పార్టీ అప్పగించిన పనులలో చురుకుగా పాల్గొనేవాడు.

కా॥ సురేష్ పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని నిర్మూలించాలనే ఆకాంక్షతో శత్రువు నిర్బంధాన్ని ధీటుగా ఎదుర్కొంటూ, సవాలగా నిలవాలనుకున్నాడు. ప్రజల్లో మంచి పేరు రావాలనే తపన ఉండేది. పేద ప్రజలను చైతన్యపర్చి, ప్రజా పోరాటాలలో కదిలించాలని ఎంతగానో ఆరాట పడేవాడు కా॥ సురేష్ అందరితో కలవిడి కలిసి పోయేవాడు. క్రమశిక్షణతో ఉండేవాడు. తెలుగు, హింది భాషలు చదివేవాడు, మాట్లాడేవాడు. పార్టీలో రిక్రూట్ కావడంతో మరిన్ని కమ్యూనిస్టు రాజకీయాలు అలవర్చుకున్నాడు. శత్రువు కొసాగిస్తున్న క్రూరమైన దాడులను ఎండగట్టాలనే లక్ష్యంతో చింతూరు మండలం గొల్లగుప్ప గ్రామ అటవి ప్రాంతంలో, శత్రువు కదలికలను, గమనించిన సురేష్ తోటి సహచరులు కలిసి మైన్ అమర్చే క్రమంలో ప్రమాదవశాత్తు మైన్ పేలడంతో కామ్రేడ్ కోటితో పాటు అమరుడయ్యాడు. అమరుల ఆశయ సాధన కొరకై పోరాడుతాం. ★

---

**(46వ పేజీ తరువాయి)**

దేశంలో, రాష్ట్రంలో గనులలో, కంపెనీలలో, ఖార్ఖనాలలో, పరిశ్రమలలో, వివిధ రంగాలలో పని చేస్తున్న మహిళలపై లైంగిక వేదింపులు, దాడులు, అత్యాచారాలు, హత్యలు నిరంతరం కొనసాగిస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఉద్యమాలలో మహిళలు అగ్రభాగాన నిలిచి మిలిటెంట్‌గా పోరాటాలలో ఉద్యమిస్తుంటే మహిళల పోరాట చైతన్యాన్ని జీర్ణించుకోలేని దోపిడీ పాలక వర్గాలు మహిళలపై అణచి వేత దాడులు, అత్యాచారాలు, హత్యలు చేస్తూ ఫాసిస్టు పరిపాలన కొనసాగిస్తున్నారు.

ఒడిశ్సాలోని కటాఫ్ ఏరియా రామగూడలో ఆంధ్ర గ్రేహౌండ్స్ బలగాలు దాడి చేసి 32 మంది కామ్రేడ్స్‌ను అతి కిరాతకంగా హత్య చేసినారు. నిరాయుధులైన మహిళలు ప్రాణాలతో దొరికితే కౄరంగా చిత్రహింసలు పెట్టి హత్య చేసారు. దోపిడీ పాలక వర్గాలు దేశవ్యాప్తంగా ఆపరేషన్ గ్రీన్‌హంట్ మూడవ దశ దాడిని తీవ్రతరం చేసి మిషన్–2016 పేరుతో దండకారణ్యంలో కూంబింగ్స్ చేపట్టి 150 మంది ఆదివాసులను హత్య చేసారు. అందులో 40 మంది మహిళలున్నారు. పాండే, పోజ్జె, శాంతి, బూది, ఇడిమెలపై సామూహిక అత్యాచారం చేసి హత్య చేసారు.

కిరందూల్‌లో వేయి రూపాయల నోట్లను మార్చుకొని వస్తున్న మహిళను, పురుషున్ని కూంబింగ్‌కు వచ్చిన పోలీసులు పట్టుకొని మహిళపై సామూహిక అత్యాచారం చేసి ఇద్దరిని చంపి ఎన్‌కౌంటర్ అని ప్రకటించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామ్రాజ్యవాదుల అండదండలతో దేశ ప్రజలపై యుద్ధాన్ని ప్రకటించి అణిచివేత, దాడులు, అత్యాచారాలు, హత్యలు చేస్తూ దుర్మార్గమైన రాజ్యహింసను కొనసాగిస్తున్నారు.

భూస్వామ్య– దళారీ నిరంకుశ బడా బూర్జువా– సామ్రాజ్యవాదుల వ్యవస్థను కూలదోయడానికి, దోపిడీ పీడన అణచివేతలను అంతం చేయడానికి జల్, జంగల్, జమీన్, ఇజ్జత్ అధికారం కొరకు రాజీలేని సాయుధ పోరాటమే పరిష్కారం. అందుకని దేశవ్యాప్తంగా కొనసాగుతున్న విముక్తి పోరాటంలో బుజం బుజం కలిపి నడవాల్సిందిగా మహిళలోకానికి పిలుపునిస్తున్నాం.

–మహిళ లేని విప్లవం గెలవబోదు. విప్లవం లేనిదే మహిళకు విముక్తి లేదు. పీడిత ప్రజల విముక్తితోనే మహిళలకు విముక్తి లభిస్తుంది.

**విప్లవాభివందనాతో**

**సి.పి.ఐ. (మావోయిస్టు)**

**తెలంగాణ రాష్ట్ర కమిటీ**

### ఖమ్మం జిల్లా

## శబరి-చర్ల ఏరియాలలో ఘనంగా నిర్వహించుకున్న పి.ఎల్.జి.ఎ. వార్షికోత్సవాలు:



శబరి ఏరియాలో పార్టీ, ప్రజలు, ప్రజా సంఘాలు, కమిటీ కార్యకర్తలు, మిలిషియా సభ్యులు గ్రామ గ్రామాన విప్లవోత్సహంతో సభలు-సమావేశాలు జరుపుకున్నారు.

సమాజంలో జరుగుతున్న రాజ్యహింస, ఆదివాసీలపై, దళిత, ముస్లిం మైనార్టీ వర్గాలపై, మహిళలపై, అత్యాచారాలు, హత్యలు, అరెస్టులు, అక్రమ కేసులు పెట్టి జైళ్ళలో నిర్బంధించి, అణచి వేతకు పాల్పడుతున్న ప్రభుత్వం విధానాలపై, ఆరాచక శక్తులకు వ్యతిరేకంగా శ్రామిక ప్రజలంతా సమైక్యంగా పోరాడాలని పిలుపునివ్వడంతో పాటు పి.ఎల్.జి.ఎ. సాధించిన విజయాలను ప్రజల్లో వివరించడం జరిగింది. మిలీషియా సహకారంతో ప్రొటెక్షన్ నిర్వహించి సభలను విజయవంతం చేయడం జరిగింది. పోస్టర్లు, కరపత్రాలు, బ్యానర్లు, ప్రకటనలు, ఇచ్చి ప్రచారం చేయడం జరిగింది.

పి.ఎల్.జి.ఎ. వార్షికోత్సవం సందర్భంగా చర్ల ఏరియా పరిధిలో మిలీషియా సహకారంతో పోస్టర్లు వేసి ప్రజలలో ప్రచారం చేయడం జరిగింది. ఈ తరుణంలో కాంకేరు ఆర్.పి.సి. ప్రజలు, ప్రజా సంఘాలు, కమిటీ కార్యకర్తలు, మిలీషియా సభ్యులు, చెన్నపురం, కొనెవాయి గ్రామాల నుండి వచ్చిన ప్రజలు, 10 గ్రామాల నుండి 743 మంది, పి.ఎల్.జి.ఎ. బలగాలు వార్షికోత్సవం సందర్భంగా పాల్గొని బహిరంగ సభను ఘనంగా జరపడం జరిగింది. సమాజంలో జరుగుతున్న దోపిడీ, అసమానతలను వివరిస్తూ ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునివ్వడం జరిగింది.

## మిలీషియా, ప్రజల మద్దతుతో పోలీసులను హతం చేసిన, చికాకు పర్చిన పి.ఎల్.జీ.ఏ. బలగాలు:

జనవరిలో చత్తీస్‌గఢ్, ఆంధ్ర సరిహద్దు గ్రామాల్లో పోలీసులు గస్తీ తిరిగి వెళ్ళుతున్న క్రమంలో పేగా, కల్లిగొండ గ్రామాల మధ్య మైన్లు పేల్చగా ఇద్దరు పోలీసులు మృతి చెందగా, ఒక జవాను తీవ్రంగా గాయపడినారు. ఈ సంఘటనను మీడియాలో ప్రచారం చేయలేదు.

చర్ల ఏరియా పరిధిలో డిసెంబర్-2 సందర్భంగా చర్ల, వెంకటాపురం ప్రాంతంలో పి.ఎల్.జి.ఎ., మిలీషియా బలగాలు సమన్వయంతో బూబీట్రాప్ మైన్స్ పేల్చడంతో పోలీసులు కూంబింగ్‌ను తాత్కాలికంగా ఆపుకున్నారు. ఈ తదనంతరం చిన్న, చిన్న ఘటనలు చేసి శత్రువును గాయపర్చడం, గందరగోళ పర్చడం వంటి చికాకు పర్చడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

ఫిబ్రవరిలో తాలిపేరు ప్రాజెక్టు వద్ద టచ్‌మైన్ అమర్చగా పసిగట్టిన పోలీసులు వెంటనే బాంబు స్క్వాడ్‌ను తెప్పించి బయటకు తీసి చర్ల పోలీసు స్టేషన్‌కు తీసుకుపోయి ఓపేన్ చేయడంతో బ్లాస్ అయ్యింది. శబరి-చర్ల ఏరియా విప్లవోద్యమ ప్రాంతాల్లో పి.ఎల్.జి.ఎ. ఈ సంవత్సర కాలంలో వివిధ రూపాల్లో శత్రువును చికాకుపర్చే చర్యలు చేపట్టి చిన్న చిన్న విజయాలు సాధించి, క్యాడర్‌ను, ప్రజలను పుత్సాహపర్చడం జరిగింది.

## ప్రజల మద్దతుతో ఇన్‌ఫార్మర్ ఖతం, దేహశుద్దులు:

నర్సంపేటకు చెందిన ఇన్‌ఫార్మర్ పర్శిక పుల్లయ్యను గత కొన్ని సంవత్సరాలుగా పలుమార్లు హెచ్చరించినప్పటికీ తన పద్ధతులు మార్చుకోక పోవడంతో ప్రజల నిర్ణయం మేరకు శిక్షించి, కొద్దిమంది ఇన్‌ఫార్మర్లను ప్రజలలో దేహశుద్ది చేసి, హెచ్చరించడం జరిగింది.

జనవరిలో డికే నుండి ముడిసిలేరు వద్ద కమలపురం సమీపాన నివాసముంటు.....శత్రువుతో చేతులు కలిపి, పార్టీకి ప్రజలకు ద్రోహంగా మారినందు వల్ల దేహశుద్ది చేసి, తమ పద్ధతులు మార్చుకోవాలని హెచ్చరించిడం జరిగింది. మరో వ్యక్తి ఆ గ్రామంలోనే ఉంటూ సోడి తిరుపతి ఆర్. కొత్తగూడెం సమీప గ్రామం బూర్గంపాడు కలుము సోమాల్ అనే వ్యక్తి పోలీసులకు అనుకూలంగా ఉంటు ప్రజలను ఇబ్బందులకు గురిచేయడంతో ప్రజా కోర్టులో ప్రజల ఆమోదంతో దేహశుద్ది చేయడం జరిగింది.

### ఆదిలాబాద్

## ఓరియంట్ సిమెంట్ కంపనీలో ఆందోళనలు చెపట్టిన కాంట్రాక్టు కార్మికులు

దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుడు లక్ష్మణ్‌కు గూడ్స్ రైలు ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి. యాజమాన్యం రక్షణ చర్యలు పాటించక కాంట్రాక్టు కార్మికుల శ్రమను దోచుకుంటూ లాభాలు గడిస్తూ రక్షణ చర్యలను విస్మరించిన యాజమాన్యం మొండి వైఖరికి నిరసనగా ప్రమాదానికి గురైన కార్మికునికి మెరుగైన వైద్య సహాయం అందించి రూ॥లు 20 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని, అలాగే కార్మికుని కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని, కార్మికునికి రావలసిన బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తు కాంట్రాక్టు కార్మికులు దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ ముందు ఆందోళన చేపట్టారు.

## నగదు కోసం జాతీయ రహదారిని దిగ్బంధించిన ఖాతాదారులు

కేంద్ర ప్రభుత్వం చేసిన పిచ్చి తుగ్లక్ నిర్ణయాలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పెద్ద నోట్ల రద్దు నిర్ణయంతో గ్రామీణ ప్రాంత ప్రజలు అవస్తలు ఎదర్కొంటున్నారు. నిర్మల్ జిల్లా కడెం ఎస్.బీ.హెచ్.లో నగదు ఇవ్వక పోవడంతో కడెం జాతీయ రహదారిపై రాస్తారోకో చేసారు. రెండు మూడు రోజుల నుండి పొద్దున వచ్చి సాయంత్రం వరకు క్యూలో నిలబడినా నగదు దొరకక పోవడంతో కడెం అంకాపుర్ బ్యాంక్ ఎదుట ధర్నా నిర్వహించారు. దీనితో బ్యాంక్ ఉన్నతాధికారులు గ్రామస్థులతో మాట్లాడి త్వరలోనే ఇబ్బందులను

తొలగించి నగదును అందిస్తామని హామి ఇవ్వడంతో ఆందోళనను విరమించారు.

### వారసత్వ ఉద్యోగాల కోసం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం వద్ద ధర్నా

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు ముందు టీ.బీ.జీ.కే.ఎస్. వారసత్వ ఉద్యోగ హక్కుపైన మొదటి సంతకం పెడతామని ఎన్నికల్లో గెలిచి నాలుగు సంవత్సరాలు అయినా వారసత్వ ఉద్యోగాల కోసం మాట్లడక పోవడంతో టి.ఆర్.ఎస్. పార్టీ, సింగరేణి యాజమాన్యం, టీ.బీ.జీ.కే.ఎస్. మోసపూరిత మాటాలను ఎండగడుతూ సింగరేణి కార్మిక బిడ్డలు, వారసత్వ ఉద్యోగాల కోసం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జీ.జీ.ఎం. పర్సనల్ శర్మకు వినతి పత్రం అందజేసి వారసత్వ ఉద్యోగ హక్కును సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు.

### ధర్నా నిర్వహించిన ఆశా వర్కర్లు

తెలంగాణ ఏర్పడిన తరువాత ఆశావర్కర్లు తమ సమస్యల పరిష్కారం కొరకు 106 రోజులు సమ్మె చేయగా టి.ఆర్.ఎస్. ప్రభుత్వం దిగివచ్చి ఆశావర్కర్ల డిమాండ్‌లను రెండు నెలల్లో పరిష్కరిస్తామని హామి ఇచ్చి ఇప్పటి వరకు ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో ఆశావర్కర్లు కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి ప్రభుత్వం ఇచ్చిన హామిలను వెంటనే నెరవేర్చాలని, అలాగే పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయంలోని పీవోకు వినతి పత్రం అందజేశారు.

## కె.కె.డబ్ల్యూ డివిజన్

### తుపాకులగూడెం బ్యారేజీ పనులను అడ్డుకున్న ప్రజలు


బ్యారేజీ నిర్మాణం వద్దంటూ కాంట్రాక్టర్లను నిలదీస్తున్న తుపాకులగూడెం గ్రామస్తులు(ఫైల్)


భూపాల్‌పల్లి జిల్లా ఏటూరునాగారం మండలం తుపాకుల గూడెం వద్ద నిర్మిస్తున్న బ్యారేజీ పనులను ప్రజా ఆందోళనలతో నిలిచిపోయాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన దేవాదుల ఎత్తిపోతల పథకానికి దేవాదుల వద్ద ప్రాజెక్టు నిర్మించి గోదావరి నీటిని ఉపరితల భూభాగమైన మైదాన ప్రాంతానికి తరలించాలని భావించింది. కానీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దేవాదుల ప్రాజెక్టు వద్ద గోదావరి నీటి నిల్వ సామర్థ్యం తగ్గింది.

ఈ నేపథ్యంలో దిగువన వున్న కంతనపల్లి వద్ద బ్యారేజీ నిర్మించాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనలు చేయగా, మరోవైపు అధికఖర్చు అవుతుందనే నెపంతో తెలంగాణ ప్రభుత్వం రీడిజైన్ చేసి రూ॥1600 కోట్లతో తుపాకుల గూడెం వద్ద బ్యారేజీని నిర్మించి 80 టి.ఎమ్.సి.ల నీటిని దేవాదుల ప్రాజక్టుకు మళ్లించేందుకు అంచనా వేసింది. ఈ పనులు పూర్తిచేస్తేనే పాత వరంగల్, కరీంనగర్, నల్గొండ, మెదక్ జిల్లాలకు సాగు నీరు అందించేందుకు ఆస్కారమున్నది. ఈ జిల్లాలలో ఇప్పటికే అనేక రిజర్వాయర్లు నిర్మించినారు.

తుపాకుల గూడెం బ్యారేజీ పనుల కోసం చుట్టుపక్కల రైతుల భూముల సేకరణకు ప్రభుత్వం సిద్ధమైంది. కన్నాయిగూడెం మండలం గూర్రేవుల, కన్నాయిగూడెం, ముప్పనపల్లి, ఏటూరు, సింగారం, కంతనపల్లి, దేవాదుల, లక్ష్మీపురం, రాజన్నపేట, నీలంపల్లి, ముకునూర్, చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కొత్తూరు, తాళ్లగూడెం, దుద్దెడ, చంద్రుపట్ల గ్రామాలకు చెందిన రైతుల భూములు 175 ఎకరాలు పట్టా భూములతో పాటు గోదావరి పరివాహక ప్రాంతంలో రైతులు సాగుచేసుకుంటున్న మరో 150 ఎకరాలు, సుమారు 100 ఎకరాల అటవీ భూములు కూడా నీటి మునిగే అవకాశం ఉంది.

నీట మునుగుతున్న ప్రతి ఎకరానికి రూ॥80 వేలు చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే రైతులు మాత్రము తాము కోల్పోతున్న భూమికి బదులు మరోచోట భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే 1/70 చట్టం ప్రకారం భూములు కోల్పోతున్న రైతులందరినీ ఆదుకోవాలని, నష్టపోతున్న గ్రామాలకు తక్షణం పరిహారం చెల్లించాలని, ఈ ప్రాంతంలోని ప్రతి గిరిజన కుటుంబాల నుంచి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, తదితర 13 డిమాండ్లతో ఆందోళన చేపట్టడంతో కాంట్రాక్టరు పనులు నిలిపివేశారు.

### దళిత యువకుడు మధుకర్ హత్యకు నిరసనగా ప్రజా ఆందోళన, అధికార ఎం.ఎల్.ఏ. పుట్ట మధు ఫ్లెక్సీ దహనం:



పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన మధుకర్ అదే మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ట్రాక్టర్ యాజమాని సమీప బంధువైన యువతీ ఆ క్రమంలో మధుకర్‌తో పరిచయం పెరిగి ప్రేమగా మారింది. ఈ విషయాన్ని అంగీకరించని ఎం.ఎల్.ఏ. పుట్ట మధు బంధువులు మార్చి

(మిగతాది 20వ పేజీలో)

## పత్రికా ప్రకటనలు

# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

## తెలంగాణ రాష్ట్ర కమిటీ

విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో, కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కొనసాగిస్తున్న
ఆపరేషన్ గ్రీన్‌హంట్ బహుముఖ దాడికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 27, 2017 న
సి.పి.ఐ. మావోయిస్టు కేంద్రకమిటీ ఇచ్చిన భారత్ బంద్‌కు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయండి

నరేంద్రమోడీ నాయకత్వంలో 2014 మే లో కేంద్రంలో ఎన్.డి.ఎ. ప్రభుత్వం ఏర్పడింది. జూన్ 2014లో తెలంగాణలో టి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఏర్పడింది.

కేంద్రంలో గత యు.పి.ఎ. ప్రభుత్వ పాలనకు ఎన్.డి.ఎ. పాలనకు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి, టి.ఆర్.ఎస్. ప్రభుత్వ పాలనకు మౌలికంగా తేడా ఏమి లేదు. ఇవి సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ, బడా బూర్జువా, భూస్వామ్య వర్గాల ఆర్థిక ప్రయోజనాలు నెరవేర్చే పాలసీలను అమలు పరుస్తున్నాయి.

దేశభక్తి గురించి గగ్గోలు పెట్టే నరేంద్రమోడీ గత యు.పి.ఎ. ప్రభుత్వం అమలు చేసిన సామ్రాజ్యవాద ప్రపంచీకరణ అభివృద్ధి నమూనాను దూకుడుగా అమలు చేస్తున్నాడు.. ఇందులో భాగంగా విద్యా, వైద్యం లాంటి సామాజిక అంశాలతో పాటు సమస్థ ఆర్థిక వ్యాపార కార్యకలాపాలన్నింటినీ ప్రైవేటీకరించారు. విదేశీ వస్తువుల దిగుమతులపై ఉండే ఆంక్షలన్నీ ఎత్తివేశారు. విదేశీ కార్పోరేట్ శక్తులకు, దళారీ బడా బూర్జువాలకు లాభాలు సమకూర్చడానికి సమస్త ఉత్పత్తి, సేవా రంగాలకు ప్రైయివేట్ రంగానికి ధారధత్తం చేశారు. ఈ సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఆర్థిక విధానాల నమునా పెరుగుదల అంతా ప్రైయివేట్ పెట్టుబడుల నుండే జరగాలనేది ప్రభుత్వ విధానం. ప్రభుత్వ యంత్రంగమంతా కేవలం పాలక వర్గాల ప్రయోజనాల పరిరక్షణ కొరకు, శాంతి భద్రతలను పరిరక్షించడమే. భూమి, నీరు బొగ్గు, అడవి, ఖనిజాల వంటి సహజ వనరులను కార్పోరేట్ సంస్థలకు కారు చౌకగా అప్పగించడమే.

2016 జూన్‌లో మోడీ ప్రభుత్వం రక్షణ, విమానయాన, ఫార్మ, సింగిల్‌బ్రాండ్ రిటైల్, ఆహారవృద్ధి (ప్రాసెసింగ్) తదితర రంగాల్లో 100 శాతం ఎఫ్.డి.ఐ.లకు అనుమతినిస్తూ నిర్ణయం తీసుకుంది. కార్పోరేట్ సంస్థల భవిష్యత్ కొరకు కార్మికులను నియమించడానికి, తొలగించడానికి వీలుగా కార్మికుల హక్కులన్నీ రద్దు చేస్తూ కార్మిక చట్టాలను సవరణలు చేసింది.

ప్రపంచబ్యాంకు, విదేశీ కార్పోరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం నవంబర్ 8న పెద్ద నోట్ల రద్దు ప్రకటించి ప్రజా జీవితానికి అపార నష్టం చేసింది. 32 లక్షల ఉద్యోగాలు ఊడిపోయాయి. రైతాంగం తీవ్ర సంక్షోభానికి గురైంది. లక్షల చిన్న వ్యాపారస్థుల, రోజు అడ్డా కూలీల ఇళ్లలో పొయ్యి రాజుకోవడం బందయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థను నష్టపరుస్తూ, ప్రజా జీవితాలలో దారుణమైన గందరగోళాన్ని, భయాన్ని కల్పించి జాతి వ్యతిరేక చర్యకు మోడీ ప్రభుత్వం పాల్పడింది.

ముస్సోలిన్, హిట్లర్ ఫాసిస్టు సిద్ధాంతానికి, భావజాలానికి ప్రభావితమై పని చేసే ఆర్.ఎస్.ఎస్ మానస పుత్రుడైన నరేంద్రమోడీ ప్రభుత్వం గో రక్షణ, ఘర్ వాపసీ, లవ్ జిహాది లాంటి నినాదాలతో మైనార్టీలు, దళితులు, ఆదివాసులు, వెనుకబడిన కులాలు, బుద్ధిజీవులు, హేతువాదులు, విద్యార్థుల మహిళల, హక్కుల కార్యకర్తల, స్వేచ్ఛా ఆలోచన పరులపై దాడులు కొనసాగిస్తున్నది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని దాద్రిలో ఆవు మాంసం తిన్నాడనే నెపంతో మహ్మద్ అఖ్లాక్‌ను ఆర్.ఎస్.ఎస్. కార్యకర్తలు హత్య చేశారు. గుజరాత్‌లో ఉన్మాదులు దళితులపై దాడులు చేశారు. కల్బుర్గి, పన్సారే లాంటి హేతువాద మేధావులపై దాడులు, ఆజాద్ కశ్మీర్‌ను కోరుతూ పోరాడుతున్న ప్రజలపై లక్షల సైన్యం దించి ఉక్కుపాదంతో అణచివేస్తూ, నరమేధం సృష్టిస్తున్నది.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే ప్రతి వారిని బ్రాహ్మణీయ హిందూ ఆదిపత్య భావజాలంతో అణచివేయడమే మోడీ ప్రభుత్వ విధానం. నరేంద్రమోడీ గద్దెనెక్కిన మరుసటి రోజు నుండి దేశవ్యాప్తంగా మావోయిస్టు పార్టీ నాయకత్వంలో సాగుతున్న విప్లవోద్యమాన్ని అణచడానికి ఆపరేషన్ గ్రీన్ హంట్ మూడవ దశను ప్రారంభించింది. మావోయిస్టు పార్టీ బలంగా ఉన్న 9 రాష్ట్రాల్లో అర్ధ సైనిక, బలగాల మోహరింపు పెంచింది. పోలీసు భర్తీ, రోడ్డు రవాణా, మొబైల్ నెట్‌వర్క్‌ను పెంచింది. మావోయిస్టు ఉద్యమాన్ని అణచడానికి ప్రధానమంత్రి ఆఫీసులో రిటైర్ట్ పోలీసు అధికారి కే. విజయ్‌కుమార్ నాయకత్వంలో ప్రత్యేక సెల్ ఏర్పరిచింది. కరుడు గట్టిన బ్రాహ్మణీయ అగ్రకుల అహంకారి రాజ్‌నాథ్‌సింగ్‌కు హోం మంత్రి శాఖ పగ్గాలు ఇచ్చింది.

మావోయిస్టు పార్టీ నాయకత్వంలో కొనసాగుతున్న విప్లవోద్యమాన్ని అణచడానికి దేశవ్యాప్తంగా 5లక్షల అర్ధ-సైనిక బలగాలను 9 రాష్ట్రాలో 48 జిల్లాలల్లో మోహరించారు. కౌంటర్ ఇన్‌సర్జెన్సీలో శిక్షణ పొందిన ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారులను మోహరించారు. చత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిశా, బీహార్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలలో మావోయిస్టు ఉద్యమాన్ని అణచడమే ముఖ్య కర్తవ్యంగా పని చేస్తున్నాయి. నిరంతరం రాష్ట్రాల సరిహద్దుల పోలీసు అధికారుల సమావేశాలు జరుపుతూ, ఇన్‌ఫార్మర్స్ నెట్‌వర్క్‌ను పెంచుతూ, స్థానిక యువకులను సహాయక అరక్షకులుగా, గోపనీయ సైనికులుగా భర్తీ చేసుకొని రోడ్డు రవాణా కనెక్టివిటీ పెంచుతూ జాయింట్ ఆపరేషన్స్ కొనసాగిస్తున్నారు. ఇలాంటి జాయింట్ ఆపరేషన్‌లో తెలంగాణ

ప్రభుత్వపు గ్రేహౌండ్స్ బలగాలు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ప్రవేశించి బొట్టెం తోగువద్ద 9 మంది విప్లవ కారులను హత్య చేసింది. మహారాష్ట్రలోని గడిచిరోలి జిల్లాలో కాటేపల్లి వద్ద ముగ్గురు విప్లవ కారులను హత్య చేసారు. ఆంధ్ర రాష్ట్ర గ్రేహౌండ్స్ మూకలు ఒడిశా రాష్ట్రంలో ప్రవేశించి గత అక్టోబర్ 24న రామగూడ వద్ద 31 మంది విప్లవ యోధులను క్రూరంగా హత్య చేసింది. మోడీ ప్రభుత్వంతో మిలాఖత్ అయి కేరళ రాష్ట్రంలోని వామపక్ష ప్రభుత్వం మా ప్రియతమ నాయకుడు, కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ కొప్పు దేవరాజ్ అలియాస్ యోగేష్‌ను, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కామ్రేడ్ అజితను గత నవంబర్ 24న నీలంబూర్ అడవిలో బూటకపు ఎన్‌కౌంటర్‌లో హత్య చేశారు.

చత్తీస్‌గఢ్ ప్రభుత్వం మిషన్ 2016 పేరుతో క్రూరంగా నిర్బంధాన్ని ప్రయోగించి కేవలం బస్తర్ ప్రాంతంలో పార్టీ కార్యకర్తలను, సాధారణ ప్రజలను కలిపి మొత్తం 140 మందిని బూటకపు ఎన్‌కౌంటర్‌లో హత్య చేసింది. తెలంగాణ ప్రభుత్వం గత రెండున్నర యేళ్ళలో మోడీ ప్రభుత్వంతో మిలాఖత్ అయ్యి రాష్ట్రంలో తమ హక్కులకై పోరాడుతున్న ప్రజలపై, విద్యార్థులపై, ఉద్యోగులపై, కార్మికులపై, ఆదివాసులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నది. బ్రాహ్మణీయ అగ్రకుల ఆదిపత్య భావజాలంతో ప్రజల సమస్యలు పట్టించుకోకుండా 'చండీ యాగా'లు నిర్వహించి కోట్లాది రూపాయల ప్రజల సొమ్మును వృధాగా ఖర్చు చేస్తున్నది.

'నక్సలైట్ల ఎజెండే మా ఎజెండా' అని గద్దెనెక్కిన టి.ఆర్.ఎస్. ప్రభుత్వం పేదలకు భూములు పంచింది లేదు. రాష్ట్రంలో ధరలు, నిరుద్యోగం పెరిగాయి. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆపరేషన్ గ్రీన్‌హంట్‌ను గత కాంగ్రెసు ప్రభుత్వం హయంలో అమలు పరిచిన విధంగా మోడీ ప్రభుత్వంతో కలిసి జాయింట్ ఆపరేషన్స్ నిర్వహిస్తున్నది.

హైదరాబాద్ ప్రత్యామ్నాయ వేదిక సభను, హన్మకొండలో ఆపరేషన్ గ్రీన్‌హంట్ వ్యతిరేక సభను పోలీసుల దిగ్బంధంతో భగ్నం చేసింది. కేంద్ర–తెలంగాణ చత్తీస్‌గఢ్ పోలీసు బలగాలతో జాయింట్ అపరేషన్స్ నిర్వహించి 2015లో వరంగల్ జిల్లా మొద్దుగుట్ట వద్ద కామ్రేడ్స్ శృతి, సాగర్‌లను హత్య చేసింది. బీజాపూర్ జిల్లా ఆవపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో కామ్రేడ్స్ వివేక్, కమల, సోనీలను హత్య చేసింది. ఇదే బీజాపూర్ జిల్లా పామేడ్ పోలీసుస్టేషన్ పరిధిలో బొట్టెంతోగ్ గ్రామం వద్ద మార్చి 1న కే.సి.ఆర్. ఆదేశంతో గ్రేహౌండ్స్ బలగాలు దాడి చేసి 9 మంది విప్లవకారులను క్రూరంగా హత్య చేసింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో రమన్‌సింగ్ ప్రభుత్వం కొనసాగిస్తున్న కూంబింగ్ ఆపరేషన్స్‌కు మద్దతునిస్తూ గ్రేహౌండ్స్ కేంద్రాన్ని కొత్తగూడెంలో ఏర్పరిచి నిరంతరం బస్తర్ గ్రామాలలో కూంబింగ్స్ నిర్వహిస్తుంది.

పోలవరంను వ్యతిరేకించే ఆదివాసులను అణచివేస్తున్నది. బస్తర్ ప్రజలపై ఆపరేషన్ గ్రీన్‌హంట్ పేరుతో సాక్ష్యం లేని యుద్ధాన్ని కొనసాగిస్తున్న బి.జె.పి. ప్రభుత్వ దమనకాండను బయటి ప్రపంచానికి తెలియజేసే ఉద్దేశ్యంతో నిజనిర్ధారణ కమిటీగా వెళుతున్న తెలంగాణ ప్రజాస్వామిక వేదికకు చెందిన 7గురు బుద్ధిజీవులను భద్రాది జిల్లా దుమ్ముగుడెం వద్ద అరెస్టు చేసి ఛత్తీస్‌గఢ్ పోలీసులకు అప్పగించి టి.ఆర్.ఎస్. ప్రభుత్వం తన వర్గ స్వభావాన్ని, ఫాసిస్టు ముఖాన్ని చాటుకుంది.

రాజ్యాంగ పరిధిలో ప్రజాస్వామికంగా పని చేసే సంస్థలను, ఆలోచన పరులను కూడా పని చేయకుండా పౌరహక్కులను అణచివేయడంలో మోడీతో పోటీ పడుతూ–రాష్ట్రంలో ఖాళీగా వున్న టీచర్ పోస్టులను భర్తీ చేయకుండా పోలీసు భర్తీని పెంచడానికి ప్రథమ ప్రాముఖ్యతనిచ్చి పోలీసు శాఖకు అధిక బడ్జెట్ కేటాయింపులు చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వంతో మిలాఖత్ అయ్యి ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు బూటకపు ఎన్‌కౌంటర్లు కొనసాగిస్తున్నాయి. పోరాడే ప్రజలపై క్రూర నిర్బంధాన్ని ప్రయోగిస్తూ పౌరహక్కులను అణచివేస్తున్నాయి. ఆపరేషన్ గ్రీన్‌హంట్ పేరుతో యుద్ధాన్ని కొనసాగిస్తున్నాయి.

**ప్రజలారా**

కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు సామ్రాజ్యవాదుల కంపెనీలు, బడా పెట్టుబడిదారులు, కార్పోరేట్ కంపెనీలు దోచుకోవడానికి ఉపయోగపడే అభివృద్ధి నమూనాను అమలు చేయడం మూలంగా జీవన సాధనాలను, జీవితాలను కోల్పోతున్న ప్రజలు, ముఖ్యంగా ఆదివాసులు, దళితులు, పేదవర్గాలు మావోయిస్టు పార్టీ నాయకత్వంలో ప్రజాయుద్ధాన్ని కొనసాగిస్తున్నారు. లక్షల పోలీసు, అర్ధ సైనిక బలగాలను ఎదుర్కొంటూ వందలాది విప్లవకారులు, ప్రజలు ప్రజా యుద్ధంలో తమ ప్రాణాలను ఒడ్డి, భూమి, అడివి, నీటిపై, ప్రకృతి వనరులపై తమ హక్కులను నిలబెట్టుకోవడానికి, పోరాటాలు కొనసాగిస్తూ ప్రత్యామ్నాయ విప్లవ జనతన రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారు. సామ్రాజ్యవాద కార్పోరేట్ సంస్థల ప్రయోజనాల అభివృద్ధి నమూనాను అడ్డుకొంటు ప్రజల స్వావలంబన ఆర్థిక వ్యవస్థ, స్వేచ్ఛకై పోరాడుతున్న ప్రజలపై కేంద్ర ప్రభుత్వాలు నేరుగా ఆపరేషన్ గ్రీన్‌హంట్ పేరుతో అన్యాయ పూరితమైన యుద్ధం కొనసాగిస్తున్నాయి.

సామ్రాజ్యవాదులు నిర్దేశించిన భూమండలీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న రైతులు, కార్మికులపై, విద్యను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తున్న విద్యార్థులను, మేధావులను అణచివేస్తున్నది. బ్రాహ్మణీయ హిందూ ఫాసిజాన్ని వ్యతిరేకించే దళితులను, హేతువాదులను, అల్ప సంఖ్యాకులైన ముస్లింలను, క్రైస్తవులను ఆహంకార పూరితంగా అణిచివేస్తున్నది. స్వేచ్ఛ కోసం పోరాడుతున్న కాశ్మీర్ ప్రజలపై, ఈశాన్యపు జాతులైన అస్సోం నాగ, మణిపూర్ ప్రజలపై సైన్యాన్ని మోహరించి నరమేధం కొనసాగిస్తున్నది. కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలపై, ముఖ్యంగా విప్లవోద్యమంపై కొనసాగిస్తున్న పాశవిక రాజ్య హింసకు వ్యతిరేకంగా మా పార్టీ కేంద్ర

**(మిగతాది 36వ పేజీలో)**

## మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవాన్ని బ్రాహ్మణీయ హిందూ మతోన్మాదానికి, మహిళలపై అణిచివేతలకు, అత్యాచార, హత్యలకు, రాజ్యహింసకు వ్యతిరేకంగా జరపండి!

ప్రపంచ వ్యాప్తంగా మహిళల పోరాటానికి ప్రతీకగా జరిపే మార్చి 8 అంతర్జాతీయ మహిళా పోరాట దినానికి గొప్ప ప్రాముఖ్యత వుంది. మార్చి 8 వర్గ, పితృస్వామిక దోపిడీ, పీడనలను ఎదుర్కొంటున్న పీడిత శ్రామిక మహిళల పోరాట దినం

1857 మార్చి 8న అమెరికాలోని న్యూయార్క్ నగరంలో బట్టల, జౌళి ఫ్యాక్టరీలకు చెందిన శ్రామిక మహిళలు అత్యంత నికృష్టమైన పని పరిస్థితులకు వ్యతిరేకంగా, తక్కువ వేతానాలకు వ్యతిరేకంగా, 8 గంటల పని దినాన్ని అమలు పర్చాలనీ, పురుషులతో సమాన హక్కులను డిమాండ్ చేస్తూ శ్రామిక మహిళలు నగర వీధుల్లో కవాతు నిర్వహించారు. ఈ పోరాట స్ఫూర్తితో జర్మనీకి చెందిన కమ్యూనిస్టు నాయకురాలు క్లారా జెట్కిన్ చొరవతో 1910లో కోపెన్‌హెగెన్‌లో జరిగిన అంతర్జాతీయ మహాసభ మహిళ దినాన్ని అంతర్జాతీయంగా పాటించాలని తీర్మానించింది. ఆ రోజు నుండి ప్రపంచవ్యాప్తంగా వర్గ చైతన్యం కలిగిన శ్రామికులు ఈ పోరాటాన్ని వారసత్వంగా స్వీకరించి మార్చి 8న అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినంగా జరుపుకుంటున్నారు.

మహిళల పోరాట చైతన్యాన్ని గౌరవించని సామ్రాజ్యవాదులు దోపిడీ పాలక వర్గాలు, బ్రాహ్మణీయ హిందూ మతోన్మాదులు మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినాన్ని పండుగగా జరుపుతూ డ్యాన్స్‌ల పోటీలు, వంటల పోటీలు, ముగ్గుల పోటీలతో అపహాస్యం చేస్తున్నారు.

సమాజంలో సగబాగమైన మహిళలను పురుషాధిక్యత సమాజం మహిళలను రెండో శ్రేణి పౌరురాలుగా చేసి స్త్రీ జాతినే అవమాన పరుస్తున్నది. మరో వైపు స్త్రీ సృష్టికి మూలమని, స్త్రీని పూజించాలని, గౌరవించాలని పొగడ్తలతో ముంచెత్తుతూ, విగ్రహాలను పూజిస్తూ మహిళలపై దాడులు, చిత్రహింసలు, గృహ హింసలు, యాసిడ్ దాడులు, వరకట్న హత్యలు, అత్యాచారాలు, బ్రూణ హత్యలు నిరంతరం కొనసాగిస్తున్నారు. మనువాదాన్ని నరనరాన జీర్ణించుకున్న బ్రాహ్మణీయ హిందూ మతోన్మాదులు, భూస్వామ్యం మహిళలను వస్తువుగా చూస్తూ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల పేరిట దాడులు, అణిచివేతను బలంగా అమలు చేస్తున్నారు.

సామ్రాజ్యవాద సంస్కృతి మహిళలను సరుకుగా మార్చి టీ.వి సినిమాలు, ఇంటర్నెట్, వ్యాపార ప్రకటనలు, సెక్స్‌రాకెట్ వ్యాపారం అశ్లీల చిత్రాలు, అందాల పోటీలతో, మార్కెట్ మాయజాలంతో మహిళల విలువలను దిగజారుస్తూ విశృంఖలతను పెంచి పోషిస్తున్నారు. గుజరాత్‌లో ముస్లింలను ఊచకోత కోసి ముస్లిం మహిళలపై అత్యాచారాలు చేసి హత్యలు చేసిన బ్రాహ్మణీయ హిందూ మతోన్మాద శక్తులు నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో అధికారంలోకి వచ్చాయి. దేశాన్ని మత ప్రతిపాదికన విభజించడానికి ముస్లింలపై, క్రిష్టియన్లపై, దళితులపై, ఆదివాసులపై దాడులు చేస్తూ మహిళలపై అత్యాచారాలు చేసి, హత్యలు చేస్తున్నారు. ప్రశ్నించే బుద్ధి జీవులను దేశ ద్రోహులని ముద్ర వేసి దాడులు చేస్తూ, హత్యలు చేస్తున్నారు.

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన నిరంకుశ భూస్వామి కే.సీ.ఆర్. దొర పరిపాలన కొనసాగిస్తూ అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేవాలయాల అభివృద్ధి, పుష్కరాలు, యాగాలతో భూస్వామ్య భావజాలాన్ని పెంచి పోషిస్తున్నాడు. విప్లవాభిమానులను దేశ ద్రోహులుగా చిత్రీకరించి కుట్ర కేసులు బనాయిస్తున్నారు. ప్రజాస్వామ్య హక్కులను ప్రశ్నించే గొంతులు నొక్కడానికి అభివృద్ధి నిరోధకులని ముద్రలు వేస్తునాడు. సభలు, సమావేశాలు నిర్వహించకుండా పౌర హక్కులను కాలరాచి తెలంగాణను పోలీసు రాజ్యంగా మార్చివేసి నియంతల పరిపాలిస్తున్నాడు.

దేశవ్యాప్తంగా సాధారణ మహిళలపై, ప్రజాస్వాక విప్లవోద్యమంలో పాల్గొంటున్న మహిళలపై అత్యాచారాన్ని బలమైన అణిచివేత సాధానంగా సైన్యం, పారా మిలటరీ బలగాలు, రాష్ట్ర పోలీసు బలగాలు అమలు చేస్తున్నాయి. కాశ్మీర్, ఈశాన్య రాష్ట్రాల, ప్రత్యేకించి మహిళలు సాయుధ పోరాటంలో భాగమై వున్న ఆదివాసీ ఉద్యమ ప్రాంతాలలో మహిళలపై క్రూరమైన అమానుష పద్ధతులలో చిత్రహింసలు పెట్టి అత్యాచారం చేసి చంపుతున్నారు.

మెదక్ జిల్లాల్లో 19 గ్రామాలను ముంపునకు గురి చేస్తున్న మల్లన్న సాగర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలపై లాఠీచార్జ్ చేసి కాల్పులు జరిపించింది. కే.సీ.ఆర్. ప్రభుత్వం మంచిర్యాల జిల్లా మందమర్రిలో కల్యాణి మెగ ఓపెన్ కాస్ట్ గనుల్లో భూములు కోల్పోతున్న ఎర్రగుంటపల్లే, దుబ్బపల్లే గ్రామాల మహిళలు సర్వే పనులను అడ్డుకుంటే లాఠీచార్జి చేసి అరెస్టులు చేసారు. హరిత హారం పేరుతో పోడు భూముల్లో చెట్లను నాటుతున్న ఫారెస్టు అధికారులను అడ్డగించిన మహిళలపై లాఠీచార్జీ చేసి అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టినారు. విద్య సమస్యలపై ఉద్యమిస్తున్న విద్యార్థులపై ఎ.బి.వి.పి. గూండాలు, పోలీసులు దాడులు చేస్తున్నారు. అన్నారం, సుందిల్లా, కాళేశ్వరం, తుపాకులగూడెం, మల్కపురం మేడిగడ్డ బ్యారేజిలకు వ్యతిరేకంగా ముందు వరసలో వుండి పోరాడుతున్న మహిళలపై దాడులు చేస్తున్నారు.

ఆశా వర్కర్లు కనీస వేతనాల కొరకు ఊరేగింపులు తీసి నిరాహార దీక్షలు చేపడితే లాఠీచార్జీ చేసి అరెస్టులు చేసారు. కే.జి. టు పి.జి. వుచిత విద్య కొరకు, నిరుద్యోగులు ఉద్యోగాల కొరకు ఊరేగింపులు, ధర్నాలు చేస్తే లాఠీచార్జి, అరెస్టులు చేసి అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టినారు. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ హాస్పటల్ నర్సులు, ఉద్యోగస్తులు సమస్యల కొరకు నిరసన తెలియజేస్తే అక్రమ కేసులు బనాయించి వుద్యోగం నుండి తొలగించిచారు.

**(మిగతాది 41వ పేజీలో)**

**(చివరి పేజీ తరువాయి)**
నిర్వహించగలమనీ "ఆయన చెప్పాడు.

పై ఫలితాలు సాధించిన నక్సల్బరీ మార్గంలో, దేశవ్యాప్తంగా

ఒక దాని వెంట మరెన్నో ప్రాంతాల్లో విప్లవోద్యమాలు ప్రారంభమై పాలక వర్గాలను ఒక కుదుపు కుదిపాయి. నక్సల్బరీ వెన్నంటే శ్రీకాకుళం జిల్లాల్లో విప్లవోద్యమం ప్రారంభమైంది. ఈ క్రమంలోనే ముషాహరి (బీహార్) లోను పోరాటం ముందుకు వచ్చింది. పశ్చిమబెంగాల్ లోని మిడ్నాపూర్ జిల్లాలో గోపివల్లభ్‌పూర్‌లోనూ, ఆ సమయంలోనే గల దేబ్రాలోనూ రైతాంగ ఉద్యమం ప్రారంభించబడింది. ఈ బీహార్ రాష్ట్రంలోనే మరో జిల్లా అయిన భీర్‌భూమ్‌లోనూ పెద్ద ఎత్తున వర్గ పోరాటం ముందుకు వచ్చింది. అలాగే, ఉత్తరప్రదేశ్ లోని లఖీంపూర్ ఖేరిలోను, కేరళ, పంజాబ్, అస్సాం, త్రిపుర రాష్ట్రాలలోనూ విప్లవోద్యమాలు ఎక్కడికక్కడే ప్రారంభించబడినాయి. మొదట పశ్చిమబెంగాల్ విప్లవకారులను సమన్వయించుటకు ఏర్పడిన కమిటీ క్రమంగా చొరవతో దేశవ్యాప్తంగా గల విప్లవశక్తులతో సంబంధాలు ఏర్పరుచుకొని అఖిల భారత విప్లవకారుల సమన్వయ కమిటీ (ఎ.ఐ.సి.సి.ఆర్.)ని ఏర్పరిచింది. ఆ తదుపరి ఈ కమిటీ అఖిల భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమన్వయ కమిటీగా మార్పు చెందింది. ఏ.ఐ.సి.సి.ఆర్.కు అనుబంధంగా ఆయా రాష్ట్రాలలో రాష్ట్ర శాఖలు ఏర్పడి ఉద్యమానికి నాయకత్వం వహించాయి. ఈ క్రమంలో విప్లవ పార్టీని ఏర్పర్చకుండా, దేశవ్యాప్తంగా బ్రద్దలైన ఉద్యమాన్ని సమన్వయించడం కానీ, కార్మికవర్గ పార్టీ నేతృత్వం లేకుండా ఈ అన్ని విప్లవోద్యమాలను మరింత ఉన్నత దిశగా తీసుకెళ్ళడం గానీ సాధ్యం కాని స్థితి తలెత్తగా 1969 ఏప్రిల్ 22న సి.పి.ఐ. (ఎం.ఎల్)ను ఏర్పరుచుకున్నాం. పార్టీ ఆరు కాంగ్రెస్‌లను సి.పి.ఐ. నేతృత్వంలో ఉమ్మడి పార్టీలో జరుపుకొని, 7వ పార్టీ కాంగ్రెసును సి.పి.ఐ. (ఎం) నేతృత్వంలోనూ, నక్సల్బరీ రాజకీయాల వెలుగులో మన పార్టీ 8వ కాంగ్రెసును 1970 మే లోనూ జరుపుకున్నాం. ఈ కాంగ్రెస్ నాటికి మనం దిగువ విజయాలు సాధించాం.

1. రివిజనిజం నడ్డి విరిచి విప్లవ రాజకీయాలు ఎజెండా పైకి వచ్చాయి.

2. ఆర్థిక పోరాటాల స్థానే రాజ్యాధికారం, సాధించాలనే విప్లవ చైతన్యం చోటు చేసుకుంది.

3. చైనా తరహా దీర్ఘకాలిక సాయుధ విప్లవ పంథానే కొద్ది తేడాలతో భారతదేశానికి వర్తిస్తుందని చాటి చెప్పింది.

4. ఎన్నికల బహిష్కరణ నినాదం రణ నినాదం అయింది. భూమి సమస్య కేంద్రంగా వ్యవసాయిక విప్లవం ప్రధానమైంది.

5. గ్రామ సీమలను మన కార్యక్షేత్రానికి పునాదిగానూ బలమైన దేశవ్యాప్త రహస్య పార్టీని నిర్మించి నాయకత్వం వహించి అఖిల భారత విప్లవోద్యమాన్ని నిర్మించడమే కాకుండా కేంద్రీకృత ప్రజాస్వామ్యంకు లోబడి పని చేసే నాయకత్వ కేంద్ర అవసరాన్ని నొక్కి చెప్పింది. ఇంతే కాదు, పాలక వర్గాలను ఎదిరించుటకు పార్టీ, ప్రజాసైన్యం, ఐక్యసంఘటన అనే మూడు అద్భుత ఆయుధాలను సంసిద్ధం చేసుకోవలిసిన అవసరాన్ని నొక్కి చెప్పింది.

మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచన విధానాన్ని, సాయుధ వ్యవసాయ విప్లవం ఇరుసుగా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసే లక్ష్యంతో ప్రజాసైన్యాన్ని నిర్మించడం, సాయుధ పోరాటం ద్వారా ప్రాంతాల వారిగా అధికారాన్ని స్వాధీనం చేసుకోవడం, ముందు గ్రామీణ ప్రాంతాలను విముక్తి చేసి అంతిమంగా పట్టణాలను చుట్టిముట్టి దేశవ్యాప్తంగా విజయం సాధించడమనే దీర్ఘకాలిక ప్రజా యుద్ధ పంథాని భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయించిన ఫలితమే మహత్తర నక్సల్బరీ తిరుగుబాటు. అది భారత విప్లవోద్యమంలో ఊడలు దిగిన రివిజనిజానికి గొడ్డలిపెట్టు. ప్రపంచ సోషలిస్టు విప్లవంలో విడదీయరాని భాగం. అది రివిజనిజంతో తెగతెంపులు చేసుకొని మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచన విధాన దిశానిర్దేశంతో మావోయిస్టు విప్లవ పార్టీ నిర్మాణానికి సరైన రాజకీయ పంథాకు, వ్యూహానికి, పోరాట పద్ధతికి, నాయకత్వ శైలికి మహత్తర ఆరంభంగా నిలిచింది. ఒక మాటలో భారత విప్లవ చరిత్రలో అది ఒక గొప్ప మలుపు, ఒక గుణాత్మక ముందంజ.

**ఉద్యమంలో ఎదురైన వెనకడుగు:** భారత విప్లవోద్యమాన్ని సరైన దారిలోకి మళ్ళించుటకు 1967కు ముందు సన్నాహక కృషి, ఆ పిమ్మట సరైన దిశలో నడిపించుటకు అవసరమైన వ్యూహం సరిగానే రూపొందించిన కాలక్రమంలో అతివాద ఒంటెత్తు పోకడలు బలంగా ముందుకు వచ్చాయి. వర్గ పోరాటం తీవ్రతర మొనర్చి ప్రజలను సమీకరించడానికి చేసిన కృషి క్రమంగా సైద్ధాంతికంగానూ, నిర్మాణ పరంగానూ, పోరాట రూపాలలోనూ ఒంటెత్తు పోకడ, స్వీయాత్మకతలది పైచేయి అయింది. మరో వైపు శత్రు నిర్బంధం అన్ని రాష్ట్రాలలోనూ తీవ్రతరమైంది. కేంద్రంలో ఇందిరాగాంధీ ప్రభుత్వం రాష్ట్రాలలో ఆయా ప్రభుత్వాలు (కాంగ్రెస్, కాంగ్రెసేతర ప్రభుత్వాలు కూడా) పాశవిక హత్యాకాండకు పూనుకున్నాయి. పార్టీ నాయకత్వ కేంద్రం దెబ్బ తినిపోయింది. రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ ప్రధాన నాయకత్వంతో పాటు వివిధ స్థాయిల్లో కేడర్ ఆశయ సాధనలో అసువులర్పించారు. పునర్నిర్మాణానికి తప్పొప్పుల నుండి గుణపాఠాల సమీక్ష జరిపి ముందుకు నడిపించుటకు తగిన లీడర్‌షిప్ కూడా లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో అవకాశవాదులు, అబద్దీకులు పార్టీపై దాడికి దిగారు. ముఖ్యంగా సత్యనారాయణ సింగ్ పోటీ కేంద్ర కమిటీని ఏర్పర్చి ఉద్యమాన్ని తిరోగమనంలోకి నడిపాడు. ఆంధ్రప్రదేశ్‌లో మన పార్టీలో చేరకుండా పార్టీ బయటనే ఉండి ఆర్.సి.సి.గా ఏర్పడ్డ తరిమల నాగిరెడ్డి, దేవులపల్లి, పుల్లారెడ్డిలు మితవాద రాజకీయాలకు కేంద్రం అయ్యారు. అసిత్‌సేన్, కానూసన్యాల్ తదితరులు రివిజనిజంలో మునిగిపోయారు. ఈ లోగా 1972 జూలై 28న కామ్రేడ్ సి.ఎం. అమరులైనారు. ఆ పిమ్మట పార్టీ ముక్క చెక్కలైంది. తగువుల కొలిమి రగులుకుంది. అయినా విప్లవ చేవ నీరుగారి పోకుండా మిగిలిన శక్తులు ఎక్కడికక్కడే విప్లవోద్యమ నిర్మాణానికి నడుం బిగించారు.

పార్టీ ఉద్యమం 1970 మధ్య నుండి 1972 మధ్య వరకు వరుసగా నష్టాలు పొంది దేశవ్యాప్తంగా సెట్‌బ్యాక్‌కు గురయ్యింది. అయినప్పటికీ విప్లవానికి సంబంధించిన అన్ని రంగాలలోనూ ప్రత్యేకించి ప్రజావిముక్తి సైన్యం నిర్మాణానికి సంబంధించి ఈ కాలంలో ఉద్యమం ఎంతో

విలువైన అనుభవాలను గడించింది.

**సరైన ఎత్తుగడలతో విస్తరించిన ఉద్యమం:** నక్సల్బరీ, శ్రీకాకుళం పోరాటాల నుండి సరైన గుణపాఠాలు నేర్చుకొని, ఆ సరైన ఆత్మ విమర్శతో మన పార్టీ నాయకత్వం ఆంధ్రప్రదేశ్‌లో తిరిగి ఉద్యమ పునర్నిర్మాణానికి కృషి చేసింది. శ్రీకాకుళం పోరాటం దెబ్బతినగా, ఈ మారు తెలంగాణ కార్యక్షేత్రంగా నిల్చింది. ఒక వైపు పోరాటానికి తగిన స్వీయాత్మక శక్తులను సిద్ధం చేస్తునే మరో వైపు ప్రజలను సమీకరించే కర్తవ్యం చేపట్టాం. ఈ కాలంలోనే మితవాద, అవకాశవాదుల రాజకీయ దాడిని తిప్పకొడుతూ సరైన విధానాలను, ఎత్తుగడలను రూపొందించుకున్నాము. విప్లవ ప్రజా సంఘాలను, పాక్షిక పోరాటాలను, బహిరంగ-రహస్య పని పద్ధతులను సద్వినియోగం చేసుకోవడానికి కృషి చేసాం. పౌరహక్కుల ఉద్యమ నిర్మాణానికి మనవంతు కర్తవ్యాన్ని జోడించాం. ముఖ్యంగా ఎమర్జెన్సీ (1975-77) అనంతరం నుండి నాగపూర్ రీజినల్ ప్రాంతీయ కాన్ఫరెన్స్ (మహాసభ) తీర్మానాలు ఆచరణ రూపం తీసుకోసాగాయి. అందులో భాగంగా మనం ఎంచుకున్న ప్రాంతాల్లో ప్రజా ఉద్యమం బలపడుతూ భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు తీవ్రంగా, బలంగా ముందుకు వచ్చాయి.

ఈ ప్రాతిపదికగానే అఖిల భారత విప్లవకారులను ఐక్యం చేసే కృషి కూడా చేపట్టాం. ఫలితంగా, 8వ కాంగ్రెసు కొనసాగింపుగానే 1980 ఏప్రిల్ 22న కొత్త సి.సి.ని ఏర్పరుచుకున్నాం. నాటి నుండి మన పార్టీ పేరు సి.పి.ఐ. (ఎం.ఎల్.) (పీపుల్స్‌వార్)గా స్థిరపడింది.

తెలంగాణలోని కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో ప్రారంభమైన రైతాంగ పోరాటాలు వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలకు (ఉత్తర తెలంగాణ) విస్తరించాయి. భూస్వామ్య వ్యతిరేక ప్రజా ఉద్యమంగా బలంగా ముందుకు వచ్చింది. ఈ ప్రాంతంలోనే ఉన్న సింగరేణి కార్మికులలో కూడా, పార్టీ కృషి చేసి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించింది. కొత్త తరం ఈ ఉద్యమం ద్వారా విప్లవ పంథాలోకి ఆకర్షించబడి పార్టీ కార్యకర్తలుగా తీర్చిదిద్దబడినారు. (ఆర్.ఎస్.యు., ఆర్.వై.ఎల్., ఆర్.సి.ఎస్., సి.కా.స., జె.ఎన్.ఎం., రచయితల సంఘం, హక్కుల సంఘం) 1946-51 వీరోచిత తెలంగాణ పోరాటం అనుభవాల వెలుగులో ఈ అవసరాన్ని ముందుగానే గుర్తించి, అందుకు తగిన సన్నాహాలు చేసుకున్నాము. ఫలితంగా తెలంగాణలోని ఇతర జిల్లాలకు ఉద్యమం విస్తరించడమే కాకుండా ఒక స్పష్టమైన "గెరిల్లా జోన్ పరిస్పెక్టివ్" లక్ష్యంతో ప్రక్కనే గల (1980 జూన్) దండకారణ్యంకు 7 రైతాంగ గెరిల్లా దళాలతో విస్తరించింది. 1988 నాటికి ఉత్తర తెలంగాణ, దండకారణ్యంలు గెరిల్లా జోన్‌లుగా అభివృద్ధి అయ్యాయి. ఈ ఫలితంగా నేటికి అనేక ఒడిదుడుకులను అధిగమిస్తూ ప్రజాయుద్ధంలో పురోగమిస్తున్నాయి.

**తెలంగాణ, దండకారణ్యం, బీహర్ పోరాటాలుగా అభివృద్ధి:** 1978 నుండి ఆంధ్రప్రదేశ్‌లో సి.పి.ఐ.(ఎం.ఎల్.) (పీపుల్స్‌వార్), సి.పి.ఐ. (ఎం.ఎల్) (పి.యు) నేతృత్వంలో బీహర్‌లో, ఎం.సి.సి. నాయకత్వంలో బీహార్ కేంద్రంగా తొలి నుండి సాగించిన కృషి ఫలితంగా మరో విప్లవ వెలువ బద్దలైంది. రైతాంగాన్ని సాయుధ వ్యవసాయ విప్లవ గెరిల్లా యుద్ధంలో, విద్యార్థి, యువకులను, కార్మికులు, మేధావులను విప్లవ, ప్రజాస్వామిక ఉద్యమాలలో కదిలించడం ద్వారా ప్రజాపునాది, స్వీయాత్మక శక్తులు గణనీయంగా పెంపొదాయి.

1998లో సి.పి.ఐ. (ఎం.ఎల్) (పీపుల్స్‌వార్), సి.పి.ఐ. (ఎం.ఎల్) (పి.యు) పార్టీలు ఐక్యమై-నూతన సి.పి.సి.(ఎం.ఎల్) పీపుల్స్‌వార్ ఏర్పడింది. 2000 సం॥రం నాటికి అలలు అలలుగానే క్రమంగా ఉద్యమం 16-17 రాష్ట్రాలలోని విశాల మైదాన ప్రాంతాలకు వ్యూహాత్మక ప్రాంతాలకు, అనేక పట్టణాలకు, నగరాలకు విస్తరించింది. "దున్నేవారిదే భూమి, విప్లవ రైతు కమిటీ/గ్రామ రాజ్య కమిటీలకే సర్వాధికారాలు" అనే నినాదం ఉద్యమ ప్రాంతాలన్నింటా మారుమోగింది. పెద్ద ఎత్తున ప్రజా గెరిల్లా దళాలు వృద్ధి చెందాయి. ఎర్ర ప్రతిఘటన ప్రాంతాలు గెరిల్లా జోన్లు అవిర్భవించాయి.

ఉద్యమం అభివృద్ధి చెందకుండా పురిట్లోనే దెబ్బతీసేందుకు భారత పాలకవర్గాలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం (కాంగ్రెస్-టి.డి.పి.) అధికారంలో ఉన్నప్పటికీ సామ్రాజ్యవాదుల 'తక్కువ తీవ్రత కలిగిన యుద్ధ' (ఎల్.ఐ.సి.) వ్యూహంతో 1990ల మధ్య నుండి (చంద్రబాబు హయంలో) విప్లవోద్యమంపై దఫదఫాలు అమలు చేస్తూ బహుముఖ దాడిని కొనసాగించాయి. ఎల్.ఐ.సి. దాడిని సకాలంలో విప్లవోద్యమం అర్థం చేసుకోవడంలో వైఫల్యం చెందాం. తగిన ఎత్తుగడలను రూపొందించుకోవడంలో వెనుకపడ్డాం. ఎన్.టి.లో 2003వరకు, ఎ.పి., ఎ.ఓ.బి. ప్రాంతాలలో 2006 వరకు ఉద్యమం తాత్కాలిక వెనుకపట్టు (ఆటు) పట్టింది.

**2004 సెప్టెంబర్ 21న-సి.పి.ఐ.(మావోయిస్టు) ఏర్పాటు:** మధ్య, తూర్పు ప్రాంతాల్లో దోపిడీ పాలకవర్గాల అధికారం ధ్వంసమైన చోట భీజ ప్రాయంగా ప్రజా రాజ్యాధికార నిర్మాణాల స్థాపన క్రమంలో వాటి రక్షణకు, విస్తరణకు, గెరిల్లా యుద్ధ అభివృద్ధికి 2000 సం॥ డిసెంబర్ 2న పార్టీ నాయకత్వాన ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పి.ఎల్.జి.ఎ.) ఏర్పడింది. 2004 సెప్టెంబర్ 21న రెండు ప్రధాన విప్లవ స్రవంతులు ఐక్యమై భారత విప్లవోద్యమానికి నాయకత్వాన్ని అందించే ఏకైక కేంద్రంగా, సాపేక్షికంగా బలమైన పార్టీగా సి.పి.ఐ. (మావోయిస్టు) ఆవిర్భవించింది. దేశంలో మిగతా విప్లవకారులతో ఐక్యతా కృషిని కొనసాగించిన ఫలితంగా 2014 మే 1న సి.పి.ఐ.(ఎం.ఎల్.) (నక్సల్‌బరీ) ఈ నూతన పార్టీలో కలిసింది. నూతన పార్టీ నేతృత్వంలో గెరిల్లాయుద్ధం ఉన్నత స్థాయికి అభివృద్ధి అయింది. వ్యూహాత్మక ప్రాంతాలలో గ్రామ, ఏరియా, జిల్లా స్థాయి విప్లవ ప్రజా రాజ్యాధికార అంగాలు, గెరిల్లా బేసులు అభివృద్ధి చెందాయి. ఇది భారత విప్లవోద్యమంలో వెనుకపట్టులను, విద్రోహాలను, ఎగుడు-దిగుళ్ళలనూ, మలుపులూ-మెలికలను అధిగమిస్తూ నక్సల్బరీ అందించిన అమూల్యమైన అనుభవాలను, గుణపాఠాలను నిర్దిష్ట పరిస్థితులకు సృజనాత్మకంగా అన్వయిస్తూ రక్తసిక్తమైన త్యాగాల బాటలో, దృఢంగా, ధైర్యంగా, నిర్ణయాత్మకంగా పురోగమిస్తూ సాధించిన మరో గొప్ప చారిత్రాత్మక ముందంజ. ఈ ఉద్యమం నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రభావాన్ని వేస్తూ ప్రపంచ విప్లవ కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలను త్వరితం చేస్తుంది.

**తెలంగాణ రివైవల్ కొరకు కృషి:** 1995లో ఉత్తర తెలంగాణ

స్పెషల్ జోనల్ మొదటి మహాసభ జరిగింది. కొత్త నాయకత్వంను ఎన్నుకున్నారు. 95 నుండి 2000 మధ్య కాలంలో ఎన్.టీ. ఉద్యమం పోటులో కొనసాగింది. తెలుగుదేశం ప్రభుత్వం (చంద్రబాబు నాయుడు) హయంలో ప్రపంచబ్యాంకు దన్నుతో ఎల్.ఐ.సి. ఎత్తుగడలు అవలంభించి ఎన్.టీ. విప్లవోద్యమాన్ని అణిచివేయడానికి, వివిధ రూపాలలో పథకాలను రూపొందించి అమలు చేసాడు. ఎల్.ఐ.సి. ఎత్తుగడలను సకాలంలో పార్టీ అర్థం చేసుకోలేదు. దాని మూలంగా క్రమంగా ఎన్.టీ. ఉద్యమం బలహీనపడింది. ఈ కాలంలో బూటకపు ఎన్‌కౌంటర్లలో వందలాది మంది కామ్రేడ్స్ అమరులు అయినారు. కొయ్యూరు బూటకపు ఎన్‌కౌంటర్‌లో కేంద్రకమిటీ సభ్యులు కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళీలు అమరత్వం చెందారు. 2003 వరకు ఎన్.టీ ఉద్యమం 'ఆటు"లోకి వచ్చింది. అప్పటి నుండి ఆటు ఎత్తుగడలను అవలంభిస్తూ పనిని కొనసాగిస్తున్నాం. 2001 జనవరిలో ఎన్.టీ.ఎస్.జెడ్.సి. 2వ మహాసభ, 2007 ఆగస్టులో 3వ మహాసభ-జరుపుకొని-కర్తవ్యాలను రూపొందించుకోవడం జరిగింది. 2011 అగస్టులో 3వ మహాసభ-మొదటి ప్లీనం జరిగింది. ఈ కాలంలో సాపేక్షికంగా మన స్వీయాత్మక శక్తులను రక్షించుకుంటూ, మిలిటెంట్ పోరాటాలకు నాయకత్వం వహించడం జరిగింది. ఈ కాలంలోనే ప్రత్యేక తెలంగాణ ఉద్యమం చుట్టూతా వివిధ శక్తులు కదిలినాయి. "ప్రజాస్వామిక తెలంగాణ" చుట్టూతా వివిధ శక్తులను సంఘటితం చేసుకున్నాం. వివిధ కవర్స్ ద్వారా, ప్రజా సమస్యల మీద కదిలించడంలో పాజిటివ్ కృషి ఉంది. 2015వ సంగరం ఫిబ్రవరిలో తెలంగాణ రాష్ట్ర (టి.ఎస్.సి.) మొదటి ప్లీనం జరిగింది. కొత్త నాయకత్వాన్ని ఎన్నుకున్నాం. ఉద్యమ రివైవల్ కృషిలో కొంత పురోగతి ఉందని సమీక్షించుకున్నాము. 2015-2016 సంగరాలలో ఎన్‌కౌంటర్స్, అరెస్టుల మూలంగా తెలంగాణ ఉద్యమానికి నష్టం జరిగింది. రివైవల్‌ను మరింత సంఘటితం చేసుకోవడానికి ఈ ఘటనలు నష్టాన్ని కలిగించాయి. ఇక్కడ ఉద్యమం ఇప్పటికి సెట్ బ్యాక్‌లోనే ఉంది. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం సాగిన రాజకీయ ఉద్యమాలలో మనం ముఖ్యమైన పాత్ర పోషించాం. ఈ ఉద్యమ ఫలితంగా 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. తెలంగాణలో విప్లవోద్యమ రివైవల్ కృషికి ఈ రాజకీయ ఉద్యమం ఉపయోగపడింది. ఈ క్రమంలో మైదానాల్లో, పట్టణాల్లో మన పార్టీలోకి నూతన శక్తులు చేరాయి. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తరువాత 2015 సెప్టెంబర్‌లో కామ్రేడ్స్ శృతి, సాగర్‌లను గ్రేహౌండ్స్ బలగాలు కాల్చి చంపిన ఘటనలో 371 సంఘాలతో, పార్టీలతో కలిసి "తెలంగాణ ప్రజాస్వామిక వేదిక" ఏర్పడి ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడడం మొదలయ్యింది. రాజకీయ ఉద్యమాలను నడపడంలో, ఐక్య సంఘటనను నడపడంలో ఈ రెండు మన పార్టీకి మంచి అనుభవాన్ని అందించాయి. రివైవల్ కృషికి ఈ ఉద్యమాలు ఉపయోగపడినాయి. ప్రస్తుతం ప్రజాస్వామిక తెలంగాణ కోసం మనం కొనసాగిస్తున్న కార్యచరణ రివైవల్ కృషికి ఉపయోగపడుతుంది.

కామ్రేడ్స్,

కాగి లెనిన్‌ను ఉటంకిస్తూ కాగి మావో "పోరాడేందుకు సాహసించండి! గెలుపు సాధించేందుకు సాహసించండి!" అంటూ ఆయన ఇలా విశదీకరించారు. "పోరాడేందుకు సాహసించడం" మాత్రమే సరిపోదు, "గెలుపు సాధించేందుకు సాహసించడం" కూడా అవసరం. "గెలుపు" సాధించాలంటే మనలో ఒక విలక్షణమైన నిర్ణయాత్మకత, ధైర్యం ఉండాలి. ఇందుకోసం ఒక ప్రత్యేకమైన ఆకాంక్ష అవసరం. విప్లవాన్ని విజయవంతం చేసేవరకూ, అందులోని అంతుచిక్కని విషయాలను, సవాళ్ళతో పాటు ముందుకు వచ్చిన ఆకాంక్షల్ని పరిపూర్తి చేసేంత వరకు, ఈ దోపిడీ వ్యవస్థా చితి నుండి నూతన ప్రజాస్వామిక వ్యవస్థనూ, ఆ తర్వాత సోషలిస్టు, కమ్యూనిస్టు వ్యవస్థను సృష్టించేంత వరకూ ముందుకు పురోగమించాలి. నిర్ణయాత్మకత, ధైర్యం... ఇవి ఎలా ఉండాలంటే విప్లవాన్ని విజయవంతం చేసే మార్గాన్ని అంతటినీ చూడగలిగే విధంగా, కోట్లాది ప్రజల జీవితాలను మాత్రమే కాక, నేడు భూతలంపై విలువైన మానవ జీవితపు ఉనికినే ధ్వంసం చేస్తున్న సామ్రాజ్యవాద వ్యవస్థను, భారతదేశం వంటి వెనుకబడిన దేశాల్లోని అర్థవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థలను కూలదోసి, తుడిచి పెట్టగలిగే విధంగా ఉండాలి. చారిత్రక నక్సల్బరీ మార్గం అదే చాటు చెప్పుతుంది.

పార్లమెంటరీ వ్యవస్థ మరింతగా భ్రష్టు పట్టింది. మున్నెన్నడూ లేనంతగా దోపిడీ వర్గ పార్టీల ప్రజా వ్యతిరేక స్వభావం బయట పడుతున్నది. బ్రాహ్మణీయ హిందూ ఫాసిస్టు నరేంద్రమోడీ ప్రభుత్వం డిజిటల్ ఇండియా, స్మార్ట్ సిటీలు, స్వచ్ఛభారత్‌లు, బంగారు తెలంగాణ (కే.సీ.ఆర్.), స్వర్ణాంధ్ర (చంద్రబాబు) మాటలు పచ్చి దగా మాత్రమే.

భారత విప్లవోద్యమం 2013 నుంచి గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నది. దాన్ని అధిగమించేందుకు తగిన ఎత్తుగడలను రూపొందించుకోవడమూ, పార్టీని బోల్షివీకరించే క్యాంపెయిన్‌ను చేపట్టడం ద్వారా తిరిగి పార్టీని, ప్రజా పునాదిని బలోపేతం చేస్తూ, ప్రజా పోరాటాలను పెంపొందిస్తూ పార్టీ, ఉద్యమం శత్రు దాడిని ఎదుర్కొంటూ నిలదొక్కుకుంటున్నది. నేడు పార్టీ, ఉద్యమం ముందు అనేక పెనుసవాళ్ళు ఉన్నప్పటికీ గత 5 దశాబ్దాల అనుభవాల వెలుగు నుండి చూసినప్పుడు వాటిని అధిగమిస్తూ ఉద్యమాన్ని దేశంలో, తెలంగాణలో పురోగమించి ముందుకు పోతుంది అని సి.పి.ఐ.(మావోయిస్టు) అంచంచల విశ్వాసంతో ఉంది.

21వ శతాబ్దం సామ్రాజ్యవాదం నాశనమయ్యే, విప్లవాలు జయించే యుగం 'నక్సల్బరీ చూపిన మార్గంలో పయనిద్దాం. రండి! యువత నక్సల్బరీ మార్గంలో ముందుకు రావాలని పిలుపునిస్తున్నాం. నక్సల్బరీ ఏకీ రాస్తా, నక్సల్బరీ అమరులు నూతన ప్రజాస్వామిక విప్లవంలో నేలకొరిగిన వేనవేల వీరుల త్యాగాలు వృధా కావని చాటి చెపుతూ ఎర్ర జెండాలను ఎగుర వేస్తాం. నక్సల్బరీ మార్గమే భారత పీడిత ప్రజల విముక్తికి ఏకైక మార్గం. నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేద్దాం!

- ✶ నక్సల్బరీ ఏకీ రాస్తా! ఏకీ రాస్తా!!
- ✶ మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వర్ధిల్లాలి!
- ✶ రకరకాల రివిజనిజం నశించాలి!
- ✶ సి.పి.ఐ.(మావోయిస్టు) వర్ధిల్లాలి!
- ✶ నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి!

# నక్సల్బరీ-50 వసంతాలకు-విప్లవ జేజేలు- నక్సల్బరీ-ఏకీ రాస్తా! ఏకీ రాస్తా!

## మార్క్సిజం-లెనినిజం-మావోయిజం-వర్థిల్లాలి

## ప్రాంతాల వారీగా అధికారాన్ని హస్తగతం చేసుకుంటూ పురోగమిద్దాం!

*"కలలు కనలేనివాడు, ఇతరులను కలలో ముంచెత్త లేనివాడు, విప్లవ కారుడు కాలేడు"* -కా॥ చారుమజుందార్

మన దేశపు ఈశాన్యపు కొసనున్న "నక్సల్బరీ"లో 1967 మే నెలలో ఒక రైతాంగ తిరుగుబాటు జరిగింది. పశ్చిమాన నేపాల్‌లో, ఉత్తరాన సిక్కిం, భూటాన్లు, దక్షిణాన తూర్పు పాకిస్తాన్ హద్దులుగా ఉన్న ప్రాంతంలోని తిరుగుబాటును నాటిదాక మార్క్సిస్టు పార్టీ సభ్యులుగానే కొనసాగుతున్న కమ్యూనిస్టు విప్లవకారుల ఆధ్వర్యంలో జరిగింది. తరువాత వాళ్లు ఆ పార్టీ నుంచి తెగతెంపులు చేసుకొని సి.పి.ఐ. (ఎం.ఎల్.) పార్టీని ఏర్పరుచుకున్నారు.



పోలీసులు ఆ తిరుగుబాటును కొద్ది నెలల్లోనే అణచివేశారు. కాని ఆ తరువాత భారతీయ గ్రామీణ ప్రాంతం మునుపటిలా లేదు. తరతరాలుగా పీడనకు గురైన భారత రైతాంగ ప్రజలు తమ వీరోచిత సాంప్రదాయాన్ని వెలికి తెచ్చుకొని గుర్తించారు. 1967-72 కాలంలో దేశంలో చాలా చోట్ల భూస్వామ్య వర్గాలను నిరోధించిన అట్టి రైతాంగ తిరుగుబాట్లు చాలా జరిగాయి. భూస్వామ్య వర్గాలకు మద్దతుగా పంపిన పోలీసులను, సైన్యాన్ని కూడా ఎదిరించి సి.పి.ఐ. (ఎం.ఎల్) నాయకత్వంలో పోరాటాలు సాగించారు. దుస్సాహసమైన పీడన నుంచి, సాంఘిక అవమానం నుంచి విముక్తి చెందాలనే తపనకు ఆ పోరాటాలే నిదర్శనం. గ్రామ సీమల్లో విముక్తి ప్రాంతాల నేర్పరిచి, పాలక వర్గాల నుంచి రాజ్యాధికారాన్ని పట్టుకోవాలనే సి.పి.ఐ. (ఎం.ఎల్.) పార్టీ కార్యక్రమానికి కూడా అవి ప్రాతినిధ్యం వహించాయి. పార్టీ బలం దేశంలోని కొద్ది ప్రాంతాలకే పరిమితమైనా, సి.పి.ఐ. (ఎం.ఎల్) భావజాలం మాత్రం భారత సామాజిక జీవనంలోకి చొచ్చుకుపోయింది. దేశంలో ఒక ప్రాంతంలో ఉద్యమాన్ని అణచగానే మరో మారుమూల సంబంధం లేని చోట తలెత్తేది. నక్సల్బరీ, శ్రీకాకుళం వెంటనే దేబ్రా-గోపీవల్లభపూర్, ఆ వెంట బీర్‌భూమ్, తరువాత బోజ్‌పూర్ ఇలా అనేక చోట్ల నాటికి, నేటికి సి.పి.ఐ. (ఎం.ఎల్.) గెరిల్లాలు క్రూరమైన భూస్వామ్య పాలనపై పోరాటాన్ని సాగిస్తూనే ఉన్నారు.

చిన్న నిపురవ్వ దావానలమైనట్టే బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లా, సిలిగిరి సబ్ డివిజన్, నక్సల్బరీ ప్రాంతంలో కా॥ చారుమజుందార్ నాయకత్వంలో ఎం.ఎల్.ఎం.తో చైతన్య యుతమై, సంఘటితమైన సంతాల్ రైతాంగం నిర్వహించిన సాయుధ వ్యవసాయ విప్లవ పోరాటం భారతదేశ విప్లవ పథాన్ని నిర్దేశించింది. అప్పటి నుండి నక్సల్బరీ కేవలం ఊరు పేరుగా కాక ఒక రాజకీయ పంథాకు ప్రతీకగా నిలిచింది. 2017 మే 23 నాటికి చారిత్రక నక్సల్బరీ సాయుధ తిరుగుబాటుకు 50 వసంతాలు నిండుతాయి.

కా॥ మావో నేతృత్వంలోని చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో కృశ్చేవ్ రివిజనిజానికి వ్యతిరేకంగా సాగించిన బృహత్తర చర్చ మరియు సాంస్కృతిక విప్లవ ప్రేరణతో కామ్రేడ్స్ చారుమజుందార్, కన్హయ్ చటర్జీ వంటి మొదటి శ్రేణి నాయకులతో సహా పెద్ద సంఖ్యలో మావోయిస్టు విప్లవకారులు రంగంలోకి దూకారు. సి.పి.ఐ. డార్జిలింగ్ జిల్లా కార్యదర్శిగా ఉన్న కా॥ చారుమజుందార్ (1963-65 మధ్య) పార్టీలో అంతర్గత సైద్ధాంతిక పోరాటం కోసం 8 డాక్యుమెంట్లను కేడర్లలో పంపిణీ చేసారు. ఆయన పెద రైతాంగాన్ని మావో సిద్ధాంతంతో చైతన్యం పరిచాడు. దీనితో జోతేదార్లకు వ్యతిరేకంగా తిరుగుబాటుకు రంగం సిద్ధమైంది.

భారత రాజకీయాలలో నక్సల్బరీ ఉజ్వల పోరాటం ఒక పెద్ద మలుపు. భారతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోని పదిహేను సం॥ల సుదీర్ఘ స్తబ్ధతకు అది అంతం పలికింది. పార్లమెంటరీ బురద గుంటలో ఇంకా కూరుకుపోయి, భారతీయ పాలక వర్గాల, సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదం యొక్క పనిముట్లుగా మారిపోయిన సి.పి.ఐ., సి.పి.ఎం. రివిజనిస్టుల రాజకీయ దివాలాకోరు తనాన్ని, విద్రోహపు ముసుగును అది తొలిగించి వేసింది. అది భారత రాజకీయాల ఎజెండాలోకి సాయుధ పోరాటాన్ని తెచ్చింది.

నక్సల్బరీ ఉద్యమం ప్రారంభమైన పిమ్మట నక్సల్బరీ నిర్మాత మన పార్టీ వ్యవస్థాపకుడు కా॥ చారుమజుందార్ "భారత దేశంలో రైతాంగా విప్లవోద్యమాలను బలంగా నిర్మిద్దాం" అన్న వ్యాసంలో నక్సల్బరీ ఫలితాలను సమీక్షిస్తూ....

"రైతులు పోరాడింది భూమి కొరకు, పంటల కొరకు కాదు, రాజ్యాధికారం కొరకు పోరాడారని, విప్లవ ప్రతిఘాతుక రాజ్యాంగ యంత్రం యొక్క సాయుధ దాడులకు వ్యతిరేకంగా రైతులు సాయుధ పోరాటం కొనసాగించారని, రైతులు సాయుధ దాడులతో తాము స్వయంగా తయారు చేసుకున్న ఆయుధాల మీదనే అధారపడి వీటి సహాయంతో ఆధునిక ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారని, ఈ పోరాట నిర్వహాణకు రైతులు ఇతరుల మీద ఆధారపడకుండా తమ కాళ్ళ మీద తాము నిలబడ్డారనీ, రివిజనిజాన్ని ప్రతిఘటించడం ద్వారా మాత్రమే ఈ పోరాటం అభివృద్ధి చెందినదనీ, రైతాంగ ప్రజానీకం మావో ఆలోచన విధానాన్ని గ్రహించి ఆచరణలో పెట్టినపుడు మాత్రమే ఈ రివిజనిస్టు వ్యతిరేక పోరాటాన్ని

(మిగతాది 47వ పేజీలో)